
## 2019, 2020 సం॥లో ములుగు సిద్ధాంతిగారి ఫలించిన జ్యోస్యాలు

**(కొన్ని పొందుపరుచుచున్నాము)**



- **రామజన్మభూమిపై ఈ సంవత్సరం స్పష్టమైన కోర్టుతీర్పు వస్తుంది.**
- **నూతన వైరస్ వస్తుంది, దేశాన్ని వణికిస్తుంది.**
- స్టాక్ మార్కెట్లు పతనం.
- **బంగారం ధర పెరుగుతుంది.**
- డ్రగ్స్ సంస్కృతి విచ్చలవిడిగా పెరిగిపోతుంది.
- జ్యోతిరాదిత్య సింధియాను ముఖ్యమంత్రిని చేయకుండా కాంగ్రెస్ సరిదిద్దుకోలేని తప్పు చేసింది.
- చైనాతో సంబంధాలు పూర్తిగా దెబ్బతింటాయి.
- **బీహార్‌లో ఎన్.డి.ఎ. కూటమి విజయం సాధిస్తుంది.**
- చైనా వస్తువులను తరిమికొట్టండి (ఇదే జరుగబోతుంది).
- మధ్యప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం.
- వై.ఎస్.ఆర్.సి.పి.కి సువర్ణకాలం రానుంది.
- వై.ఎస్.ఆర్.సి.పి. గ్రహగతులు బాగున్నాయి. అధికారప్రాప్తి.
- అత్యధిక లోక్‌సభ సీట్లు కూడా వై.ఎస్.ఆర్.సి.పి.కే.
- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టి.ఆర్.ఎస్.దే విజయం.
- మళ్ళీ శ్రీ కె.సి.ఆర్. గారే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి.
- వరల్డ్‌కప్ (క్రికెట్) సెలక్షన్స్‌లో ట్యాలెంట్ నిర్లక్ష్యం చేయబడుతుంది.
- క్రికెటర్ అంబటిరాయుడికి అన్యాయం జరిగే అవకాశం ఉంది. జాగ్రత్తలు అవసరం.
- ప్రకృతి కన్నెర్ర వల్ల తీవ్రనష్టం (ఒరిస్సా).
- భారతసైన్యం పట్ల దేశప్రజలలో అభిమానం పెరుగుతుంది.
- భారత సైన్యానికి చేతినిండా పని. (గ్రహగతులు సూచిస్తున్నాయి).
- సరిహద్దుల్లో ఉద్వేగభరితమైన వాతావరణం శృతిమించి రాగానపడుతుంది.
- సైనికుల త్యాగాలు తప్పవు.
- ప్రపంచవ్యాప్తంగా ఐ.ఎస్.ఐ.ఎస్. దారుణాలు – అంతులేని మారణకాండ – ఆత్మాహుతిదాడులు.
- ఇంగ్లాండ్ క్రికెట్ టీమ్‌కి ప్రపంచ ప్రఖ్యాతి.
- క్రికెట్‌లో ఆస్ట్రేలియాకు చేదు అనుభవాలు.
- ఉల్లి ఘాటెక్కుతుంది. డబ్బులు పెట్టినా దొరకని పరిస్థితి (కొంతకాలం).
- మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల టీమ్ ఇండియాకు చేదు అనుభవాలు, విమర్శలు వస్తాయి.



శంభోమహాదేవ

## జాతకాలు - జీవితాలు

**(నూటికి నూరుపాళ్ళు ఇవి యధార్థ సంఘటనలు)**

*ప్రియమైన పాఠకులకు....*

**ములుగు రామలింగేశ్వర వరప్రసాదు మనవి**

అయ్యలారా, అమ్మలారా గ్రహగతులు జీవితంలో ఎలాంటి ఫలితాలు ఇస్తాయో స్టార్ మా టీవీలో తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి మీ ప్రోత్సాహం, ఆదరణ లభించడం నా పట్ల మీకు ఉన్న అభిమానాన్ని తెలియజేస్తున్నాయి. చాలా మంది సూచనల మేరకు అందరికీ అర్థమయ్యేలాగా, సన్నివేశాత్మకంగా వ్రాయుట వలన అందరికీ అర్థమవుతాయి. "గతంలో మీరు విడుదల చేసిన గ్రంథాలలో సంస్కృత పదాలు, జ్యోతిషశాస్త్రపరమైన భాష కొందరికి అర్థం కాలేదు, అయినా ఆస్వాదించారు. మీ మీద ఉన్న అభిమానంతో భవిష్యత్ రచనలు చిన్నపిల్లలకు కూడా అర్థమయ్యేలా సన్నివేశాలు – సంభాషణలు ఉండేలాగా వ్రాయండి, అప్పుడు అందరికీ అర్థమవుతాయి. మీ ఆశయం నెరవేరుతుంది. జ్యోతిషం, గ్రహాలు, ఉపగ్రహాల ఫలితాలు అందరికీ తెలుస్తాయి అని సూచించారు". అందువలన వీలైనంత వరకు అందరికీ అర్థమయ్యేలా వ్రాయడానికి ప్రయత్నం చేశాను. మీరందరూ అభిమానించి ఆదరిస్తారని భావిస్తున్నాను.

జ్యోతిషశాస్త్ర నిబంధనలను అనుసరించి పేర్లు, ప్రదేశాలు, ఊళ్ళ పేర్లు మార్చి వ్రాయడం జరిగింది.

*అందరికీ కృతజ్ఞతలు*



**ఈ పంచాంగాన్ని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారి దివ్యపాదారవిందములకు సమర్పించుచున్నాను.**

**అత్యంత మహిమాన్వితుడైన కురవి వీరభద్రస్వామి వారిని దర్శించండి, ఒకరోజు నిద్ర చేయండి. అన్ని రకాల కష్టాలు, దరిద్రాలు, దుష్టశక్తులు దూరమైపోతాయి. అన్ని సమస్యలు తీరుతాయి. సంతానప్రాప్తి కలుగుతుంది. దీక్ష తీసుకుని తరించండి.**

జాతకాలు – జీవితాలు

## దురభ్యాసాలు

నాగరాజు బి.ఎ వరకు చదువుకున్నాడు, మంచి స్థితిపరుడు. సం॥రానికి ఒక పాతిక లక్షల వరకు స్థిరాస్తులపైన రాబడి వస్తుంది. భార్యపేరు సునంద. **ఈమె జాతకంలో నీచబడిన రవి మహర్దశ నడుస్తోంది. నాగరాజు జాతకంలో నీచబడిన కుజమహర్దశ నడుస్తోంది.** నాగరాజు గుఱ్ఱపు పందాలకు బానిస అయ్యాడు. రోజంతా గుఱ్ఱపు పందాల గురించి ఆలోచన, ఇతర విషయాలేవీ పట్టించుకోకపోవడం జరుగుతోంది. రెండు సంవత్సరాలు గడిచేసరికి ఆస్తులు కరిగిపోయాయి. ఇక అప్పులు చేయడం ప్రారంభించాడు. పరిస్థితి తెలుసుకున్న సునంద వాళ్ళ నాన్నకు విషయాలన్నీ తెలియజేసింది. వాళ్ళనాన్న జాలయ్య అల్లుడైన నాగరాజుతో ముఖాముఖీ మాట్లాడాడు. నాగరాజు తన బలహీనతను ఒప్పుకున్నాడు. స్నేహితుల మాటలు నమ్మి తాను నష్టపోయానని సలహాలు చెప్పే పెద్దలు ఎవరూ కూడా లేకపోవడం నా దురదృష్టం అన్నాడు. ఇంకా వస్తాయి, ఇంకా వస్తాయి అనే ఆశతో డబ్బులు కుమ్మరించాను. ఏ రకమైనటువంటి ప్రయోజనం లేదు. నేను పందెం కాసిన ఏ గుఱ్ఱం కూడా విజయం సాధించలేదు. దురదృష్టం వెన్నాడుతుంది. నా డబ్బులు నాకు వస్తే గుఱ్ఱపు పందాలు మానేయాలని అనుకుంటున్నాను అని మనసులో మాట చెప్పాడు. అంతా విని జాలయ్య గుఱ్ఱపు పందాల విశేషలన్నీ తెలుసుకున్నాడు. నేను నువ్వు పోగొట్టుకున్న డబ్బులు తిరిగి వచ్చే విధంగా చేస్తాను. మళ్ళీ నువ్వు గుఱ్ఱపు పందాల జోలికి వెళ్లకూడదు. సరేనన్నాడు నాగరాజు. ఓ మంచిరోజు చూసుకుని గుఱ్ఱపు పందాలు ఆడటానికి బయలుదేరారు. జాలయ్య మహా మాంత్రికుడు, తాంత్రికుడు. మంచి ఉపాసన బలం కల మంత్రవేత్త. పెద్దమొత్తంలో డబ్బులుపెట్టాలని నాగరాజు ఆలోచించాడు. జాలయ్య ఒకటే మాట చెప్పాడు. ఎవరి దృష్టి పడకుండా అసలు గెలవదనుకున్న గుఱ్ఱం మీద డబ్బులు కాయమన్నాడు. గుఱ్ఱపు పందాలు ప్రారంభమయ్యాయి. అన్ని గుఱ్ఱాలు దౌడు తీస్తున్నాయి. నాగరాజు పందెం కాసినటువంటి గుఱ్ఱం చాలా నిదానంగా పరుగెత్తుతుంది. నాగరాజు ఆందోళనపడ్డాడు. జాలయ్య ఆందోళనపడవద్దని సైగ చేశాడు. వెంటనే వారాహి మంత్రం జపించాడు. ఆ దేవతకు చెప్పాల్సింది చెప్పాడు. ఆ సంభాషణ ఒక జాలయ్యకి, అమ్మవారికి తప్ప ఎవరికీ తెలియదు. మిగతావాళ్ళకు కనబడదు, వినబడదు. నిప్పులు కురిపించేటటువంటి మండుతున్న ఒక కట్టెను వారాహి గుఱ్ఱం తోకన పెట్టింది. గుఱ్ఱం బెంబేలెత్తిపోయింది. ఆ మంటలకు విపరీతంగా భయపడిపోయింది. ఎవరూ ఊహించనివిధంగా వాయువేగ, మనోవేగాలతో అన్నీ గుఱ్ఱాలను దాటి టార్గెట్‌ను చేదించింది. నాగరాజుకి జాక్‌పాట్ తగిలింది. ఆ గుఱ్ఱం ఆ విధంగా పరుగెత్తడం ఏమిటీ అని అందరూ ఆశ్చర్యానికి లోనయ్యారు. మూడు నెలల తర్వాత మరో మహాపట్టణంలో గుఱ్ఱపు పందాలు ఆడటానికి బయలుదేరారు జాలయ్య, నాగరాజు. ఈ ఒక్కటే ఆట ఆడి నువ్వు గుఱ్ఱపు పందాలు మానెయ్యాలి అనే షరతుతో ముందుకు వెళ్ళారు. ఓ మాదిరిగా పరుగెత్తే గుఱ్ఱం మీద పెద్దమొత్తంలో డబ్బులు కాసాడు నాగరాజు. అన్నీ గుఱ్ఱాలు ముందుకు వెళ్తున్నాయి. నాగరాజు పందెం కాసిన గుఱ్ఱం మధ్యస్థంగా పరుగెత్తుతుంది. వెనుకంజలో ఉంది. అప్పుడు జాలయ్య చెప్పాడు నాగరాజుతో ముందు వేగంగా పరుగెత్తుతున్న గుఱ్ఱాలకి పులులు, సింహాలు కనబడేటట్లుగా చేస్తాను, దాంతో అవి ముందుకు పరుగెత్తలేవు. నువ్వు పందెం కాసిన గుఱ్ఱానికి మాత్రం ఆ పులులు, సింహాలు కనబడవు. అని చెప్పాడు, అదేవిధంగా మంత్రప్రయోగం చేశాడు. దౌడ్ తీస్తున్న గుఱ్ఱాలకి ఎదురుగుండా పులులు, సింహాలు కనబడడంతో బెంబేలెత్తిపోయాయి. వెనక్కి తిరిగాయి. ఆ వేగంతో కిందపడిపోయాయి. జాకీలు కూడా కిందపడ్డారు. కొన్ని గుఱ్ఱాలకి కాళ్ళు విరిగాయి. జాకీలకు దెబ్బలు తగిలాయి. కొంతమంది స్పృహతప్పి పడిపోయారు. నాగరాజు పందెంకాసిన గుఱ్ఱం మాత్రం అనుకున్న టార్గెట్ చేరుకుంది. నాగరాజుకి మళ్ళీ జాక్‌పాట్ తగిలింది. పోగొట్టుకున్న డబ్బు అంతా వచ్చేసింది. మంచి వ్యాపారం పెట్టుకున్నాడు. పద్ధతిగా జీవిస్తున్నాడు. **నీచబడిన కుజమహర్దశ వెళ్ళిపోయి రాహుదశ ప్రారంభమైంది. భార్య సునంద జాతకంలో కూడా రవి మహర్దశ వెళ్ళిపోయి, ఉచ్చస్థితిలో ఉన్న చంద్రమహర్దశ ప్రారంభమైంది.** వాళ్ళకి మగపిల్లవాడు జన్మించాడు. గ్రహగతులు అనుకూలంగా ఉంటే ఎవరో ఒకరు వచ్చి రక్షిస్తారు.

* * * * *

www.mulugu.com
చూడండి.

## ద్వేషం

కళ్యాణి, సుందరేష్ వీళ్ళిద్దరికీ వివాహం జరిగింది. ఇద్దరూ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు. అందుచేత ఎక్కువకాలం లీవ్ లభించలేదు. వారం రోజులు మాత్రమే సెలవిచ్చారు. తల్లిదండ్రులు, అత్తమామలు, అటువైపు, ఇటువైపు బంధువులు నానాహడావిడి చేసి, వివాహం అద్భుతంగా చేశారు. అన్ని లాంఛనాలు పూర్తయిన తర్వాత స్వంత సుందరేష్, కళ్యాణి అమెరికా వెళ్ళారు. అక్కడ కాపురం పెట్టారు. ప్రతి విషయంలోనూ కళ్యాణి విచిత్రంగా ప్రవర్తించేది. మాట్లాడడం, చక్కగా వండిపెట్టడం భోజనం చేసేటప్పుడు దగ్గర కూర్చోవడం, అన్నీ బాగుండేవి. ఎటోచ్చి రాత్రిపూట మీద చేయివేస్తే ఆవేశంతో ఊగిపోయి చొక్కాలు, పరుపులు, దిండ్లు చింపేసేది. ఓ బీభత్సకాండ సృష్టించేది. సుందరేష్‌కి ఇదేమీ అర్థంకాలేదు. రోజూ రాత్రిపూట దెబ్బలు తినడం భరించలేక మరొక గదిలో పడుకునేవాడు. కళ్యాణి చీరలు, జాకెట్లు ఓ చోట ఆరేసేది, వాటి పక్కన సుందరేష్ బట్టల్ని ఆరేసేది కాదు, మరొక చోట ఆరేసేది. తర్వాత అదికూడా మానేసి, నీ బట్టలు నువ్వే ఉతుక్కో లేకపోతే బయట ఎక్కడైనా ఇచ్చుకో అని చెప్పింది. తన జీతం మొత్తం సుందరేష్‌కే ఇచ్చేది. కాలం దొర్లుతుంది. వాళ్ళ పెళ్ళిరోజు వచ్చింది. పెళ్ళిరోజున అందరినీ పిలిచారు, ఫంక్షన్ చేసుకున్నారు. ఆ రోజు రాత్రి సుందరేష్ కళ్యాణిని గట్టిగా వాటేసుకున్నాడు. ఎంత గింజుకున్నా పట్టు వీడలేదు సుందరేష్. కళ్యాణి పక్కనే ఉన్న రూళ్ళకర్రని సుందరేష్ మీద ఎదురుదాడి చేసింది. ఆ దాడిలో సుందరేష్‌కు తలమీద గట్టి దెబ్బతగిలింది. తర్వాత ఎవరో ఫోన్‌చేసి చెప్పినట్టున్నారు. పోలీసులు వచ్చి విచారణ చేసి సుందరేష్ మీద రేప్‌కేసు రిజిష్టర్ చేశారు. సుందరేష్ వాళ్ళ అమ్మానాన్నకి, అత్తమామలకి ఫోన్ చేసి అర్జంటుగా రమ్మని చెప్పాడు. సుందరేష్‌ని మూడురోజులు లాకప్‌లో ఉంచి తాత్కాలికంగా విడుదల చేశారు. సరే బంధువులంతా కూర్చోని విషయం ఏమిటని చర్చించారు. కళ్యాణిని అడిగారు నీకు సుందరేష్ నచ్చలేదా ? వేరే పెళ్ళి చేసుకుంటావా ? అని డైరెక్ట్‌గానే అడిగారు. కళ్యాణి చెప్పింది సుందరేష్‌నే కాదు నేను ఏ మగవాడిని నేను

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి. కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పెళ్ళిచేసుకోను. మగవాళ్ళు నా ఒంటిమీద చేయివేస్తే నాకు హై-బిపి వస్తుంది. ఆ సమయంలో నేను ఏం చేస్తున్నానో నాకే తెలియదు. భార్యాభర్తల మధ్య శారీరక అనుబంధం నాకు ఇష్టం లేదని స్పష్టంగా చెప్పింది. **కళ్యాణి జాతకంలో నీచబడిన రవిమహర్దశ నడుస్తోంది. సుందరేష్ జాతకంలో నీచబడిన కేతుమహర్దశ నడుస్తోంది.** అందరూ కలిసికట్టుగా ఒక నిర్ణయం తీసుకున్నారు. వీళ్ళిద్దరూ విడాకులు తీసుకోవడం మంచిదని నిర్ణయించారు. గ్రహగతులను అనుసరించి కళ్యాణికి ఎన్నో మంచి అవకాశాలు కలిసి వచ్చినప్పటికీ వివాహ జీవితం మీద ఆసక్తి లేకపోవడం తిరుగులేనటువంటి గ్రహస్థితి ప్రభావం. పురుషద్వేషం ఏర్పడి ఒంటరిగా బ్రతకాలని, ఒంటరిగా ఉండాలని నిశ్చయించుకుంటారు. సుందరేష్ జాతకాలు చూసుకుని సిద్ధాంతుల సూచనల మేరకు రెండవ వివాహం చేసుకున్నాడు. **సుందరేష్ జాతకంలో మంచిస్థితిలో ఉన్న శుక్రమహర్దశ ప్రారంభమైంది.**

www.mulugu.com చూడండి.

* * * * *

## అహంభావం

కళ్యాణ్ చక్రవర్తి జమీందార్. ధనవంతుడినని అతడికి గర్వం ఎక్కువ. అతని పక్కన అంతా భజనపరులు ఉంటారు. బయటి ప్రపంచంలో జరుగుతున్న విషయాలు కళ్యాణ్‌చక్రవర్తికి తెలియకుండా వ్యసనాలపాలు చేశారు. కళ్యాణ్‌చక్రవర్తి కూడా చాలా గర్విష్టి, అహంబావి. అతని కంట్లోపడితే ఏ ఆడపిల్లకైనా పతనం తప్పదు. సామదానబేధ దండోపాయాలను ఉపయోగించి, తాను అనుకున్న ఆడపిల్లను లొంగదీసుకునేవాడు. అతని అరాచకాలన్నీ కూడా అందరికీ తెలిసినప్పటికీ ఎవరూ ఏమీ చేయలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. రోజురోజుకీ అతని అహంభావం పెరుగుతుంది. అకృత్యాలు ఎక్కువవుతున్నాయి. అతని జోలికి వెళ్ళే ధైర్యం లేక అందరూ మౌనంగా ఉన్నారు. కళ్యాణ్‌చక్రవర్తి జాతకంలో ఉచ్ఛస్థితిలో ఉన్న చంద్రమహర్దశ నడుస్తోంది. ఓ రోజు కారులో వెళ్తుంటే ఒక అప్సరస లాంటి అమ్మాయి ఎదురుపడింది, ఆ అమ్మాయి పేరు రాధిక, **ఆమె జాతకంలో శని మహర్దశ నడుస్తోంది.** రాధికను లొంగదీసుకోవడానికి ఎన్నోరకాలుగా ప్రయత్నాలు చేశాడు. ఏ ప్రయత్నం ఫలించలేదు. పక్కనున్న భజనపరులు అనేకరకాల దిక్కుమాలిన సలహాలు చెప్పారు. చివరికి పెళ్ళిచేసుకుంటానని చెప్పినా రాధిక అంగీకరించలేదు. వాళ్ళకి ఘాటుగా సమాధానం చెప్పి పంపించింది. రాధిక సౌందర్యం ప్రశాంతమైనటువంటి ముఖం కళ్యాణ్‌చక్రవర్తికి నిద్రలేకుండా చేస్తున్నాయి. మద్యపానం పెరిగింది. ఉదయం నుండి రాత్రి వరకు తాగటమే. ఎప్పుడో అర్ధరాత్రి పూట ఓ ముద్ద తిని తెల్లవారుజామున పడుకొని పొద్దుపోయి నిద్రలేచేవాడు. ఇక భజనపరులు స్నేహితులు కలిసి ఒకేఒక సలహా చెప్పారు. రాధికను ఒకసారి లొంగదీసుకుంటే ఆ అమ్మాయి సాంప్రదాయాలను పాటించే స్త్రీ కాబట్టి నీతోటే తాళి కట్టించుకుంటుంది. ఇదొక్కటే మార్గమని చెప్పారు. ఎందుకైనా మంచిదని సిద్ధాంతిగారికి జాతకం చూపించాడు కళ్యాణ్‌చక్రవర్తి. ప్రస్తుతం నడుస్తున్న దశ బాగాలేదు, శాంతిక్రతువులు చేయించండి, ఇది ప్రమాదకరమైనటువంటి దశ అని చెప్పాడు సిద్ధాంతి. దానిని పెద్దగా పట్టించుకోలేదు కళ్యాణ్‌చక్రవర్తి. మద్యపానం పనిచేయట్లేదు. ఎంతతాగినా నిషా ఎక్కట్లేదు. డ్రగ్స్‌ని ఆశ్రయించాడు, డ్రగ్స్‌కి బాగా అలవాటుపడ్డాడు. ఒకరోజు రాత్రి అందరూ కలిసి రాధికను బలవంతంగా కాళ్ళు, చేతులు కట్టేసి గెస్ట్‌హౌస్‌కి తరలించారు. అక్కడ కళ్యాణ్‌చక్రవర్తి రాధికపై అత్యాచారం చేశాడు. ఆ విధంగా మూడు రోజులు జరిగింది. కళ్యాణ్‌చక్రవర్తికి మనశ్శాంతి లభించింది. రాధికకు జీవితం మీద విరక్తి కలిగింది. అక్కడే ఉరేసుకుని చనిపోయింది. నలుగురికి తెలిస్తే ఇబ్బంది అని ఊరుబయట శవాన్ని పాతిపెట్టారు. ఎవరు ప్రశ్నించడానికి వీలులేని పరిస్థితి. ఎందుకంటే ఆ పొలాలన్నీ కూడా కళ్యాణ్‌చక్రవర్తివే. **కళ్యాణ్ చక్రవర్తి జాతకంలో రవి మహర్దశ ప్రారంభమైంది. అతని లగ్నానికి రవి వ్యయాధిపతి. పైగా వరుణగ్రహం (ఉపగ్రహం) తో కలిసి ఉన్నాడు.** డ్రగ్స్ తీసుకోవడం ఎక్కువైంది. ఆరోగ్యం క్షీణించింది. కీలకమైన విషయం ఏమిటంటే రాధిక ఉరివేసుకుని చనిపోయింది ఆదివారం, అమావాస్య. ఆదివారం అమావాస్య రోజున పైశాచిక బలం ఎక్కువగా ఉంటుంది. కళ్యాణ్‌చక్రవర్తి జాతకంలో గ్రహగతులు బాగాలేవు. రాధిక పిశాచంగా మారి కళ్యాణ్‌చక్రవర్తిని నాశనం చేసే ప్రయత్నాలు చేస్తుంది. మరి ఎన్నో రకాలుగా మానభంగాలు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితి ఎంతమందికి వచ్చింది, ఎవరికీ ఏమీరాలేదు. ఇక్కడ ఎందుకనీ ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఆదివారం అమావాస్య, ఆత్మహత్య ఇది తీవ్రమైనటువంటి విషయం. కళ్యాణ్‌చక్రవర్తి ఆస్తులన్నీ కరిగిపోతున్నాయి. భారీనష్టాలు వచ్చాయి. అన్నదమ్ములు వాటాలు పంచుకున్నారు. కళ్యాణ్‌చక్రవర్తిని అందరూ దూరంగా పెట్టారు. ఒకరోజు డ్రగ్స్ బాగా తీసుకుని డ్రైవింగ్ చేసుకుంటూ పట్టణం వెళ్తున్నాడు. రాధిక ఆత్మ ఇదే మంచి సమయమని భావించింది. కళ్యాణ్‌చక్రవర్తి ఆవహించి కారు శరవేగంతో వెళ్ళేలా చేస్తోంది. ఎదురుగుండా వస్తున్న లారీకి రాంగ్‌రూట్‌లో వెళ్ళి ఢీకొంది. కళ్యాణ్‌చక్రవర్తి, అతని స్నేహితులు నలుగురూ అక్కడికక్కడే మరణించారు. చనిపోయిన ఆ నలుగురు కూడా రాధిక విషయంలో కళ్యాణ్‌చక్రవర్తిని రెచ్చగొట్టిన వాళ్ళే, సలహాలు ఇచ్చినవాళ్ళే. ఆ రోజు (యాక్సిడెంట్ అయిన రోజు) కూడా ఆదివారం అమావాస్య. **కళ్యాణ్‌చక్రవర్తికి రవి మహర్దశ నడుస్తోంది. ఉపగ్రహమైన వరుణ గ్రహంతో రవి కలిసి ఉండటం వల్ల** మితిమీరిన ఆత్మవిశ్వాసంతో, అహంభావంతో నిండుజీవితాన్ని బలి చేసుకున్నాడు. ఆడదాని ఉసురు ఆరు తరాలకు తగులుతుంది.

www.mulugu.com చూడండి.

* * * * *

## గ్రహాలు అబద్ధం చెప్పవు

స్వరాజ్యరావుకి నాలుగువేల గజాల స్థలం ఉంది. అందులో ఇల్లు కట్టుకుందామని ముహూర్తం కోసం సిద్ధాంతి గారిని సంప్రదించాడు. ముహూర్తం పెట్టే సందర్భంగా స్వరాజ్యరావు జాతకం పరిశీలించడం జరిగింది. నీ జాతకం ప్రకారం నీకు నిధి దొరికే అవకాశం ఉంది. తద్వారా నువ్వు మంచి ధనవంతుడివి అవుతావని చెప్పి శంఖుస్థాపన ముహూర్తం వ్రాసి ఇచ్చారు. సిద్ధాంతి గారి మాటలు విన్నప్పటి నుండి స్వరాజ్యరావు గాలిలో తేలిపోతున్నాడు. నిధి దొరికినట్లే సంబరపడిపోతున్నాడు. ఓ శుభముహూర్తాన స్థలంలో

ఈశాన్య ప్రాంతంలో తవ్వించాడు. నిధి ఏమీ కనబడలేదు. ఆగ్నేయంలో తవ్వించాడు నిధి ఏమి దొరకలేదు. డబ్బులు బాగా ఖర్చుపెట్టాడు, అనేకచోట్ల తవ్వకాలు జరిపించాడు. స్వరాజ్యరావుకి విసుగొచ్చేసింది. ఆశ చావక నైఋతి భూభాగంలో తవ్వించాడు. మూడు రోజులు తవ్వకాలు జరిగిన తర్వాత నాలుగోరోజు తవ్వుతుంటే కంగుమని ఒక శబ్దం వినబడింది. అలా కొంచెంసేపు తవ్వగానే ఒక రాగితో చేసినటువంటి పురాతనమైనటువంటి పెట్టె దొరికింది. ఆ పెట్టెను భద్రపరచి అర్ధరాత్రిపూట తాళం పగలగొట్టి చూశాడు. అందులో పురాతనమైనటువంటి గ్రంథాలు శిథిలావస్థలో ఉన్నవి కనిపించాయి. తెల్లవారగానే ముఖ్యమైన మిత్రులకు ఆ పెట్టెను, పుస్తకాలను చూపించాడు. నిపుణులైన వాళ్ళు కూడా పరిశీలించారు. స్వరాజ్యరావు ఇవి ఆయుర్వేద వైద్యానికి సంబంధించిన పుస్తకాలు అవి కూడా సక్రమంగా లేవు. బాగా చెడిపోయాయి. ఈ పెట్టెలో ఏ రకంగా కూడాను నిధులకు సంబంధించిన వివరాలేవీ లేవు. కాకపోతే ఇది రాగిపెట్టె కాబట్టి తూకానికి అమ్ముకోవచ్చు. అంతకుమించి ప్రయోగం లేదని తేల్చిచెప్పారు. ఈ విషయం ఆ నోట ఆ నోట పాకి స్వరాజ్యరావు నిధులకోసం ప్రయత్నిస్తున్నాడని తెలిసి అందరూ నవ్వుకోవడం ప్రారంభించారు. ఎక్కడ నలుగురు కలిసినా దీని గురించే చర్చ. అందరూ హేళనగా నవ్వుకోవడం జరుగుతుంది. కొంతమంది ముఖం మీదనే అడుగుతున్నారు. నిధులేమీ దొరకలేదా ? అని ఈ నిధుల తవ్వకాలు జరిపి స్వరాజ్యరావు నవ్వులపాలయ్యాడు. చాలా మొత్తంలో డబ్బులు ఈ తవ్వకాలకు ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఉన్న స్థలంలో ఇల్లు కట్టుకోపోగా తవ్వుకోవాల్సి వచ్చింది. ఇక గుంటలు పూడ్చేద్దామని నిర్ణయించుకున్నాడు. సిద్ధాంతి నా కొంపముంచాడు. నన్ను నవ్వులపాలు చేశాడు. ఇల్లు, ఒళ్ళుగుల్లైపోయిందని తిట్టుకున్నాడు. ఈ కథ ఇలా నడుస్తుండగా ఢిల్లీ నుండి వాళ్ళ బావమరిది రజినీకాంత్ వచ్చాడు. రజినీకాంత్ డిఫెన్స్ సర్వీస్‌లో ఓ పెద్ద ఉద్యోగి. చెల్లెలు సృజనా అంటే ఎంతో ప్రాణం. సృజనా వాళ్ళ అన్నయ్యకి ఈ తవ్వకాలు నిధులు వీటి గురించి మొత్తం చెప్పింది. ఇల్లు కట్టుకుందామనుకున్న డబ్బుల్ని మీ బావ నాశనం చేశాడని చెప్పింది. మరుసటి రోజు స్వరాజ్యరావు, సృజన, రజినీకాంత్ ముగ్గురు స్థలం దగ్గరకు వెళ్ళారు. స్వరాజ్యరావు లోలోపల చాలా బాధపడుతున్నాడు. ఓ చోట నిశ్చలంగా నిలబడి ఉన్నాడు. రజినీకాంత్ ఆ తవ్వకాలన్నింటినీ పరిశీలించాడు. చాలా ఆశ్చర్యపోయాడు. ఒకటికి రెండుసార్లు పరీక్షించాడు. స్వరాజ్యరావు, సృజనతో చెప్పాడు ఇది బంగారం కంటే విలువైనటువంటి యురేనియం నిల్వలు ఈ స్థలంలో పుష్కలంగా ఉన్నాయి. ప్రభుత్వమే కొనుగోలు చేసి, మీకు ఇవ్వవలసిన వాటా ఇస్తుంది. రజినీకాంత్ చెప్పినట్లే జరిగింది. భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని స్వరాజ్యరావుకి ఎప్పటికప్పుడు రావలసిన డబ్బులు ఇచ్చేసింది. దాంతో స్వరాజ్యరావు అపరకుబేరుడయ్యాడు. గ్రహగతుల్ని పరిశీలించడంలో ఏదైనా పొరపాటు జరిగితే ఆ ఫలితం తప్పవచ్చు. సక్రమంగా పరిశీలించి చెబితే ఆ జోస్యం ఎప్పుడు తప్పుపోదు, గ్రహాలు అబద్ధం చెప్పవు.

www.mulugu.com
చూడండి.

శంభోమహాదేవ

## స్త్రీ ధనాన్ని ఆశించరాదు.... ఎందుకనీ ?

పరుల ధనాన్ని ఆశించటం మహాపాపం. స్త్రీ ధనాన్ని అపహరిస్తే ఆ పాపం మామూలు పాపం కన్నా పదిరెట్లు ఎక్కువ అగును. స్త్రీలు మగవారివలె బోగులు కాదు. వారి ధనాన్ని సంతానం కోసమూ, కుటుంబం కోసమూ, దైవకార్యాల కోసమే ఖర్చు చేస్తారు. అట్టి ధనాన్ని అపహరించటమూ, ఋణం తీసుకొని తిరిగి ఇవ్వకపోవడం పాపాలన్నింటిలో కెల్లా మహాపాపము.

## పిల్లలు పుట్టని వారిని రావిచెట్టుకు ఎందుకు ప్రదక్షిణలు చేయమంటారు ?

పిల్లలు కలగనివారిని రావిచెట్టుకు ప్రదక్షిణలూ, తీర్థయాత్రలూ చెయ్యమంటారు. తీర్థయాత్రలు చెయ్యటం ద్వారా అలసిపోతారు. దానికి తోడు ప్రశాంతత లభిస్తుంది. మానవ సహజమైన ఆర్థిక బాధలూ, వ్యాపార వ్యవహారాల గూర్చి పెద్దగా పట్టించుకోకపోవటం వల్ల మనసు తేలికపడుతుంది. తర్వాత ఇద్దరూ ఎక్కువసార్లు ఏకమవ్వడం వల్ల సంతానం కలిగే అవకాశం ఎక్కువ. అలాగే రావిచెట్టుకు ప్రదక్షిణలు చెయ్యటం ద్వారా సంతానం కలగకపోవడానికి కారణమైన దోషాలని రావిచెట్టు గాలి తొలగిస్తుంది.

## సహపంక్తి భోజనాలందు అందరూ ఒకేసారి లేవాలని ఎందుకు చెబుతారు ?

సహపంక్తి భోజనానికి కూర్చున్న అందరివీ ఒకే జీవన ప్రమాణములు అయి ఉండవు. మంచీ, చెడు అలవాట్లతో రకరకాల వాళ్ళు ఉంటారు. వారి వారి శరీరాల్లో విద్యుత్ వారివారి శరీరపు శక్తి ప్రకారం పనిచేస్తుంది. సహపంక్తిలో కూర్చున్నప్పుడు దాదాపు శరీరపు భాగాల విద్యుత్ నియంత్రణ ఒకే రకంగా ఉంటుంది. శక్తిహీనుడైన వ్యక్తి ముందుగా లేచాడనుకుందాం. అతడు శక్తిహీనుడైతే మిగతావారి శక్తి ఎంతో కొంత లాగేసుకుంటాడు. అయినా ఆహారమూ, నిద్రా, సంభోగము మూడింటికి అడ్డు అవసరం.

## వివాహ వేడుకల్లో స్నాతకము ఎందుకు చేస్తారు ?

దీనినే సమావర్తనము అనికూడా అంటారు. బ్రహ్మచర్య కాలంలో ధర్మవిధులను సకాలంలో చేయకుండా అనగా, భోజన విధులూ, స్నానమూ, జందెము ధరించకపోవుటా, ఇత్యాది వాటితో పాటు జూదమూ, మద్యమూ, పరస్త్రీతో సంభాషణలూ, అసభ్య గీతాలను వినుటా, ఇటువంటి ఎన్నోవాటి ద్వారా దోషములు కలుగుతాయి. అట్టివన్నీ పోవడానికి చేసేదే స్నాతకము. తెలిసీ తెలియక చేసిన అన్నిదోషములూ ఈ స్నాతకము ద్వారా సమసిపోతాయి.

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి. కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శంభోమహాదేవ

# ఆయుర్ధాయం

www.mulugu.com చూడండి.

విశ్వేశ్వరయ్య, శమంతకమణికి ఏకైక కుమారుడు చి॥ మాధవ్. ఆ పిల్లవాడి వయస్సు ఐదు సంవత్సరాలు. జాతకంలో శని మహర్దశ నడుస్తోంది. కాలం దొర్లుతుంది. మాధవ్‌కి జ్వరం వచ్చింది. వాంతులు చేసుకున్నాడు. పిల్లవాడిని హాస్పటల్‌లో చూపించారు. అది పెద్ద కార్పోరేట్ హాస్పటల్. ప్రాబ్లమ్ ఏమిటో నిర్ధారించకుండా అన్నిరకాల టెస్టులు చేయించారు. చివరికి ఇది టైఫాయిడ్ అని తేల్చారు. వైద్యానికి చాలా ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. విశ్వేశ్వరయ్య తను దాచుకున్న డబ్బు, అప్పులు చేసినవి మొత్తం పదిలక్షల వరకు ఇచ్చాడు. డాక్టర్ డబ్బులిచ్చిన రోజున పిల్లవాడిని చూసేవాడు. ఆ విధంగా ట్రీట్‌మెంట్ కొనసాగుతుంది. ఏవో మందులు వేస్తారు. ఇంజక్షన్ చేస్తారు. అవి ఏమిటని అడిగితే చెప్పరు. జ్వరం రోజురోజుకి ఎక్కువవుతుంది. పిల్లవాడు బలహీనపడిపోతున్నాడు. తల్లిదండ్రుల ఆందోళన ఎక్కువైంది. సిద్ధాంతి గారిని కలిసారు, సిద్ధాంతిగారు ఇబ్బంది ఏమీలేదు, **శని మహర్దశ నడుస్తోంది, ఆయుర్ధాయం ఉంది, ఆందోళన చెందవద్దు అని చెప్పారు.** విశ్వేశ్వరయ్య బంధువులు, మిత్రులు అండదండగా ఉన్నారు. ఒకరోజు పొద్దున్నే డాక్టర్ ఆదిత్య (ఈ పిల్లవాడికి ట్రీట్‌మెంట్ చేస్తున్న డాక్టర్) చావుకబురు చల్లగా చెప్పాడు. మా ప్రయత్నం మేము చేశామమ్మ పిల్లవాడు చనిపోయాడు. డబ్బులు కట్టి బాడి తీసుకువెళ్ళండి అని చెప్పాడు. మేము మధ్యతరగతి వాళ్లము, పేదవాళ్ళము మా యందు దయచూపించండి, ఇప్పటికే పదిహేను లక్షల వరకు కట్టామని కాళ్ళవేళ్ళపడ్డారు. డా॥ ఆదిత్య ససేమిరా అన్నాడు. డబ్బులు కడితే కానీ బాడీ ఇవ్వనని చెప్పాడు. చివరికి మధ్యవర్తులు అందరూ కలిసి ఒకమాట అనుకున్నారు. చేతికి ఉన్న నాలుగు గాజులు ఇచ్చి, ప్రామిసరి నోటు వ్రాసి, బిడ్డ శవాన్ని తీసుకుని వచ్చారు. భార్యాభర్తలు ఇద్దరూ దారాపాతంగా ఏడ్చారు. వాళ్ళ విషాదానికి అంతులేదు. ఇక మధ్యాహ్న సమయానికి స్మశాన వాటికలో మృతదేహాన్ని పూడ్చిపెట్టడానికి తవ్వుతున్నారు. ఇంతలో వర్షం వచ్చింది. ఆ వర్షం చినుకులు ఎప్పుడైతే డెడ్‌బాడిమీద పడ్డాయో దాంతో పిల్లవాడిలో చలనం వచ్చింది. అక్కడే ఉన్న ఆర్.యం.పి డాక్టర్ పల్స్ చూసి, పిల్లవాడు బతికే ఉన్నాడని చెప్పారు. ఇక వెంటనే పిల్లవాడిని మోసుకుంటూ, పరిగెత్తుకుంటూ ప్రజావైద్యశాలకు వెళ్ళారు. అక్కడ డా॥ గాంధీ గారు పరీక్షించి, పిల్లవాడికి ప్రాణాపాయం ఏమీలేదు, నాలుగు రోజుల్లో తగ్గిపోతుంది అని టాబ్లెట్లు, ఇంజక్షన్‌లు వ్రాసి ఇచ్చారు. అవి తెచ్చారు, వాడారు. నాలుగు రోజుల తర్వాత పిల్లవాడు ఆరోగ్యంగా లేచి కూర్చున్నాడు. ప్రజావైద్యశాలకు అయిన ఖర్చు 520రూ॥. ఆయుష్కారకుడైన శని బలంగా ఉంటే నడిసముద్రంలో వేసినా ఆ జీవి తిరిగివస్తాడు. **చి॥ మాధవ్ జాతకంలో శని ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. ఆ దశ నడుస్తోంది.** అందుకే అందరి ఊహాలను తలకిందులు చేస్తూ బతికాడు.

* * * * *



**ముఖ్యవిషయం – పాశుపత హోమాలు చేసేటప్పుడు తప్పనిసరిగా లింగతోభద్రమండలి కూటమి వేయాలి.**

శంభోమహాదేవ

# పరివర్తన

www.mulugu.com చూడండి.

మాధవరావు గ్రూప్-1 సర్వీస్‌లో ఉత్తీర్ణుడై ఓ ప్రభుత్వ కార్యాలయంలో ఈ.ఓ గా పనిచేస్తున్నాడు. క్రమశిక్షణ, నీతి, నిజాయితీలకు, తెలివితేటలకు ఇతనే గీటురాయి. ఇతను వచ్చిన తర్వాత ఆఫీస్‌లో అనేక రకాల మార్పులు చేశాడు, ఆఫీస్‌ని క్రమశిక్షణలో పెట్టాడు. ప్రభుత్వానికి వచ్చేటువంటి ఆదాయాన్ని రెట్టింపు చేశాడు. ఒకొకప్పుడు రాత్రి పన్నెండు, ఒంటిగంట వరకు కార్యాలయంలోనే ఉండేవాడు. ఫైల్స్ అన్నీ కంప్లీట్ చేసి ఇంటికి వెళ్ళేవాడు. మామూలు రోజుల్లో అయితే సాయంత్రం ఐదు గంటలకు ఆఫీస్ నుండి బయలుదేరి ఖచ్చితంగా ఐదున్నర వరకు ఇంట్లో ఉండేవాడు. ప్రతి ఆదివారం భార్యను తీసుకుని సినిమాలకు, షికార్లకు వెళ్ళేవాడు. భార్యకు కావలసినవి అన్నీ కొనిచ్చేవాడు. అన్నింటికి మించి ప్రేమగా చూసేవాడు. ఈ మాధవరావు పనితీరు వల్ల ఆఫీస్‌లో ఒకరిద్దరూ మినహా అందరికీ చాలా కోపంగా ఉంది. గడ్డివాము దగ్గర కుక్కలాగా తాను తినడు, ఇంకొళ్ళను తిననివ్వడు. ప్రతీది రూల్స్, రెగ్యులేషన్స్ అని వాటిని అతిక్రమించ కూడదని తరుచుగా ఆఫీస్ సిబ్బందికి చెప్పేవాడు. ఆఫీస్ సిబ్బంది రకరకాలుగా ప్రయత్నాలు చేశారు, ఇతడిని లోబర్చుకోవడానికి. ఆఫీస్‌లో పార్టీ అని, మద్యం, డ్రగ్స్అలవాటు చేసే ప్రయత్నం చేశారు. జూదంలోకి దించుదామని చూశారు. గుఱ్ఱపు పందాలు అలవాటు చేయాలని చూశారు. దేనికీ లొంగలేదు మాధవరావు. వీటన్నింటికీ తాను వ్యతిరేకినని స్పష్టం చేశాడు. ఇక ఉద్యోగాలకు రాజీనామా చేసి, వెళ్ళిపోవడం మంచిదని దాదాపుగా చాలా మంది నిర్ణయించుకున్నారు. కాలం గడుస్తోంది. మాధవరావు పనితీరులో మార్పులేదు. ఆఫీస్‌లో అందరూ మాధవరావు మీద మంటలుగా ఉన్నారు. ఒంటరిగా దొరికితే చంపేస్తామన్నంత కోపంగా ఉన్నారు. ఒకరోజు ఆఫీస్ సూపరింటెండెంట్, మాధవరావు ముఖ్యులైనటువంటి ఆఫీస్ సిబ్బందితో బార్‌లో కూర్చున్నాడు. అందరూ పూర్తిగా మద్యం సేవించారు. రామనాథం చాలా నిదానస్తుడు. తొందరపడేవాడు కాదు. అతని ఆంతర్యం కూడా బయటపడేది కాదు. మొదటిరోజు బార్‌లో కూర్చున్నా మద్యం అయితే తాగారు కానీ మాధవరావు పడగొట్టేటటువంటి పరిస్థితి, దానికి సంబంధించిన ఆలోచన ఏమీ రాలేదు. మూడవ రోజు తలాకాస్త మద్యం సేవించాక రామనాథం మెల్లగా తన మాస్టర్‌ప్లాన్‌ని చెప్పాడు. ఈ.వో దగ్గర పి.ఎ. కమ్ టైపిస్ట్‌గా పనిచేస్తున్న నళినిని ఒక మూడు నెలలపాటు సెలవు మీద పంపించాలని ఆ తర్వాత టెంపరరీగా టైపిస్ట్ స్థానంలో మన చెప్పుచేతుల్లో ఉన్న అమ్మాయిని అక్కడ నియమించాలని, ఆ అమ్మాయి ద్వారా మనం అనుకున్నది ఈ మూడు నెలల్లో సాధించాలని చెప్పాడు. అందరికీ ఈ ప్లాన్ బాగా నచ్చింది. వీళ్ళతో చేతులు కలిపిన నళిని మా అమ్మకు బాగాలేదని, కుటుంబ బాధ్యత అంతే నాదేనని మా అమ్మకు ఆపరేషన్ చేయించి, కొన్నాళ్ళు అక్కడ ఉండి, అమ్మ ఆరోగ్యం కుదుటపడ్డాక వస్తానని చెప్పింది. మాధవరావు జాలిపడి మూడు నెలలు లీవ్ గ్రాంట్ చేశాడు. తర్వాత మాధవరావు రామనాథం గారిని పిలిచి మనకు టెంపరరీ టైపిస్ట్ కావాలి, నళిని లీవ్‌లో వెళ్తుందని చెప్పాడు. రామనాథం టెంపరరీ టైపిస్ట్ బాధ్యతను నాకు వదిలేయండి, నేను రెండు రోజుల్లో ఎవరో ఒకరిని మాట్లాడుతాను అని చెప్పాడు. రెండు రోజుల తర్వాత వీళ్ళు ముందుగా సిద్ధం చేసుకున్నటువంటి రాధికను టైపిస్ట్‌గా కార్యాలయంలో

ప్రవేశింపజేశారు. రాధిక చాలా అందగత్తె. అంతేగాక మగవాళ్ళని తనచుట్టూ తిప్పుకుని, వాళ్ళకు ఇవ్వాల్సింది ఇచ్చి, వాళ్ళ దగ్గర ఉన్నదంతా దోచుకుంటుంది. మొదట్లో మాధవరావు పెద్దగా పట్టించుకోలేదు కానీ రాధిక గదిలోకి వచ్చినప్పుడు ఓ రకమైన గగుర్పాటు, రాధిక నుండి సెంట్ స్మెల్, పూలవాసన, వయ్యారంగా నడవడం, పెద్ద పెద్ద కళ్ళు, కోటేరులాంటి ముక్కు అంతకంటే మాధవరావుకి ఏం అర్ధం కాలేదు. ఎలాగైనా రాధికను దక్కించుకోవాలని నిర్ణయించుకున్నాడు. చీటికి మాటికి గదిలోకి పిలవడం, ఏదో ఒక దిక్కుమాలిన డిక్టేషన్ ఇవ్వడం జరుగుతుంది. కార్యాలయంలో కాఫీలు, టీలు, కూల్‌డ్రింక్‌లు అన్నీ చక్కగా జరుగుతుండేవి. డోర్ క్లోస్ చేసి, ఇద్దరూ ఒకే కంచంలో భోజనం చేసేవాళ్ళు. క్యారియర్ మాధవరావు ఇంటి నుండి వస్తుంది. రాధిక కూడా మంచి మంచి వంటకాలతో క్యారియర్ తెచ్చేది. అలా ఇద్దరూ కలిసి భోజనం చేయడం, ఆఫీస్ అయిపోయిన తర్వాత ఏ సినిమాకో, బీచ్ కో వెళ్ళేవారు. ఒకరోజు రాధిక బార్‌కి వెళ్దాము, అక్కడ ఆర్కెస్ట్రాలో పాటలు వింటూ ఎంజాయ్ చేయవచ్చని చెప్పింది. సరేనన్నాడు మాధవరావు. ఆర్కెస్ట్రాలో పాటలు వింటున్నారు. డ్రింక్ తెప్పించుకుందామా అన్నది రాధిక. నాకు అలవాటు లేదన్నాడు మాధవరావు. నాకు మాత్రం అలవాటు ఉందా ? ఏదో సరదాగా ఒకరోజు అని డ్రింక్స్ ఆర్డర్ చెప్పింది. మొట్టమొదటిసారిగా జీవితంలో మద్యపానాన్ని సేవించాడు. మన మాధవరావు. **మాధవరావు జాతకంలో కేతు మహర్దశ అయిపోయి శుక్ర మహర్దశ ప్రారంభమైంది. శుక్రుడు ఏకాదశంలో ఉన్నాడు. యోగకారకుడు కాదు.** అలా ప్రతిరోజూ ఆఫీస్ టైం అయిపోగానే ఇద్దరూ బార్‌కి వెళ్ళడం, తాగడం రాధిక వాళ్ళ ఇంటికి వెళ్ళడం వరకూ వచ్చింది. ఆఫీస్‌లో ఫైల్స్ చూడటం మానేశాడు, మునపటిలాగా వర్క్ చేయడం మానేశాడు, భార్యని నిర్లక్ష్యం చేశాడు. ఉదయం నుండి రాత్రి పడుకునే వరకు రాధికే అతనికి సర్వస్వం. రాధిక మాటలు విని, ఖర్చుల కోసం లంచాలు విపరీతంగా దండుకున్నాడు. ఏ ఫైల్ మీద సంతకం చేయాలన్నా రాధికకు డబ్బులిస్తే ఫైల్ మీద సంతకం పెట్టేవాడు మాధవరావు. దీనిని అదునుగా చూసి, రావల్సిన మంచిరోజులు వచ్చాయి, కష్టపడ్డందుకు ఫలితం దక్కిందని రామనాథం, అతని మిత్రులు సంతోషించారు. లంచాలు తీసుకుంటున్న ఆఫీస్ సిబ్బందిని ఏమీ అనడం లేదు. ఆఫీస్ సిబ్బంది ఏవైనా సమస్యలు చెప్పుకుందామని వస్తే రాధికను కలవండి అని చెప్పేవాడు. భర్త ప్రవర్తనలో ఈ మార్పు రావడం మాధవరావు భార్య మానసిక వేదనకు కారణమైంది. అమ్మానాన్నతో, అత్తామామలతో కూడా చెప్పించింది. పెద్దవాళ్ళు చెప్పినా ఏమీ ప్రయోజనం లేకపోయింది. ఆఫీస్‌లో కూర్చోని డ్రింక్ చేస్తున్నాడు. రాధిక మాధవరావుని అడ్డం పెట్టుకుని కావల్సినంత సంపాదించింది. నీతికి, నిజాయితీకి మారుపేరుగా ఉండే మాధవరావు ఇలా అయిపోయాడేంటి అని ఆఫీస్‌లో ఒకరిద్దరూ అనుకున్నారు. **మాధవరావు భార్య నిర్మల జాతకంలో ఉచ్ఛస్థితిలో రవి మహర్దశ ప్రారంభమైంది. లగ్నం సింహలగ్నం. ఇది మంచి యోగాన్ని ఇచ్చేటటువంటి గ్రహస్థితి.** ఒకరోజు కార్తీకమాసం వనభోజనాలని, మామిడితోటలో ఈ కార్యక్రమాలు చేయడానికి భోజనాలకు, కల్చరల్ ప్రోగ్రామ్స్‌కి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. కార్తీకమాసం వనభోజనాలు అందరూ కుటుంబాలతో వస్తున్నారు. మీరు కూడా మీ భార్యని తీసుకురండి అని స్టాఫ్ అడిగారు. సరే అన్నాడు మాధవరావు. ఒక మినీ బస్సులో స్టాఫ్, అందులో రాధిక ఉన్నారు. ఆఫీస్ కార్ అంబాసిడర్‌లో వెనుకసీటులో మాధవరావు ఆయన భార్య కూర్చున్నారు. కార్తీకమాస వనభోజనాల కార్యక్రమం చక్కగా జరిగింది. అందరూ తిరుగు ప్రయాణమయ్యారు. 20కిలోమీటర్లు దూరం వెళ్ళాక మినీబస్సుని లారీ గుద్దింది. దాంతో పక్కనే ఉన్న క్వారీలో మినీ బస్సు పడిపోయింది. రామనాథం మరో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. రాధిక హాస్పటల్‌లో మరణించింది. భార్య జాతకంలో మంచి దశ నడుస్తుంటే భర్తకి మేలు జరుగుతుంది. షాక్ తిన్న మాధవరావు పదిగంటలకు ఆఫీస్‌కు వచ్చి ఐదుగంటలకు బుద్ధిగా ఇంటికి వచ్చేవాడు. లంచాలు, మద్యం, బార్‌లు వీటి ఊసుకూడా జీవితంలో రాకూడదని గట్టిగా నిర్ధారించుకున్నాడు. వెనుకటి దారిలోపడ్డాడు.

* * * * *

శంభోమహాదేవ

www.mulugu.com చూడండి.

# నాగబంధం

అవి స్వాతంత్ర్యం వచ్చిన కొద్దిరోజుల తర్వాత జరిగినటువంటి సంఘటన ఇది. రాజలింగం జట్కా నడిపేవాడు. దానిమీద వచ్చిన ఆదాయంతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఒకరోజు ఒక వృద్ధుడిని జట్కా బండిమీద ఎక్కించుకుని అతను కోరిన చోట విడిచిపెట్టాడు. కొన్ని పండ్లు, కాయలు కొని ఇచ్చాడు. ఆ వృద్ధుడు మహాజ్ఞాని, సన్యాసి. రాజలింగం మనస్తత్వం మంచిదని గ్రహించి నీకు ఒక ఉపకారం చేస్తాను. దురాశకు పోకుండా జాగ్రత్తగా ఉపయోగించుకో. మీ ఇంట్లో మధ్యగదిలో చెప్పలేనంత నిధి ఉంది. దానిని తవ్వుకుని భద్రం చేసుకో అని చెప్పాడు. రాజలింగం **జాతకంలో శని మహర్దశ నడుస్తోంది. లగ్నం వృషభలగ్నం.** సన్యాసి చెప్పిన మాటలు గట్టిగా నమ్మాడు. జరిగిందంతా ఇంట్లో భార్యకు చెప్పాడు. ఓ రోజు చాలా జాగ్రత్తగా రహస్యంగా మధ్యగదిలో రాజలింగం అతని భార్య ఇద్దరూ తవ్వకాలు జరిపారు. ఐదు అడుగులు తవ్విన తర్వాత ఒక ట్రంక్ పెట్టె కనబడింది. ఆ ట్రంక్ పెట్టె తీసిన తర్వాత మరో ట్రంక్ పెట్టె ఉంది. అలా మొత్తం పది ట్రంక్ పెట్టెలను తీసారు. మొత్తం 15 ట్రంక్ పెట్టెలు. వీళ్ళ అర్ధరాత్రిపూట తవ్వకాలు చుట్టుప్రక్కల వాళ్ళు గ్రహించారు. తడికకు చిల్లు పెట్టి అందులో నుండి అన్నివిషయాలు చూశారు. నిధి దొరికిందని వాళ్ళు నిర్ధారణ చేసుకున్నారు. అసూయాద్వేషాలు ఆవరించాయి. పోలీస్ ఇన్స్‌పెక్టర్‌కి ఈ విషయం గురించి రహస్య సమాచారం అందించారు. వీళ్ళు చెప్పినది వినగానే ఇన్స్‌పెక్టర్ వేణుగోపాల్ స్పందించాడు. రాజలింగం ఇంటికి ఒక్కడే వెళ్ళాడు. పోలీస్ ఇన్స్‌పెక్టర్‌ని చూసి భార్యాభర్తలిద్దరూ గజగజా వణికిపోయారు. ట్రంకు పెట్టెల్లో ఏముందో చూపించమన్నాడు. అవి తాళాలు వేసి ఉన్నాయి. తాళం మీద సర్పం బొమ్మ ఉంది. రాజలింగం భయపడ్డాడు. వేణగోపాల్ స్వతంత్రించి గడ్డపలుగు తీసుకుని మొత్తం తాళాలు పగలగొట్టాడు. ప్రతి పెట్టెలోనూ దగదగలాడిపోతున్న బంగారు ఇటుకలు ఆ విధంగా ఓ గంటసేపు కష్టపడి అన్నిపెట్టెల్లో ఏముందో తెలుసుకున్నాడు. పది పెట్టెల్లో బంగారం, ఐదు పెట్టెల్లో వెండి ఉన్నాయి. వెండి పెట్టెల తాళాల మీద మాత్రం నాగముద్ర లేదు. రాజలింగాన్ని బెదిరించి, భయపెట్టి బంగారం మొత్తం తాను తీసుకుని ఐదు పెట్టెల్లో ఉన్న వెండిమాత్రం రాజలింగానికి ఇచ్చాడు. ఈ విషయం బయటకు పొక్కితే ప్రాణాలు

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి. కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

తీస్తానని బెదిరించాడు. ఆ కథ ఆ విధంగా ముగిసింది. రాజలింగం తనకు దక్కిన వెండిని అమ్ముకొని ఇల్లు కట్టుకుని కొంత డబ్బుని ఇంట్లో దాచుకుని జట్కాబండి తోలుకుంటూ యథావిధిగా తన జీవనం కొనసాగిస్తున్నాడు. ఇక బంగారం స్వీకరించినటువంటి ఇన్స్‌పెక్టర్ వేణుగోపాల్ ఉద్యోగానికి రాజీనామా చేశాడు. పట్టణంలో మంచి బంగ్లా, కారు కొన్నాడు. భార్యకు కావలసిన బంగారు ఆభరణాలన్నీ చేయించాడు. మద్యానికి బాగా అలవాటు పడ్డాడు. పొద్దున, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రిపూట ఖరీదైన మద్యాన్ని తాగుతున్నాడు. పిల్లల చదువు అంతంతమాత్రంగా వుంది. వాళ్ళు విలాసవంతమైన జీవితానికి అలవాటుపడ్డారు కానీ చదువుకోవడం, మంచి మార్కులు తెచ్చుకోవడం లేదు. నిధి దొరక్కముందు పిల్లలు క్లాస్‌ఫస్ట్ వచ్చేవాళ్ళు. ఇప్పుడు క్లాస్ లీస్ట్ వాళ్ళే. వేణుగోపాల్ భార్య సావిత్రికి ఆరోగ్యం దెబ్బతింది. ఆపరేషన్ చేసి గర్భసంచి తీసేశారు. ఏడువారాల నగలు పెట్టుకున్న రోజున కలలో పాములు కనిపించేవి. వేణుగోపాల్ పెట్టినటువంటి వ్యాపారాలు క్రమంగా నష్టాల్లో నడుస్తున్నాయి. బాధ్యతగా ప్రవర్తించాల్సిన వాళ్ళు నమ్మకద్రోహం చేస్తారు. బావమర్దిని నమ్మి వ్యాపార వ్యవహారాలు అప్పగించినందుకు తగిన శాస్తే జరిగింది. మొత్తం దివాళా తీయించాడు. అందిన కాడికి దోచుకున్నాడు. బంగారం అయిపోతోంది. బయటి నుండి వచ్చే ఆర్థిక పురోగతి ఏమీలేదు. ఏమనుకున్నాడో ఏమో పోలీస్ ఉన్నతాధికారులను కలిసి మళ్ళీ తన ఉద్యోగం తనకు ఇమ్మని కోరాడు. సర్వీస్‌లో బాగా పనిచేశాడు కనుక వేణుగోపాల్‌కి తిరిగి ఇన్స్‌పెక్టర్ ఉద్యోగం ఇచ్చారు. వేణుగోపాల్‌కి ఆరోగ్యం బాగా దెబ్బతింది. అతికష్టం మీద పగలు డ్రింక్ చేయకుండా రాత్రిపూట మాత్రమే డ్రింక్ చేసేవాడు. వేణుగోపాల్ కొన్న పొలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదప్రజలకు ఇల్లు కట్టించింది. దాని నిమిత్తం పరిహారం వేణుగోపాల్‌కి ఇచ్చారు. ఐదు లక్షలు ఖరీదు చేసే పొలానికి ఇరవై వేల పరిహారం ఇచ్చారు. పరిస్థితి బాగాలేకపోవడం, ఏదో ఒకసమస్య ఇబ్బందిపెట్టడం వేణుగోపాల్ తట్టుకోలేకపోయాడు. ఒక సిద్ధాంతి గారిని కలిసాడు జరిగిందంతా చెప్పాడు. దాంతో సిద్ధాంతి గారు చెప్పారు. బంగారం తీసిన పెట్టెలకు నాగబంధం ఉందని, నాగబంధం తీయకుండా బంగారం తీసుకున్నందుకు ఈ రకమైన ఇబ్బందులు వస్తున్నాయని చెప్పాడు. దాంతో వేణుగోపాల్‌కి తల తిరిగిపోయింది. ఏదైనా దేవాలయానికి ఉన్నటువంటి బంగారం ఇచ్చేస్తే నీ బతుకు బాగుంటుందని సిద్ధాంతిగారు చెప్పారు. ఇదే విషయం భార్యకు చెప్పాడు. భార్య అంజలి ఒక్క తులం బంగారం కూడా ఇవ్వడానికి ఇష్టపడలేదు. భార్యను ఎదురించే ధైర్యం వేణుగోపాల్‌కి లేదు. సిగరెట్ల వల్ల, డ్రింకింగ్ వల్ల, గంజాయి సిగరెట్ల వల్ల ఆరోగ్యం బాగా దెబ్బతిన్నది. ఉద్యోగానికి లీవ్ పెట్టాడు. ఇంట్లోనే ఉండి వైద్యం చేయించుకుంటున్నాడు. ఆనాటికి ఆనాటికి ఆరోగ్యం క్షీణిస్తుంది. హాస్పటల్‌లో చేర్పించారు, హాస్పటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటూ వేణుగోపాల్ మరణించాడు. **వేణుగోపాల్ జాతకంలో గురు మహర్దశ నడుస్తోంది.** దురాశ దు:ఖానికి చేటు అని పెద్దలు చెప్పిన మాట నిజమని రుజువైంది. నాగబంధం విప్పదీయకుండా బంగారం స్వీకరించినందుకు సర్పదోషం, సర్ప ఆగ్రహం వల్ల వేణుగోపాల్‌కి ఇలాంటి స్థితి సంభవించింది. నిధుల పిచ్చి కొంపదీసింది. రాజలింగం చేతిలో గరుడ రేఖ ఉంది. అందుకే ఏ రకమైన ఇబ్బంది రాలేదు.

* * * * *

శంభోమహాదేవ

## మొండితనం

**www.mulugu.com చూడండి.**

సీతారామయ్య, జానకమ్మ దంపతులకు ఒకేఒక కూతురు అనూరాధ. అనూరాధని బాగా చదివించారు. అనూరాధ చాలా పట్టుదల కలిగినది. మంచి తెలివితేటలు ఉన్నది. కుటుంబం ధనిక కుటుంబం. సమస్యలు లేని వాతావరణంలో హాయిగా పెరిగింది. యం.కామ్ పూర్తిచేసింది. ఇంట్లోవాళ్ళు పెళ్ళిసంబంధాలు చూస్తున్నారు. సీతారామయ్య గారికి తప్ప సంబంధాలు జానకమ్మకు అనూరాధకు నచ్చడం లేదు. ఎన్ని సంబంధాలు తీసుకువచ్చినా ఏదో ఒక వంకపెట్టేది. పెళ్ళంటూ చేసుకుంటే అమెరికా సంబంధమే చేసుకుంటాను. స్థానిక సంబంధాలు చూడవద్దు అని గట్టిగా చెప్పింది. చేసుకుంటే అమెరికా సంబంధం చేసుకుంటాను, లేదంటే బ్రహ్మచారిగా పెళ్ళి లేకుండా ఉండిపోతానని చెప్పింది. అమెరికా సంబంధాలు చూశారు కానీ వాళ్ళకు నచ్చలేదు. చివరికి ఒక సంబంధం వీళ్ళని ఆకర్షించింది. గణేష్ ఇతను అమెరికాలో ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌కి ప్రొప్రైటర్. అతను భారతదేశం నుండి వెళ్ళి అక్కడ వ్యాపారం చేసి స్థిరపడ్డాడు. అదృష్టం కూడా కలిసొచ్చింది. ఫైవ్‌స్టార్ హోటల్‌కి ప్రొప్రైటర్ అయ్యాడు. మధ్యవర్తులు ఈ విషయాలన్నీ చెప్పారు. జానకమ్మ, అనూరాధ ఈ సంబంధానికి ఒప్పుకున్నారు, ఉత్సాహపడ్డారు. సీతారామయ్య గారు ఎందుకైనా మంచిది ఒకసారి ఆ అబ్బాయి వివరాలు తెలుసుకుని రండి అని చెప్పాడు. పెళ్ళిచూపులు జరిగాయి. ఒకరికొకరు నచ్చారు. పెళ్ళిచూపుల్లో గణేష్ తన విజిటింగ్ కార్డ్ ఇచ్చాడు. ఏదైనా అవసరమైతే ఫోన్‌చేయమని చెప్పాడు. ఈలోపు అమెరికాలో ఎంక్వైరీ చేసినవాళ్ళు గణేష్ చాలా గొప్పవాడని, కష్టపడి మంచిస్థితికి వచ్చాడని చెప్పారు. **అనూరాధ జాతకంలో నీచబడిన శుక్రమహర్దశ నడుస్తోంది.** పరిహారాలు చేయమని సిద్దాంతులు చెప్పినా, వాళ్ళ అమ్మ చెప్పినా వీటిమీద నాకు నమ్మకం లేదని స్పష్టంగా చెప్పేసింది. పెళ్ళికి ఇంకా మూడు నెలలు సమయం ఉంది. ఈలోపు అనూరాధ గణేష్ ఇచ్చిన నెంబర్‌కి ఫోన్ చేసేది. గణేష్ ఫోన్‌లో చక్కగా మాట్లాడేవాడు. ఇద్దరి మధ్య అన్యోన్యత బాగా పెరిగింది. అనుకున్న ముహూర్తానికి పెళ్ళి జరిగింది. కట్నం బాగా వసూలు చేశారు. కోటి యాభైలక్షల కట్నం ఇచ్చారు. ఇది కాక యాభైలక్షల విలువ చేసే నగలు చేయించారు. పెళ్ళికుమారుడు గణేష్‌కి కూడా బంగారు వాచి, బంగారు చైన్ ఇచ్చారు. ఒక శుభముహూర్తాన ఇద్దరూ అమెరికా వెళ్ళారు. అక్కడి నుండి ఇంటికి తీసుకువెళ్ళాడు గణేష్. ఇల్లు చాలా చిన్నది. విలువైన వస్తు సామాగ్రి ఏదీ కనబడలేదు. ఒక విరిగిపోయిన సోఫ, నాలుగు దుమ్ముపట్టిన కుర్చీలు శిథిలావస్థలో ఉన్న ఇల్లు ఎలా ఉంటుందో అలా ఉంది. అనూరాధకి ఏమీ అర్థం కాలేదు. వాళ్ళ బంధువుల ఇంటికి వెళ్ళి గణేష్ గురించి మీరు చెప్పినదానికి నేను చూసిన దానికి చాలా తేడా ఉంది అని అడిగింది. వాళ్ళు మరోసారి కనుక్కోని చెప్పారు. ఆ 5స్టార్ హోటల్ గణేష్‌దే. ఇప్పుడు నువ్వు పెళ్ళి చేసుకున్న గణేష్ ఆ 5స్టార్ హోటల్‌లో ఉన్న బార్‌లో బేరర్. ప్రొప్రైటర్ పేరు, వీడిపేరు ఒక్కటి కావడంతో పొరపాటు పడ్డావని చెప్పారు బంధువులు. దాంతో అనూరాధ కుప్పకూలిపోయింది. అమెరికా సంబంధం పిచ్చి నా కొంపతీసిందని అనూరాధ ఎంతగానో బాధపడి, అవమానపడి చెప్పకుండా ఇండియా వచ్చేసింది. వాళ్ళ అమ్మానాన్నలకు జరిగిందంతా వివరంగా చెప్పింది. వాళ్ళ అమ్మానాన్న ఎంతగానో బాధపడ్డారు. ఏదిఏమైనా వివాహానికి ముందు జాతకాలు పరిశీలించడం కొంచెమైనా ఉపయోగపడుతుంది.

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి. కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శంభోమహాదేవ

www.mulugu.com చూడండి.

## స్నేహంలో ద్రోహం

వేణు, రమేష్, చంద్రశేఖర్ మంచి స్నేహితులు. **చంద్రశేఖర్ జాతకంలో శుభగ్రహ దశ నడుస్తోంది. అంతర్దశ బాగాలేదు. వేణు,రమేష్‌ల జాతకంలో పాపగ్రహాల దశలు నడుస్తున్నాయి.** గ్రహగతుల్ని పక్కనపెడితే. అసలు జరిగింది ఏమిటంటే శేఖర్ చాలా తెలివైన విద్యార్థి. గోల్డ్‌మెడల్ కూడా సంపాదించాడు. డిగ్రీ అయిపోగానే సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్నాడు. ఆ సందర్భంలో మేము కూడా నీలాగానే సివిల్స్ చదువుతామని వేణు, రమేష్ శేఖర్‌తో చెప్పారు. నీ ఆసరా ఉంటే నీతోపాటు మేమిద్దరం కూడా సివిల్స్‌లో క్వాలిఫై అవుతాము. మేము కూడా నీలాగానే చదువుతాము. కంబైండ్ స్టడీస్ అయితే ముగ్గురికి లాభదాయకంగా ఉంటుంది అన్నాడు రమేష్. కంబైండ్ స్టడీస్ ప్రారంభమయ్యాయి. **చంద్రశేఖర్ జాతకంలో గురువు ఉచ్ఛస్థితిలో రాహువుతో కలిసి ఉన్నాడు. దీనినే గురుచండాల యోగమంటారు.** చంద్రశేఖర్ కష్టపడి చదివేవాడు. ఎక్కడెక్కడి నుండో పుస్తకాలు కొనుక్కొని వచ్చేవాడు. రెండు బీరువాల నిండా పుస్తకాలు ఉన్నాయి. పట్టుదల ఉంది, తెలివితేటలు ఉన్నాయి. ఏమీ ఇబ్బందిలేదని చంద్రశేఖర్ ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు. అనుకున్నట్లుగానే ముగ్గురు ఫస్ట్ సెమిస్టర్, సెకండ్ సెమిస్టర్ పాసయ్యారు. ప్రతిరోజూ పదిగంటలపాటు డిక్టేషన్ చెప్పి, సందేహాలు తీర్చి వాళ్ళకి ఎంతో విద్యాపరంగా సేవచేశాడు. వేణు, రమేష్ వాళ్ళ కుటుంబాలు కూడా చంద్రశేఖర్‌ని ఎంతగానో అభినందించారు, ఆనందించారు. సివిల్స్‌కి ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి. ఒకవారం ముందుగానే ఢిల్లీ వెళ్దామని రమేష్ అన్నాడు. సరే అన్నాడు చంద్రశేఖర్. ముగ్గురూ ఢిల్లీ వెళ్ళి ఒక హోటల్‌లో రూమ్ తీసుకున్నారు. ఇంటర్వ్యూకి ఒకవారం గడువుంది. ఈలోపు చంద్రశేఖర్ తాను చుదువుకుంటూనే వీళ్ళిద్దరికీ కూడా జనరల్ నాలెడ్జ్ చెప్పేవాడు. ఇంటర్వ్యూ రెండు రోజులు ఉంది అనగా వేణు, రమేష్ బయటకు వెళ్ళి వస్తామని వెళ్ళారు. ఓ పార్క్‌లో కులాసగా కూర్చొని వ్యూహరచన చేశారు. మనం ఎలాగు ఇంటర్వ్యూలో పాస్ కాలేము. చంద్రశేఖర్ ఖచ్చితంగా పాస్ అవుతాడు. సివిల్స్ సర్వీస్‌లో వస్తే మన ముగ్గురికి రావాలి, లేకపోతే ఎవరికీ రాకూడదు. చాలాసేపు ఆలోచన చేశారు ఇద్దరూ. చివరికి ఒక నిర్ణయానికి వచ్చారు. ఇంటర్వ్యూ తేదీ రానే వచ్చింది. చంద్రశేఖర్ చాలా స్టెబిలిటిగా పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు. వేణు, రమేష్‌లకు దడదడగా ఉంది. ఇంటర్వ్యూలో పాస్ కావడం కష్టమని గ్రహించారు. అంతకుముందు పార్క్‌లో రచించిన దుష్టవ్యూహం ప్రకారం రమేష్ ఇంటర్వ్యూకి వెళ్తున్న రోజున కాఫీలో డ్రగ్ కలిపారు. ఆ విషయం తెలియక ఆ కాఫీ తాగి ఇంటర్వ్యూకి వెళ్ళాడు చంద్రశేఖర్. వేణు, రమేష్ కూడా ఇంటర్వ్యూకి వచ్చారు. చంద్రశేఖర్ మీద డ్రగ్ ప్రభావం పనిచేస్తుంది. అదే సమయంలో ఇంటర్వ్యూకి పిలిచారు. ఇంటర్వ్యూలో పిచ్చి పిచ్చి సమాధానాలు చెప్పాడు. ఇంటర్వ్యూ చేస్తున్న వారికి ఇతను డ్రగ్ సేవించి వచ్చాడని అనుమానం వచ్చింది. వెంటనే హాస్పటల్‌కి పంపించి ట్రీట్‌మెంట్ ఇవ్వమని చెప్పారు. రమేష్, వేణు ఇంటర్వ్యూకి వెళ్ళారు. ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నలకు వేటికి కూడాను సమాధానం చెప్పలేకపోయారు. ఒకటో రెండో చెప్పినా అవి తప్పులు. ఇక మీరు వెళ్ళచ్చుని ఇంటర్వ్యూ సభ్యులు చెప్పారు. చంద్రశేఖర్ ఇక మీదట ఏ రకమైన ప్రభుత్వ సంస్థలలో పనిచేయడానికి వీలులేదని అనర్హుడిగా ప్రకటించారు. వీళ్ళిద్దరూ అంటే వేణు, రమేష్ ఘోరంగా తప్పారు. మనం మంచివాళ్ళమే కావచ్చు, స్నేహం కూడా మానవుడికి అవసరమే. కానీ స్నేహం శృతిమించితే ఎవరినిపడితే వాళ్ళని నమ్మితే ఇలాంటి ఘటనలే జరుగుతాయి. ఇదంతా తెలుసుకున్న చంద్రశేఖర్ చాలా బాధపడ్డాడు. తన జీవితాశయం నెరవేరనందుకు ఎంతో విలపించాడు. ప్రైవేట్ బ్యాంకులో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా ఎంపికయ్యాడు. ప్రతి విషయంలో స్నేహితులను ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచాలని భావించాడు. అదే చేశాడు. ఆఫీస్, భార్య తప్ప ఇతరత్ర వేటిల్లోనూ చేయిపెట్టలేదు.

## శ్రీరామకోటి - కోటికన్నా తక్కువ వ్రాయవచ్చా ?

శ్రీరామకోటి వ్రాయటం ద్వారా మనసు ప్రశాంతమవుతుంది. ఏకాగ్రత పొందుతుంది. మంచిపని ఎంతచేస్తే అంత ఫలితం ఉన్నట్టే ఎంత శ్రీరామకోటిని రాస్తే అంత ఫలము భగవత్ప్రాప్తికి రామకోటి సులభదారి.

## శుభకార్యాల్లో ఆడవాళ్ళ గొంతుకి చందనం పూస్తారు ఎందుకని ?

భార్య భర్త ఇంటిలోని వారితో పాటు చుట్టాలూ, స్నేహితులూ ఇలా ఎందరినో అభిమానంతో పలకరించాలి. భర్తా, అత్తా, మామా వంటి వారితో ఎంతో అభిమానంగా మాట్లాడాల్సి వచ్చినప్పుడు సరళంగా, సౌమ్యంగా మాట్లాడాలి. చందనం మెడకి వ్రాయటం ద్వారా గొంతు సరళంగా వస్తుంది. సున్నితంగా సరళంగా తీయగా మాట్లాడటం వల్ల ఆమెపై గౌరవాభిమానాలు పెరుగుతాయి. ఒక్కోసారి చెప్పేవిషయం వినయంగా ఉన్నా మాటగట్టిగా, కఠినంగా ఉంటే తమను ఎదురించేలా మాట్లాడుతుందని అనుకునే ప్రమాదం ఉంది. స్త్రీరూపానికి తగ్గట్టు స్వరమూ ఉండాలని చందనం రాస్తారు. చందనం శుభానికి సూచన కూడా.

## నవ నారసింహ క్షేత్రాలు, పంచద్వారకల పేర్లు ఏమిటి ?

నవ నారసింహక్షేత్రాలు అంటే తొమ్మిది నరసింహస్వామి క్షేత్రాలు అని అర్థం. వీటిని నిర్ణయించడంలో మూడు పక్షాలు ఉన్నాయి. వాటిని క్రమంగా ఈ క్రింద పేర్కొనడమైనది.

అ. 1. మంగళగిరి, 2. అహోబిలం, 3. సింహాచలం, 4. అంతర్వేది, 5. వేదాద్రి, 6. యాదాద్రి, 7. కదిరి, 8. అకిరిపల్లి, 9. నగరి.

ఆ. 1. కదిరి, 2. వేంకటాద్రి, 3. నగరి, 4. వేదాద్రి, 5. భాగవ్రపూటు, 6. మట్టెమళ్ళ, 7. కానుగమాను, 8. అహోబలం, 9. కోరుకొండ.

ఇ. 1. అహోబలం, 2. కదిరి, 3. పెన్నాహోబలం, 4. కోరుకొండ, 5. సింహాచలం, 6. వేదాద్రి, 7. మంగళగిరి, 8. సింగరాయకొండ, 9. ధర్మపురి.

ఈ మూడు పక్షాలలోనూ అనేక క్షేత్రాల పేర్లు పునరుక్తమైన విషయం గమనార్హం.

ఇక పంచద్వారకలు 1. గోమతి, 2. భేటి, 3. కాకడి, 4. శ్రీనాథం, 5. మోక్షద్వారక

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి. కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

జాతకాలు – జీవితాలు

## సమన్యాయం

రావ్‌బహదూర్ రాజశేఖరం గారికి నలుగురు మగ పిల్లలు, ఒక ఆడపిల్ల, భార్య ఉన్నారు. రాజశేఖరం గారి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది. ఇంట్లో విలాసవంతమైన జీవితానికి అలవాటు పడ్డారు. ఆయన ఎప్పుడు పిల్లల్ని అదుపు చేయలేదు. పిల్లలు మొదటివాడు రాజమౌళి, రెండవవాడు చంద్రమౌళి, మూడవవాడు మోహనక్రిష్ణ, నాలుగవవాడు ఆదిత్య, అమ్మాయి పేరు సుజాత, భార్య పేరు సావిత్రమ్మ. అందరిలోకి ఆదిత్య చాలా మంచివాడు. విలాసవంతమైన జీవితానికి దూరంగా ఉండేవాడు. పేదలకు సహాయం చేసేవాడు. దానధర్మాలు చేసేవాడు. ముఖ్యంగా విద్యాదానం అంటే చాలా ఇష్టం. చదువుకోవడానికి అయ్యే ఖర్చులే కాకుండా పుస్తకాలు కూడా కొనిచ్చేవాడు. అతనికి ఎలాంటి దురాలవాట్లు లేవు. జమీందారు కొడుకునన్న అహంకారం అంతకన్నా లేదు. **రాజశేఖరం గారి జాతకంలో నీచబడిన శుక్రమహర్ధశ వచ్చింది.** దాంతో వ్యాపారంలో దివాళా తీయడం, అప్పులు ఎక్కువ కావడం, వాటిని తీర్చే మార్గం లేకపోవడం ఇవన్నీ ఆయనను కుంగదీసాయి. కడుపున పుట్టిన బిడ్డలు తండ్రికి అండగా నిలవలేదు. వాళ్ళు వ్యక్తిగతంగా వెనుకేసుకుంది చాలా ఉంది. అందులో రూపాయి కూడా ఇవ్వడానికి, బాకీలు తీర్చడానికి ముందుకు రాలేదు. చివరికి అపరధర్మదాత అయిన రావ్‌బహదూర్ రాజశేఖరం గారికి చుట్టలు కాల్చుకోడానికి కూడా డబ్బులేని పరిస్థితి వచ్చింది. ఆ దిగులుతోనే ఆయన ఒకరోజు మరణించాడు. బాకీల వాళ్ళు నోటీసులు ఇచ్చారు. మనకెందుకు వచ్చిన గోల అని తలో కారణం చెప్పి, ఒక్క ఆదిత్య మినహా అందరూ వెళ్ళిపోయారు. తల్లిని, చెల్లిని ఇంట్లో పెట్టుకుని, ఇంట్లో రెండుభాగాలు అద్దెకు ఇచ్చి తను కూడా ఉద్యోగం చేస్తూ తల్లిని, చెల్లిని చూసుకుంటున్నాడు. ఋణాలు ఇచ్చినవాళ్ళు కోర్టుడిక్రి పొందారు. ఇల్లు స్వాధీనం చేసుకోవడానికి అప్పులు ఇచ్చినవాళ్ళు వచ్చారు. ఆదిత్య వాళ్ళతో చెప్పాడు ఒక నెలరోజుల్లో ఖాళీ చేస్తాము, తర్వాత ఇల్లు మీరు స్వాధీనం చేసుకోండి అన్నాడు. సరేనని అప్పుల వాళ్ళు వెళ్ళిపోయారు. నిశ్చయమైన సుజాత పెళ్ళి క్యాన్సిల్ అయ్యింది. దానికి కారణం వీళ్ళు సిరిసంపదలు కోల్పోయి, అప్పులపాలు కావడం. ఆదిత్య భవిష్యత్ కార్యక్రమం మీద దృష్టి సారించాడు. సిరిసంపదలు పోయినందుకు, పరువు పోయినందుకు ఏమీ బాధపడలేదు. భగవంతుడు ఇచ్చాడు, భగవంతుడే తీసుకెళ్ళిపోయాడు. మనం నిమిత్తమాత్రులం అనే భావనలో ఉండేవాడు. ఇల్లు ఖాళీ చేయడానికి ఒక వారం సమయం ఉందనగా అన్నిరకాల సామాన్లను సర్దుకుంటున్నారు. సుజాత కూడా అన్నయ్యకి సహకరిస్తుంది. వేరేచోట ఒక చిన్న ఇల్లు అద్దెకు తీసుకున్నారు. ఇంట్లో సామాను అంతా సర్ధుతున్నారు. పడమటి గదిలో ఉన్న చిత్తుకాగితాలను బయట పారేయాలని వాటిని ఊడుస్తున్నాడు. ఎన్నో సంవత్సరాలుగా నివసించిన ఇల్లు, తాతముత్తాతల నాటి నుండి వస్తున్న ఇంటిని, వదిలివెళ్ళిపోవడం ఆదిత్యకు చాలా బాధాకరంగా అనిపించింది. **ఆదిత్య జాతకంలో రవి ఉచ్చస్థితిలో ఉన్నాడు. ఆ దశే నడుస్తుంది. సుజాత జాతకంలో ఉచ్చస్థితిలో ఉన్న రాహుదశ నడుస్తుంది.** పడమటి గది ఊడుస్తున్నప్పుడు ఒక చిన్న చెక్కపెట్టె కనబడింది. చిన్నగా పొడువుగా ఉన్న ఒక పెట్టె కనబడింది. దానిని తీసి చూసే ప్రయత్నాలు చేశాడు. ఆ పెట్టె చాలా గట్టిగా ఉంది. చేతితో తీయడం సాధ్యంకాలేదు. సరే ఇదేదో చూద్దామని సుత్తెతో, ఉలితో కొట్టాడు పెట్టెని. పెట్టె తెరుచుకుంది. అందులో అతను ఆశపెట్టుకున్న నిధి ఏమీ లేదు. విలువైన వస్తువులు కూడా ఏమీ లేవు. పసరు పూసిన రెండు తాటాకులు కనిపించాయి. అక్షరాలు స్పష్టంగా కనబడుతున్నాయి. వెలుతురులో వాటిని జాగ్రత్తగా పరిశీలించాడు. దాని సారాంశం ఏమిటంటే బంధిపోటు దొంగల కారణం చేత, విలువైన వజ్రాలన్నీ పడమటి గదిలో ఎక్కడ దాచారో దాంట్లో వ్రాసి ఉంది. చీకటి పడ్డాక చెల్లెలు సుజాతని తీసుకుని గడ్డపలుగుతో పడమటి గదిలో తవ్వాడు. ఒక వెండి పెట్టె దొరికింది. అది రెండుమీటర్ల పొడవు, రెండు మీటర్లు వెడల్పు ఉంది. అన్నాచెల్లెల్లు ఇద్దరూ మేడపైకి వెళ్ళి బెడ్‌రూమ్‌లో మెల్లిగా ఆ పెట్టెని తెరిచి చూశారు. అందులో బంగారం లేదు. విలువైనటువంటి జాతిరత్నాలు పెట్టెనిండా ఉన్నాయి. సుజాతకు వజ్రాల గురించి అవగాహన ఉంది. ఆమె దానికి సంబంధించిన చదువు చదువుకుంది. సుజాత ఒక వజ్రాన్ని తీసుకుని చూసి అన్నయ్య ఈ వజ్రం ఒకటే కోటి రూపాయలవుతుందని చెప్పింది. ఆ లెక్కన పెట్టె నిండా ఉన్నటువంటి వజ్రాలు ఎంత తక్కువగా వేసుకున్న వెయ్యికోట్ల రూపాయలవుతుంది. వజ్రాల్ని భద్రపరిచి ఓ వజ్రాన్ని ముంబాయి వెళ్ళి అమ్మి ఆ డబ్బులతో అప్పులన్నీ తీర్చేశాడు. ఇల్లు దక్కించుకున్నాడు. చెల్లెలికి ఘనంగా పెళ్ళిచేశాడు. తల్లికి జరిగిందంతా చెప్పాడు. తండ్రి అమ్మేసిన ఫ్యాక్టరీని, సినిమా హాలుని తిరిగి కొనుగోలు చేశాడు. పత్తిమిల్లు, పంచదార మిల్లు, పప్పు మిల్లు ఇవన్నీ కొనుగోలు చేశాడు. అన్నదమ్ములందరికీ అయోమయంగా అనిపించింది. వీడు ప్రింటింగ్ ప్రెస్‌ల పనిచేస్తున్నాడు, వీడికి ఇంత డబ్బు ఎలా వచ్చిందని ఆశ్చర్యపోయాడు. తల్లిని, చెల్లిని కాదని బయటకు వెళ్ళినందుకు తమ్ముడిని దూరం చేసుకున్నందుకు, చాలా బాధపడ్డారు. ఆదిత్య వాళ్ళను గడపలోకి కూడా రానివ్వలేదు. విధి బలీయమైనది. బుద్ధిని బట్టి జాతకాలు నడుస్తాయి.

జాతకాలు – జీవితాలు

## పిశాచపీడ

చక్రవర్తి ఒకసాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నగరానికి నడిఒడ్డున ఒక పెద్ద భవంతిలో ఒక పెద్ద పోర్షన్ అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఇల్లు మంచి సెంటర్‌లో ఉన్న ఎవరూ అద్దెకు దిగేవారు కాదు. ఆ ఇంట్లో పిశాచాలు ఉన్నాయని బలమైన ప్రచారం జరుగుతుంది. చక్రవర్తి నాస్తికుడు. అతనికి ఎలాంటి నమ్మకాలు లేవు.రోజులు గడుస్తున్నాయి. **చక్రవర్తి జాతకంలో కుజుడు ఇంద్రచాప అను ఉపగ్రహంతో కలిసి ఉన్నాడు. ఆ దశ ప్రారంభమైంది.** ఇలాంటి దశలు మంచివి కావు. దానికి పరిహారశాంతులు చేసుకోవాలి. ఈ విషయం ఇలా ఉంచితే ఒకరోజు అర్ధరాత్రి 12 గం။లకు గజ్జల శబ్దం, గాజుల శబ్దం వినిపించింది. ఎవరో చక్కగా నాట్యం చేస్తున్నటువంటి శబ్ధాలు వినిపించాయి. చక్రవర్తి లేచి కూర్చున్నాడు. గదులన్నీ పరీక్షించి చూశాడు. ఎక్కడా ఏ రకమైనటువంటి ఆనవాళ్ళు కనిపించలేదు. మళ్ళీ మరసటి రోజు రాత్రి 12 గంటలకు ఇదే రకమైనటువంటి నాట్యం చేస్తున్న ధ్వని వినిపించింది. పది రోజులు గడిచాయి. చక్రవర్తి ఏమీ

ఆందోళనపడలేదు. ఆలోచనలో పడ్డాడు. ఈ దెయ్యాలు, భూతాలు, అతీంద్రియ శక్తులు, జాతకాలు ఇలాంటి వాటి మీద చక్రవర్తికి అస్సలు నమ్మకం లేదు. ఒకరోజు రాత్రి 12 గంటలకు ఒక స్త్రీ నవ్వుతున్నట్లుగా శబ్ధం వినిపించింది. అంతా వెతికాడు. ఆ నవ్వుతున్న శబ్ధం ఔట్‌హౌస్‌లో నుండి వస్తుంది. ఔట్‌హౌస్‌లో ఎవరు చేరారు, ఎప్పుడు చేరారు అనే సందేహం వచ్చి బ్యాటరీ లైట్ తీసుకుని ఔట్‌హౌస్ వైపు వెళ్ళాడు. ఔట్‌హౌస్ తలుపు తీశాడు. ఒక స్త్రీ పెద్దగా నవ్వుతున్న శబ్ధం వినిపించింది. ఒక అస్థిపంజరం ఉరేసుకుని కనబడుతుంది. మామూలు వ్యక్తి అయితే ఆ దృస్యాన్ని చూసి కుప్పకూలిపోయేవాడు. చక్రవర్తి లోపలికి వెళ్ళి అస్థిపంజరాన్ని పరిశీలించి మిగిలిన రెండు గదులను కూడా పరిశీలించి ఎక్కడా స్త్రీ కనబడకపోవడం వింతగా అనిపించింది. మొత్తానికి రోజు ఎవరో ఒకళ్ళు అర్ధరాత్రి 12 గంటలకు పెద్దగా నవ్వుతున్నట్లుగా శబ్ధం వినిపించేది. చక్రవర్తి వాటిని పట్టించుకోలేదు. దుప్పటి కప్పుకుని పడుకున్నాడు. ఈ మిస్టరీ ఏమిటో తేల్చుకుందామని నిశ్చయించుకున్నాడు. రెండు మూడు రోజులు గడిచిన తర్వాత నవ్వు ఆగిపోయింది. ఎక్కడా ఎలాంటి ధ్వని లేదు. చక్రవర్తి దానిని ఒక విషయంగా భావించలేదు. భయపడలేదు, మర్చిపోయాడు. రాత్రిపూట హాయిగా నిద్రపోయాడు. ఓ రోజు రాత్రి 12 గం॥లకు తలుపు తడుతున్న శబ్ధం వినిపించింది. ఈ సమయంలో ఎవరు తలుపు తడుతున్నారా అని వెళ్ళి తలుపుతీశాడు, చక్రవర్తి. ఆందోళనగా ఉన్న ఒక యువతి నన్ను మీరు రక్షించాలి, వెనక రౌడీలు తరుముకొస్తున్నారని చెప్పింది. నువ్వు ఎవరు ? ఈ సమయంలో నువ్వెందుకు వచ్చావు ? రౌడీలు ఎందుకు వెంటబడుతున్నారు అన్నాడు చక్రవర్తి. మా పెద్దలు ఇష్టంలేని వివాహానికి నన్ను బలవంతం చేస్తున్నారు. అందుకే పారిపోయి వచ్చాను. మీరు ఈ ఒక్కరాత్రికి ఆశ్రయం ఇవ్వండి. రేపు పొద్దున్నే వెళ్ళిపోతాను అంది. అమ్మాయి అప్సరసలాగా ఉంది. దానికి తగిన విధంగా కట్టుబొట్టు చీర అన్నీ బాగున్నాయి. భువినుండి దివికి దిగి వచ్చిన అప్సరసలాగా ఉంది. చక్రవర్తి మనస్సు చలించింది. తన భావాలు బయటపడకుండా అలాగే వచ్చి రెస్ట్ తీసుకోండి అని చెప్పాడు. దిండు, దుప్పటి, చాప ఇచ్చాడు. చక్రవర్తికి బాగా నిద్రపట్టింది. పొద్దెక్కిన తర్వాత నిద్రలేచాడు. రాత్రి వచ్చిన అప్సరస గదిలో ఎక్కడా కనబడలేదు. తెల్లవారుజామునే వెళ్లిపోయిందేమోనని అనుకున్నాడు. మళ్ళీ మరుసటి రోజు రాత్రి 12 గం॥లకు వచ్చింది. మారుమాట్లాడకుండా చాప, దుప్పటి, దిండు తీసుకుని పడుకుంది. ఏ విషయాలు చెప్పలేదు. అలా పొద్దున్నే మాయమవటం, అర్ధరాత్రి పూట రావటం పదిరోజులపాటు జరిగింది. ఒకరోజు ఆ అప్సరసను చూడగానే శృంగార వ్యామోహం కట్టలు తెంచుకుంది. తను కూడా చాపమీద ఆమె పక్కన పడుకున్నాడు. కొన్నాళ్ళపాటు ఇద్దరి మధ్య శారీరక సంబంధం కొనసాగింది. మన్మథ వ్యామోహంలో ఉండిపోయాడు చక్రవర్తి. ఓ రోజు ఆమె పడుకున్నప్పుడు ఆమె కాళ్ళను చూశాడు. కాళ్ళు వెనక్కి తిరిగి ఉన్నాయి. ఇదేమిటని చక్రవర్తి అడిగాడు, చిన్నప్పుడు కాళ్ళకు ఆపరేషన్ జరిగిందని ముక్తసరిగా సమాధానం చెప్పింది. దెయ్యాలకు పిశాచాలకు కాళ్ళు తిరగబడి ఉంటాయన్న కనీస జ్ఞానాన్ని మరిచిపోయాడు. నాస్తికత్వం కొన్ని సందర్భాలలో ఇబ్బందులకు దారితీస్తుంది. పైగా చక్రవర్తి జాతకంలో గ్రహగతులు బాగాలేవు. ప్రతిరోజూ ఎప్పుడు 12 అవుతుందా అని ఎదురుచూడడం, ఆమె రాగానే శృంగారకాండ. చక్రవర్తి మనిషి చిక్కిశల్యమయ్యాడు. ఓ రోజు ఇద్దరు రాత్రి 12 గం॥ల తర్వాత ఓ డే & నైట్ రెస్టారెంట్ వెళ్ళారు. అక్కడ నది ఒడ్డునే రెస్టారెంట్ అద్భుతంగా కట్టారు. సమాజంలో ఉన్న పెద్దస్థాయి వాళ్ళంతా అక్కడికే వస్తారు. అక్కడ డ్రింక్స్ కానీ ఇతరాత్ర ఫుడ్ ఐటమ్స్ కానీ అధిక ధరలు కలిగి ఉంటాయి. అందుకనీ బాగా డబ్బున్నవాళ్ళు తప్ప మామూలు వాళ్ళు ఆ రిసార్ట్ కి వెళ్ళరు. ఓ రోజు చక్రవర్తి, అప్సరస ఇద్దరూ ఆ రిసార్ట్‌కి వెళ్ళారు. అప్సరస బలవంతం మీద బోట్‌షికారుకి వెళ్ళారు. చక్రవర్తికి ఈ అర్ధరాత్రి పూట బోట్ షికారు ఏంటని విసుగుపుట్టింది. దానికి కప్పి పుచ్చుకోవడానికి రోజు తాగేదానికంటే ఎక్కువ మద్యం సేవించాడు. బోట్ నది మధ్యలోకి వెళ్ళాక అప్సరస చక్రవర్తిని రెచ్చగొట్టింది. నేనిక్కడ స్నానం చేస్తాను, ఈదుతాను ఆ పని నువ్వు చేయగలవా ? అంటూ నీళ్ళలోకి దూకి ఈతకొడుతుంది. అప్సరస ఈత కొట్టడం చూసి చక్రవర్తి విభ్రాంతికి గురయ్యాడు. తనను తాను మరిచిపోయాడు. చక్రవర్తి ఈత కొట్టడానికి తాను కూడా నదిలోకి దూకాడు. ఈతరాని చక్రవర్తి జలసమాధి అయ్యాడు. ఈ అప్సరస మాయమయ్యింది. ఈ దృశ్యాలన్ని చూసిన బోట్ నడిపేవాడు భయపడి మూర్ఛపోయాడు. గ్రహగతులు బాగాలేనప్పుడు దుష్టశక్తుల వల్ల ఇబ్బంది కలిగే పరిస్థితి కలుగుతుంది. జాగ్రత్తలు వహించడం చెప్పదగినటువంటి సూచన.

జాతకాలు – జీవితాలు

## పొరపాటు నిర్ణయాలు

రఘురామయ్య గారి అమ్మాయి సునీత. యం.బి.బి.యస్. మొదటి సంవత్సరం చదువుతుంది. వాళ్ళు బాగా ధనవంతులు. కుటుంబప్రతిష్ఠ కలిగిన వాళ్ళు. ఒకరోజు సునీత క్లాస్‌లో తన డైరీ మరిచిపోయింది. అందులో ఎన్నో ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. ఆ కాలేజీలో ప్యూన్‌గా పనిచేస్తున్న శ్యామ్ ఆ డైరీని భద్రపరిచి సునీతకు ఇచ్చాడు. సునీతకు పట్టరాని ఆనందం కలిగింది. ఐదువందలు గిఫ్ట్‌గా ఇచ్చింది. సునీత. ఇక అప్పటి నుండి ఏదో ఒక సందర్భంలో సునీతను కలిసేవాడు శ్యామ్. ఒకరోజు అనుకోకుండా ఇద్దరూ పార్క్‌లో కలిసారు. సాయంత్రం పూట ఆ పార్క్‌కి వెళ్ళడం సునీతకు హాబీ. సునీతకు ప్రతిరోజూ గులాబిపువ్వు తీసుకువచ్చి ఇచ్చేవాడు. కాళ్ళమీద పడి ఏడ్చేవాడు. నువ్వులేనిది నేను బ్రతకలేనని చెప్పేవాడు. ఎప్పుడు సునీత కనిపించినా కాళ్ళమీదపడి ఏడ్చేవాడు. నా ఆరాధన దేవత నువ్వే, నువ్వు లేకుండా నేను జీవించలేను. ఈ ప్రపంచంలో ఎవ్వరూ కూడా నాలాగా నిన్ను ప్రేమించలేరు. ఈ మాటలన్నీ సునీత మీద బ్రహ్మాస్త్రాల వలే పనిచేశాయి. ఒకరోజు శ్యామ్‌కి చెప్పింది నా జీవితం నీతోనే పంచుకుంటాను, సమాజాన్ని ఎదురించైనా మన ప్రేమని నిలుపుకుందామని చెప్పింది. అప్పటి నుండి శ్యామ్ పట్టరాని ఆనందంలో ఉన్నాడు. ఇద్దరిమధ్య చనువు బాగా పెరిగింది. ఇంట్లోవాళ్ళు సునీతకు సంబంధాలు చూస్తున్నారు. ఆ సందర్భంగా నాకు ఏ పెళ్ళి ఇష్టం లేదని శ్యామ్‌నే పెళ్ళి చేసుకుంటానని తెగించి చెప్పేసింది. శ్యామ్ పుట్టుపూర్వోత్తరాలు సునీత తండ్రి తెలుసుకున్నాడు. శ్యామ్ 10వ తరగతి వరకే చదివాడని, అన్నిరకాల చెడు అలవాట్లు ఉన్నాయని, కులం, గోత్రం కలవదని, వాళ్ళ మతం వేరు, మన మతం వేరు అని తెలుసుకున్నాడు. ఇతనికి గతజీవితంలో క్రిమినల్ చరిత్ర ఉందని, వన్‌టౌన్ పోలీస్

www.mulugu.com చూడండి. స్టార్ మా టీవీలో ప్రతిరోజు ఉ॥ 7-30 గం॥లకు శుభప్రదం కార్యక్రమం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి. కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

స్టేషన్‌లో ఏ ప్లస్ రౌడీషీటర్‌గా ఇతని పేరు ఉందని సునీత తండ్రి రంగారావు గారు తెలుసుకున్నారు. సునీత వీడిని పెళ్ళి చేసుకోవడానికి, ప్రేమించడానికి కారణం ఏమిటో ఎంత ఆలోచించినా అంతుచిక్కలేదు. **సునీత జాతకంలో నీచబడ్డ శుక్రమహర్దశ నడుస్తోంది.** తల్లిదండ్రి నయానాభయాన సునీతకు చెప్పిచూశారు, సునీత ససేమిరా ఒప్పుకోలేదు. తల్లిదండ్రులు ఎన్ని హోమాలు, పూజలు చేయించినా సునీత మనసు మారలేదు. వాళ్ళ అమ్మ దిగులుతో మంచం పట్టింది. కోట్ల రూపాయల ఆస్తి ఉన్నా వాళ్ళు అన్నం తినలేని పరిస్థితి ఏర్పడింది సునీత నిర్ణయం వల్ల. ఒకరోజు శ్యామ్, సునీత స్పష్టంగా మాట్లాడుకున్నారు. ఇక్కడి నుండి లేచిపోయి దూరప్రదేశంలో ఉండి వ్యాపారం చేస్తూ బ్రతుకుదామని నిర్ణయించుకున్నారు. సునీత తన నగలు మొత్తాన్ని ఒక సూట్‌కేసులో సర్దేసింది. నగదు ఒక సూట్‌కేసులో సర్దేసింది. విలువైన చీరలు, మరో పెద్ద సూట్‌కేసులో సర్దేసింది. అర్ధరాత్రి పూట ఇంట్లో నుండి వెళ్ళిపోయింది. శ్యామ్, సునీత దూరప్రాంతంలో ఓ పట్టణానికి వెళ్ళారు. అక్కడ ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఓ మంచిరోజు చూసి గుళ్ళో పెళ్ళి చేసుకున్నారు. **శ్యామ్ జాతకంలో నీచబడిన కుజమహర్దశ నడుస్తోంది.** పెళ్ళైన ఒక నెలవరకు శ్యామ్ సక్రమంగానే ఉన్నాడు. నెల తర్వాత బాగా తాగి రావడం, అన్నం తినకుండా పడుకోవడం చేస్తున్నాడు. సునీత ఇదేమిటని అడిగితే ఏమీ మాట్లాడేవాడు కాదు. మళ్ళీ పొద్దున్నే లేచి వెళ్ళడం, తాగి రావడం, ఏ అర్ధరాత్రికో వచ్చి పడుకోవడం. ఇక తర్వాత తాగొచ్చి సునీతని కొట్టడం లాంటివి చేసేవాడు. తెచ్చినటువంటి డబ్బుల అయిపోయాయి. నగలు కూడా ఒక్కోటి అయిపోతున్నాయి. ఇలా నగలు కూడా అమ్మేస్తే ఎలా అని గట్టిగా ఎదురు తిరిగింది సునీత. బెల్ట్ తీసుకుని గొడ్డుని కొట్టినట్లు కొట్టాడు. ఒకప్పుడు తన కాళ్ళమీద పడి ప్రేమించానని చెప్పిన శ్యామ్ ఇతడేనా? అని బాధపడింది, ఆశ్చర్చపోయింది. తల్లిదండ్రుల మాట వింటే ఎంతో బాగుండేది అనుకుంది. తాగిరావడం, చావ కొట్టడం, ఏదో ఒక నగ తీసుకుని వెళ్ళడం. ఒక రెండు నెలలు గడిచేసరికి బంగారు నగలు కూడా అయిపోయాయి. ఖరీదైన చీరలను అమ్మడం ప్రారంభించాడు. అవి కూడా మూడంతులు అయిపోయాయి. ఇంతలో శ్యామ్‌కు ఆరోగ్యం దెబ్బతిన్నది. ప్రతిరోజూ హై టెంపరేచర్ వచ్చేది, సునీత టాబ్లేట్స్ ఇచ్చేది. కానీ ప్రయోజనం శూన్యం. మనిషి చిక్కిపోయాడు, అన్నం పడిపోయింది. దగ్గు, జ్వరం ఎక్కువయ్యాయి. సునీత శ్యామ్‌ని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించింది. డాక్టర్లు ఎయిడ్స్ అడ్వాన్స్ స్టేజీలో ఉంది, బ్రతకడం కష్టం అని చెప్పారు. పెళ్ళైన మాటే కానీ వాళ్ళిద్దరి మధ్య భార్యాభర్తల సంబంధం లేదు. శ్యామ్ తన పనులు కూడా తాను చేసుకోని స్థితికి వచ్చాడు. సునీత శ్యామ్ చేసిన రాక్షస కాండను మరిచిపోలేదు. శ్యామ్‌ని హాస్పటల్‌లో వదిలేసి తన తల్లిదండ్రుల దగ్గరకు చేరుకుంది. వాళ్ళు ఎంతో సంతోషించారు. గడిచిన కొన్ని నెలల అమ్మాయి విదేశాలకు వెళ్ళిందని చేసిన ప్రచారం మంచి ఫలితాలనిచ్చింది. అక్కడ గవర్నమెంట్ హాస్పటల్‌లో ఉన్న శ్యామ్ చనిపోయాడు. మున్సిపాలిటీ వాళ్ళు అనాథశవాల ఖాతాలో అంత్యక్రియలు చేశారు. కొన్ని దశలు నడుస్తున్నప్పుడు ఊహించని పరిణామాలు ఏర్పడతాయి.

## భీష్మ నిర్యాణము

**"విపరీతవ్కేతుః వైపరీత్య కారకో కేతుః "నపుంసకత్వమునకు, కఠోర బ్రహ్మచర్యమునకు షండ గ్రహమైన కేతువే ప్రధాన కారకుడు"**

దక్షిణాయనమందు అంపశయ్యాగ్రస్తుడై ఉత్తరాయణ పుణ్యకాలమున నిర్యాణము చెందిన దేవదత్తుడను భీష్ముడు శిఖండి వలన నిహతుడైన సంగతి కేతుగ్రహ నియంంత్రణా పరిధికి ఉదాహరణ మాత్రమే. పితృవాక్య పాలకుడు, సత్యశీలి, మహా పరాక్రమవంతుడు భార్గవ రామునితో సాటి అయిన ధనుర్విద్యా దురంధరుడు వివిధ శస్త్రాస్త్ర కోవిదుడు భీష్ముడు. మహోన్నతమైన, మహిమాన్వితమైన అస్త్ర సంపద, అసమాన పరాక్రమము, ఈ మహనీయుని సొత్తు. ధనుర్ధారియైన భీష్ముని రథమునకు ఎదురేగగల ధైర్యము "కాలునికైన" గలదా ? పదివేల మంది రాజులను యమపురికి పంపిన వీని ప్రతాపమునకు పరాక్రమమునకు ముల్లోకములలో ఎదురు కలదా ? వీనితో యుద్ధము సేయ ఇంద్రాది దేవతలు సైతము ధైర్యము చేయరే !

కురుక్షేత్ర మహాసంగ్రామమునకు ముందు భీష్ముని పరాక్రమము గురించి జనులు, ధృతరాష్ట్రుడు తలంచినదేమి ? ఆచరణలో జరిగినది యేమి ? పాండవ పరాక్రమమనే సముద్రము ఉప్పొంగితే కౌరవులు సురక్షితముగా నిలబడడానికి అనువైన మహెూన్నతమైన "దీవి'గా భావించబడిన భీష్ముడు శిఖండి అనబడే చిన్న మడుగులో మునిగిపోయేను కదా ! బలవత్తరమైన విధి, పరాక్రమ విచక్షణ లేక అమంగళము చేసెను గదా ! హిమాలయ పర్వతము చిరుచేపల చెరువులో మునిగిపోయేనా ! అక్కటా విధి ఇంతటి బలీయమైనదా? ఈ తెరుంగున అఘటనా ఘటనములు సర్వసాధారణములు! ఏ సంఘటనకైననూ ఆశ్చర్యపడుట తగదేమో నడిమంతరపు పురుషత్వము ప్రాప్తించిన "శిఖండి" భీష్ముని కుప్పకూల్చెనుకదా ! హతవిధీ ! కారణజన్ములకైనా గ్రహస్థితిని అనుసరించి ఫలితములను తెలుసుకొని వర్తించుట, ప్రత్యామ్నాయ మార్గములు మానవునికి ఉపయుక్తము. ఇది నిశ్చయ ప్రమాణము.

జాతకాలు – జీవితాలు

## నీచభంగ రాజయోగం

పశ్చిమ గోదావరి జిల్లాలోని ఒక పల్లెలో శరత్‌కుమార్ అనే 35 ఏళ్ళ వ్యక్తి ఉండేవాడు. ఇతను పొద్దున లేచినప్పటి నుండి తాగటం, పేకాడటం తప్ప మరే పని చేసేవాడు కాదు. ఇతనికి ఏకైక సహోదరి విశాలాక్షి. విశాలాక్షి భర్త గోపాలక్రిష్ణ రాష్ట్ర హోమ్‌శాఖా మంత్రి. విశాలాక్షి ఎన్నిసార్లు ఉద్యోగం ఇప్పిస్తాను అన్నయ్యా నా దగ్గర ఉండు అని ఎంతగానో బతిమిలాడేది. ఏ ఒక్క రోజూ చెల్లెలి మాట వినలేదు. బ్రాంది షాపుల్లో అప్పులు ఎక్కువైపోయాయి. పేకాటలో పొలాలన్నీ పోయాయి. అప్పులవాళ్ళు చెట్టుకు కట్టేసి విశాలాక్షికి కబురు పెట్టారు. విశాలాక్షి జరిగిందంతా తెలుసుకుని అప్పులు తీర్చేసి అన్నయ్యను తనతో

హైదరాబాద్ తీసుకెళ్ళింది. భర్తకు విషయమంతా చెప్పింది. ఇక చేసేది ఏముందని మంత్రి గోపాలక్రిష్ణ శరత్‌కుమార్‌ని తనకు అసిస్టెంట్‌గా పెట్టుకున్నాడు. విశాలాక్షికి, మంత్రి గోపాలక్రిష్ణకు పిల్లలు లేరు. గోపాలక్రిష్ణ కూడా తాగుబోతు. రోజు కనీసం ఒక ఫుల్ బాటిల్ తాగుతాడు. బావ మైకంలో ఉన్నప్పుడు శరత్‌కుమార్ కడుపునిండా తాగేవాడు. మూడు నెలలు గడిచిన తరువాత గోపాలక్రిష్ణ శరత్‌కుమార్‌ని ముఖ్యమంత్రికి పరిచయం చేశాడు. నా బావమరిది, నా వారసుడు అని చెప్పాడు మర్యాద కోసం. ఇది జరిగిన ఆరు నెలలకు మంత్రి గోపాలక్రిష్ణ హఠాత్తుగా చనిపోయాడు. ఆయన మరణం రాష్ట్రంలో పెద్ద సంచలనమైంది. తర్వాత ముఖ్యమంత్రిగారు ఇతనిని గోపాలకృష్ణ ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గం ఎం.ఎల్.ఎ.గా గెలిపించి, గోపాలక్రిష్ణ స్థానంలో శరత్‌కుమార్‌ని క్యాబినెట్ మంత్రిని చేశాడు. శరత్‌కుమార్ జాతకంలో రాహువు నీచభంగ రాజయోగంలో ఉన్నాడు. ఛాయాగ్రహాలకు కూడా నీచభంగ రాజయోగం వర్తిస్తుందని నా పరిశోధనలో నేను తెలుసుకున్నాను. ఈ శరత్‌కుమార్ లాంటి వ్యక్తులు వాళ్ళకై వాళ్ళు బాగుపడరు. ఎవరికైనా చెడు జరిగితే వీళ్ళకి మంచి జరుగుతుంది. ఎవరైనా చనిపోతే వీళ్ళకు మరింత మంచి యోగం కలుగుతుంది. ఈయనతో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్ మూడు నెలలలోపు ఆరోపణలు వచ్చి రాజీనామా చేయటం జరిగింది. ఇలాంటివాళ్ళు భాగస్వాములుగా ఉంటే వీళ్ళు ఒక్కళ్ళు బాగుంటారు, మిగతావాళ్ళంతా ఆరిపోతారు. ఇటువంటి వాళ్ళతో కలిసి ప్రయాణం చేయటం కూడా ప్రమాదమే. వాళ్ళు బాగుంటారు, యాక్సిడెంట్‌లో మిగతావాళ్ళకు దెబ్బలు తగులుతాయి.

జాతకాలు – జీవితాలు

## ఇంద్ర చాప, పరివేష ఉపగ్రహాలు రాహువుతో కలిసి ఉంటే రాహు మహర్దశ నడుస్తుంటే ఈ రకమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి.

రమణయ్య పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్. ఓ మారుమూల ప్రాంత పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్నాడు. అతనికి డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరు లేదు. అసమర్థుడు, ఏ పని సక్రమంగా చేయడు అని పేరు. అయితే మనిషి మాత్రం నిజాయితీపరుడు. డిపార్ట్‌మెంట్‌లో చాలామంది ఇతడిని హేళన చేసేవాళ్ళు. కానిస్టేబుల్స్, హోమ్‌గార్డ్‌లు కూడా ఇతడిని లెక్క చేసేవాళ్ళు కాదు. ఒక రోజు ఇతను మోటార్ సైకిల్ మీద ఇంటికి వెళ్తుంటే రోడ్డు ప్రక్కన ఎవరో స్పృహ తప్పి పడి ఉన్నారు. వెంటనే మోటారు బైక్ ఆపి, ఆ పడిపోయిన వ్యక్తిని లేపాడు. అతనొక బైరాగి. మంచి నీళ్ళు కావాలన్నట్లుగా సైగ చేశాడు. రమణయ్య సోడా తెప్పించి తాగించాడు. సోడా నీళ్ళతో మొహం శుభ్రం చేసి కూర్చోబెట్టాడు. ఆ బైరాగి రమణయ్యను చూసి ఆకలేస్తుంది బాబూ అన్నాడు. రమణయ్య మోటారు సైకిల్ మీద ఇంటికి తీసుకువెళ్ళి భోజనం పెట్టించాడు. బైరాగి భోజనం చేసి, వరండాలో పడుకున్నాడు. రమణయ్య కూడా భోజనం చేసి, సాయంత్రం నిద్ర లేచాడు. తాను టీ తాగి, బైరాగికి కూడా టీ పంపించాడు. బైరాగి టీ తాగలేదు. ఓ చుట్ట కావాలన్నాడు. చుట్ట తెప్పించి ఇచ్చాడు రమణయ్య. సూర్యాస్తమయం కావస్తుంది, బైరాగి రమణయ్యను పిలిచాడు నేను వెళ్తున్నాను, నువ్వు చేసిన ఉపకారం మర్చిపోను, నీకో మంత్రం చెబుతాను, ఆ మంత్రం పఠిస్తే నీకు ప్రపంచంలో జరిగే ఎక్కడెక్కడి విషయాలు 'వారాహి' అనే దేవత చెబుతుంది అని మంత్రాన్ని ఉపదేశించాడు. రమణయ్య శ్రద్ధగా ఆ మంత్రాన్ని తప్పుల్లేకుండగా చదివాడు. బైరాగి వెళ్ళిపోయాడు, ఇలా పదిరోజులు గడిచాయి. ఓ రోజు చెవుల దగ్గర రమణయ్యకు ఓ మాట వినిపించింది. నీకు ఏ సమాచారం కావాలన్న చెప్పు నేను సహాయపడతాను అనే మాటలు వినిపించాయి. ఇది గడిచిన రెండు రోజుల తరువాత జిల్లా కేంద్రంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాను దొంగలు దోచుకున్నారు. సుమారు యాభై కోట్ల రూపాయల సంపద దొంగలు దోచుకు వెళ్ళారు. అందులో కరెన్సీ, బంగారం, వెండి అన్నీ ఉన్నాయి. జిల్లా ఎస్.పి ఈ దొంగతనాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాడు. ఎక్కడికక్కడా పోలీస్ స్పెషల్ పార్టీలను వేశారు. పద్నాలుగు స్పెషల్ పోలీస్ టీమ్‌లను నియమించాడు. అందులో చిట్టచివరి టీమ్‌కి హెడ్ ఎస్.ఐ రమణయ్య. వెంటనే రమణయ్య "వారాహి దేవతను" స్మరించాడు. కొన్ని నిమిషాల తర్వాత 'ఒరేయ్ రమణయ్యోయ్ నీ అదృష్టం బాగుందిరా, నీకు ఏం కావాలో అడుగు నేను చెబుతాను. ఈ దొంగతనం ఎవరు చేశారమ్మా, ఆ దొంగలు ఎవరు, ఎక్కడివాళ్ళు, ఇప్పుడు ఆ సొమ్ము ఎక్కడుంది. ఒరెయ్ వాళ్ళు ఇక్కడి వాళ్ళు కాదురోయి, వాళ్ళు ఉత్తరాది వాళ్ళు. వాళ్ళు మొత్తం ఆరుగురు. బెజవాడకు, నూజివీడుకు మధ్య ఆగిరిపల్లి అనే గ్రామం ఉంది. ఆ గ్రామంలో పాత కరణంగారి ఇంటినుండి తొమ్మిదవ ఇంట్లో ఈ దొంగసొమ్మునంతా తవ్వి పాతిపెట్టి, దానిపైన బండలు వేసి, ఆ బండల మీద మిరపకాయ బస్తాలు పెట్టారు. 'రమణయ్యోయ్ జాగ్రత్త రా', తొందరగా వెళ్ళి పట్టుకో పో. అంతే ! రమణయ్యకు ఎక్కడలేని హుషారు వచ్చింది. తనను హేళన చేసినవాళ్ళకి, తనను చిన్నచూపు చూసినవాళ్ళకి మంచి గుణపాఠం చెబుతాను అని హుషారుగా **రాహు మహర్దశ** నడుస్తున్న రమణయ్య బయలుదేరాడు. వెళ్ళడం వెళ్ళడమే విజయవాడ వెళ్ళాడు. అక్కడి నుండి గుడివాడకు వెళ్ళాడు. గుడివాడ నుండి నూజివీడు వచ్చాడు. మధ్యమధ్యలో జీపు దిగి ఏదో ఎంక్వైరీ చేస్తున్నట్లు షో చేశాడు. జీపులో ఉన్న కానిస్టేబుల్స్ రమణయ్యను చూసి నవ్వుకుంటున్నారు. రమణయ్య అది చూశాడు. నవ్వండిరా నవ్వండి ఇంకా ఎంతసేపు నవ్వుతారు అని అనుకున్నాడు మనసులోనే. అక్కడి నుండి బయలుదేరి సరాసరి ఆగిరిపల్లి వచ్చాడు. జీపును సెంటర్‌లో ఆపారు, కానిస్టేబుల్స్‌ని వెంట రమ్మన్నాడు. పాతకరణం గారి ఇల్లు ఎక్కడా అని అడిగాడు అక్కడున్న పెద్దమనిషిని. ఈ పక్కదేనండి అని చూపించాడు. పాతకరణం ఇంటి వరాండాలోకి వెళ్ళాడు. ఇక అక్కడి నుండి సరిగ్గా తొమ్మిదో ఇంటి దగ్గర ఆగాడు. జేబులో నుండి రివాల్వర్ తీశాడు. తలుపుకి బయట తాళం వేసి ఉంది, కానిస్టేబుల్స్‌కి చెప్పాడు తాళం పగలగొట్టమని. కానిస్టేబుల్స్ తాళం పగలగొట్టారు. అందరూ ఇంట్లోకి వెళ్ళారు. గడ్డపారలు కావాలని ఆదేశించాడు. పదినిమిషాల్లో గడ్డ పలుగులు వచ్చేశాయి. కానిస్టేబుల్స్‌ని తవ్వమన్నాడు. తాను కూడా ఒక రాయిని తవ్వుతున్నాడు. "వారాహి మెల్లగా చెవిలో చెప్పింది" 'ఒరేయ్ రమణయ్యోయ్ ఎడమవైపు ఉన్న బండల కింద ఉందిరా సొమ్ము, ఈ బండ తవ్వుతున్నావు దేనికిరా, ఈ బండకింద మండ్రగబ్బ ఉంది. తల్లీ నువ్వు చెప్పింది నిజమే డైరెక్ట్‌గా ఆ బండమీదనే తవ్వితే పక్కవాళ్ళకు అనుమానం రాదా ? అందుకే ఈ నాటకం అన్నాడు'. రమణయ్యోయ్ నీకు బుర్ర ఉందిరో అని ఆశీర్వదించింది వారాహి. బండ తవ్వాడు మండ్రగబ్బ బయటపడింది. తర్వాత వెంటనే మరో బండ తవ్వాడు. బండ పైకి తీశాడు. లోపల యాభైకోట్ల రూపాయల సంపద నిక్షిప్తమై ఉంది. కరెన్సీ, బంగారం, వెండి అన్నీ ఉన్నాయి. అక్కడి నుండి సమాచారం ఎస్.పి. గారికి పంపించాడు. బ్యాంక్ వాళ్ళకు సమాచారం ఇప్పించాడు, అందరూ వచ్చారు. బ్యాంక్ ఆఫీసర్‌లు ఆ పోయిన సొమ్ము ఇదేనని సంతోషించారు. మా ఉద్యోగాలు కాపాడావు బాబు అని రమణయ్యను అభినందించారు. ఎస్.పి. గారి

www.mulugu.com చూడండి. స్టార్ మా టీవీలో ప్రతిరోజు ఉ॥ 7-30 గం॥లకు శుభప్రదం కార్యక్రమం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి. కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

ఆనందానికి అవధులే లేవు. రాష్ట్రమంతా పత్రికల ద్వారా ఈ విషయం తెలిసిపోయింది. వెంటనే రమణయ్యకు డిజిపి గారు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా ప్రమోషన్ ఇవ్వమని ఆదేశాలిచ్చారు. పల్లెటూళ్ళో కాదు విజయవాడలో పోస్టింగ్ ఇవ్వమని ఆదేశాలిచ్చారు. సొమ్ము కాజేసిన దొంగలు మద్రాస్‌లో పట్టుబడ్డారు. రమణయ్యను హేళన చేసిన వాళ్ళందరికీ తగిన శాస్తి జరిగింది.

జాతకాలు – జీవితాలు

## శుక్రగ్రహ ప్రభావం

ఓ రోజు నేను గారు ఆఫీస్‌లో కూర్చొని జాతకాలు చెప్తున్నాను. రామకిష్టయ్య అనే వ్యక్తి నన్ను కలిశాడు. నా పేరు రామకిష్టయ్య, అందరు రామక్రిష్ణ అంటారు. నేను పెళ్ళి పనిమీద వచ్చాను అన్నాడు. సంచిలోంచి జాతకం ఒకటి తీసి నాకు ఇచ్చాడు. అది రామక్రిష్ణ గారి జాతకం. నేను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. ప్రస్తుతం నా జాతకం ఎలా ఉంది ? రాబోయే నా భార్య ఎలా ఉంటుంది ? మా కాపురం ఎలా ఉంటుంది ? అని అడిగాడు. నేను దిమ్మరపోయి ఇంకోసారి చెప్పండి అని అడిగాను. చెప్పిందే చెప్పాడు. జాతకం ప్రకారం చూస్తే ఆయనకు 68 సంవత్సరాలు. ఈ వయస్సులో వివాహం ఏంటండి అన్నాను. నా భార్య చనిపోయి నెలరోజులు అయ్యింది. వివాహం చేసుకుందామనుకుంటున్నాను, పిల్లల దగ్గర ఉండటం నాకిష్టం లేదు, వాళ్ళ జీవితాలు వాళ్ళవి, వాళ్ళ కాపురాలు వాళ్ళవి, నాకు నేనుగా ప్రత్యేకంగా ఉండాలని నిర్ణయించుకున్నాను అని చెప్పాడు. **ఆయనకు శుక్ర మహర్దశ నడుస్తోంది. శుక్రుడు నీచలో ఉన్నాడు.** ఈ వయస్సులో పెళ్ళి చేసుకుని మీరేమి సుఖపడతారు, భార్య పోయి నెలరోజులైన కాకముందే 68 ఏళ్ళ వయస్సులో మీకు పెళ్ళి అవసరమా ? అని అడిగాను. నాకు కోటి రూపాయల ఆస్తి ఉంది. నెలకు అరవై వేల రూపాయలు పెన్షన్ వస్తుంది. ఇంటి అద్దెలు ఒక యాభై వేలు వస్తాయి. షాపు అద్దెలు ముప్పది వేలు వస్తాయి. ఈ డబ్బులన్నీ ఏం చేసుకోమంటారు అన్నాడు. మీ పిల్లలకు ఇవ్వచ్చు కదా అన్నాను. వాళ్ళ భాగాలు వాళ్ళకు పంచేశాను, ఇవి నా భాగంలో వచ్చేటటువంటివి మాత్రమే మీకు చెప్పాను అన్నాడు. ఏదైనా వృద్ధాశ్రమంలో చేరండి కాలక్షేపంగా ఉంటుంది, మీకు కావలసినవన్నీ అక్కడ దగ్గరుండి చూస్తారు అని సలహా చెప్పాను. వృద్ధాశ్రమాల్లో నేను చేరనండి, పిల్లల దగ్గరా ఉండను. నాకు ఒక స్త్రీ తోడు కావాలి అని స్పష్టంగా చెప్పాడు ఆ 68 ఏళ్ళ రామక్రిష్ణ. ఓ నెల రోజుల తర్వాత సామ్రాజ్యం అనే ఆమెను వెంటబెట్టుకుని వచ్చాడు. మా ఇద్దరి జాతకాలు ఎలా ఉన్నయో చూడండి అన్నాడు. నేను చెప్పటం ఇష్టంలేక మౌనం పాటించాను. ఆ సామ్రాజ్యం అనే ఆమెకు నలభై సంవత్సరాలు ఉన్నాయి కానీ అంత వయస్సు ఉన్నట్లుగా కనిపించడం లేదు. సరే నా వృత్తి ధర్మం ప్రకారం జాతకాలు పరిశీలించాలి కాబట్టి పరిశీలించాను. రామక్రిష్ణయ్య గారిని మా ఇంట్లోకి తీసుకువెళ్ళి, మీరు ఈమెను చేసుకుంటే అష్టకష్టాలు పడతారు. మీ హితువు కోరి చెప్తున్నాను, ఈమెతో పెళ్ళివద్దు అని చెప్పాను. సరేనని వెళ్ళాడు, సామ్రాజ్యాన్ని పెళ్ళి చేసుకుని కాపురం పెట్టాడు. ఇలా పెళ్ళి చేసుకున్న విషయం నాకు ఫోన్ చేసి చెప్పాడు. నేనేమీ మాట్లాడలేదు. ఒక నెలరోజులపాటు సంసారం బాగానే నడిచింది. ఆ సామ్రాజ్యానికి ఇద్దరు అన్నయ్యలు, వాళ్ళ అమ్మానాన్న కూడా ఉన్నారు. వాళ్ళదొక దౌర్జన్యమైన కుటుంబం. ఆ ఇద్దరు ఎన్నిసార్లు జైలుకు వెళ్ళివచ్చారో వాళ్ళకే తెలియదు. ఓ రోజు సాయంత్రం పూట బాగా తాగి బుజ్జిగాడు వచ్చాడు. బుజ్జిగాడు అంటే ఇతని బావమరిది. సామ్రాజ్యం వాళ్ళ పెద్దన్నయ్య. బుజ్జిగాడు ఫుల్‌గా తాగివచ్చాడు. వచ్చిరావడంతోనే బావ మందుకొట్టడానికి ఓ పదివేలు ఇవ్వు, వాడి భాషకి, వాడి తాగుడికి రామక్రిష్ణకి ఒళ్ళు మండింది. పదివేలు కాదు పదిపైసలు కూడా ఇవ్వను బయటకు పో అన్నాడు. అంటే నువ్వు బావమరిదికి ఇచ్చే విలువ ఇదేనా అని పెళ్ళున కొట్టాడు దవడమీద. ఆ కట్టించుకున్న పళ్ళు కాస్త కిందపడ్డాయి. మళ్ళీ వీపు మీద చాచి ఓ దెబ్బ కొట్టాడు, సొంతం నేలకరిచాడు. సామ్రాజ్యం ఓ పదివేలు ఇవ్వవయ్యా పోతాడు లేదంటే నిన్ను చంపుతాడు అంది. సరేనని బీరువా దగ్గరకు వెళ్ళి తాళం తీసి పదివేలు ఇచ్చాడు. ఇంతలో సామ్రాజ్యం గబగబ బీరువా దగ్గరకు వచ్చి బీరువాలో ఉన్న డబ్బంతా మూట కట్టుకుని పక్కన పెట్టింది. నువ్వు పోరా బుజ్జిగా అంది. వాడు వెళ్ళిపోయాడు. రామక్రిష్ణయ్య కోపంతో అడిగాడు ఏమిటి ఈ డబ్బులన్నీ మూటకట్టావు అని, నీ పెళ్ళాన్ని కనుక మూటకట్టుకున్నాను, ఇందులో తప్పేముంది? నోరు మూసుకుని ఓ మూల పడిఉండు అని మాడు మీద టపీమని ఓ దెబ్బ కొట్టింది. దాంతో కళ్ళు బైర్లు కమ్మి కిందపడ్డాడు రామక్రిష్ణ. ఈ విధంగా బావమరుదులు ఇద్దరూ తాగిరావడం, చావగొట్టడం, డబ్బులు తీసుకువెళ్ళడం, ఓ నెలరోజులు ప్రశాంతంగా ఉంది ఎవరూ రాలేదు. సామ్రాజ్యం ఇల్లు వదిలిపెట్టి నువ్వు ఇంట్లోనే ఉండు నేను నెలరోజుల తర్వాత వస్తాను అని పుట్టింటికి వెళ్ళింది.

ఓ రోజు సామ్రాజ్యం, రామక్రిష్ణ ఇంట్లో మాట్లాడుకుంటున్న సమయంలో బావమరుదులు ఇద్దరూ పూర్తిగా తాగి వచ్చారు. ఇరవై వేలు కావాలన్నారు. నా దగ్గర లెవ్వు అన్నాడు. బీరువా తాళం తీసుకుని బీరువాలో చూశారు, పరుపు కింద చూశారు, ఎక్కడా డబ్బులు లేవు. డబ్బులు లేనివాడివి ఎందుకు పెళ్ళి చేసుకున్నావురా అని చితకబాదారు. సామ్రాజ్యం సలహా మేరకు ఇతనికున్న ఆస్తిపాస్తులన్నీ సామ్రాజ్యం పేరుమీద రామక్రిష్ణను తన్ని, చితకబాది రాయించారు. ఆస్తి మొత్తం సామ్రజ్యం వశమైంది. ఓ వారం తర్వాత ఈ ముసలి ముండా కొడుకు మనకెందుకు? వీడిని వృద్ధాశ్రమంలో చేర్పించండి అని చెప్పింది. ముగ్గురు బలవంతంగా తీసుకువెళ్ళి వృద్ధాశ్రమంలో చేర్చారు. మిగిలింది పెన్షన్ డబ్బులు మాత్రమే. ఆశ్రమ నిర్వాహకులకు చెప్పారు. ఈయనకు నెలకు అరవై వేలు పెన్షన్ వస్తుంది. అందులో మీకెంత కావాలో అంతా తీసుకోండి. మనిషిని మాత్రం కాస్త జాగ్రత్తగా చూసుకోండి అని చెప్పి వెళ్ళింది. చివరికి మిగిలింది చావుదెబ్బలు, ఆస్తినష్టం, పరువునష్టం. నాకు ఫోన్ చేసి చెప్పాడు, అయ్యా మీరు ఏమంటు అన్నారో కానీ నాకు వృద్ధాశ్రమమే గతైంది. ఫలానా వృద్ధాశ్రమంలో ఉంటున్నా అని జరిగిందంతా చెప్పి ఎప్పుడైనా ఇటువైపు వస్తే కాస్త నన్ను చూడండి అన్నాడు. ఈ **వృద్ధాప్యంలో శుక్ర మహర్ధశ, లేక అంతర్దశ వస్తే ఇవే చిక్కులు.** కోరికలు చావవు, మనసు అదుపులో ఉండదు అన్నీ కుర్రచాష్టలు. స్త్రీ వ్యసనాన్ని అదుపులో పెట్టుకోవటం చాలా కష్టతరమవుతుంది.


జాతకాలు - జీవితాలు

www.mulugu.com చూడండి.

## మోసపు పెళ్లి

రామ్మూర్తిగారి అమ్మాయి వనజ చాలా బాగుంటుంది. ఈమె జాతకంలో ఉచ్ఛస్థితిలో ఉన్న గురుమహర్దశ నడుస్తోంది. ఆయనకి ఓ కుమారుడు కూడా ఉన్నాడు. అతని పేరు నాగరాజు. నీరజ ఎంత అందంగా ఉన్నప్పటికీ 30 సం॥రాలు వచ్చినా పెళ్ళికాలేదు. వాళ్ళ కుటుంబానికి ఆర్థికంగా ఏ రకమైన లోపాలు లేవు. కానీ ఎన్ని సంబంధాలు చూసినా ఒక్కటి కుదర్లేదు. అన్నీ దగ్గరగా రావడం దూరంగా జరిగిపోవడం జరిగేది. స్నేహితుల ద్వారా ఓ సంబంధం వచ్చింది. అతని పేరు వాసుదేవరావు మెడికల్ డిస్ట్రిబ్యూటర్. బాగా ఆస్తిపరుడు. తల్లిదండ్రీ లేరు. వాళ్ళ అమ్మమ్మ మాత్రం ఉంది. ఈ సంబంధం చేసుకుందామని నిర్ణయించుకున్నాడు. అబ్బాయి వయసు 32 సం॥రాలు. వాళ్ళు ఉండేది శ్రీకాకుళంలో. రామ్మూర్తి ఉండేది విజయవాడలో. ఆ సంబంధం కుదుర్చుకున్నారు. పెళ్ళిచూపులలో కూడా అబ్బాయి గొప్పగా లేకపోయినా ఫర్వాలేదు బాగానే ఉన్నాడు అనిపించింది. పెళ్ళి ఘనంగా జరుగుతుంది. ఇంతలో అమ్మాయి తరుపు దగ్గరి బంధువులు వచ్చి రెండు పెద్ద గులాబి దండలు పెళ్ళికొడుకుకి, పెళ్ళి కూతురికి ఇచ్చారు. అప్పటికీ ఇంకా మాంగళ్యదారణ జరగలేదు. ఈ బంధువులు తెచ్చిన రెండు పెద్ద గులాబి దండలు చెరొకటి తీసుకున్నారు. పెళ్ళికొడుకు వాసుదేవరావు అమ్మాయి మెడలో దండ వేశాడు, పెళ్ళి కూతురు వనజ కొంచెం పొట్టిగా ఉంటుంది. గులాబి దండ పెళ్ళి కొడుకు మెడలో వేసింది. ఆ సమయంలో పెళ్ళి కొడుకు కొద్ది వంగి ఉన్నాడు, దండ వేయించుకోవడానికి. ఈ గులాబి దండ పొరపాటున మెడలో పడకుండా అబ్బాయి తలమీద పడింది, దాంతో వాసుదేవరావు పెట్టుకున్న విగ్గు కిందపడింది. బోడిగుండు అందరికీ కనబడింది. వనజ వాళ్ళ అన్నయ్య నాగరాజు కోపంగా పెళ్ళి కొడుకు దగ్గరకు వెళ్ళి మీసం పట్టుకుని లాగి చూసాడు. అది కూడా ఊడి చేతికి వచ్చింది. ఏమిట్రా ఈ మోసం అని గట్టిగా చెంపమీద కొట్టాడు. అంతే కట్టించుకున్న పళ్ళు కిందపడ్డాయి. వాసుదేవరావు వయస్సు 51 సం॥రాలు. తన వయస్సు 32 సం॥రాలు అని చెప్పి మోసం చేశాడు. ఈ వయస్సులో నీకు పెళ్ళి కావాలేంట్రా ? ఆడపిల్ల జీవితం నాశనం చేస్తావా ? అని వనజ వాళ్ళ అన్నయ్య నాగరాజు పెళ్ళికొడుకుని చావకొట్టి పోలీసులకు అప్పగించాడు.

## కావ్యకంఠగణపతి ముని - అరుణాచలక్షేత్రము



స్మరించినంత మాత్రానే పుణ్యఫలాలను అందించేటటువంటి క్షేత్రం అరుణాచలక్షేత్రము. ఈ క్షేత్రం గురించి ఆలోచన రాగానే మనకి గుర్తుకువచ్చేవారు సుబ్రహ్మణ్యస్వరూపమైన భగవాన్ శ్రీరమణ మహర్షి మరియు శ్రీ మహాగణపతి స్వరూపమైన కావ్యకంఠగణపతి ముని. ఆ మహానుభావుని గురించి నాకు తెలిసినంతవరకు తెలియజేస్తాను. కార్తీక బ.అష్టమి, మఖ నక్షత్రము బహుధాన్యనామ సంవత్సరమున అయ్యలసోమయాజుల నరసింహశాస్త్రి, నరసమాంబ దంపతులకు విజయనగరం జిల్లా కలువరాయి గ్రామంలో జన్మించారు. వీరి జన్మనామం తల్లిదండ్రులు పెట్టిన పేరు సూర్యగణపతి శాస్త్రి. తల్లి నరసమాంబగారు గొప్ప సూర్యోపాసకులు, తండ్రి నరసింహశాస్త్రి గారు తన ఇష్టదైవమైన కాశీక్షేత్రంలోని డుంఢిగణపతి ఉపాసకులు. గొప్ప పండితులు. వీరు ఇరవురూ సూర్యభగవానుని ఒక రూపమైన హిరణ్మయి స్వరూపం పొంగలి గిన్నెతో సాక్షాత్కరించి ఆమెకు ఇచ్చింది. ఆ తదుపరి నరసమాంబగారు గర్భవతిగా ఉన్న కాలంలో నరసింహశాస్త్రి గారు కాశీ క్షేత్రంలో డుంఢిగణపతి స్వామి ఎదుట ధ్యానంలో ఉండగా సాక్షాత్తు గణపతి ఒక బాలుని రూపంలో వచ్చి నరసింహశాస్త్రి గారి తొడపై కూర్చున్నట్లు కనిపించింది. నరసింహశాస్త్రిగారు తదుపరి ధ్యానం నుంచి బహిర్ముఖులై చూడగా డుంఢి గణపతి తప్ప అక్కడ ఎవరూ లేరు. సరిగా ఆ సమయానికే నరసమాంబ గారు తన పుట్టినింటిలో ఒక మగపిల్లవాడికి జన్మనిచ్చారు. అతనికి తల్లిదండ్రుల ఇష్టదేవతల పేర్లు కలిసి వచ్చినట్లుగా సూర్యగణపతి శాస్త్రిగా పేరు పెట్టారు. కానీ వాసిష్టగణపతిగా పిలువబడేవారు. ఈ పిల్లవాడు పరమమౌనంగా ఉండేవాడు. బలహీనంగా, మూర్ఛ, ప్లేగువ్యాధి ఉండి జఢడుగా ఉండేవాడు. ఇలాంటి పిల్లవాడికి నరసింహశాస్త్రిగారు ఆయుర్వేద వైద్యం వచ్చి ఉండుటచేత 6వ సంవత్సరంలో అగ్నిచికిత్స చేశారు. అప్పటినుండి పెద్దప్రవాహానికి అడ్డుతీసినట్లుగా విశేషంగా మాట్లాడడం, అపారమైన కవితాధార పెల్లుబికింది. ఈ పిల్లవాడు అనేక మంత్రానుష్ఠానంతో అనర్గళంగా సంస్కృత కావ్యాలు చదవడం, చెప్పడమే కాక 10వ ఏట పాండవధార్తసంభం గ్రంధాన్ని రచించాడు. అపారమైన సరస్వతీ కటాక్షం కలిగి ఏకసంతాగ్రాహి, జ్యోతిష్యశాస్త్ర ప్రకాండుడు. ఈయన తరువాత ఒక చెల్లెలు అన్నపూర్ణ, తమ్ముడు శివరామశాస్త్రి జన్మించారు. తరువాత నరసమాంబగారు గర్భిణి అయి తొమ్మిది నెలల నిండి ఒకరోజు ఈ వాశిష్టగణపతి 8 సంవత్సరాల బాలుడు ఒంటరిగా కూర్చుని ఉండగా ఒక గంటతరువాత ఒక తల్లి ప్రసవిస్తే వారి పరిస్థితి ఎలా ఉంటుంది అని అలవోకగా అడిగినప్పుడు ఆ బాలుడు తల్లి, పుట్టిన పిల్లలు చనిపోతారని జ్యోతిష్యశాస్త్రపరంగా చెప్పగా అది తన తల్లి గురించి అడిగిందని తెలియదు. ఈ బాలుడి మాటలు తనతండ్రి గారి చెవినపడ్డాయి. తల్లి నరసమాంబగారు వెనుతిరిగి తనలో తాను అనుకున్నట్లుగా అంతగొప్పగా జ్యోతిష్యం చెప్పిన పిల్లవాడి తల్లిగా నాకు పేరు ఉంటే చాలని అనుకోవడం పినతండ్రిగారు వినడం జరిగింది. ఆ తరువాత వాశిష్టగణపతి 3 నెలలు మాట్లాడటం మానివేశారు. ఈయన గణపతి అంశతో జన్మించారు. ఈ వాశిష్టగణపతికి 12వ సంవత్సరంలో విశాలక్ష్మమ్మగారితో వివాహం జరిగింది. సుబ్రహ్మణ్య స్వరూపంగా రమణుల వారు, గణపతి స్వరూపంగా వాశిష్టగణపతి కలిసి ఉన్న కాలం స్వర్ణయుగం. కావ్యకంఠగణపతి అను బిరుదు బెంగాల్ రాష్ట్రంలో పండిత మహాసభలో ఇచ్చినారు. ఈ మహానుభావుడు అరుణాచల క్షేత్రంలో అరుణాచలేశ్వరుని రథంకూడా కావ్యకంఠముని గణపతి దర్శించుకోగానే అప్పటి వరకు కదలని రథం ముందుకుసాగింది. భగవాన్ శ్రీరమణులవారు మొట్టమొదటిసారిగా మౌనదీక్షను వీడి పలికి మాట కావ్యకంఠముని గణపతిని చూసి నాయన అని సంభోదించుట జరిగింది. ఆ విధంగా కావ్యకంఠముని గణపతి వలన శ్రీరమణమహర్షివారి బోధనలు ఈ లోకానికి అందినాయి. ఈయనకు ఉత్తరాదిన కావ్యకంఠ గణపతిగా బిరుదును ఇచ్చారు. ఈయనకు క్షేత్రదర్శనం చేస్తూ అరుణాచలంలో రమణుల దర్శనం కలగడం తరువాత రమణుల గురుశిష్యసంబంధంతో ఉమాసహస్రం వ్రాయడం, రమణగీత, ఇలా ఎన్నో రచనలు చేశారు. తరువాత కాలంలో ఖరక్‌పూర్ వెళ్ళినప్పుడు అక్కడి వారు ఈయన గణపతి స్వరూపంగా భావించి వినాయక చవితికి ఈయననే గణపతిగా భావించి ఆవాహన మంత్రంతో పూజించి ఉద్వాసన మంత్రం పొరపాటున చెప్పడం జరిగింది. తరువాత కొద్దికాలానికి 25 జూలై 1936 మధ్యాహ్నం 2.30 గం॥లకు శరీరం వదిలిపెట్టి పంచభూతాలలో కలిసిపోయారు. ఈయన సన్యాసిగా ఉన్నా వివాహం అయింది. కనుక దహసంస్కారం చేశారు.

## మిస్టరీ

సముద్రం మీదుగా ప్రయాణిస్తున్న విమానం ఆకాశమార్గంలో అర్థాంతరంగా ఆగిపోయింది. పైలట్ కంగారుపడి తేరుకునే లోగా విమానం సముద్ర జలాల వైపు త్వరితంగా, నిలకడగా తాడుగట్టి లాగిన విధంగా ఆకర్షింపబడి క్షణాల్లో జలసమాధి అయ్యింది. విమానాలలో ఎలాంటి లోపం లేకపోయినా సముద్రంలో ఒకే ప్రాంతంలో ఎందుకు మునిగిపోతున్నాయో ఇప్పటికీ అర్థం కావడం లేదు. వందలాది విమానాల జాడ, సొదీలో కూడా తెలియలేదు. మేధావులు పరిశోధకులు నడుం బిగించారు. ఎందుకు ఇలా జరుగుతుందో తెలుసుకుందామన్నా మునిగిపోయిన విమానాలా ఆచూకీ కూడా దొరకలేదు. ఒక్క అవశేషం కూడా లభించలేదు. ఇక బోట్లు, చిన్న చిన్న మర పడవలు అదే ప్రాంతంలో వందలకు వందలు సముద్రంలో మునుగుతున్నాయి. ఆశ్చర్యం–దుఖం–భయం–అతీంద్రియమైన శక్తి మానవ మేధస్సుకు అంతుచిక్కని రాహుమాయ. పెద్దపెద్ద నౌకలు మునిగాయి. గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అంత పెద్ద నౌక మునిగిపోతే ఏదేని చిన్న అవశేషాలు ఖచ్చితంగా లభిస్తాయి. (రాహు నియంత్రనా పాలిత)ఈ సముద్ర ప్రాంతంలో మాత్రం ఆనవాళ్ళు లభించలేదు. పరిశోధకులు విస్తుపోయారు. మేధావులకే జవాబు లభించలేదు. పరిశోధనలు ఫలించలేదు. భారీ వాహనాల ఆనవాళ్ళు కూడా అంతుబట్టకపోవడం ఒక సవాల్‌గా పరిణమించింది. రెండు లక్షల పదిహేను వేల టన్నుల బరువును భారీ రవాణా నౌకలు కూడా క్షణాల్లో అంతర్ధానమవుతున్నాయి. ఆయిల్‌తో ప్రయాణించే పెద్దపెద్ద నౌకలు మునిగాయి. కనీసం ఆయిల్ తెట్టు (నూనె తెట్టు) అయినా సముద్ర జలాల్లో కనబడుతుంది. దానిద్వారా కొంత పరిశోధన ప్రారంభమవుతుందని బావించారు సైంటిస్టులు. ఆయిల్ (నూనె) తెట్టు కాదుగదా –నూనె వాసన కూడా ఎక్కడా లభించలేదు. నిశ్శబ్ధంగా, నిశ్చలంగా, నిమ్మకు నీరెత్తినట్లు సముద్రం ప్రశాంతంగా ఉంది. రాహుమాయా రహస్యం కనుగొనడం మానవుల వల్ల కాదు. దేవతాగణాలనే గడగడలాడించిన రాహువు మానవ మేధస్సుకు పట్టుబడడని నా అభిప్రాయం. ఈ రాహుమాయా నియంత్రణ గల సముద్రప్రాంతం **పశ్చిమ జపాన్ దేశంలోని టోక్యో నగరానికి ఉత్తరంగా పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో 146 డిగ్రీల లాటిట్యూడ్ పాయింట్ నుండి "బోసిన్' ద్వీప ప్రాంతంలో "తైవాన్'వ పశ్చిమ సముద్ర ప్రాంతంలో కలుపుకుని త్రిభుజాకారపు పరిధిలో ఈ సముద్ర ప్రాంతం ఉంది.** జపాన్ చరిత్రలో ఇది "దయ్యాల సముద్రం"గా వర్ణించబడినది. ఇక్కడ రాహువు వంశీకులు ఉన్నారని నా అభిప్రాయం. పరిశోధనలో నేను గ్రహించిన విషయం. ముఖ్యమైన మరో విశేషం ఏమిటంటే సూర్య చంద్ర గ్రహణాలు సంభవించినప్పుడు ఈ రాహుమాయ మరింత ఉధృతమౌతుంది. జరిగిన ఘోర సంఘటనల తేదీలకు, గ్రహణాలకు ఎంతో సామీప్య సంబంధం గలదు. నీడను బట్టి ఆకాశయానంలో వెళ్తున్న వాటిని బట్టి సముద్రజలాల్లోకి లాగే లక్షణం శక్తి ఒక్క రాహువుకు మాత్రమే ఉన్నదని మహేశ్వర ఖండంలో, అతి పురాతన గ్రంథాలలో తెలుపబడినది. ఆంజనేయుడు లంకా ద్వీపానికి సముద్రయానం చేస్తున్నప్పుడు సింహిక ఆంజనేయుని నీడ (సముద్ర జలాలపై)ను బట్టి క్రిందకు లాగడం జరిగింది. ఆకాశంలో చేతనారహితంగా కొన్ని క్షణాలు ఆంజనేయుడు ఉండడం తదుపరి, సింహిక మాయను జయించడం జరిగింది. ఈ సింహిక రాహు సంతతి లోనిది. రాహుమాత రామాయణంలో సింహిక కాదు. ఇక్కడ రాహువు మాయాజాల నియంత్రణా శక్తిని కనుగొనటం, ఎదుర్కొనడం అసాధ్యం. మరి రాహువు ఇలా మాయాజాలం ప్రదర్శిస్తుంటే రాహువుకు ఖచ్చితంగా ఎదురుగా కేతువు ప్రభావం ఏమిటో వివరిస్తాను. రాహు–కేతువులు అపసవ్యంగా ఎదురెదురుగా ఒకే దిశలో ఒకే కక్ష్యలో ప్రయాణిస్తుంటారు. ఖగోళంలో ఏ రాశిలో ఉన్నా వారి స్థితి ఇలాగే ఉంటుంది. పశ్చిమ జర్మనీ సముద్ర ప్రాంతంలో త్రిభుజాకారపు సముద్ర ప్రాంతంలో రాహువు నియంత్రనా శక్తి ఇలా ఉంటే ఖచ్చితంగా ఆ ప్రాంతానికి వ్యతిరేక వెనుక దిశలో కేతువు తన ప్రభావాన్ని చూపిస్తున్నాడు. ప్రపంచానికి అంతుబట్టని విచిత్ర ఘటనా కారకుడు కేతువు అనే ప్రమాణం ఖచ్చితంగా రుజువగుచున్నది. ఆశ్చర్యపరుస్తున్న, ఆవేదనా, దుఃఖసంబంధమైన ఘటనలు సంభవించే ఈ ప్రాంతం గురించి హిందూ ధర్మశాస్త్రాన్ని అనుసరించి, మనం చెప్పవలసిన విషయాలు ఏనాడో ప్రవచించారు. ఇక కేతువు విచిత్రాలు దాదాపుగా రాహువును మించిపోయాయి. **పశ్చిమ జపాన్, టోక్యో, ఉత్తర ప్రాంత సముద్రంలోని ట్రయాంగిల్‌లో ఈ ఘటనలు సంభవిస్తున్న త్రిభుజాకారపు సముద్ర ప్రాంతాన్ని "డ్రాగర్స్ ట్రయాంగిల్" అంటారు.** దీనికి ఖచ్చితంగా వెనుకవైపున అంటే భూమికి క్రింద భాగంలో "బెర్ముడా ట్రయాంగిల్" ఉంది. ఒకో నాణానికి ఇరువైపుల వేరు వేరు బొమ్మలు ఉన్నట్లు భూమికి ఇరువైపులా ఈ బెర్ముడా ట్రయాంగిల్ – డ్రాగర్స్ ట్రయాంగిల్స్ ఉన్నాయి. పరస్పరం ఎదురెదురుగా ఉండే రాహు కేతువుల స్థితికి వారి ప్రభావాలను ప్రస్ఫుటం చేస్తున్న ఈ ట్రయాంగిల్స్ స్థితికి సరిపోయింది. ఇక కేతువు నియంత్రణగా ఉన్న బెర్ముడా ట్రయాంగిల్‌లో జరుగుతున్నవి దాదాపుగా ఇలాంటి సంఘటనలే. విమానాలు, నౌకలు, భారీ నౌకలే కాక, సబ్‌మెరియన్స్, న్యూక్లియర్ పవర్‌తో నడిచే రష్యాదేశపు జలాంతర్గములు, అత్యంత ఆధునిక సమాచార సౌకర్యం గలవి అదృశ్యమవడం, ఆనవాళ్ళు లభించకపోవడం, మేధావులకు కూడా అంతుబట్టని కేతుగ్రహ విచిత్రము. శుక్లపక్షము, చంద్ర–సూర్య గ్రహణములు, ఆ గ్రహణములు సంభవించిన నక్షత్రములలో, చంద్ర సంచారము కాలమున ఇలాంటి విమానాలు, నౌకల నీడ సుస్పష్టంగా సముద్రజలాలపై పడుతుంది. అందువల్ల విమానాల, నౌకల ఆచూకీ కూడా శాస్త్రజ్ఞులకు లభించలేదు. జర్మనీ నుండి కొరియాకు లక్ష టన్నుల ఆహారధాన్యాలు రవాణా చేస్తున్న భారీ నౌక **1980లో "డ్రాగర్స్ ట్రయాంగిల్"లో అదృశ్యమైంది.** ఆనవాళ్ళు కూడా లభించకపోవడంతో శాస్త్రజ్ఞులు పరిశోధనలకు ఖర్చులు దండగని ఆపివేశారు. 1945 నుండి ఇప్పటి వరకు 104 విమానాలు అదృశ్యమయ్యాయి.

www.mulugu.com
చూడండి.

# గానగంధర్వుడు



శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం గారు శోత్రియ బ్రాహ్మణ శైవ కుటుంబంలో జన్మించారు. ఆయన ఆశ్లేష నక్షత్రం, 2వ పాదం, కర్కాటకరాశిలో జన్మించారు. వారిది సింహలగ్నం. లగ్నాత్ ద్వితీయంలో పంచమఅష్టమాధిపతి గురువు, చతుర్థంలో కేతువు (ఉచ్ఛస్థితి), దశమంలో లగ్నాధిపతి రవి, ద్వితీయ లాభాధిపతి బుధుడు, ఉచ్ఛస్థితిలో రాహువు, ఏకాదశంలో తృతీయ దశమాధిపతి శుక్రుడు, షష్ఠమ సప్తమాధిపతి శని, వ్యయంలో చంద్ర, కుజులు ఉన్నారు. వ్యయాధిపతియైన చంద్రుడు, చతుర్థభాగ్యాధిపతియైన కుజుడితో కలిసి ఉన్నాడు. కుజుడికి నీచభంగ రాజయోగం పట్టింది. జాతకంలో పంచానన యోగం ఉంది. చంద్రమంగళ యోగం ఉంది. ఈ జాతకానికి ప్రధానమైన బలం గురువు, శుక్రుడు. రవి దశమంలో ఉండటం వలన ప్రభుత్వ సంబంధమైనటువంటి గొప్ప అవార్డులు, రివార్డులు కోకొల్లలుగా వచ్చాయి. ప్రభుత్వ సంబంధమైన బిరుదులు రావడానికి రవి కారకుడు. పద్మశ్రీ, పద్మవిభూషణ్ నంది అవార్డులు ఇవన్నీ కూడా లగ్నాధిపతి రవితోనే సాధ్యమైంది. జీవితంలో అనేకరకాలైనటువంటి యోగాలు ఉన్నప్పటికీ ప్రతీ విషయంలోనూ ఎదురీతతో తన స్థానాన్ని కాపాడుకోగలిగాడు. దేశవిదేశాలలో ప్రఖ్యాతికి, గిన్నీస్ బుక్‌లో స్థానానికి, ప్రపంచ వ్యాప్తంగా పేరుప్రతిష్ఠలు, అన్నింటికి మించి వివిధ భాషలలో ఆయన పాడటం అవి అత్యంత జనాదరణకు నోచుకోవడం రాహువు వల్ల సాధ్యమైంది. గొంతులు మార్చి పాడటం, డబ్బింగ్ చెప్పడం, ఎదుటివాళ్ళను విస్మయానికి గురిచేసే పాటలు, విశేషమైన శ్రమ అందుకు తగ్గ ప్రతిఫలం ఉచ్ఛస్థితిలో ఉన్న కేతువు వల్ల సంప్రాప్తమైంది. ఏకాదశంలో ఉన్న శుక్రుడి వల్ల ప్రేమ వివాహం జరిగింది. బుధశుక్రుల పరివర్తనా యోగం వల్ల దీర్ఘకాలిక యోగం ఏర్పడింది. కష్టాలు ఎదురైనా ద్వితీయస్థానంలో ఉన్న గురువు వల్ల వాటన్నింటిని చాలా తేలికగా అధిగమించగలిగాడు. శని ఏకాదశంలో ఉండటం వల్ల మధ్య మధ్యలో ఆరోగ్యపరమైన ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. అయితే శని మారకుడు కాదు. అనేక మందికి ప్రోత్సాహం ఇచ్చి, సంగీత సామ్రాజ్యంలో వాళ్ళను ఒక స్థాయిలో నిలబెట్టడం, వాళ్ళందరికీ కొన్ని వేలమందికి గురువుగా స్థానం పొందడం, గౌరవాన్ని పొందటం, ఏ సబ్జెక్ట్ తీసుకున్నా అనర్గళంగా పాడగలగడం, మాట్లాడగలగటం, 74 సం॥రాల వయస్సులో వేదిక మీద నిలబడి అద్భుతంగా పాటలు పాడటం ఇది చిన్న విషయం కాదు. ఈ రకమైనటువంటి స్థితికి చంద్రకుజులు కారణమయ్యారు. జాతకంలో చెప్పుకోదగినటువంటి బలం ఇది. సినిమారంగంలో ఆయన గొప్పగా రాణించి, కొద్దిపాటి సొమ్మును దక్కించుకుని ఉండవచ్చు. ముఖ్యంగా భూమి సంబంధమైన వ్యాపార వ్యవహారాలలో కుజుడి యొక్క నీచభంగ రాజయోగం వల్ల, ఆర్థికంగా లాభపడటం జరుగుతుంది. ఏకాదశంలో ఉన్న శని వల్ల టీవీలలో రాణించడం, తద్వారా ధనప్రాప్తి, మరింత పేరుప్రతిష్ఠలు లభించడం జరిగింది. **ఈ లగ్నానికి తృతీయ దశమాధిపతియైనటువంటి శుక్రుడు, లాభాధిపతియైనటువంటి బుధుడితో పరివర్తనాయగాన్ని కలిగి ఉన్నాడు.** సజావుగా సాగిపోతున్న ఈ గానగంధర్వుని **జాతకంలో రాహు మహర్దశలో శుక్రుడి యొక్క అంతర్ధశ వచ్చింది. శుక్రుడు మారక లక్షణాలు కలిగి ఉన్నాడు. పైగా పునర్వసు నక్షత్రం, 1వ పాదంలో ఉన్నాడు. శత్రువైనటువంటి గురుగ్రహ నక్షత్రంలో ఉన్నాడు.** ఈ కారణం చేత ఆయనకు అనారోగ్యం సంభవించడం, నలభై ఐదు రోజులపాటు మృత్యువుతో పోరాడి చనిపోవడం జరిగింది. కోటానుకోట్ల మంది కన్నీరుమున్నీరుగా విలపించడం జరిగింది. జాతకంలో ఉన్న గ్రహగతుల్ని పరిశీలిస్తే కరోనా వల్ల ఆయనకు మరణం సంభవించలేదు. ఈ రకమైన మరణాన్ని **రాహుమహర్ధశలో శుక్రగ్రహ అంతర్ధశ వచ్చినప్పుడు,శుక్రుడే మరణానికి కారకుడయ్యాడు.** ఏదైనా గ్రహం తన యోగాన్నిస్తే భావాన్ని చెడగొడుతుంది. యస్.పి. గారి జాతకంలోనూ అదే జరిగింది. లాభాధిపతియైన బుధుడితో పరివర్తనా యోగం వల్ల, ఏకాదశంలో ఉన్నటువంటి కారణం చేత (ఏకాదశ శుక్రుడు అత్యంత ప్రమాదకరం). బలవత్తరమైనటువంటి మారక లక్షణాలు శుక్రుడు కలిగి ఉన్నాడు. మహర్ధశనాథుడు రాహువు ఉచ్ఛస్థితిలో ఉన్నప్పటికీ, ద్వితీయాలాభాధిపతితో కలిసి ఉన్న కారణం చేత "కేంద్రకోణ స్థితౌ గతౌ తత్‌తత్ తధాదీశ్వరౌ" రాహువు స్వతంత్రించి యోగాన్ని ఇవ్వలేదు. ఏ రాశిలో ఉన్నా, ఏ గ్రహంతో కలిసి ఉన్నా ఆ గ్రహానికి చెందిన ఫలితాలనే ఇస్తాడు. లగ్నాదిపతియైన రవి కూడా దశమంలో రాహువుతో కలిసి ఉన్నాడు. రాహువుతో కలిసిన రవి బలహీనుడు. లగ్నాధిపతియైనప్పటికీ ఆయుర్ధాయాన్ని కాపాడలేకపోయాడు. ఏది ఏమైనప్పటికీ ఈ శుక్రగ్రహ అంతర్దశ ఏదోవిధంగా బయటపడి ఉంటే మరొక పద్దెనిమిది సంవత్సరాల పాటు ఆయన జీవించి ఉండేవారు. మెరుగైన వైద్యం అందించినప్పటికీ, ఆ వైద్యమే వికటించిందని గ్రహగతులు సూచిస్తున్నాయి. కళాకారుడిగా రాణించడానికి ముఖ్యంగా సినీరంగంలో రాణించడానికి శుక్రగ్రహ బలం చాలా ముఖ్యం. బలవంతుడైనటువంటి శుక్రుడు బాలసుబ్రహ్మణ్యం గారిని మేరుపర్వతం మీద కూర్చోబెట్టాడు. ఎవ్వరు అందుకోలేని శిఖరాల మీద ఆయన స్థానాన్ని పదిలపరిచాడు. ఆ రాజయోగానికి కారకుడైన శుక్రుడే మరణానికి కూడా కారకుడయ్యాడు. ఏ జాతకంలోనైనా రాజయోగాన్ని ఇచ్చిన గ్రహమే నూటికి తొంబైశాతం మారకాన్ని (మరణం) ఇస్తుంది. ఈయనకు నిస్సంశయంగా కైలాసప్రాప్తి కలిగింది. భారతరత్న అవార్డు కూడా వస్తుంది.

జై గానగంధర్వ జైజై గానగంధర్వ

## శ్రీ యస్.పి బాలసుబ్రహ్మణ్యం గారి జాతకచక్రం

| | | | |
|---|---|---|---|
| | | ర బు రా | శు శ |
| | 4 జూన్ 1946 | | చం కు |
| | మ॥ 12.00 నెల్లూరు | | ల |
| | కే | | గు మా |

**బుధ దశ 04-06-1946 నుండి 04-11-1958 వరకు.**

**కేతు దశ 04-11-1958 నుండి 04-11-1965 వరకు**

**శుక్ర దశ 04-11-1965 నుండి 04-11-1985**

**రవి దశ 04-11-1985 04-11-1991 వరకు**

**చంద్ర దశ 04-11-1991 నుండి 04-11-2001 వరకు**

**కుజ దశ 04-11-2001 నుండి 04-11-2008 వరకు**

**రాహువులో శుక్రుడు 23-05-2020 నుండి 24-05-2023 వరకు (దశ పూర్తికాలేదు)**

## ప్రతివారూ చేయవలసిన సంస్కారములు

గర్భాదానము, పుంసవనమూ, సీమంతమూ, జాతకర్మమూ, నామకరణమూ, గృహోపనిష్క్రమణమూ, అన్నప్రాసమూ, కేశంఖండనమూ, కర్ణవేదమూ, చేలమూ, ఉపనయనమూ, వేదవ్రత చతుష్టయమూ, నాలుగు వివాహ పద్ధతులు. ఇందులో ఏదిచెయ్యకపోయినా జన్మించిన జన్మకు పరమార్ధం లేదు.

## శ్రాద్ధం పెట్టే ప్రదేశాన్ని ఎలా ఎంచుకోవాలి ?

దక్షిణ దిక్కు పల్లంగా ఉండేలా చూసుకోవాలి. పరిశుభ్రమైన ప్రదేశంలో గోవు పేడతో అలకాలి. పరిసరాల్లో గడ్డి గాదా లేకుండా చూసుకోవాలి. శ్రాద్ధం ఇంట్లో పెడితే ఎనిమిది రెట్లు ఫలితం కనబడుతుంది. అలా కాకుండా పుణ్యక్షేత్రాల్లోనూ, తీర్థాల్లోనూ పెట్టాలనుకుంటే కురుక్షేత్రములోనూ, గయలోనూ, గంగాతీర పరిసర ప్రాంతాల్లోనూ, సరస్వతీతీర్థంలోనూ, ప్రభాస తీర్థమూ, పుష్కరక్షేత్రములు పెట్టవచ్చును. ఇది అధిక ఫలం.

## కాకి అరిస్తే చుట్టాలొస్తారంటారు నిజమేనా ?

పూర్వం రోజులలో రవాణా సదుపాయాలు, రేడియో కబుర్లు వుండేవికావు. అందుకని ఏవైనా అత్యవసర వార్తలను చేరవేయడానికి పక్షులనే ఆధారంగా చేసుకునేవారు. ఓ కొత్త పక్షి తమ ప్రాంగణంలోనికి వస్తే దానిని చూసి మిగిలిన కాకులు అరుస్తాయి. దానితో ఏదో సందేశం ఎవ్వరికో పంపారని అర్థం చేసుకునేవారు. అందుకనే ఇంటికి చుట్టాలొస్తున్నారని అనుకునేవారు.

## నీరు విషమా ? అమృతమా ?

ఆహారము జీర్ణం కావడానికి నీరు అమృతంలా పనిచేస్తుంది. అలాగే భోజన మధ్యలో కొద్ది నీరు అమృతమే. కాని భోజనం చేసిన తర్వాత తాగే నీరు విషంతో సమానం. కనీసం రెండు గంటలైనా విరామం ఉండాలి. అలాగే తింటూ, త్రాగుతూ, త్రాగుతూ తింటే కూడా ఆ నీరు విషమే. కాకపోతే జీర్ణవ్యవస్థ నెమ్మదిగా పని చెయ్యటం ప్రారంభిస్తుంది.

## నాగబంధం

నరదృష్టి, నరఘోష పోవడానికి, నాగభయం, అర్థంకాని రోగాలు, గండాలు పోవడానికి, సమస్త దుష్టశక్తుల నివారణకు చేతబడి, బాణామతి నుండి రక్షణ ఇస్తుంది. ఇది అత్యంత శక్తివంతమైనది. ఈ నాగబంధం పొడిలో కొన్ని నీళ్ళు కలిపి గడపలకు, దర్వాజలకు, కిటికీలకు పెట్టాలి. ప్రతి రోజు ఇలాగే చేయాలి. నాగబంధం పొడిని పొట్లం కట్టి జేబులో పెట్టుకోవాలి. ప్రతిరోజు పొట్లం మార్చాలి.



**ముఖ్యవిషయం - పాశుపత హోమాలు చేసేటప్పుడు తప్పనిసరిగా లింగతోభద్రమండలి కూటమి వేయాలి.**

## సాలగ్రామములు - శక్తులు ఎటువంటివి ?

సాలగ్రామశిల దగ్గరలో రామాయణ, భారత, భాగవతము చదవటం వల్ల మీ పిల్లలతో పాటు వారి పిల్లలకి కూడా డబ్బుతోపాటు కీర్తి లభిస్తుంది. సాలగ్రామ శిలపై శిలాత్యకమైనటువంటి కుంకుమనుగాని, చందనముగాని రోజు పెట్టుకునేవారు ధన్యజీవులు మోక్షమునకు అర్హులు. సాలగ్రామశిల పూజ తర్వాత అదే ప్రదేశంలో భాగవతము చదివితే భక్తి, ముక్తి, శక్తులతో అనుకున్నది సాధించగలుగుతారు. సాలగ్రామ శిలపూజ ఫలితం బద్రినాథ్ దర్శించినంత పుణ్యఫలము.

గతజన్మపాపముల నుంచి విముక్తి... ఈ కలియుగమున భగవంతుడు ఆ శ్రీమహావిష్ణువు మనకిచ్చిన వరం సాలగ్రామము. గృహ సంబంధిత దేవతార్చనలో సాలగ్రామ పూజ చేయుటవల్ల అనేక ఇంటి దోషాలు పోతాయి. తెలిసో తెలియకో చేసిన తప్పులు పోతాయి.

## పంచమహా పాతకములు అంటే ఏమిటి ?

1. బంగారం దొంగలించడం, 2. సురాపానం, 3. బ్రహ్మహత్య, 4. గురుపత్నితో సంగమం, 5. ఈ పాపాలు చేసిన వారితో మైత్రి అనేవి పంచమహాపాతకాలు. మరొక విధానసురించి 1. బ్రహ్మహత్య, 2.భ్రూణహత్య, 3. బాలహత్య, 4. గోహత్య, 5. స్త్రీ హత్య అనేవి పంచమహాపాతకాలుగా పరిగణింప బడుతున్నాయి.

## ప్రసాదం అంటే ఏమిటి ? ప్రసాదాన్ని విక్రయించడం ధర్మమా ?

ప్రసాదం అంటే అనుగ్రహం అని అర్థం.దేవాలయాలలో దేవునికి నివేదించిన భోజ్యపదార్థాలను గూడా భక్తులకిచ్చేటప్పుడు ప్రసాదం అంటారు. సాధారణ పరిస్థితులలో అయితే ప్రసాదాలను విక్రయించడం తగదు. కాని అసాధారణ పరిస్థితులలో ధర్మాధర్మాలు కొంత మార్పుకులోను కాక తప్పదు. వేలు, లక్షల సంఖ్యలో భక్తులు గుడికివచ్చి ప్రసాదం కావాలని అదికూడా తమ బంధుమిత్రులకు పంచడానికి సైతం సరిపడేటట్లు ఎక్కువ పరిమాణంలో కావాలనీ కోరుకునేటప్పుడు, కోట్లు వెచ్చించి ఉచితంగా ప్రసాదం పంచడం సాధ్యం కానిపని. అట్టి పరిస్థితులలో భక్తుల కోరిక మేరకు చేసే ప్రసాద విక్రయం ధర్మమనే భావించాలి.

## గడప గౌరమ్మ

ఈ గడప గౌరమ్మ వాడేటప్పుడు ఇందులో సుమంగళీ పసుపు కలిపి ఉపయోగించాలి. ఈ రెండింటి కలయికే అపూర్వమైనది. గౌరీదేవి అనుగ్రహం వల్ల సంతాన పురోగతి కలుగుతుంది. మహాలక్ష్మీదేవి ఇంట్లో కాలుపెడుతుంది. శాశ్వతంగా మీ తరం ఉన్నన్నాళ్ళు మహాలక్ష్మీదేవి ఆశీస్సులు, అండదండలు మీకు లభిస్తాయి.

## పాండవ మధ్యముడు - అర్జునుడిపై రాహుకేతువుల ప్రభావము

ఉత్తరాఫల్గుణి నక్షత్రమందు జన్మించిన పాండవ మధ్యముడైన అర్జునుడు మహా పరాక్రమవంతుడుగా – సవ్యసాచిగా ప్రసిద్ధికెక్కినాడు. ఈ మహావీరుని జాతకమందు కేతువు అపయోగ కారకుడు. మరణ దుఖ కారకుడు. బహుపుత్ర కారకుడైన రాహువు కూడా అపయోగ స్థితిలోనే ఉన్నాడు. అభిమాన్యుని వీరమరణం వల్ల గర్భశోకం అనుభవించాడు. అభిమన్యుని కుమారుడైన పరీక్షిత్తు తక్షకుడను సర్పం వల్ల మరణించాడు. రాహు కేతువుల అవయోగ స్థితివల్లనే అర్జునుడు కూడా సర్ప ఆగ్రహానికి గురి అయినాడు. ఖాండవ వనదహన సమయంలో సమస్త జీవులు నిహతంకాగా, ఖాండవ వనదహనాగ్ని జ్వాలలకు అశ్వశేనుడను సర్పము తన తల్లి ఒడినిబట్టుకొని భయకంపితుడైనాడు. అశ్వసేనుని రక్షించే ప్రయత్నంలో ఆ సర్పమాత అశ్వసేనునితో సహా ఆకాశంలో పారిపోవుచుండగా అర్జునుడు తన అస్త్రములతో సర్పమాత (అశ్వసేనుని తల్లి) రెక్కలను ముక్కలు చేసి శరీరమును ఖండితముగా చేయగా సర్పమాత కాండవ దగిత జ్వాలలో కూలినది. అర్జునుని శరాఘాతములు, బాధింపగా అశ్వసేనుడు తప్పించుకుని అర్జునునిపై పగసాధించుటకు వేచినాడు. సర్పమునకు రూపాంతరము చెందు శక్తిగలదు. ఇది నిశ్చయాంశము. అస్త్రంగా మారిన అశ్వసేనుడు కర్ణుని అంబుల పొదిలో చేరియున్నాడు. కేతువు నపుంసక గ్రహము. మధ్యంతర నపుంసకత్వము సంప్రాప్తించిన అర్జునుని జాతకమందు కేతువు తిరుగులేని నియంత్రణ కలిగియున్నాడు. నపుంసకత్వము పరిస్థితుల వల్ల వరంగా పరిణమించవచ్చు. అదివేరు సంగతి. కేతుగ్రహం తన కారకత్వాన్ని ఇచ్చిన విషయము మాత్రమే ప్రస్తావన. అట్టి మధ్యంతర నపుంసకత్వము సంప్రాప్తించిన సమయంలోనే మహావీరుడగు అర్జునుడు ఉత్తర కుమారునికి సారథి అవడం జరిగింది.

కురుక్షేత్ర సంగ్రామంలో అతి ముఖ్యఘట్టములలో నొకటి కర్ణార్జున యుద్ధము. కౌరవపక్షంలోని ఎందరో మహావీరులు – ఎన్నో అస్త్రాలు ప్రయోగించారు. కర్ణుడు మహా పరాక్రమవంతుడై విజృంభించి అనేక దివ్యాస్త్రాలు అర్జునునిపై సంధించాడు, ప్రయోగించాడు. బ్రహ్మాస్త్రము, ఆగ్నేయాస్త్రము, వారుణాస్త్రము ప్రయోగించాడు, ప్రయోజనం శూన్యం. అశ్వద్ధామ ప్రయోగించిన మహానారాయణాస్త్రం, బ్రహ్మ శిరోనామకాస్త్రం కూడా అర్జునుని ఏమీ చేయలేకపోయాయి. కానీ కర్ణుడు ప్రయోగించిన నాగాస్త్రం ప్రభావం కిరీటం వరకు పరిమితమయినది. నాగాస్త్రముతో అర్జునుని పని సరి అని కర్ణునితో సహా అందరూ అనుకున్నారు. గర్భవిచ్ఛిత్తికి, గర్భాస్రావానికి హేతువయిన గ్రహము కేతువు. ఉత్తర గర్భమునన్న పిండమును అశ్వద్ధామ బ్రహ్మశిరోనామకాస్త్రంతో విచ్ఛిన్నం చేయగా శ్రీకృష్ణుడు మరల గర్భస్థ పిండమునకు జీవము పోసినాడు. అతడే షరీక్షిత్తు–పరిపాలన సాగిస్తూ తక్షకుడను మహాసర్పం వల్ల మరణించాడు. రాహుకేతువుల ప్రభావము, సర్పదోషం, వంసానుగతమైనది మరోసారి మనవి చేస్తున్నాను. పితామహ, మాతామహ సంబంధానుసారంగా ఫలితాలు జాతకునికి సంప్రాప్తిస్తాయి.

రాహుకేతువుల వల్ల సంప్రాప్తమయిన అవయోగాల్ని శ్రీకృష్ణపరమాత్మ అనుగ్రహం వల్ల అర్జునుడు అధిగమించాడు. అంతటి ప్రత్యక్ష నారాయణుని అనుగ్రహం అందరికీ లభించునా ! అంతటి భాగ్యశిలినే ముప్పుతిప్పలు బెట్టిన రాహుకేతువుల దుర్నియంత్రణను అధిగమించుట సామాన్యులకు సాధ్యమా ! శ్రీకృష్ణుని అండదండలు లేని సమయంలో సాధారణ రాహుగ్రహ కారకత్వమైన అడవిదొంగల చేతిలో అర్జునుడు శృంగభంగము నొందినాడు. శ్రీకృష్ణపరమాత్మ ప్రత్యక్షంగా అండదండలు అర్జునుని రక్షించాయి. రాహుకేతువుల బారిన పడక తప్పుకోగలిగాడు. అంతటి మహానుభావుడి అండదండలు, ప్రత్యక్ష నారాయణుని అనుగ్రహం నిరంతరం ఉండే గ్రహస్థితి జాతకంలో ఉన్న యెడల రాహుకేతువుల అవయోగం నుండి బయటపడవచ్చు. ప్రత్యక్ష నారాయణుని అనుగ్రహం అంత సులభమా ! రాహు–కేతువులు దుర్యోగంలోనున్న ప్రతివారూ అర్జునుడంతటి అదృష్టవంతులు కాగలరా ! పరమేశ్వరునికే ఎరుక.

## సుగంధ సిద్ధగంధాక్షితలు

సుగంధ సిద్ధగంధాక్షితలు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజల్లో, శుభకార్యాలలో ఉపయోగించదగిన విశిష్ఠమైన అక్షింతలు. ఇవి మామూలు అక్షింతలకన్నా శుభప్రదమైనవి. మహాభారతంలో అర్జునుడు పాశుపతాస్త్రాన్ని, కర్ణుడు నాగాస్త్రాన్ని ఈ అక్షింతలతో పూజించారు. పవిత్రమైన దేవతా వృక్షాల బెరడుతో సుగంధద్రవ్యాలతో ఈ అక్షింతలు యజ్ఞశాలలో తయారుచేస్తారు. ఏ దేవతకైనా, ఏ దేవునికైనా ఈ అక్షింతలతో పూజించిన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయని శాస్త్రకారుల ప్రభోదం.

## పరిమళగంధం

ఇది అత్యంత శ్రేష్ఠమైనది. మహాలక్ష్మి అనుగ్రహము లభిస్తుంది. ఋణాలు తీరుతాయి. రోగాలు పోతాయి. పిల్లలు అభివృద్ధిలోకి వస్తారు. చిన్న గుడ్డ ముక్క మీద ఈ పరిమళ గంధము ఓ చుక్క వేసి దేవుని విగ్రహమునకు ధరింపచేయవచ్చును. దీపారాధన కుందిలో ఒక చుక్క పరిమళ గంధము వేయాలి. అభిషేకములో కూడా ఉపయోగించవచ్చు. ఈ పరిమళ గంధము సర్వ దేవతలకు సమస్త పూజా కార్యక్రమాలలో ఉపయోగించవచ్చు. వివాహాది శుభ కార్యాలలో ఉపయోగించవచ్చు. అక్షింతలలో ఈ పరిమళ గంధాన్ని కాస్త వేసిన శుభప్రదము.

## నాగ సిందూరం

పవిత్రత–ఆకర్షణ ఉట్టిపడే కుంకుమ స్త్రీలు, పురుషులు, బాలబాలికలు ధరించదగినది. శుభప్రదమైనది. విజయప్రాప్తి కలుగుతుంది. జ్ఞాపకశక్తి, వర్చస్సు కలుగుతుంది. అసూయపరమైన కంటి దృష్టి నుండి నాగ సిందూరం ధరించిన వారికి రక్షణ కలుగుతుంది. ఈ నాగ సిందూరంలో మారేడు సమిధలు, గంధపు చెక్కలు, సంజీవి చెక్క, భుజపత్రి, రత్నపురుషాకు, రుద్రజడ, దేవదారు సమిధలు, మారేడు కాయలు, ఎండు కొబ్బరి, చంద్ర సమిధలు మొ॥వి ఆవునెయ్యితో హోమం చేసి నాగ సిందూరంతో మిశ్రమం చేస్తారు.

www.mulugu.com చూడండి. స్టార్ మా టీవీలో ప్రతిరోజు ఉ॥ 7-30 గం॥లకు శుభప్రదం కార్యక్రమం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి. కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

జాతకాలు – జీవితాలు

## పితృదేవతల శాపం

మహాలక్ష్మీదేవిగారికి ఇద్దరు మగపిల్లలు. ఇద్దరూ లండన్‌లోనే ఉద్యోగరీత్యా స్థిరపడ్డారు. మహాలక్ష్మీగారి భర్త సుబ్రహ్మణ్యం గారు చాలా రకాల వ్యాపారాలు చేసి, కోట్లాది రూపాయలు సంపాదించాడు. పిల్లలని బాగా చదివించాడు. వాళ్ళు లండన్‌లో చదువుకొని, అక్కడే స్థిరపడ్డారు. వీళ్ళ కుటుంబంలో సైదులు అనే వ్యక్తి చాలా నమ్మకస్తుడైన నమ్మిన బంటు. పిల్లలు లండన్‌లో ఉండగానే సుబ్రహ్మణ్యంగారు ఇక్కడ కాలం చేశారు. పిల్లలకు కబురు పెడితే రావడానికి కుదరదు, ఇక్కడ సెలవులు ఇవ్వరు అని కబురుపెట్టారు. పదో రోజున కూడా రాలేదు. మహాలక్ష్మీగారు చాలా బాధపడ్డారు. ఇక్కడి కార్యక్రమాలన్నీ ఎవరికో కూలీ ఇచ్చి చేయించింది. అలా మూడు నెలలు గడిచాయి. పిల్లలు ఎప్పుడో ఒకసారి ఫోన్ చేసేవాళ్ళు, లేకపోతే అది కూడా లేదు. మహాలక్ష్మీగారు ఒక రోజు అడ్వకేట్‌ని పిలిపించి వీలునామా వ్రాశారు. పట్టణం నడిబడ్డున ఉన్న షాపుని సైదయ్య పేరు మీద వ్రాశారు. మిగిలిన ఆస్తిని ఇద్దరి పిల్లలకు చెరి సగం వ్రాయడం జరిగింది. ఆస్తి మొత్తం 300 కోట్ల రూపాయలు. శ్రీకాంత్‌కి, శశికాంత్‌కి చెరి 150 కోట్లు వస్తాయి. మహాలక్ష్మీగారు ఒక నెల తిరగకముందే చనిపోయారు. అంత్యక్రియలు చేయడానికి పిల్లలను రమ్మని కబురు పెడితే రావడానికి కుదరదు, పదో రోజున వస్తామని సమాధానం చెప్పారు. బంధువులంతా తిట్టుకున్నారు. చుట్టుపక్కల ఉన్నవారంతా ఉమ్మేశారు. ఇలాంటి సంతానం ఉంటే ఎంత, లేకుంటే ఎంత అనుకున్నారు అంతా. పదో రోజున శ్రీకాంత్, శశికాంత్ కుటుంబాలతో సహా దిగారు. వచ్చినప్పటి నుండి వీడియోగేమ్‌లు, సెల్‌ఫోన్‌లు, బ్యాడ్మింటన్ ఆడటం, స్కాచ్ తాగుతూ భోజనం చేయటం, అదేదో విహారయాత్రకు వచ్చినట్లుగా వాళ్ళ ప్రవర్తన ఉంది. తండ్రిని అసలు పట్టించుకోలేదు. కనీసం తల్లికైనా ఏమైనా చేస్తారనుకుంటే అదీ చేయలేదు. దశ దానాల కింద 116 రూపాయలు ఇచ్చారు. ఒక్క పని కూడా వేదోక్తంగా చేయలేదు. కనీసం తల్లిని, తండ్రిని సమాధి చేసిన ప్రదేశానికి కూడా వెళ్ళలేదు. ఆస్తులు పంచుకున్నారు, లండన్ వెళ్ళిపోయారు. శ్రీకాంత్ భార్యకు పక్షవాతం వచ్చింది. శశికాంత్ కొడుకుకి యాక్సిడెంట్ అయ్యి రెండు కాళ్ళుపోయాయి, భార్యకి ఊబకాయం వచ్చింది. దాంతో పాటు బిపి, షుగరు, కిడ్నీలు చెడిపోవడం ఇలాంటి పెద్ద పెద్ద రోగాలే వచ్చాయి. శ్రీకాంత్‌కి చేస్తున్న ఉద్యోగం పోయింది. డ్రగ్స్‌కి ఎడిక్ట్ అయ్యాడు. శశికాంత్ షేర్స్ బిజినెస్‌లో బాగా దెబ్బతిన్నాడు, ఉద్యోగం కూడా పోయింది. శ్రీకాంత్ చట్ట వ్యతిరేకమైన పనులు చేసి, జైల్లో పడ్డాడు. శశికాంత్ పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. వచ్చిన డబ్బంతా భార్య ఆరోగ్యం గురించే ఖర్చు పెడుతున్నాడు. పిల్లలు మాట వినడం లేదు. ఇదేమిటని అడిగితే కింద పడేసి తన్నారు. అమ్మాయి, అబ్బాయి ఇద్దరూ మతాంతర వివాహం చేసుకొని చెరొక దేశానికి వెళ్ళిపోయారు. ఒకరు ఆస్ట్రేలియా, ఒకరు స్విట్జర్లాండ్ వెళ్ళారు. పితృ కర్మలు సరిగ్గా చేయకపోతే ఇలాంటి పరిణామాలే సంప్రాప్తిస్తాయి. అయితే ఇలాంటి దుర్నిమిత్తమైన ఫలితాలు అందరికీ వెంటనే రాకపోవచ్చు, **శ్రీకాంత్ జాతకంలో రాహుదశ, శశికాంత్ జాతకంలో కేతు దశ నడుస్తున్నందున పితృదేవతల శాపం వల్ల, పితృకర్మలు సరిగ్గా నిర్వర్తించక పోవడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. పితృదేవతల కర్మలు చేయనివారికి రాహు, కేతు, శని దశలలో శృంగభంగం తప్పదు.**

శంభోమహాదేవ

## ధర్మరాజు జాతకం - రాహుకేతువుల ప్రభావం

అభిజిత్ లగ్నము, ఇంద్రుడధిదేవతగానున్న నక్షత్రమునందు, శుక్లపక్ష అష్టమి రోజున జన్మించినాడు ధర్మరాజు, సత్యము ధర్మము ఊపిరిగా జీవితము గడిపి ధర్మానికి ప్రతిరూపంగా ఆదర్శవంతుడు, చిరస్మరణీయుడయినాడు. ఈ మహనీయుని జాతకమందు రాహువు యోగకారకుడు గాదు. ఈ అవయోగకారకుడైన రాహువు వల్ల జూదంలో నష్టపోవడము, చిన్నతనంలో తండ్రిని కోల్పోవుట, రాజ్యాధికార భంగము, అరణ్యవాసము, అజ్ఞాతవాసము, అవమానము, కొండరాళ్ళ ప్రాంతములో, ఇంద్రప్రస్థమును నిర్మించుకొనుట, మాయా గుణములతో వర్ధిల్లు మయసభ అనర్థహేతువగుట. అనేక పుణ్యనదీస్నానములు, జూదమునకు సంబంధించిన నియమము, దీనివల్ల అనర్థాలు కలుగుట, ముఖ్యముగా నాగాస్త్రము వల్ల కర్ణుడు జయించునేమోనని అనేక వత్సరములు నిద్దురలేక గడిపినాడు ధర్మరాజు. దివ్యాస్త్ర సంపన్నులైన తమ్ములు ఉన్నప్పటికీ నాగాస్త్ర ధారియైన కర్ణుని వలన ధర్మజుడు భయకంపితుడైనాడు. కురుక్షేత్ర యుద్ధానంతరము విగతజీవుల అంతిమసంస్కార విషయమై ధర్మరాజు చింతాక్రాంతుడైనాడు. కారణజన్ముడైన ఈ మహనీయుడు శ్రీకృష్ణుని అనుగ్రహమున యుద్ధమున జయించెను. (మరణము వలన సంప్రాప్తించు యోగమునకు రాహువు కారకుడు). కర్మచేయుటయూ రాహు కారకత్వమే. ధర్మరాజు–డెబ్బది ఆరుకోట్ల నలభై నాలుగు వేల మూడు వందల ఇరవై మందికి అపకర్మలు, అంతిమ సంస్కారాలు చేసినాడు. చివరకు భరింపనలవికాని దుఃఖముతో తన జ్యేష్ఠ సోదరుడైన కర్ణునికి గోత్రనామ సహితంగా శ్రాద్ధకర్మలు, గంగానదిలో తిలోదక ప్రధానము గావించినాడు. ఇంతపెద్ద అపరకర్మ చేసింది ధర్మరాజుల వారు. (ధర్మరాజు భరతవంశీయులకే అంత్యక్రియలు చేశాడని కొన్ని గ్రంథాలలో ఉన్నది). కారణజన్ములకైన తప్పదు గదా ! గ్రహకారకత్వము, అభిజిత్ లగ్నమందు జన్మించిన ధర్మరాజు జాతకమందు మిగుల కేతువు యోగకారకుడు. సిద్ధపురుషులు, యోగులు, యక్షులు, మహర్షులు, పురోహితులు దైవాంశసంభూతులు, ఈయనకు హితులైన పలు విధములుగా తోడ్పడినారు. వారికి సేవచేసుకునే భాగ్యం కూడా కలిగింది. సిద్ధపురుషులు, యోగీశ్వరుల దర్శనప్రాప్తికి కేతువు కారకుడు. అనేక సంఘటనలు, ధర్మరాజు జాతకమందు రాహుకేతువుల విశేషమైన నియంత్రణ కలిగి అనేక యోగాప యోగములకు కారకులైనారని సుస్పష్టంగా తెలుస్తుంది. అనేక మంది మరణానంతరము రాజ్యప్రాప్తి కలుగుట, తిరుగులేని రాహు నియంత్రణ.

## మానవుని పవ్రర్తన ఎలా ఉండాలి ?

కొండ చిలువ వలె లభించిన దానితో తృప్తిచెందాలి. సీతాకోక చిలుక వలే పరులను ఇబ్బందులు పెట్టకుండా మకరందాన్ని ఆస్వాదించాలి. తేనేటీగ తేనెని కూడబెట్టినట్లు ధర్మాన్ని కూడబెట్టాలి. లేడిలా ఆకర్షణకు లోనుకారాదు. అత్యాశతో చేపల వలే గాలానికి చిక్కరాదు. పసిపాపలా ఆకలి తీరగానే సంతృప్తి చెందాలి. శిల్పి విగ్రహం మీద ఏకాగ్రత పెట్టినట్లు ధర్మంపై, భగవంతునిపై మనస్సు నిలపాలి. సమాజసేవపరంగానూ, శ్రేయస్సు కోరి ప్రవర్తించాలి.

జీవితంలో ఒక్కసారైనా ములుగు సిద్ధాంతి గారికి మీ జాతకం చూపించండి. సెల్ 84669 32225 / 84669 32224 / 9014126121

జాతకాలు – జీవితాలు

## ప్రాప్తం

అది 1997వ సంవత్సరం, ఈశ్వరనామ సంవత్సరం, సిద్ధాంతి గారు పంచాంగం వ్రాస్తున్నాడు. ఈ రాశిఫలాలు డిక్టేట్ చేస్తుంటే రజనీ అనే అమ్మాయి వ్రాస్తుంది. ఆ అమ్మాయి జాతకం చాలా బాగుంది. దురదృష్టవశాత్తు అంతకుముందే ఆ అమ్మాయి గర్భవతిగా ఉన్నప్పుడే తండ్రి చనిపోవడం, అమ్మాయి పుట్టిన తర్వాత తల్లి చనిపోవడం జరిగింది. దాంతో వాళ్ళ తాతగారు ఏం చేశారంటే సుబ్బలక్ష్మీ – సుబ్బారాయుడు దంపతులకు ఈ పిల్లనిచ్చి మీ దగ్గర పెంచండి నేను నెల నెల ఎంతో కొంత పంపిస్తాను అని చెప్పాడు. ఆ అమ్మాయి ఇంటర్మీడియట్ వరకు చదువుకుంది. తర్వాత చదువుకోవడానికి డబ్బులు లేక ఏవో చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఉండేది. సిద్ధాంతి గారికి ఆ అమ్మాయంటే చాలా అభిమానం, చాలా చక్కగా వ్రాస్తుంది, బ్రహ్మాండమైన చేతివ్రాత, ఫాస్ట్‌గా డిక్టేట్ చేస్తున్న వ్రాస్తుంది. ప్రధానమైన విషయం ఏమిటంటే ఈ అమ్మాయికి పెళ్ళి చేద్దామని వాళ్ళ అమ్మానాన్న వచ్చారు. రమేష్ అనే అబ్బాయితో పెళ్ళి సంబంధం కుదిరిందండి, పెళ్ళి చేద్దామనుకుంటున్నాము, మేము పేదవాళ్ళము కదా మా మీద ఉన్న భారాన్ని వదిలించుకోవాలి అన్నాడు. నేను ఆ రమేష్ జాతకం చూసి అమ్మా ఈ అబ్బాయి మంచివాడు కాదు, జాతకాలు కలవలేదు, మీకు ఇద్దరికీ కుదరదు అన్నారు. మీ అమ్మాయి జాతకం బ్రహ్మాండంగా ఉంది ఒక సంవత్సరం ఆగి వివాహం చేసినా ఇబ్బందేమీ లేదు, ఈ లోపు మంచి సంబంధం చూద్దామని చెప్పాను. ఏమనుకున్నారో ఏమో పెళ్ళి ఫిక్స్ చేసుకున్నారు, పెళ్ళి మండపంలో జరుగుతుంది. అక్కడ కట్నం డబ్బులు సరైన సమయానికి పెళ్ళిపీటల మీద ఇవ్వలేదని పెళ్ళి కొడుకుని తీసుకుని అతని తల్లిదండ్రులు బయటకు వచ్చేశారు, మేము ఈ పెళ్ళి చేసుకోమని. ఇంతలో మురళీ అనే అబ్బాయి వచ్చాడు. ఆ మురళీ ఒక కంపెనీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు, చాలా మంచివాడు, సిద్ధాంతి గారికి కూడా పరిచయం. నేను చేసుకుంటాను ఈ అమ్మాయిని మీకు అభ్యంతరం లేకపోతే అన్నాడు, అమ్మాయి వాళ్ళు సరేనన్నారు, రజనీని మురళీకి ఇచ్చి పెళ్ళి చేశారు. వాళ్ళు సంతోషపడ్డారు. ఈ అబ్బాయి ఆ డబ్బులతోనే వ్యాపారం చేస్తున్నాడు, ఏ రకమైన గొడవలు లేకుండా హాయిగా మంచి సంసారాన్ని వాళ్ళు అనుభవిస్తున్నారు. అలా ఒక ఆరు నెలలు గడిచాయి. ఈ అమ్మాయికి సంబంధించినటువంటి బ్యాక్‌గ్రౌండ్‌లో వీళ్ళ తాతగారు మహాకోటీశ్వరుడు, అతను పోతుపోతు చనిపోయినటువంటి నా కూతురు కూతురు రజనీకి ఈ ఆస్తి మొత్తం చెందుతుందని వీలునామా వ్రాసి, రిజిష్టర్ చేసి, దానిని విజయ్‌కుమార్ అనే అడ్వకేట్‌కి ఇచ్చేశాడు. వాళ్ళ తాతగారు దేవికారాణి అనే ఆమెను పెళ్ళి చేసుకోలేదు కానీ సహజీవనం చేసారు. ఇద్దరు మగపిల్లలు కలిగారు. వాళ్ళు కోర్టుకు వెళ్ళారు. మా అమ్మను పెళ్ళి చేసుకున్నాడు, మేమిద్దరం అతని కుమారులమే, మాకు ఈ ఆస్తిపైన హక్కుంది అని కోర్టుకు వెళ్ళారు. జిల్లాకోర్టు తీర్పు అంతకుముందే ఈ అమ్మాయికి అనుకూలంగా వచ్చింది. హైకోర్టులో కూడా వాళ్ళ పెళ్ళి చెల్లదు, వీలునామాలో ఆస్తి మొత్తం రజనీకి చెందాలని వ్రాశారు కాబట్టి ఈ ఆస్తిమొత్తం రజనీకే చెందుతుందని అప్పటి వరకు ఈ బంగారు ఆభరణాలు, పొలాలు, స్థలాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్స్ అన్ని కూడా హైకోర్టు ఆధ్వర్యంలో ఉంచండి అని కోర్టు తీర్పు ఇచ్చింది. దానిమీద అవతలి వాళ్ళు సుప్రీమ్‌కోర్టుకు వెళ్ళారు. ఈ కేసు కొట్టివేస్తున్నాము ఆయన వీలునామా వ్రాసిన విధంగా ఈ ఆస్తి మొత్తం రజనీకే చెందుతుందని సుప్రీమ్‌కోర్టు ఫైనల్ జడ్జిమెంట్ ఇచ్చింది. ఆ కాగితాలు తీసుకుని విజయ్‌కుమార్ వచ్చారు, అమ్మా ఈ విధంగా జరిగింది, ఆస్తి మొత్తం నీకే ఇవ్వమని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చింది అన్నాడు. ఇంత అఖండ ఐశ్వర్యం మొత్తం ఆ అమ్మాయికి వచ్చేసింది. గ్రహగతులు అనుకూలంగా ఉంటే ఇలాంటి సంఘటనలే జరుగుతాయి.

జాతకాలు – జీవితాలు

## ఆడపిల్ల – లక్ష్మీదేవి

మనిషి జీవితంలో కలుసుబాటు రావడానికి కొన్ని వందల కారణాలుంటాయి. కలుసుబాటు లేకపోవడానికి కూడాను కొన్ని వందల కారణాలుంటాయి. ఇది స్వయంకృషి వల్ల పైకి రావడం ఒకటి, భార్య జాతకం ద్వారా పైకి రావడం ఒకటి, పిల్లల వల్ల అభివృద్ధిలోకి రావడం, కలిసి రావడం ఒకటి ఇలా రకరకాలుగా యోగాలు ఉంటాయి. అది 1980వ సంవత్సరం. కృష్ణంరాజు అనే ఒక అబ్బాయి. పెళ్ళి చేసుకుని ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. ఆ ఫ్యాక్టరీలో కార్టున్స్ తయారీ చేసి సప్లై చేసే కంపెనీ అది హైదరాబాద్‌లోనే ఉంది. ఒక చిన్న రేకుల షెడ్డులో, భార్యతో అన్యోన్యంగా ఉంటూ, ఆ వచ్చిన జీతంతోనే తృప్తిపడుతూ కాలక్షేపం చేస్తున్నాడు. ఈ అబ్బాయి డిగ్రీ వరకు చదివాడు అయినా ఏ ఉద్యోగం రాలేదు. ఈ కంపెనీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆ జీతంతోనే సంతృప్తికరంగానే బ్రతుకుతున్నారు భార్యాభర్తలిద్దరూ. వాళ్ళిద్దరి మధ్య ఏ రకమైన గొడవలు లేవు, డబ్బులు లేవనే బాధ కూడా లేదు. ఈ విధంగా కాలం గడుస్తున్నప్పుడు కంపెనీ ప్రొప్రైటర్ గారు కాలం చేయడం జరిగింది. వాళ్ళ అబ్బాయి ప్రొప్రైటర్ స్థానంలో వచ్చాడు. అతని పేరు రామచంద్ర. ఈ రామచంద్ర మరియు కృష్ణంరాజు ఇద్దరూ కూడా ఒకటో తరగతి నుండి ఐదవ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. అరెయ్ నువ్వు ఇక్కడే పనిచేస్తున్నావని నాకు ఇప్పటి వరకు తెలియదు, ఈ అకౌంటెంట్ ఉద్యోగం నీకు అక్కర్లేదని అతని పి.ఎ గా పోస్ట్ ఇచ్చాడు. వాళ్ళిద్దరి మధ్య సఖ్యత చాలా బాగుంది. కృష్ణంరాజుకి ఒక అమ్మాయి పుట్టింది. అమ్మాయిది మూలా నక్షత్రం కాబట్టి చాలా అరిష్టం, గండం, దోషం అది చేయాలి, ఇదే చేయాలి, నక్షత్ర శాంతి చేయాలి అని ఎవరో చెప్పారట. అంత ఖర్చులు నేను పెట్టుకోలేనండి, నా వల్ల కాదు అని అప్పుడు జాతకం తీసుకుని సిద్ధాంతి గారి దగ్గరకు వచ్చారు ఇది పరిస్థితి అని. అమ్మాయి జాతకం పరిశీలించాను. బాబు అవన్నీ ఏమి అక్కర్లేదు మూల నక్షత్రం అంటే కేతుగ్రహ నక్షత్రం. కేతుకి అది దేవత గణపతి. గణపతి పూజ చేయించు, సమస్త దోషాలు పోవడానికి శివాలయంలో అభిషేకం చేయించు, అంతకంటే నువ్వు ఏమి చేయవలసిన పని లేదు. అమ్మాయి జాతకం బ్రహ్మాండంగా ఉంది, ఎవరైన మూల నక్షత్రం అని వంక పెడితే నువ్వు లెక్కపెట్టమాకు అని చెప్పారు. ఈ రామచంద్ర కొన్ని విషయాలలో చికాకు పడుతున్నాడు. మద్రాస్ నుండి ట్రాన్స్‌పోర్ట్ చేసుకునే రా మెటీరియల్ ఇంకా రాకపోవడం వల్ల, మిగతా చోట్ల డిస్ట్రిబ్యూషన్ ఆగిపోవడం వల్ల కొంచెం ఇబ్బంది పడుతున్నాడు. దానికి కృష్ణంరాజు ఒక సలహా చెప్పాడు. ఇప్పుడు మద్రాస్ నుండి మనం మెటీరియల్ ఇక్కడి వరకు తెప్పించుకుంటున్నాము, దీనికి ఖర్చు ఎక్కువవుతుంది, ట్రాన్స్‌పోర్ట్ ఇబ్బంది అవుతుంది.

అందుకని అక్కడే మద్రాస్‌కి చుట్టు ప్రక్కల మనం ఒక యూనిట్ పెట్టి, ఈ రా మెటీరియల్ అక్కడికే పంపించి, అక్కడి నుండి డిస్ట్రిబ్యూషన్ చేస్తే ఇంత ఖర్చు, ఇంత ఇబ్బంది ఉండదు మరియు కదా అని చెప్పాడు. రామచంద్ర కు ఈ ఆలోచన నచ్చి దానిని ఇంప్లిమెంట్ చేశాడు, కంపెనీ పెట్టాడు, బ్రహ్మాండమైన ఫలితాలు వచ్చాయి. అద్భుతంగా కంపెనీ రాణించింది. మంచి సలహా చెప్పావురా అని రామచంద్ర కృష్ణంరాజుని అభినందించాడు. ఇంతలో కృష్ణంరాజుకి కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం వచ్చింది. నాకు ఉద్యోగం వచ్చింది నేను వెళ్ళిపోతాను, ప్రైవేట్ కంపెనీలో ఎన్ని రోజులు చేస్తాను అన్నాడు. నువ్వు అలా అనవద్దు కృష్ణంరాజు నీకు పదివేల రూపాయల జీతం ఇస్తాను, నా కంపెనీలో పదిహేను శాతం వాటా ఇస్తాను, నువ్వెక్కడికి వెళ్ళకు అన్నాడు. దీనిని లిఖిత పూర్వకంగా అగ్రిమెంట్ చేస్తాను, మనిద్దరం కలిసి కంపెనీని డెవలప్ చేసుకుందాము, నువ్వేమి ఆందోళన పడవద్దు అన్నాడు. సరే అన్నాడు కృష్ణంరాజు. అమ్మాయి పుట్టిన వేళా విశేషం వల్ల అఖండమైన స్థితికి వెళ్ళగలిగాడు. బ్రహ్మాండమైన ఇల్లు కట్టుకున్నాడు, పొలాలు, స్థలాలు కొన్నాడు. ఈ రకమైన అదృష్టాన్ని ఆ అమ్మాయి పుట్టడం వల్ల భగవంతుడు సంకల్పించి అతనికి ఇచ్చాడు.

జాతకాలు – జీవితాలు

## గురుగ్రహం- జాతకంలో పిశాచయోగంలో ఉన్నప్పుడు ఉపగ్రహమైన యమకంఠకునితో కలిసి ఉన్నప్పుడు ఈ రకమైన సంఘటనలు సంభవిస్తాయి.

అఖిలేష్ బ్యాంక్ మేనేజర్. వృత్తిరీత్య భోపాల్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యింది. అఖిలేష్ భార్య పేరు సంధ్యారాణి. వాళ్ళకు ఒక కూతురు పేరు రాణి. భోపాల్‌లో అమ్మాయిని ఓ స్కూల్‌లో చేర్పించారు. అమ్మాయికి తొమ్మిది సంవత్సరాలు, 5వ తరగతి చదువుతుంది. ఆ అమ్మాయికి స్కూల్‌లో మంచి స్నేహితురాలు రమ్య. ఇద్దరూ కలిసి వాళ్ళింట్లోను, వీళ్ళింట్లోను చదువుకునేవారు. వాళ్లిద్దరి కుటుంబాలకు కూడా మంచి స్నేహం ఉంది. అందరూ కలిసి వీకెండ్స్‌లో సినిమాలకు, పిక్నిక్‌లకు వెళ్ళేవారు. రమ్య, రాణి ఇద్దరూ కష్టపడి చదివేవాళ్ళు. ఇతరులతో కలిసేవాళ్ళు కాదు. రాణికన్నా రమ్య చదువులో చురుకైనది. రాణికేమైనా సందేహాలు ఉంటే రమ్యను అడిగేది, రమ్య చెప్పేది. కాలం గడుస్తుంది. కాలం ఎప్పుడూ ఒకేమాదిరిగా ఉండదుగా. స్కూటర్ యాక్సిడెంట్‌లో రమ్య చనిపోయింది. రాణి ఒంటరిదైపోయింది. ఎప్పుడు స్నేహితురాలు రమ్య గురించే ఆలోచించేది. చాలా నీరసంగా ఉండేది. మధ్యమధ్యలో రమ్యను తలుచుకుని ఏడుస్తుండేది. ఒకరోజు అర్ధరాత్రి రాణి నిద్రలోంచి లేచి, తలుపు తీసుకుని బయటకు వెళ్ళింది, తల్లిదండ్రులెవరూ దీనిని గమనించలేదు. అలా చాలాదూరం నడుచుకుంటూ వెళ్ళి రమ్య సమాధి దగ్గర కూర్చుంది. ఆ సమాధి మీదే పడుకుని నిద్రపోయింది. పొద్దున్నే అఖిలేష్ దంపతులు పిల్ల కనబడకపోవడంతో కంగారు పడ్డారు. ఇంతలో సమాధి మీద పడుకున్న రాణిని చూసి కొంతమంది పెద్దమనుషులు నువ్విక్కడ ఎందుకు పడుకున్నావమ్మా, మీ ఇంటి అడ్రస్ ఎక్కడ అని అడిగారు. ఇంటి అడ్రస్, తల్లిదండ్రి పేరు చెప్పింది. వాళ్ళు ఇంటికి తీసుకువచ్చి అప్పగించారు. అమ్మాయి సమాధి మీద పడుకుని నిద్రపోతుందని చెప్పారు. పిల్లలను జాగ్రత్తగా కనిపెట్టుకుని ఉండాలని భార్యాభర్తలిద్దరూ నిశ్చయించుకున్నారు. కొన్నాళ్ళపాటు తెల్లవార్లు మేలుకొని ఉండాలని నిశ్చియంచు కున్నారు. రాత్రి 12 కాగానే వాళ్ళ ప్రమేయం లేకుండగానే నిద్రరావడం, అఖిలేష్ దంపతులు నిద్రలోకి జారుకోవడం, రాణి వెళ్ళి సమాధి మీద పడుకోవడం ఇలా జరుగుతుండేది. అర్ధరాత్రి పూట నిద్ర ఎందుకని వస్తుందో అఖిలేష్ దంపతులకు అర్థం కాలేదు. ఎంత మేలుకువగా ఉందామని ప్రయత్నించినా 12 కాగానే వాళ్ళ ప్రమేయం లేకుండానే నిద్రలోకి వెళ్ళేవారు. రాణి వెళ్ళి రమ్య సమాధి మీద పడుకునేది. ఇంతలో పరీక్షలు వచ్చాయి. రాణి స్కూల్‌కి వెళ్ళేటప్పుడు తనలో తాను మాట్లాడుకునేది. ఇంకొకరితో మాట్లాడుతున్నట్లుగా మాట్లాడేది. రమ్య చనిపోయిన మరణాన్ని, దుఖాన్ని మర్చిపోయేది. ప్రతిరోజు రమ్య నాతో మాట్లాడుతుందని తల్లిదండ్రులు అడిగితే చెప్పింది. వాళ్ళు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోలేదు. రాణికి అన్ని సబ్జెక్టులలో 90% మార్కులు వచ్చాయి. ఎప్పుడు 50% కూడా రాని పిల్లకు ఇంత పర్సెంటేజ్ మార్కులు ఎలా వచ్చాయని ఆశ్చర్యపోయారు. అఖిలేష్ అనునయంగా రాణిని దగ్గరకు తీసుకుని చిట్టితల్లి నీకు 90% మార్కులు ఎలా వచ్చాయి ? అని అడిగాడు. రాబోయే ప్రశ్నలు నాకు రమ్య చెబుతుంది నాన్న అందుకే నాకు 90% మార్కులు వచ్చాయని చెప్పింది. దీనిని కూడా కాకతాళీయ సంఘటనగానే భావించారు. మళ్ళీ పరీక్షలు వచ్చాయి. మొదటి పరీక్ష వ్రాసింది. మరుసటి రోజు రెండవ పరీక్ష వ్రాయాలి, అఖిలేష్‌కి ఒక ఆలోచన వచ్చింది. రాణిని దగ్గరకు తీసుకుని మీ ఫ్రెండ్ రమ్య ఏ ప్రశ్నలు వస్తాయో చెప్పేది కదా, రేపు పరీక్షలో ఏ ప్రశ్నలు రాబోతున్నాయి రమ్య చెప్పిందా ? అన్నాడు. చెప్పింది డాడీ అంది. ఏం చెప్పిందో కాగితం మీద రాసి ఇవ్వమ్మా అన్నాడు. అన్ని ప్రశ్నలు వ్రాసింది, ఇవే నాన్న రేపు వచ్చే ప్రశ్నలు అంది. అఖిలేష్ ఆ కాగితాన్ని భద్రంగా పెట్టుకున్నాడు. పరీక్ష అయిపోయిన తరువాత ఇవాల్టి ప్రశ్నాపత్రం చూపించమ్మా అని అడిగాడు. రాణి చూపించింది. అంతకు క్రితం రోజు రాణి ఏ ప్రశ్నలైతే వస్తాయని చెప్పిందో అవే ప్రశ్నలు యథాతథంగా ప్రశ్నాపత్రంలో కనిపించాయి. సీరియల్ కూడా తప్పు పోలేదు. దాంతో అఖిలేష్‌కు భయం పట్టుకుంది. డాక్టర్లకు చూపించారు, రోగం ఏమీ లేదని చెప్పారు. రాణి జాతకంలో కేతు మహర్దశ నడుస్తుంది. కేతువు ఆత్మలకు, భూతప్రేత పిశాచాలకు కారకుడు. కేతువు మోక్షాన్ని ఇవ్వగలుగుతాడు, ఆత్మలతో మాట్లాడే శక్తి ఇవ్వగలుగుతాడు. ఆత్మలను, భూతప్రేత పిశాచాలు ఆవహించడానికి కూడా కారణమవుతాడు. భూతవైద్యుల్ని సంప్రదించాడు. చనిపోయిన రమ్య ఆవహించిందని చెప్పారు. ఓ మంచి భూతవైద్యుడు ఒక పొట్లం చేతికి ఇచ్చి ఇది ఇంట్లో సింహ ద్వారానికి, అమ్మాయి పడుకునే గదికి, ఇంట్లో ఉన్న గోడలకి బొట్టులాగా పెట్టండి. అందులో కొంతభాగం తీసి పొట్లం కట్టి అమ్మాయి బ్యాగులో పెట్టండి. ఏం జరుగుతుందో తర్వాత చూద్దామన్నాడు. తదుపరి పరీక్షలు రాణి సరిగ్గా వ్రాయలేకపోయింది. 50% కంటే మించి మార్కులు కూడా రాలేదు. ఆ భూతవైద్యుడు ఇచ్చిన బొట్టు పెట్టినప్పటి నుండి అఖిలేష్ దంపతులు, అమ్మాయిని కనిపెట్టుకుని ఉండేవాళ్ళు. రాత్రి 12 కాగానే నిద్రవచ్చేది కాదు, పిల్ల మంచం దగ్గరే కూర్చునే వాళ్ళు. అలా ఓ వారం రోజులపాటు గడిచింది. అమ్మాయి దారిలో పడిందిలే అనుకున్నారు. రాణికి ఓ సాయంత్రం పూట చాలా కోపం వచ్చింది, రమ్య ఎందుకు మాట్లాడడం లేదు. రమ్య ఎక్కడికి వెళ్ళింది, నాకు ప్రశ్నలు ఎందుకు చెప్పట్లేదు, నాతో ఎందుకు మాట్లాడట్లేదు అని ఆ చిన్నమనసు తీవ్రంగా ఆలోచించింది. ఈ మరుసటి రోజు సాయంత్రం స్కూల్ నుండి వచ్చి స్కూల్ బ్యాగ్ ఇంట్లో పెట్టి రమ్య సమాధి దగ్గరకు వెళ్ళింది. రమ్య రమ్య అంటూ ఏడ్చింది. వెంటనే రమ్య మాట్లాడింది. నాతో ఎందుకు మాట్లాడలేదు ఇన్నాళ్ళు, ఎక్కడికి పోయావు అని అడిగింది రాణి. నేనూ రావాలనే అనుకున్నాను, నీ పక్కనే ఉంటున్నాను కానీ నీ దగ్గరకు రాలేకపోతున్నాను. నువ్వు పడుకునే గది బయట ద్వారానికి నాగబంధం

జీవితంలో ఒక్కసారైనా ములుగు సిద్ధాంతి గారికి మీ జాతకం చూపించండి. సెల్ 84669 32225 / 84669 32224 / 9014126121

పెట్టారు అందుకని ఇంట్లోకి రాలేకపోయాను, నీ బ్యాగ్‌లో నాగబంధం పొట్లం ఉంది అందుకే నీ దగ్గరకు రాలేకపోయాను. ఎంత ప్రయత్నించినా అది నన్ను రానివ్వలేదు అని చెప్పింది. వెంటనే రాణి ఇంటికి వెళ్ళి స్టూల్ వేసుకుని దర్వాజలకు రాసిన నాగబంధాన్ని తడిగుడ్డతో తుడిచేసింది. తన బ్యాగ్‌లో ఉన్న నాగబంధం పొట్లాన్ని బయటపడేసింది. ఇక యథాప్రకారంగా రమ్య రాణితో మాట్లాడడం, రాణి సమాధి మీద పడుకోవడం జరిగిపోతున్నాయి. విషయమంతా భూతవైద్యునికి చెప్పారు. నాగబంధం తీసేయడం వల్లనే ఇలా జరిగింది, అసలు మీ అమ్మాయికి శాశ్వతంగా ఏ దిగులు లేకుండా ఉండాలంటే, ఏ దుష్టశక్తి దరిచేరకుండా ఉండాలంటే వీరభద్ర స్వామి గుడిలో పూజ చేయించండి, ఆ కంకణం అమ్మాయి చేతికి కట్టండి, ఆ కంకణం చేతికి ఉన్నన్ని రోజులు అమ్మాయికి ఎలాంటి ఇబ్బంది లేదు. వీలైనంత త్వరలో మీ ఊరు వెళ్ళి వీరభద్రస్వామి పళ్ళెం పెట్టండి. అన్నిరకాల ఇబ్బందులు తొలగిపోతాయి. ఆయన చెప్పిన విధంగానే వాళ్ళ స్వంత ఊరు పిడుగురాళ్ళ వచ్చి వీరభద్రస్వామి పళ్ళెం పెట్టారు. కార్యక్రమం చాలా బాగా జరిగింది. వీరభద్రస్వామి విగ్రహం నుండి మారేడు దళాలు పడ్డాయి. వాటిని జాగ్రత్తగా భద్రపరుచుకున్నారు. అప్పటి నుండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాణి జీవితం బాగుపడింది. అన్నిరకాల సమస్యలు తీరిపోయాయి. వీరభద్ర స్వామి పళ్ళానికి ఉన్న మహాత్యం అలాంటిది. ఈ వీరభద్రస్వామి పళ్ళెం పెట్టాలనుకున్నవాళ్ళు వేదపండితులను సంప్రదించి, మీ ఊళ్ళో పండితులను, పురోహితులను సంప్రదించి వీరభద్రస్వామి పళ్ళెం మీకు వంశానుగతంగా వస్తుంటే పెట్టండి. లేనిపక్షంలో మీ ఊళ్ళో ఉన్న పండితులను సంప్రదించి వాళ్ళ సూచనలు తీసుకుని, ప్రత్యామ్నాయ మార్గాలు తెలుసుకుని, వాళ్ళు చెప్పినట్లుగా చేయండి.

జాతకాలు – జీవితాలు

## ఆకస్మిక అదృష్టం

## శుక్రగహ అనుగ్రహం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతాయి.

అది 1980వ సంవత్సరం. భాస్కర్ రావు అనే మెడికల్ రిప్రసెంటేటివ్ విశాఖపట్నంలో అద్దెకు ఉంటున్నాడు. ఆయన భార్య పేరు విజయలక్ష్మి. వాళ్ళకు ముగ్గురు ఆడపిల్లలు. చదువుకుంటున్నారు. భాస్కర్ రావు చాలీచాలని జీతంతో కష్టపడి సంసారాన్ని లాక్కస్తున్నాడు. ఓ రోజు నా దగ్గరకు జాతకం తీసుకుని వచ్చాడు. పిల్లలకు పెళ్ళి చేయగలనా ? చదివించగలనా ? ఇల్లు గడవటం కూడా అంతంతమాత్రంగా ఉంది అన్నాడు. నేను జాతకం పరిశీలించాను, **అతని జాతకంలో రాహు మహర్ధశలో శుక్ర అంతర్ధశ నడుస్తోంది. రాహువు చాలా బలంగా ఉన్నాడు.** నువ్వేమి దిగులుపడవద్దు నువ్వు కోటీశ్వరుడివి అవుతావు, ప్రతిరోజు రాహుగ్రహ స్తోత్రం చదువుకో అని చెప్పాను. వాళ్ల ఇంటిపక్కనే పెద్ద భవంతి ఉంది. అందులో మార్వాడిలు ఉంటున్నారు. పెద్దపెద్ద వ్యాపారాలు చేస్తున్నారు, వాళ్ళంతా ధనవంతులు. వాళ్ళ అమ్మగారిని అందరూ మార్వాడి భామ్మ అని పిలిచేవారు. ఆమెకు నలుగురు కుమారులు. కుమారుల మీద కానీ, కోడళ్ళ మీద కానీ ఆమెకు ఏమాత్రం నమ్మకం లేదు. ఆమెకు ఏడువారాల నగలు కాకుండా వజ్రాల నక్లెస్‌లు, ఖరీదైన డైమండ్స్ ఉండేవి. వాటిని ఓ పెట్టెలో పెట్టుకుని ఉండేది. పెట్టెను విడిచి ఒక్క క్షణం కూడా ఉండేది కాదు. దాచిపెడతామని కొడుకులు, కోడళ్ళు అడిగినా అక్కర్లేదు నేనే దాచుకుంటానని నిర్మోహమాటంగా చెప్పేది. ఆమె ఆ నగలు ఎవరికి ఇస్తుందో ? ఏమిటో ? వాళ్ళ బంధువులలో ఎవరికీ అర్థంకానీ పరిస్థితి.

భాస్కర్ రావు గారు ఆయన భార్య విజయలక్ష్మి అంటే మార్వాడి భామ్మ గారికి ఎంతో ప్రేమ. వీళ్ళూ అదేవిధంగా ఆమెను అభిమానించే వాళ్ళు. పుట్టినరోజుల సందర్భాలలోను, మ్యారేజ్ డే ల సంధర్భాల్లోను ఆమెకు నమస్కరం చేసి ఆశిస్సులు తీసుకునే వారు. చిన్న చిన్న పనులు మందులు తేవడం లాంటి పనులు చేసిపెట్టేవారు. జ్వరం వచ్చినా, ఒంట్లో బాగుండకపోయినా వీళ్ళనే పిలిచి మందులు వ్రాయించుకు రమ్మని చెప్పేది. ఆమెకు ఇంట్లోనివాళ్ళ మీద నమ్మకం లేదు. వాళ్ళు ఏ మందులు తెస్తారో, దాంతో బ్రతుకుతానో, ఛస్తానో అనే అనుమానం ఆమెకు ఉండేది. ఆమెను చంపి నగలు కాజేస్తారని ఆమె ఉద్దేశ్యం. ఆమె ఉండేది రెండవ కుమారుని దగ్గర. ఓసారి మూడవ కుమారుని దగ్గరకు వెళ్ళింది. అక్కడ ఓ పది రోజులు ఉంది. తరువాత పెద్ద కుమారుని దగ్గరకు వెళ్ళింది, పదిహేను రోజులు ఉంది. తిరిగి మళ్ళీ రెండవ కుమారుని దగ్గరకు వచ్చేసింది (అంటే విశాఖపట్నం వచ్చేసింది). ఓ రోజు ఆమెకు బాగా సన్నిహితులైన బంధువులకి ఒంట్లో బాగాలేదని తెలిసి చూడడానికి వెళ్దామనుకుంది. ఈ నగలు ఉన్న పెట్టె ఎక్కడ దాచాలో ఆమెకు అర్థంకాలేదు. ప్రాణాపయంలో ఉన్న బంధువులని తప్పనిసరిగా పలకరించాల్సిన పరిస్థితి. దాంతో ఆమె కాస్త చీకటిపడ్డాక ఎవరికీ తెలియకుండా మెడికల్ రిప్రసెంటేటివ్ భాస్కర్ రావు దగ్గరకు వచ్చి అబ్బాయి నేను అవసరంగా బయటకెళ్ళాలి. ఈ నగల పెట్టె మీ ఇంట్లో భద్రపరచండి. మళ్ళీ రాత్రికి వచ్చిన తీసుకుంటాను. ఈ విషయం ఎవరికీ చెప్పవద్దు అని భాస్కర్‌రావుకి, ఆయన భార్య విజయలక్ష్మికి పెట్టెను అప్పగించి బంధువులను పరామర్శించడానికి వెళ్ళింది. తిరిగి వచ్చేసరికి రాత్రి పది గంటలు అయ్యింది. మెట్ల దగ్గర ఉన్న భాస్కర్ రావు భామ్మగారు మీ పెట్టె తీసుకువెళ్ళండి అన్నాడు. ఫర్వాలేదులే నాయనా, రేపు పొద్దున తీసుకుంటాను, ఇప్పుడు ఈ పెట్టె తీసుకుని లోపలకి వెళ్తే బాగుండదు, వాళ్ళంతా నన్ను తిట్టిపోస్తారు, భాస్కర్‌రావు చేసేది లేక సరే అన్నాడు. మార్వాడి భామ్మగారు భోజనం చేసి పడుకుంది. పొద్దున్నే లేవలేదు. ఇంట్లో వాళ్ళు నిద్రలేపే ప్రయత్నం చేసినా ఆమె లేవలేదు. వెంటనే డాక్టర్‌ని పిలిపించారు. డాక్టర్ ఆమె చనిపోయింది అని చెప్పాడు. బంధువులందరూ వచ్చారు. నగల పెట్టె కోసం వెతికితే ఎక్కడా కనబడలేదు. నువ్వే కాజేసావు అని అందరూ రెండవ కుమారుని మీద పడ్డారు. నాకు తెలియదు, మీరే కాజేసారు అని రెండవ కుమారుడు రివర్సయ్యాడు. నువ్వు కాజేసావు అంటే నువ్వు కాజేసావు అని ఒకరినొకరు తిట్టుకున్నారు. మార్వాడి భామ్మగారి అంత్యక్రియలు పూర్తయ్యాయి. భాస్కర్ రావు గానీ, విజయలక్ష్మి గానీ ఏమీ మాట్లాడకుండా ఎప్పటిలాగే వాళ్ళ పనులు చేసుకుంటూ పోతున్నారు. ఎవరికీ వీళ్ళమీద అనుమానం రాలేదు. ఒక మూడు నెలలు గడిచాయి. ఓ అర్ధరాత్రి పూట తలుపులు గడియపెట్టి భార్యాభర్తలిద్దరు మార్వాడిభామ్మ పెట్టెను తెరిచారు, అందులో విలువకట్టలేనన్ని వజ్రాలు, బంగారు ఆభరణాలు ఉన్నాయి. ఓ నెలరోజులు గడిచిన తరువాత ఒక ఇల్లు అద్దెకు తీసుకుని వెళ్ళారు. ఎందుకు ఖాళీ చేస్తున్నారని అడిగినవాళ్ళకు పిల్లలకు కాలేజీ దగ్గరగా ఉంటుందని వెళ్తున్నామన్నారు. తరువాత మెల్లిమెల్లిగా బంగారాన్ని, వజ్రాల్ని ఒక్కొక్కటిగా అమ్ముతూ బ్రహ్మాండమైన భవంతి కట్టారు. ఓ సినిమాహాలు కొన్నారు. పిల్లల్ని మంచి కళాశాలలో చేర్పించారు. భాస్కర్‌రావు మెడికల్ డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం పెట్టాడు. వాళ్ళ ఊళ్ళో 79 ఎకరాల మాగాణి భూమి కొనుక్కున్నాడు. భార్యకు ఏడువారాలనగలు చేయించాడు. అతని ఐశ్వర్యానికి అంతులేకుండా పోయింది. ప్రతివిషంయంలోనూ ఎవరికీ అనుమానం రాకుండా ప్రవర్తించాడు. "కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు పుడతాడు" అంటే ఇదేనేమో"

జాతకాలు – జీవితాలు

## శనైశ్చరుడు సమధర్మం

అది 2005వ సంవత్సరం. ఓ మధ్యతరగతి కుటుంబంలో జరిగినటువంటి సంఘటన. రమణయ్య గారు, రమణమ్మ గారు అనే దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగపిల్లవాడు. వాళ్ళది చాలా పేద కుటుంబం కావడంతో అందరూ ఆశలు పెట్టుకున్నారు. కళ్యాణ్ ఇంటిని ఉద్ధరిస్తాడని, కళ్యాణ్‌కి ఉద్యోగం వస్తే కష్టాలు తీరిపోతాయని వాళ్ళ భావన. అందరూ కళ్యాణ్ బాగుపడాలని పూజలు చేసేవారు. కళ్యాణ్ చదువులో చాలా బ్రిలియంట్. వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్న ఆస్తి మొత్తం అమ్మేసి కళ్యాణ్‌ను పై చదువుల నిమిత్తం అమెరికా పంపించారు. కళ్యాణ్ తన తెలివి తేటలతో చదువులో అద్భుతంగా రాణించి, మంచి ఉద్యోగాన్ని కూడా సంపాదించాడు. ఉద్యోగం వచ్చిన తర్వాత డాలర్స్ చూశాక కళ్యాణ్‌లో స్వార్థం బయలుదేరింది. కళ్యాణ్‌కు **శని మహర్దశ నడుస్తోంది.** ఇంటి పరిస్థితి బాగా లేదని డబ్బులు పంపించమని ఎన్నిసార్లు అడిగినా కళ్యాణ్ నుండి కుటుంబానికి ఎలాంటి సహాయం అందలేదు. ఒక రోజున వాళ్ళ అమ్మగారు రమణమ్మగారికి ఆరోగ్యం బాగా క్షీణించింది. కబురు పెట్టారు, ఫోన్ చేశారు, అమెరికా నుండి బయలుదేరి వస్తున్నానని చెప్పాడు. చెప్పిన వారం తర్వాత కూడా రాలేదు. కొడుకు కోసం చూసి చూసి ఆ తల్లి రమణమ్మగారి మాతృ హృదయం అల్లాడిపోయింది. ఆ బాధతోటే ఆమె మరణించింది. తల్లి మరణించిందని ఫోన్ చేసి చెప్పినా కళ్యాణ్ నుండి ఎలాంటి స్పందన లేదు. వెంటనే బయలుదేరి వస్తున్నానని ఫోన్ చేశాడు. కళ్యాణ్ కోసం మూడు రోజులు దహన సంస్కారాలు చేయకుండా ఆగారు. కళ్యాణ్‌కు ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ అని వస్తుంది. చుట్టుప్రక్కల వాళ్ళు కొంచెం గట్టిగా అడిగారు. ఈ విధంగా అంత్యక్రియలు చేయకుండా ఎన్నాళ్ళు ఉంచుతారు, మేము కూడా స్నానాలు చేసి అన్నాలు తినాలి కదా, పసిపిల్లలు ఉన్నారు, అర్థం చేసుకోండి అని మాట్లాడారు. దాంతో ఇక చేసేది లేక రమణమ్మగారి అంత్యక్రియలు భర్త రమణయ్యే చేశాడు. రమణయ్యగారి పెద్ద కూతురు మాలతి డిగ్రీ పాసై స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగం చేస్తుంది. డిటిపి తెలుగు, ఇంగ్లీష్ బాగా చేస్తుంది. ఉద్యోగం చేస్తున్న చోట ఉద్యోగం పోయింది. కుటుంబానికి తనే ఆధారం. ఎంతో కష్టంమీద మంచి ఉద్యోగం వచ్చింది. ఇండియన్ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ ఆ కంపెనీలో ఎం.డి.గా పనిచేస్తున్న రఘురామ్‌కి పి.ఎ.గా అపాయింట్‌మెంట్ వచ్చింది. మాలతి పని తీరులో స్పీడు, అంకితభావంతో కష్టపడి ఉద్యోగం చేయడం ఇవన్నీ రఘురామ్‌కి చాలా బాగా నచ్చాయి. పేదింటి పిల్లైనా సాంప్రదాయ దుస్తుల్లో ఉన్నంతలో ఆకర్షణీయంగానే కనిపించేది. అలా కొంతకాలం గడిచిన తర్వాత రఘురామ్, మాలతి బాగా సన్నిహితులయ్యారు. తన కుటుంబ సమస్యలన్నీ చెప్పుకుంది. అన్నయ్య కళ్యాణ్ చేసిన ద్రోహాన్ని చెప్పి వెక్కి వెక్కి ఏడ్చింది. ఆమె మాటల్లో ఉన్న వాస్తవాల్ని, పరిస్థితిని రఘురామ్ అర్థం చేసుకున్నారు. మాలతి చెప్పక పోయినా ఒక విషయం గ్రహించి చలించిపోయాడు. తండ్రి మందులు కొనడం కోసం తను ఒక్క పూటే భోజనం చేసేదని, ఆఫీస్‌కి నడిచి రావడం, నడిచి పోవడం చేస్తుండేదని తెలుసుకుని చాలా బాధపడ్డాడు. తన భావాలు మాత్రం పైకి తెలియనివ్వలేదు. మాలతిపట్ల రఘురామ్‌కు ఎంతో గౌరవం పెరిగింది. మాలతికి అండగా ఉండాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు. మాలతి ఇద్దరి చెల్లెళ్ళకి తనే స్వంత ఖర్చులతో వివాహం జరిపించాడు. కుటుంబానికి అండగా ఉన్నాడు. మాలతి వాళ్ళ తండ్రి రమణయ్యగారి ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేవాడు. అందరి అంగీకారంతో మాలతిని వివాహం చేసుకున్నాడు. మాలతి జాతకంలో నడుస్తున్న **గురు మహర్దశ** సంపూర్ణంగా మంచి ఫలితాలను ఇచ్చింది. అమెరికాలో ఉన్న కళ్యాణ్ మతాంతర వివాహం చేసుకుని జీవనం గడుపుతున్నాడు. కళ్యాణ్ డ్రగ్స్‌కి అలవాటు పడ్డాడు. ఎక్కడ పడితే అక్కడ అప్పులు చేశాడు. చట్టవ్యతిరేకమైన పనులు చేసి జైలు పాలయ్యాడు. నడుస్తున్నటువంటి **శని మహర్దశ** కళ్యాణ్ విషయంలో ధర్మసమ్మతంగానే ఫలితాలను ఇచ్చింది. మనం చేస్తున్న పనులు వ్యాపార వ్యవహారాలు, వివాహాది శుభకార్యాలు ముఖ్యమైన నిర్ణయాలు ఇవన్నీ మంచి ఫలితాలు రావడానికి, జాతకంలో గ్రహగతులు ఉపకరిస్తాయి. గ్రహగతులను అనుసరించి నిర్ణయాలు తీసుకుంటే సమస్యలకు దూరంగా ఉండవచ్చు.

జాతకాలు – జీవితాలు

## శనిగ్రహం – సమధర్మం

పక్షపాతరహితమైన ఫలితాలు ఇచ్చే గ్రహం శనేశ్వరుడు. ఈ విషయం ఈ రోజు కొత్తగా చెబుతుంది కాదు. పురాణాలలో, ఇతిహాసాలలో, చారిత్రాత్మక సంఘటనలలో ఇది రుజువైన విషయం. శైలజ చాలా అందమైన అమ్మాయి. ఆమెకు **ఉచ్ఛ స్థితిలో ఉన్న శని మహర్దశ నడుస్తోంది.** శైలజవాళ్ళ బావ గోపిని ప్రేమిస్తుంది. గోపి జాతకంలో కూడా **శని మహర్దశ నడుస్తోంది.** గోపీవాళ్ళ తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు. వంద ఎకరాల మాగాణి, యాభై ఐదు ఎకరాల మెట్ట భూమి, రెండు రైస్‌మిల్లులు, ఓ డేరా హాలు ఉన్నాయి. శైలజవాళ్ళ కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా అదే స్థాయిలో ఉంది. ఇద్దరూ బి.ఇ. సివిల్స్ చదివారు. రోజూ మోటారు సైకిల్ మీద ఇద్దరు కాలేజీకి వెళ్ళటం, రావడం, శైలజను భద్రంగా ఇంటి దగ్గర దించడం చేసేవాడు గోపి. మధ్యమధ్యలో సినిమాలకు, షికార్లకు తిరగటం అలవాటు. ఎక్కడా వాళ్ళు ఏ తప్పు చేయలేదు. చిన్నప్పటి నుండి ఉన్నవాళ్ళ అనుబంధం మరింత గట్టి పడింది. అటువైపు పెద్దలు, ఇటువైపు పెద్దలు కూడా వాళ్ళ పెళ్ళికి అంగీకరించారు. పైగా బంధుత్వం కూడా ఉంది. ఇలా కొన్ని నెలలు గడిచాక శైలజకు పెద్ద సంబంధం వచ్చింది. పెళ్ళి కొడుకు ఆర్ & బి లో ఇంజనీర్. పేరు రాధాక్రిష్ణ. ఈ సంబంధం చేయాలని శైలజ వాళ్ళ అమ్మానాన్న పట్టుబట్టి శైలజకు ఇష్టం లేకపోయినా వివాహం జరిపించారు. గోపి జీవితాంతం బ్రహ్మచారిగా ఉండిపోవాలని నిశ్చయించుకున్నాడు. చిన్న చిన్న కాంట్రాక్టులు చేస్తూ, మంచి కాంట్రాక్టరుగా, నిజాయితీపరుడుగా పేరు తెచ్చుకున్నాడు. శైలజ తన భర్త రాధాక్రిష్ణ ద్వారా రెండు, మూడు చిన్న చిన్న కాంట్రాక్టులు గోపికి ఇప్పించింది. రాధాక్రిష్ణకు ఇష్టం లేకపోయినా శైలజ చెప్పింది కాబట్టి ఇచ్చాడు. శైలజవాళ్ళ ఇంటికి గోపి వచ్చేవాడు. శైలజవాళ్ళ అత్తయ్య దగ్గరకు వెళ్తూ ఉండేది. రాధాక్రిష్ణ మనస్సులోనే అసూయపడేవాడు. ఈ గోపిగాడి బతుక్కి నా పెళ్ళాన్ని ప్రేమిస్తాడా! అనే అసూయ తీవ్రస్థాయిలో బలపడింది. శైలజను సూటిపోటి మాటలు అనేవాడు. శైలజది తలవంచుకుని వెళ్ళే మనస్తత్వం కాదు. ధీటుగా సమాధానం చెప్పేది. మా నాన్న కన్యాదానం చేస్తే నీకు నేను భార్యనయ్యాను తెలుసుకో. నీ హోదా చూసి, కార్లు చూసి, నీ ముఖం చూసి పెళ్ళి చేసుకోలేదు. కుటుంబ గౌరవాన్ని కాపాడడానికే నిన్ను

పెళ్ళి చేసుకున్నాను. మా బావను ఏమైనా అన్నావంటే నిన్ను చంపి నేను కూడా చస్తాను, జాగ్రత్త. శైలజ కంఠంలో వినిపించిన మాటల్లో నిజం ఉందని భయపడ్డాడు రాధాక్రిష్ణ. గోపికి ఓ ముఖ్యమైన కాంట్రాక్టు ఇచ్చాడు రాధాక్రిష్ణ. ఆ కాంట్రాక్టు ప్రేమతో ఇచ్చింది కాదు, గోపీని చిత్రహింస చేయాలని ఆ కాంట్రాక్టు ఇచ్చాడు. ఇచ్చిన కాంట్రాక్టు ఒక సంవత్సరంలో పూర్తి చేశాడు. రాధాక్రిష్ణ ఏదో వంకలు, కొర్రీలు పెట్టి ఇతనికి బిల్లు శాంక్షన్ చేయట్లేదు. దాంతో గోపి బయట రుణం తెచ్చిన చోట వడ్డీలు కట్టాల్సి వచ్చేది. ఓ రోజు శైలజ రాధాక్రిష్ణను అడిగింది. ఫైలు మీద సంతకం పెడతారా? పెట్టరా డబ్బులిస్తే పెడతారా ? అని అడిగింది శైలజ. రాధాక్రిష్ణ నిర్లక్ష్యంగా ఓ యాభైవేలు ఇమ్మను సంతకం పెడతాను అన్నాడు. ఇదే మాట గోపికి చెప్పింది. గోపి రాధాక్రిష్ణను కలిసి యాభైవేలు ఇస్తాను నా బిల్లు శాంక్షన్ చేయండి అని అడిగాడు. సరే అన్నాడు రాధాక్రిష్ణ. శైలజ తన నగలు అమ్మి యాభైవేలు తీసుకురమ్మని గోపికి చెప్పింది. దాంతోపాటు మరో ముఖ్యమైన విషయం కూడా చెప్పింది. మరుసటి రోజు రాధాక్రిష్ణ ఆఫీస్‌కి వెళ్ళి యాభైవేలు ఇచ్చాడు. రాధాక్రిష్ణ డబ్బును సరుగులో పెట్టుకుని, సాయంత్రం వచ్చి చెక్కు తీసుకువెళ్ళు అని అన్నాడు. ఇంతలో ఏసిబి వాళ్ళు రావడం, యాభైవేలు స్వాధీనం చేసుకోవడం, చేతులు కడిగితే రంగు నీళ్ళు వచ్చాయి, అన్నిరకాల సాక్ష్యాలు, కరెన్సీ నోట్ల నెంబర్లు, అన్ని ట్యాలీ అయ్యాయి. నా మీద ఎవరు ఇచ్చారు కంప్లైంట్ అని గట్టిగా అరిచాడు రాధాక్రిష్ణ. మీ భార్య శైలజ మీ మీద కంప్లైంట్ ఇచ్చిందని ఏసిబి అధికారి చెప్పాడు. వెంటనే కేసు రిజిష్టర్ చేశారు. ఏసిబి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు రిమాండ్ విధించింది. ప్రభుత్వం ఉద్యోగంలో నుండి తొలగించింది. రాధాక్రిష్ణ జైలుపాలయ్యాడు. అంతకంటే ఎక్కువ అపఖ్యాతి పాలయ్యాడు. మీడియాలో రాధాక్రిష్ణ అవినీతి గురించి కథలు కథలుగా కథనాలు వచ్చాయి. అన్యాయం చేసినవాడు తన భర్తైనా సరే సహించకపోవడం, చట్టాన్ని గౌరవించడం శైలజలోని గొప్పతనం అని పత్రికలు, ఛానల్స్ ప్రశంసించాయి. శైలజ చట్టప్రకారం తన భర్తతో విడాకులు తీసుకుంది, గోపిని పెళ్ళి చేసుకుంది.

జాతకాలు – జీవితాలు

## జాతకంలో శుభగ్రహాలైనా గురుశుక్రుల బలం తగ్గి ఉండి - ఆయుష్ కారకుడైన శని బలహీనుడైన ఇలాంటి ఫలితాలు సంప్రాప్తిస్తాయి

ఆదినారాయణ ఎం.బి.బి.ఎస్. రెండవ సంవత్సరం చదువుతున్నాడు. **అతని జాతకంలో శుక్ర మహర్దశ నడుస్తోంది. శుక్రుడు బలహీనుడై ఉన్నాడు.** సంధ్యారాణి కూడా అదే కళాశాలలో ఎం.బి.బి.ఎస్. రెండవ సంవత్సరం చదువుతుంది. ఆదినారాయణ, సంధ్యా ఇద్దరూ సఖ్యతగా ఉండేవాళ్ళు. కాలక్రమేణ అది ప్రేమగా మారింది. ఆదినారాయణ కోటీశ్వరుడు. సంధ్యారాణి పేద కుటుంబం నుండి వచ్చింది. సంధ్యారాణికి పుస్తకాలు, బట్టలు, ఫీజులు ఆదినారాయణే చూసేవాడు. సంధ్యారాణిని కంటికి రెప్పలా చూసుకునేవాడు. ప్రతిరోజు సంధ్యారాణిని బైక్‌మీద ఎక్కించుకుని కాలేజీ అయిన తర్వాత ఇంటి దగ్గర దించేవాడు. చాలా జాగ్రత్తగా, మెల్లిగా వెహికల్ నడిపేవాడు. ఓ సారి కాలేజి నుండి ఇంటికి వెళ్తుంటే వర్షం పడింది. వర్షంలో తడిసిన సంధ్యారాణికి జ్వరం, దగ్గు, జలుబు పట్టుకున్నాయి. ఆదినారాయణ మరుసటిరోజే కారు కొన్నాడు. అప్పటి నుండి సంధ్యారాణిని కారులోనే తిప్పేవాడు. ఆదినారాయణ సంధ్యారాణిని కంటికి రెప్పలా చూసుకునేవాడు. ఇద్దరి మధ్య ప్రేమబంధం గట్టి పడింది. ఇద్దరూ ఎం.బి.బి.ఎస్. పాసైనారు. పి.జి. కోర్సుకు ప్రిపేరు అవుతున్నారు. ఆదినారాయణ మరదలు సురేఖను పెళ్ళి చేసుకోవాలని ఇంట్లో ఒత్తిడి ఎక్కువైంది. చిన్నప్పటి నుండే వీళ్ళిద్దరికీ పెళ్ళి అయినట్లుగా ఇంట్లోవాళ్ళు భావించేవాళ్ళు. సురేఖను పెళ్ళి చేసుకోనని తెగేసి చెప్పాడు ఆదినారాయణ. ఎంతమంది చెప్పినా వినలేదు. సురేఖ స్వయంగా వచ్చి ఆదినారాయణ కాళ్ళు పట్టుకుని నన్ను పెళ్ళిచేసుకో బావా అని ఏడ్చింది. నువ్వు లేకుండా నేను బతకలేను. నన్ను పెళ్ళి చేసుకో అని కాళ్ళు పట్టుకొని వెక్కి వెక్కి ఏడ్చింది. సంధ్యారాణి ప్రేమ మైకంలో ఉన్న ఆదినారాయణ మనసు కరిగిపోలేదు. మంచి సంబంధం చూసి పెళ్ళి చేస్తా, నన్ను మర్చిపో అని సురేఖకు తెగేసి చెప్పాడు. **సురేఖ జాతకంలో శని మహర్దశ నడుస్తోంది. శని బలహీనుడై ఉన్నాడు.** ఆదినారాయణ మాటలు సురేఖ హృదయాన్ని ముక్కలుముక్కలు చేశాయి. పట్నం వచ్చాడు సంధ్యారాణికి అన్ని వివరంగా చెప్పాడు ఆదినారాయణ. మనం పెళ్ళి విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవడం మంచిదన్నాడు. సంధ్యారాణి పి.జి. పూర్తయ్యాక చేసుకుందాము, ఈ లోపు కొంపలంటుకు పోయింది ఏముంది ? ఎప్పటికైనా నిన్నే పెళ్ళి చేసుకోవాలిగా అన్నది సంధ్యారాణి. **సంధ్యారాణి జాతకంలో రాహు మహర్దశ నడుస్తోంది. రాహువు చాలా బలంగా యోగకారక స్థితిలో ఉన్నాడు.** ఇంతలో పిడుగులాంటి వార్త వినబడింది. సురేఖ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదని. ఆదినారాయణ సురేఖ శవం మీద పడి ఏడ్చేసాడు, అందరూ ఆదినారాయణని తిట్టిపోశారు. సురేఖ ఉసురు తగిలి నువ్వు నాశనమై పోతావు అంది సురేఖ తల్లి శకుంతలమ్మ. సురేఖ ఆఖరి కోరిక ప్రకారం ఆదినారాయణనే అంత్యక్రియలు చేశాడు. ఆ సంఘటనతో షాక్ తిన్న ఆదినారాయణ తాగుడుకి బానిసయ్యాడు. పి.జి. సీటు రాలేదు. ఆరోగ్యం కూడా దెబ్బతింది. సంధ్యారాణి పి.జి. పాసైంది. ఇంట్లోవాళ్ళు సంబంధం కుదిర్చారు. పెళ్ళికొడుకు సంజయ్ ఐ.ఎ.ఎస్ ఆఫీసర్, స్థిరాస్తులు, చరాస్తులు, ధనం లెక్కలేనన్నీ ఉన్నాయి. ఒక్కడే కుమారుడు. **సంజయ్ జాతకంలో గురు మహర్దశ నడుస్తోంది. గురువు కర్కాటకంలో ఉచ్ఛ స్థితిలో ఉన్నాడు.** సంధ్యారాణి పెళ్ళికి ఒప్పుకుంది. ఆదినారాయణను కలిసి ఇంట్లో వాళ్ళ ఒత్తిడి మేరకు పెళ్ళి చేసుకుంటున్నానని చెప్పింది. ఆదినారాయణ నిర్ఘాంతపోయాడు, తర్వాత బాధపడ్డాడు. నీ స్వార్థం కోసం నన్ను అన్యాయం చేయకు సంధ్యా, నువ్వు లేకుండా నేను బతకలేను అన్నాడు. సంధ్యారాణి మాట్లాడుతూ ఆది–నీ స్వార్థం కోసం నీ మరదలు సురేఖ ప్రాణాలు బలిపెట్టావు ఇది నిజం కాదా ? నీ ప్రేమ కోసం కుటుంబాన్ని వదిలేశావు ? ఇది స్వార్థం కాదా ? నా జీవితాన్ని బాగు చేసుకునే అవకాశం వచ్చినప్పుడు నేను సద్వినియోగం చేసుకోవటం స్వార్థం ఎలా అవుతుంది. పరిస్థితిలో మార్పు అవుతుంది. నీకు ఆరోగ్యం బాగాలేదు, చదువు పూర్తిగా లేదు, వ్యసనాలకు బానిసవయ్యావు. నేను నిన్ను చేసుకుని ఏం చెయ్యాలి ? సురేఖలాగా నేనూ బావిలో దూకి చావాలి అంతేనా ? "నా స్వార్థానికి ఓ పరమార్థం ఉంది, నీ ప్రేమకు పరమార్థం లేదు" అని అక్కడి నుండి వెళ్ళిపోయింది సంధ్యారాణి. ఆదినారాయణ గుండె మండిపోయింది. సంధ్యారాణి పెళ్ళి ఘనంగా జరుగుతుంది. కళ్యాణమండపంలోకి అడుగుపెట్టాడు ఆదినారాయణ. మంగళ సూత్రధారణ కార్యక్రమం పూర్తయ్యింది. లక్ష రూపాయలు విలువ చేసే వజ్రపుటుంగరాన్ని బహూకరించాడు. తడబడుతున్న చేతులతో అక్కడ ఉన్న

అక్షింతలు తీసుకుని సంధ్యారాణి– సంజయ్‌ల తలమీద చల్లాడు. అక్కడి నుండి బయలుదేరి సరాసరి వాళ్ళ ఊరికి వెళ్ళాడు. సురేఖ దూకిన బావిలోనే దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

## పరిహాసాలు – పలుకష్టాలు
## రవిగ్రహం మాంది అనే ఉపగ్రహంతో కలిస్తే చెడ్డ ఫలితాలు వస్తాయి. మానవాతీత శక్తుల వల్ల ఇబ్బందులు కలుగుతాయి.

కొంతమంది దేవుడు లేడు, దయ్యం లేదు, ఆత్మలు లేవు, అన్నీ పుక్కిటి పురాణాలు. జ్యోతిష్యం శాస్త్రమే కాదు. గుళ్ళకు వెళ్ళడం దండగ. ఈ పూజలు పునస్కారాలు అన్నీ కొబ్బరి కాయలు అమ్ముకున్నవాళ్ళకి లాభం తప్ప మనకేమీ ఉపయోగం లేదు అని వితండ వాదనలు చేస్తూ ఉంటారు. ఎవరి నమ్మకాలు వాళ్ళవి, మతస్వేచ్ఛని రాజ్యాంగం ప్రసాదించింది, ఎవరి విశ్వాసాలు వాళ్ళవి, ఎదుటివాళ్ళని హేళన చేయటం, చులకనగా మాట్లాడటం సభ్యసమాజంలో స్వాగతించదగినది కాదు. ప్రకాశం జిల్లా ఒంగోలులో రామారావు, చంద్రశేఖర్, శివప్రసాద్, సుబ్రహ్మణ్యం నలుగురు స్నేహితులున్నారు. వీళ్ళు బాగా కలిసిమెలిసి తిరుగుతుంటారు. **రామారావు, చంద్రశేఖర్ రవి మహర్దశలో ఉన్నారు, శివప్రసాద్‌కి రాహు మహర్దశలో రవి అంతర్దశ నడుస్తోంది, సుబ్రహ్మణ్యంకి శని మహర్దశలో రవి అంతర్దశ నడుస్తోంది.** వీళ్ళు ప్రతివాళ్ళని హేళన చేసేవాళ్ళు. దేవుడు లేడని, దయ్యాలు లేవని వీళ్ళ నమ్మకం. వీళ్ళకి వాసుదేవరావు అనే మిత్రుడు ఉండేవాడు. అతనికో హోటలు ఉంది. ఆ హోటల్ పేరు సత్యనారాయణ విలాస్. ఓ రోజు మాటల సందర్భంలో దయ్యాల గురించి టాపిక్ వస్తే, వీళ్ళు నలుగురు దయ్యాలు లేవని అన్నారు. వాసుదేవరావు దయ్యాలు ఉన్నాయని గట్టిగా వాదించాడు. సరే ! దయ్యాలు లేవని నేను కూడా ఒప్పుకుంటాను. అయితే మీరు ఓ పని చేయాలి. స్మశానంలో సమాధుల మీద కూర్చొని రోజూ మీరు ఆడుకునే పేకాటనే అక్కడ ఆడుకుని పొద్దున్నే మీరు క్షేమంగా తిరిగివస్తే, భయపడకుండా ఉంటే అందరికీ తలా వందరూపాయలు ఇస్తానన్నాడు. వీళ్ళు సరేనన్నారు. నలుగురూ సైకిళ్ళు వేసుకుని రాత్రి ఏడున్నరకల్లా స్మశాన వాటికకు చేరుకున్నారు. వాసుదేవరావు అక్కడికి వచ్చి పదిగంటల నుండి మీరు పేకాట ప్రారంభించండి అని చెప్పి వెళ్ళిపోయాడు. వీళ్ళకు అసలు దయ్యాలు మీద నమ్మకం లేదు, భయపడేవాళ్ళు కాదు, పైగా ఒక్కొక్కరికి వందరూపాయలు వస్తున్నాయంటే అది చిన్న విషయం కాదు. చక్కగా ఫూల్‌గేమ్ ఆడుకుందామని నిశ్చయించుకున్నారు. చంద్రశేఖర్, శివప్రసాద్ ఒక సమాధి మీద కూర్చున్నారు. రామారావు, సుబ్రహ్మణ్యం ప్రక్కనున్న మరో సమాధి మీద కూర్చున్నారు. చొక్కాలిప్పుకున్నారు, చేతికి ఉన్న వాచీలు కూడా తీసి ప్రక్కన పెట్టారు. ఫూల్‌గేమ్‌లో ఎవరు గెలిచినా ఆ డబ్బులు తీసుకోకూడదు, ఎవరివి వాళ్ళకు ఇచ్చేయాలి అని ఒప్పందం చేసుకున్నారు. సైకిళ్ళు స్మశానం లోపలే పార్క్ చేశారు. కొవ్వొత్తి వెలిగించి నలుగురూ పేకాట ఆడుతున్నారు. గాలి లేకపోవడం వల్ల కొవ్వొత్తి నిలకడగా వెలుగుతుంది. వీళ్ళతోపాటు తెచ్చుకున్న ఫ్లాస్కులో ఉన్న టీ తలా ఒక కప్పు తాగారు. ఫూల్‌గేమ్ ఒక రౌండ్ పూర్తి అయ్యింది. రెండవ రౌండ్ ప్రారంభించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో గంటలు మోగాయి. మొత్తం 12 గంటలు. వీళ్ళు పేకాట కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. 12 గంటల 15 నిమిషాలకు వెనుక నుండి ఓ పొడవాటి నల్లని ఆకారం కనిపించింది. మనిషి కనబడటం లేదు. నోట్లో ఉన్న గంజాయి సిగరెట్టు, ఎర్రగా కాలుతూ కనబడింది. గంజాయి పొగ ఆ నల్లని ఆకారం చుట్టూ తిరుగుతుంది. ఎవడ్రా అక్కడ ? అని పెద్ద కేక వినిపించింది. వీళ్ళు నలుగురూ వెనక్కి తిరిగి చూసేసరికి ఎర్రగా కాలుతున్న ఆ గంజాయి సిగరెట్టు, పొగ, ఎర్రటి మిడిగుడ్లు కనబడ్డాయి. మనిషి ఆకారం మాత్రం కనబడలేదు. ఒక్కసారిగా భయభ్రాంతులయ్యారు. ఆ ఆకారం ఒక అడుగు ముందుకేసింది ఇక అంతే నలుగురూ కలిసి పరుగెత్తారు బయటకి, శక్తినంతా కూడదీసుకుని పరుగెత్తుతున్నారు. సైకిళ్ళు వదిలేసారు, ఫ్లాస్కు వదిలేసారు, వాచీలు, చొక్కాలు వదిలేసారు, పేకముక్కలు, డబ్బులు వదిలేసారు, ప్రాణం దక్కటమే ప్రధానమని శక్తికొద్ది పరుగెత్తుతున్నారు. వీళ్ళ పరుగులు చూసి చుట్టుప్రక్కల వాళ్ళు దొంగ దొంగ అని కేకలు పెట్టారు. దాంతో వీళ్ళకు పూర్తిగా ప్యాంటు తడిసిపోయింది. ఇంకా వేగంగా పరుగెత్తుతున్నారు. అలా పరుగెత్తి పరుగెత్తి ఆ చీకట్లో ఏమీ కనబడక ఒంగోలు మున్సిపాలిటి వాళ్ళు తవ్విన గొయ్యిలో పడ్డారు. దాంతో ఒళ్ళు హూనం అయ్యింది. గుండె దడ ఇంకా ఎక్కువైంది. అటుగా వస్తున్న బీట్ కానిస్టేబుల్స్ వీళ్ళని గోతిలో నుండి బయటకు లాగారు. ఏమిట్రా అబ్బాయిలు సంగతి అని అడిగారు. వాళ్ళు రొప్పుతూ చెప్పలేక చెప్పలేక ఈ స్మశానంలో పేకాడే పందెం గురించి చెప్పారు. ఎక్కడా చోటు లేనట్లు స్మశానంలో పేకాట ఆడుతార్రా ? అని లాఠీలతో నలుగురిని చితకబాదారు. వన్‌టౌన్ పోలీస్ లాకప్‌లో పెట్టారు. విషయం తెలుసుకున్న వాసుదేవరావు ఉదయాన్నే వచ్చి ఎస్.ఐ. గారితో మాట్లాడి పోలీస్ స్టేషన్ మర్యాదలు పూర్తి చేసి, వీళ్ళ నలుగురిని బయటకు తీసుకువచ్చాడు. నలుగురి ముఖంలోనూ నెత్తుటి చుక్క లేదు. నెలరోజులపాటు జ్వరం వచ్చినవాడు ఎలా ఉంటాడో అలా ఉన్నారు. ఒంటినిండా గాయాలు, వాసుదేవరావు వాళ్ళని సముదాయించి, పోదాము పదండి అని అన్నాడు. మా వాచీలు, సైకిళ్ళు స్మశానంలో ఉన్నాయని అని అన్నారు ఈ నలుగురు. అన్నీ నేను ఇంటికి చేర్పించాను పదండి పోదాము అన్నాడు. ఓ పదిరోజుల తరువాత అందరూ మామూలు మనుషులు అయ్యారు. ఎదుటివాళ్ళని అపహాస్యం చేసే పద్ధతులు మానుకున్నారు.

**అసలు విషయం :**

ఆ స్మశానంలో ఓ బైరాగి ఉన్నాడు. అతను స్నానం చేసి కొన్ని సంవత్సరాలు అయ్యింది. జడలు కట్టిన జుట్టు, ఒంటిమీద చినిగిపోయిన గుడ్డలు, గోళ్ళు ఒక్కోటి అరమీటరు వరకు పెరిగి ఉంటాయి. ఎర్రటి మిడిగుడ్లు, స్మశానంలో తింటాడు, స్మశానంలోనే పడుకుంటాడు. ఆ బైరాగి ప్రతిరోజూ ఉదయం అడుక్కునేవాడు, ఆ డబ్బులతో గంజాయి కొనుక్కొని తాగుతుండేవాడు. ఈ బైరాగికి అందరూ డబ్బులు ఇచ్చేవాళ్ళు. ఏదైనా బజారుకు అడుక్కోవడానికి వెళ్తే కాసిన్ని బియ్యం, ఒక రూపాయి ఇయ్యమ్మా, ఇవ్వాళ భేతాళుడికి స్మశానంలో పూజ చేయాలి, చితిమంటల్లో హోమం చేయాలి. కాస్త సాయం చెయ్యి తల్లి, పూజలో నీ పేరు కూడా చెప్తాలే, దాంతో వాళ్ళు కంగారుపడి పూజలో మా పేరు చెప్పొద్దు బాబు, ఇదిగో నువ్వు అడిగిన బియ్యం, నువ్వు రూపాయి అడిగావు కదా రెండు రూపాయలు ఇస్తున్నాము, తీసుకుని వెళ్ళు బాబు అన్నారు. అతడు వెళ్ళిన వెంటనే తలుపులు వేసుకునేవారు. ఆ బైరాగి అవతారం చూస్తేనే అందరికీ వణుకు పుట్టేది. ఈ విధంగా రోజుకో బజారుకు వెళ్ళేవాడు. సాయంత్రానికి స్మశానానికి వచ్చి చితిమంటల మీద వంట చేసుకుని తినేవాడు. తరువాత గంజాయి సిగరెట్లు కాలుస్తూ పడుకునేవాడు.

ఇతడిని చూసి చాలామంది పిల్లలకు దడుపు జ్వరాలు వచ్చాయి. కొంతమంది పోలీసు కంప్లైంట్ కూడా ఇచ్చారు. పోలీసులు భయపడి పెళ్ళాం బిడ్డలు గలవాళ్లం, వీడినెక్కడ అరెస్టు చేస్తాము ? మావల్ల కాదని తెగేసి చెప్పారు. స్మశానంలో ఈ నలుగురికీ కనబడిన ఆకారం ఈ భైరాగే. దయ్యాలు ఉన్నాయా ? లేవా ? అనే విషయం పక్కనపెడితే ఇది యథార్ధంగా జరిగింది కాబట్టి మీ ముందుకు తీసుకువచ్చాను. ఏ మత విశ్వాసాలను కించపరచకూడదు, ఆధ్యాత్మిక భావాలు కలిగినవాళ్ళని ఎగతాళి చేయకూడదు. ఎవరి విశ్వాసాలు వాళ్ళవి. ఎవరి నమ్మకాలు వాళ్ళవి. **కొసమెరుపు ఏమిటంటే వీళ్ళు స్మశానంలో పేకాట పందెం పెట్టుకున్న రోజుకి పదిరోజుల ముందే ఆ భైరాగి చనిపోయాడు. అతడిని అదే స్మశానంలో సమాధి చేసారు.**

జాతకాలు – జీవితాలు

## ప్రేమ వివాహం - ఆకర్షణ

నరసింహ రావు గారు వాళ్ళ అమ్మాయి శకుంతలను తీసుకుని నా దగ్గరకు వచ్చారు. అమ్మాయి జాతకం, అమ్మాయి పెళ్ళి చేసుకోబోతున్న వ్యక్తి శ్రీధర్ జాతకం చూపించారు. వీళ్ళిద్దరూ గాఢంగా ప్రేమించుకున్నారు. కులాంతర వివాహం, ఓ సారి జాతకాలు మీకు చూపిద్దామని తెచ్చాను అన్నారు నరసింహరావు గారు. జాతకాలు రెండూ పరిశీలించారు. ఇద్దరి జాతకాలు కలువలేదు, అమ్మాయి శకుంతల చాలా ఇబ్బంది పడుతుంది, ఈ వివాహం చేయవద్దని చెప్పారు. శకుంతల చాలా అందగత్తె, మీకర్థం కావడం కోసం ఒక్క మాటలో చెప్పాలంటే సినిమా హీరోయిన్ కంటే బాగుంటుంది. బి.ఇ. కంప్యూటర్స్ చదువుకుంది. సాంప్రదాయబద్ధమైన కుటుంబంలో జన్మించింది. శకుంతల నన్ను సూటిగా అడిగింది. మా ఇద్దరి జాతకాలు బాగాలేవన్నారు, పెళ్ళి చేసుకుంటే ఏమవుతుంది? జరిగే నష్టం ఏమిటి? నష్టం నాకు జరుగుతుందా ? నన్ను పెళ్ళి చేసుకున్న శ్రీధర్‌కు జరుగుతుందా ? అని ఇన్‌డైరెక్ట్‌గా జ్యోతిష శాస్త్ర మూలాన్నే ప్రశ్నించింది. మనసులో నేను చాలా బాధపడ్డారు. అవమానం అనిపించింది. ఈ పెళ్ళివల్ల నీకు గండం ఏర్పడుతుంది, అందుకే వద్దని చెప్తున్నాను అన్నారు. స్పష్టంగా చెప్పినందుకు చాలా థ్యాంక్స్ అండి సిద్ధాంతి గారూ గండం వల్ల నేను చనిపోయినా ఫర్వాలేదు, నా ప్రేమను మాత్రం పండించుకుంటాను. ఎన్ని కష్టాలకోర్చైనా, ఎన్ని నష్టాలకోర్చైనా, పేదరికమైనా, అనారోగ్యమైనా నా ప్రేమను బతికించుకుంటాను. ఒకరోజైనా, ఒక గంటైనా, ఒక నిమిషమైనా, శ్రీధర్‌కి భార్యగా ఉంటాను. ఇద్దరం కలిసే ఉంటాము, లేకపోతే కలిసే ఛస్తాము. జాతకాలకు భయపడి ప్రేమను దూరం చేసుకునేంత బలహీన మనస్కురాలను కాను. మీ శాస్త్రం ద్వారా మీకున్న పాండిత్యం ద్వారా ప్రేమను పండించుకునే ఉపాయాలు చెప్పండి, ప్రేమికులకు అఖండమైనటువంటి మీ జ్యోతిష్య పరిజ్ఞానాన్ని ఉపయోగించి మేలు చేయండి, ఇలా పెళ్ళిళు ్ళ చెడగొట్టే జ్యోతిష్యాలు చెప్పడం ద్వారా మీకు వచ్చే ఉపయోగం ఏముంది ? దాంతో సిద్ధాంతి గారు డిఫెన్స్‌లో పడ్డారు. ఏ పెళ్ళి చెడగొట్టాలని సిద్ధాంతి గారు అనుకోలేదు. మీ ఇద్దరి జాతకాలకు పొంతన కుదరటం లేదు కనుక పెళ్ళి ముందు ఉన్నటువంటి ఈ ఉత్సాహం ఎక్కువ కాలం నిలువదు కనుక, నీ హితవు కోరి వాస్తవం చెప్పారు. నేను నిజం చెప్పానో, అబద్ధం చెప్పానో ఒకళ్ళ సర్టిఫికెట్ నాకు అక్కర్లేదు, "అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుంది" అని చెప్పి మౌనం వహించారు. వాళ్ళు వెళ్ళిపోయారు. పెళ్ళి చేసుకున్నారు. శకుంతల – శ్రీధర్‌ల వివాహం చాలా వైభవంగా జరిగింది. పెళ్ళైన వెంటనే అమ్మాయి కాపురానికి వెళ్ళింది. కులాంతర వివాహం ప్రారంభంలో ఉన్న ఉత్సాహం ఒక నెల రోజుల తర్వాత నీరుగారిపోయింది. **శకుంతల జాతకంలో గురుమహర్దశ నడుస్తోంది. ఆమె భర్త శ్రీధర్ జాతకంలో రాహు మహర్దశ నడుస్తోంది.** పెళ్ళికి ముందు చెప్పుకున్న కబుర్లన్నీ బోగస్ అని తెలిసిపోయింది. ఒక ఉన్నతస్థాయిలో ఉన్న కుటుంబంలోని అమ్మాయి మనింటికి వచ్చిందనే గర్వమే కానీ ఇతరత్రా ప్రేమాభిమానాలు ఏమీ లేవు. బయటకు వెళ్ళడానికి వీలులేదు – సినిమాలకు వెళ్ళడానికి వీలులేదు – ఫంక్షన్‌లకు వెళ్ళడానికి వీలులేదు – బంధువుల పెళ్ళిళ్ళకు వెళ్ళడానికి వీలులేదు – ముత్తైదువుని పిలిచి వ్రతాలు చేసుకోవడానికి వీలులేదు – అసలు ఇంట్లో పూజగది లేదు – పూజగది పెట్టుకోవడానికి అంగీకరించరు – నాన్‌వెజిటేరియన్ పెద్ద సమస్య – శకుంతల నాన్‌వెజ్ తినదు, ప్యూర్ వెజిటేరియన్ – వాళ్ళతో కలిసే భోజనం చేయాలి – ప్రత్యేకంగా భోజనం చేయటానికి వీలులేదు – నాన్‌వెజ్ తింటున్న వాళ్ళతో కలిసి వెజిటేరియన్ తినడం ఎంతకష్టమో అందరికీ తెలుసు – గుడికి వెళ్ళటానికి కూడా వీలులేదు – ఎవరైనా చుట్టాలు వస్తే బ్రహ్మాండమైన చీరలు కట్టుకోవాలి. ఇంట్లో ఉన్న నగలన్నీ అలంకరించుకోవాలి. వాళ్ళ బంధువులు చూసి అద్భుతమైన సౌందర్యవతి వీళ్ళ ఇంటి కోడలిగా రావటం వీళ్ళ అదృష్టమని అంధరూ పొగడాలి, అనుకోవాలి. అదొక్కటే సింగిల్ పాయింట్ ఫార్ములా. "చివరకు తోడబుట్టిన చెల్లి పెళ్ళికి వెళ్ళనివ్వలేదు". ఇంట్లో కూర్చో ఏం కావాలన్నా తెచ్చిస్తాను అనేవాడు భర్త. బయటి ప్రపంచంతో సంబంధబాంధవ్యాలు పూర్తిగా తెగిపోయాయి. మెంటల్ డిప్రెషన్ ప్రారంభమైంది. ఇంతలో పిడుగుపడ్డట్లు ఈ అమ్మాయి గర్భవతి అని తెలిసింది. ప్రత్యేకమైన గది, అన్నిరకాల వసతులు ఏర్పాటు చేశారు. రోజు డాక్టర్ రావటం, చూడటం, మందులు ఇవ్వటం జరిగిపోతూ వస్తుంది.

ఇక డెలివరీ ఘడియలు దగ్గరపడ్డాయి. అమ్మాయిని డెలివరీ నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్ళే ప్రసక్తే లేదని ఇంట్లో అందరూ నిర్ణయించుకున్నారు. లేడీ డాక్టర్ డెలివరీ చేయడానికి విశ్వప్రయత్నం చేస్తుంది. హాస్పటల్ ఫెసిలిటీస్ అక్కడ లేవు. కడుపులో బిడ్డ అడ్డం తిరిగింది. అర్జెంటుగా ఆపరేషన్ చేయాలని డాక్టర్ గారు చెప్పారు. ఆపరేషన్ హాస్పటల్‌లో తప్ప ఇక్కడ చేయడానికి అవకాశం లేదని లేడి డాక్టర్ తేల్చి చెప్పింది. ఆ మందులేవో ఇక్కడే వాడండి ఆస్పత్రికి మేము పంపించము అని చెప్పారు. బెల్లం కొట్టిన రాయి లాగా భర్త శ్రీధర్ కూడా అక్కడే ఉన్నాడు. డాక్టర్ గారు హాస్పటల్‌కు ఫోన్ చేసి కొన్ని మెడిసిన్స్ తీసుకుని, నర్సులను కూడా రమ్మని చెప్పారు. నలుగురు నర్సులు వచ్చారు. నర్సులు, డాక్టరు విశ్వప్రయత్నం చేశారు, డెలివరీ చేయడానికి. డెలివరీ ప్రయత్నాలు ఫలించలేదు. పెద్ద ప్రాణం, చిన్న ప్రాణం రెండూ పోయాయి. శకుంతల చనిపోయింది, కడుపులో ఉన్న బిడ్డా చనిపోయింది. ఇక చేసేదేమి లేక శకుంతల వాళ్ళ అమ్మానాన్నకు కబురు పెట్టారు. ఆయన వాళ్ళింట్లోనే ఉండి జరిపించవలసిన కర్మకాండ అంత జరిపించాడు. మనసులో చాలా బాధపడ్డాడు. శ్రీధర్ కుటుంబమైతే ఎవరికి మొహం చూపించలేని పరిస్థితి ఏర్పడింది. అమ్మాయికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన వస్తువులు తీసుకుని నరసింహారావు గారు, ఆయన భార్య సెలవు తీసుకుని వాళ్ళింటికి వచ్చారు. ఇంటికి వచ్చిన తర్వాత ఓ రోజు కాకతాళీయంగా అమ్మాయి డైరీ కంటపడింది. నాలుగైదు పేజీలు తిరగేశాడు. తర్వాత ఆయన కంటికి కొన్ని అక్షరాలు కనిపించాయి. **జ్యోతిష్యం నమ్మకం కాదు అదొక శాస్త్రం,** నిష్టాగరిష్టులైన వారు, ఉపాసనాపరులు ఈ శాస్త్రాన్ని కచ్చితంగా చెప్పగలుగుతారు. కింద శకుంతల సంతకం ఉంది.

ఫలాని గ్రహచారేణ । సూచయన్తి మనీషిణ్ణః ॥
కోవక్తాతారతమస్య । తమేకం వా వేదసంవినా ॥

జాతకాలు – జీవితాలు

## స్వయంకృతాపరాధం

www.mulugu.com చూడండి.

సురేష్ అనే అబ్బాయి ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. అప్పటి బ్యాక్‌లాగ్స్ ఎనిమిది ఉన్నాయి. తల్లిదండ్రులను బాధిస్తున్నాడు నాకు టూ వీలర్ కొనిపెట్టండి, స్మార్ట్‌ఫోన్ కావాలి అన్నాడు. ఇంట్లోవాళ్ళు ఒప్పుకోలేదు. ససేమిర మేము కొనివ్వలేము, నువ్వు ఏం చేసుకుంటావో చేసుకో అన్నారు. అతను వెళ్ళి ఆత్మహత్య చేసుకున్నాడు, హాస్పటల్‌లో చేర్పించారు, ట్రీట్‌మెంట్ చేయించి, ఏదోవిధంగా బ్రతికించుకుని ఇంటికి తెచ్చారు. నేను అడిగినట్లు టూవీలర్ కొనివ్వకపోయినా, స్మార్ట్‌ఫోన్ ఇవ్వకపోయినా, నేను అడిగిన డబ్బులు ఇవ్వకపోయినా నేను ఆత్మహత్య చేసుకుంటాను అని బెదిరించాడు. దానికి తల్లిదండ్రులు భయపడిపోయి అతను అడిగినవన్నీ కొనిచ్చారు, రోజు అడిగినన్నీ డబ్బులు ఇస్తున్నారు. ఇతను స్నేహితులతో తిరుగుతున్నాడు, చదువు పూర్తిగా మానేశాడు, పబ్‌లు, క్లబ్‌లు, బైక్ రైడింగ్ ఇటువంటివి చేస్తున్నాడు. తాగి డ్రైవింగ్ చేసి రెండుసార్లు పోలీసులకు పట్టుబడ్డాడు, అయినా వాడి బుద్ధిలో ఏ మార్పు రాలేదు. డ్రగ్స్‌కి బాగా అలవాటు పడ్డాడు. ఓ రోజు అతనిపుట్టిన రోజు వచ్చింది. ఇవాళ నా పుట్టిన రోజు నాకు ఇరవై వేలు కావాలన్నాడు. ఇంట్లోవాళ్ళు నోర్మూసుకుని ఇరువై వేలు చేతిలో పెట్టారు. ఆ ఇరవై వేలు తీసుకుని పబ్‌లోకి వెళ్ళి అందరితో ఎంజాయ్ చేసి, స్నేహితులతో డ్యాన్సులు చేసి, డ్రగ్స్ విపరీతంగా తీసుకుని తూలుకుంటూ ఆ టూ వీలర్ మీద విపరీతమైన వేగంతో రాంగ్ రూట్‌లో వస్తున్నాడు, ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ప్రచండమైన సర్పదోషం జాతకంలో ఉంటేనే ఈ విధంగా జరుగుతుంది. లేకపోతే వంశంలో సర్పదోషం ఉంటే ఇలా జరుగుతుంది. ఏది ఏమైన మద్యానికి, డ్రగ్స్‌కి దూరంగా ఉండండి. టూ వీలర్ వెహికిల్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి. కార్ నడిపోటప్పుడు ఆ స్టీరింగ్ దగ్గర మీ ఫ్యామిలీ పోటో పెట్టుకోండి, మీ మీద ఆధారపడి ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. ఇది సర్వదా శ్రేయస్కరం.

## నా రుద్రో-రుద్రమర్చయేత్

రుద్రుడు కానివాడు రుద్రుడిని పూజించడానికి, అర్చించడానికి వీలులేదు అని శాస్త్రం ఉంది. దీనిని అనుసరించి చాలామంది బాధపడ్డారు. యక్ష, గరుడ, గంధర్వ, కిన్నెర, కింపురుషులు, సిద్ధ, సాధ్య, విద్యాధరులు, మహామునులు వీళ్ళందరూ కూడా రావణబ్రహ్మ దగ్గరకు వెళ్ళి అయ్యా నీవు మహాశివపూజాధరంధరుడవి, నువ్వు ఓంనమోశ్శివాయ అంటే ఎక్కడెక్కడి నుండో విశేషమైన పుష్పాలు వచ్చి శివలింగం మీద పడేవి. రావణ పూజ అంత గొప్పగా ఉంటుందని ప్రపంచం చెప్పుకుంటుంది. మరి మాకందరికి కూడా రుద్రుడిని పూజించుకునే అవకాశం లేదా సామాన్యజనానికి ఆ రకమైన అవకాశం లేదా మేమందరం సిద్ధులమైన, గంధర్వులమైన, దేవతలమైన మాకు కూడా రానటువంటి అవకాశం మీకు ఎలా లభించింది. నీవు పరమేశ్వరుడి యొక్క మానసపుత్రుడవి కనుక నీకు ఆ విధంగా లభించింది. మరి మా గతేంటి ? మేము పరమేశ్వరుడిని పూజించుకోవాలంటే ఏ రకమైన మార్గాన్ని అనుసరించాలి, నీవు మహాపండితుడువి నీవు తలుచుకుంటే ఏమైన చేయగలవని అనేకమంది రాక్షసరాజులు, రాక్షసులు వీళ్ళు కూడా వచ్చి రావణాసురుడికి పాదనమస్కారం చేసి వేడుకున్నారు. అప్పుడు రావణాసురుడు మీ సమస్య నాకర్థమైంది నాయన శివాలయంలోకి వెళ్ళేటప్పుడు నందీశ్వరుడి అనుమతి తీసుకోవాలి. శివుడిని అర్చించేటప్పుడు మాత్రం మహన్యాసం చెప్పుకోవాలి. నేను వీరశైవుడిని కాబట్టి మహన్యాసం చెప్పుకోవలసిన అవసరం లేదు మిగిలినవాళ్ళు మహన్యాసం చెప్పుకుంటేనే శివార్చనకు యోగ్యత వస్తుంది. మీరందరు ఇంత శివభక్తితో అడుగుతున్నారు కాబట్టి తెలియజేస్తున్నాను అని చెప్పాడు అదే మహన్యాసం. ఈ మహన్యాసం చెప్పి, ప్రతి అంగంలోను రుద్రుడిని ఆవాహనం చేసుకుని మీరు పూజ చేసుకోండి, పరమేశ్వరుని అనుగ్రహం లభిస్తుంది. రుద్రుడి యొక్క అనుగ్రహం లభిస్తుంది, మీరందరూ కూడా ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగగలుగుతారు అని ఆ మహన్యాసాన్ని అప్పటికప్పుడు చెప్పి అందరిని ఆశ్చర్యపరిచాడు, సంతోషపరిచాడు. శివార్చన చేసుకునేటటువంటి విధానాన్ని ఉపదేశించాడు మహాపండితుడు పౌలస్త్యబ్రహ్మ (రావణ బ్రహ్మ).

జాతకాలు – జీవితాలు

www.mulugu.com చూడండి.

## అదృష్టవంతుడు

అది 1974వ సంవత్సరం. ఒక ఊళ్ళో గోపయ్య అనే కోటీశ్వరుడు ఉన్నాడు. ఆ చుట్టుప్రక్కల అతనికి వందల ఎకరాల పొలాలు ఉన్నాయి. సుమారుగా ఎనిమిది సినిమా హాళ్ళు ఆ జిల్లాలో అతనికి ఉన్నాయి. అవిగాక రైస్‌మిల్స్, షాపింగ్ కాంప్లెక్స్‌లు ఇవన్నీ ఉన్నాయి. ఆయనకు భార్య వియోగం వచ్చింది. భార్య చనిపోయింది. వాళ్ళ అన్నయ్య గారు కూడా చనిపోయారు. రామక్రిష్ణ అనే అబ్బాయికి చదువుసంధ్యా ఏమీలేకుండా చేసి ఇంట్లో పనివాడుగా పెట్టుకుని, అతనికి అవసరమైన పనులకు వాడుకుంటున్నాడు. ఆ పిల్లవాడికి 18 సంవత్సరాలు వచ్చాయి. గోపయ్య ఆ పిల్లవాడిని ప్రతిరోజు తిట్టడం, కొట్టడం చేస్తున్నాడు. ఈ గోపయ్య గారికి అన్నలు, అక్కలు, బంధువులు ఎవరూ లేరు. గోపయ్య కోటీశ్వరుడు, పరమపిసినారు. ఎంగిలి చేతితో కాకిని కూడా విదిలించడు. వినాయక చందాలు, దసరా చందాలు అంటే ఊళ్ళో లేకుండానే వెళ్ళిపోతాడు అటువంటి మనస్తత్వం గోపయ్యది. రూపాయి కోసం ప్రాణమిస్తాడు. రామక్రిష్ణ ఒకరోజు బాబాయి ఈ రోజు నా పుట్టిన రోజు, డబ్బులు కావాలి బట్టలు కొనుక్కుంటాను అన్నాడు. అప్పుడు గోపయ్య కర్ర తీసుకుని నాలుగు కొట్టి ఏరా నీకు పుట్టిన రోజు మళ్ళీ దానికి కొత్త బట్టలు కావాలా అని ఇష్టంవచ్చినట్లు తిట్టాడు. రామక్రిష్ణ ప్రతిరోజు ఇంట్లో చాకిరి చేయడం, అన్నం వండిపెట్టడం, సినిమా హాల్స్‌లో పనిచేయడం ఈ విధంగా క్షణం తీరిక లేకుండా పనిచేసేవాడు. ఓ రోజు నేను సినిమాకు వెళ్తే, టికెట్ లేకపోతే కుర్చీ వేసి కూర్చోబెట్టి మర్యాదలు చేశాడు. ఆ సన్నిహిత్యంతో నా దగ్గరకు జాతకం తీసుకుని వచ్చి, అతని పరిస్థితి మొత్తం సిద్ధాంతి గారికి వివరించి చెప్పాడు. నేను అతని జాతకం పరిశీలించి నువ్వు ఏమీ ఆందోళనపడాల్సిన అవసరం లేదు, నీ జాతకం బాగుంది, నీ జీవితం బాగుంది, భవిష్యత్తు బాగుంది, భార్యాపిల్లలు అన్ని యోగాలు ఉన్నాయి అన్నారు. ఈ గోపయ్య తనకున్న ఆస్తిపాస్తులన్నీ ప్రభుత్వానికే చెందేవిధంగా వీలునామా వ్రాద్దామని నిశ్చయించుకున్నాడు. ఒకరోజు అనుకోకుండా గోపయ్యగారు చనిపోయారు. ఎవరు

దహనసంస్కారాలు చేయాలి, చుట్టుప్రక్కల వాళ్ళు అందరూ కూడా రామక్రిష్ణకే ఆ అధికారం ఉంది అతనే దహనసంస్కారాలు చేయాలి అన్నారు. వాళ్ళ బాబాయికి దహన సంస్కారాలు చేశాడు రామక్రిష్ణ. గోపయ్య వీలునామా వ్రాయించలేదు, బంధువులు ఎవరూ లేరు. అడ్వకేట్లు అందరూ కలిసి ఈ ఆస్తి మొత్తం రామక్రిష్ణకు వచ్చేవిధంగా చేశారు. హిందూధర్మశాస్త్రం ప్రకారం ఎవరైతే అంత్యక్రియలు చేస్తారో వాళ్ళకే ఆస్తిమొత్తం దక్కుతుంది. ఈ కోటానుకోట్ల ఆస్తి మొత్తం కూడాను అతనికే దక్కింది. దాంతో అతని జీవితం మారిపోయింది, బ్రహ్మాండమైన సంబంధం వచ్చింది, పెళ్ళి చేసుకున్నాడు. అంగరంగ వైభవంగా జీవితాన్ని గడుపుతున్నాడు, పదిమందికి సహాయం చేస్తున్నాడు. ధన్యమైన జీవితాన్ని గడుపుతున్నాడు. ఇక్కడ ప్రధానమైన విషయం ఏమిటంటే స్వయంకృషి వల్ల పైకి రావచ్చు, భార్య జాతకం ద్వారా పైకిరావచ్చు, పిల్లల జాతకం ద్వారా పైకిరావచ్చు. ఇదేమిటంటే మరణం వల్ల యోగం. ఒకరు మరణించడం వల్ల ఇంకొకరికి రాజయోగం పడుతుంది. దానికి ఇదే ఉదాహరణ. అందుకని ప్రాప్తి అనేది ఉన్నంత వరకు మనల్ని ఎవ్వరూ ఏమీ చేయలేరు. గ్రహగతులను అనుసరించే ఫలితాలు ఉంటాయి కానీ మనమెంత తాపత్రయపడినా నుదుటి రాతను మార్చలేము. రామక్రిష్ణ జాతకంలో కోటీశ్వరుడయ్యే యోగం ఉంది అయ్యాడు.

జాతకాలు – జీవితాలు

## అపుత్రస్య గతిర్నాస్తి

www.mulugu.com చూడండి.

రాహు–కేతువులు జాతకంలో ఉన్నదానిని బట్టి సవ్యకాల సర్పదోషం, అపసవ్యకాల సర్పదోషం, మిగిలిన కాలసర్పదోషం అనేది నిర్ణయిస్తారు. ఇది చాలా సాధారణమైనటువంటి సూత్రం. కానీ సర్పదోషం అనేది అసామన్యమైన చెప్పుకోదగిన స్థాయిలో పెద్దదోషం. ఈ మృతశిశువులు ప్రసవించడం, దెయ్యపు పిల్లలు పుట్టడం, అంగవైకల్యం కలిగినటువంటి పిల్లలు పుట్టడం, పుట్టినవాళ్ళు రోగగ్రస్తులు కావడం, పదేపదే అబార్షన్లు కావడం, మంత్ర ప్రయోగానికి గురికావడం, వృత్తిఉద్యోగాలపట్ల ఇబ్బందికరమైన పరిణామాలు ఏర్పడి సస్పెండ్ అవడం లేదా డిస్మిస్ అవడం, వివాహం కాకపోవటం, వివాహం చేసుకున్నా పిల్లలు పుట్టకపోవడం, ఒకే ఇంట్లో ఇద్దరికీ గానీ, ముగ్గురికి కానీ వివాహం కాకపోవడం ఇవన్నీ కూడాను సర్పదోషం కిందకు వస్తాయి. ఈ సర్పదోషం ఎంత ప్రమాదకరమైనదో ఒక్కమాటలో చెప్తాను. పగబట్టిన సర్పం జాతకుడిని ఏమీ చేయలేని పరిస్థితి వచ్చినప్పుడు ఆ దేవతా సర్పం ఆత్మాహుతి చేసుకుంటుంది. ఆత్మాహుతి చేసుకుని ఆ జాతకుడిని కడుపునే అబ్బాయిగానో, అమ్మాయిగానో పుట్టి 18 లేదా 19 లేదా 20 సంవత్సరాలకు అకారణంగా, నిష్కారణంగా ఏ యాక్సిడెంట్‌లోనో, ఏ చిన్న విషయంలోనో చనిపోవడం జరుగుతుంది. అంతకంటే గర్భశోకం ఇంకోటి లేదు. ఆ విధంగా జాతకుడిని బాధించేటటువంటి శక్తి ఒక్క సర్పదోషానికి మాత్రమే ఉంది. ఆ రకంగా జాతకుడిని విశేషంగా బాధపెట్టే పరిస్థితి ఈ సర్పదోషం వల్ల కలుగుతుంది. ఇందులో కొన్ని వేల విషయాలు ఉన్నాయి. కోట్ల రూపాయలకు అధిపతి, ఒక జమీందారు అన్నిరకాల ఆస్తులు కూడా కోర్టులో ఉండిపోయి తినటానికి తిండి లేక హోటల్‌లో బేరర్‌గా పనిచేస్తూ జీవితాన్ని గడుపుతున్నాడంటే మీరు నమ్ముతారా ? ఇది యథార్థం. ఇది జరిగింది, జరుగుతుంది. కొన్ని వందలకోట్ల ఆస్తివివాదం కోర్టులో ఉంది, అతని దగ్గరా రూపాయి లేదు. హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తూ జీవితం వెళ్ళదీస్తున్నాడు కోర్టు తీర్పు ఎప్పుడు వస్తుందా అని. పుత్రుడు లేకుంటే గతి లేదని కొందరు అనుకుంటారు.. కానీ కొంతమందికి పిల్లలు ఉండికూడా గతిలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎలా అంటే పిల్లవాడు అమెరికాలో ఉంటాడు, తండ్రి చచ్చిపోతాడు, ఫోన్‌చేసి రమ్మంటే నాకు రావడం కుదరదు, పదో రోజు, లేదా పన్నెండో రోజు వస్తానంటాడు. ఈ లోపు ఏవైన కార్యక్రమాలు ఉంటే మీరు చేసేయండి అని చెప్పేస్తాడు. ఎనిదుకు పనికిరానివాళ్ళు, సంబంధం లేనివాళ్ళు ఇతని అంత్యక్రియలు చేయడం జరుగుతుంది. కొడుకు ఉండి కూడా అంత్యక్రియలకు కూడా నోచుకోని దుష్టమైనటువంటి, ప్రబలమైనటువంటి దోషాన్ని సర్పదోషం ఇవ్వగలుగుతుంది అని అనడానికి ఇదొక ప్రత్యేక ఉదాహరణ. ఉత్తమ గతులు ప్రాప్తించవు. అంత్యక్రియలు లేనివాడికి ఉత్తమగతులు ఏ విధంగా ప్రాప్తిస్తాయి ? ప్రాప్తించవు. పాఠకుల కోరిక మేరకు సర్పదోషాలు వాటి ప్రభావాలు, నివారణోపాయాలు తప్పకుండా తెలియజేస్తాను.

జాతకాలు – జీవితాలు

## యోగాలు – శుభయోగాలు

www.mulugu.com చూడండి.

చాలా కష్టపడి పిల్లవాడిని చదివించారు తల్లిదండ్రులు. వాళ్ళ ఆశలన్నీ కూడా పిల్లవాడి మీదనే పెట్టుకున్నారు. తరువాత డిగ్రీలోనో ఇంజనీరింగ్‌లోనో చేరాడు ఆ పిల్లవాడు. అక్కడి నుండి ఇంట్లోకి రావడం విపరీతమైన కోపంతో తల్లిని తండ్రిని తిట్టడం, ఇంట్లో వస్తువులన్నింటిని నాశనం చేయడం, అడిగిన డబ్బులు ఇవ్వకుంటే నానా బీభత్సంగా ప్రవర్తించడం, అరాచకం సృష్టించడం, ఆ విధంగా చేయడం వల్ల ఇల్లు మొత్తం గుల్ల చేయడం, చుట్టు ప్రక్కల పరువు పోవడం ఇలాంటివి జరుగుతున్నాయి. చదువు పూర్తి కాదు, బ్యాక్‌లాగ్స్ అలాగే ఉంటాయి, మోటార్ సైకిల్ వేసుకుని, సెల్‌ఫోన్ జేబులో పెట్టుకుని ఫ్రెండ్స్‌తో తిరగడం, నువ్వెక్కడికి వెళ్తున్నావు అని అడిగితే అదొక తప్పు. ఫోన్ చేస్తే ఓ తప్పు, భోజనం చేశావా అంటే ఇంకో తప్పు. ఈ రకంగా కడుపున పుట్టిన ఆ పిల్లవాని వల్ల విపరీతమైన, విశేషమైన కష్టం పడాల్సి వస్తుంది. ఎంతమంది ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోడు. ఆడపిల్లలు బ్రహ్మాండంగా చదువుకుని మెరిట్ మార్కులు సంపాదిస్తే ఆ రకమైన పోటీతత్వం కూడా ఆ అబ్బాయిలో కనబడదు. దీనికి కారణం ఏమిటి ? జాతక చక్రంలో పంచమ స్థానాధిపతి నీచబడి క్రూర గ్రహంతో చూడబడితే ఈ రకమైన పరిస్థితి ఏర్పడుతుంది. **లగ్నాధిపతి బలవంతుడైతే ఈ రకమైన పరిస్థితి తప్పుతుంది. లగ్నసప్తమాదిపతులు శత్రుక్షేత్రంలో ఉన్నప్పుడు సంతానం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది. జాతకంలో సర్పదోషం ఉన్నప్పుడు కూడా ఇలాంటి పరిస్థితే ఏర్పడుతుంది.** వీటన్నింటిని పరిశీలిన చేసుకుని మీ ఊళ్ళో ఉన్న జ్యోతిష్కుల ద్వారా దానికి సంబంధించినటువంటి పరిహార శాంతులు చేసుకుంటే మీ జీవితం బాగుంటుంది. జ్యోతిష్య శాస్త్రం యొక్క లక్ష్యం కూడా అదే.

ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం స్టార్ 'మా' టీవీలో తప్పక చూడండి. www.mulugu.com చూడండి.

జాతకాలు – జీవితాలు

www.mulugu.com చూడండి.

## అమృత యోగం

ఈ జాతకాలు జీవితాలు విషయంలో కారణజన్ములకైనా, పురాణ పురుషులకైనా ఆ యొక్క గ్రహస్థితి ప్రకారమే విషయాలు ఉంటాయి. వాళ్ళకి మినహాయింపు ఉండదు. ధర్మరాజు జ్యేష్ఠా నక్షత్రంలో పుట్టాడు. అర్జునుడు ఉత్తర ఫల్గుణి నక్షత్రంలో పుట్టాడు. సుయోధన మహారాజు మఖ నక్షత్రం సింహరాశిలో జన్మించాడు. ఈయన జాతకంలో రాహు–కేతువులు సంపూర్ణమైనటువంటి యోగంలో శుభంగా ఉన్నాయి. అమృతయోగాన్ని ఇచ్చేటటువంటి యోగంలో సుయోధన సార్వభౌముని జాతకంలో రాహుకేతువులు చాలా బ్రహ్మాండంగా ఉన్నారు. అందుకే మాయాజూదం లాభించింది, జూద కారకుడు రాహువు కనుక. సరస్వతీ నదిలో జలస్తంభన విద్య ఆయనకు ఉంది కాబట్టి ఆ నది అడుగున ఆయన ఉండగలిగాడు. జలస్తంభన విద్యకి కేతువే కారకుడు. ఆయన ఓ విధంగా అధికారం లేకపోయినా సుయోధన సార్వభౌముడు సమస్తమైనటువంటి రాజ్యాన్ని పరిపాలించాడు. పెద్దవాడు ధర్మరాజు పరిపాలించాల్సింది పక్కనపెట్టి ఆయనే రారాజై బ్రహ్మాండంగా పరిపాలన చేశాడు, ఎదురులేనటువంటి మనిషిగా పేరుప్రఖ్యాతలు సాధించాడు. అంతేకాకుండా తక్కువ కులస్థుడైన కర్ణుడిని అక్కున చేర్చుకుని ప్రజలలో సమానత్వం కలిగినటువంటి గొప్ప రాజు అనే ప్రఖ్యాతిని కూడా పొందగలిగాడు. అంతేకాకుండా వందమంది సోదరులని ఒకేతాటిపై నడిపించిన ఘనత ఒక్క సుయోధనునికి మాత్రమే చెందింది. మరెవరి వల్ల ఆ పని కాలేదు. పాండవులు ఐదుగురైనా అభిప్రాయ భేదాలతో చాలాసార్లు ఇబ్బందులు పడ్డారు. ఈ మహానీయుని జాతకంలో ఉన్నటువంటి రాహుకేతువుల ప్రభావం వల్ల, శుభగ్రహాల ప్రభావం వల్ల ఆయన ప్రతి విషయంలో విజయం సాధించాడు. ఆయన యొక్క ధ్వజం మీద సర్పం గుర్తు ఉంటుంది. మీరు గమనించండి ఆయన ముఖం మీద నాగసింధూరం ఉంటుంది. అంటే సర్పం యొక్క ఆకారంలో ఉన్న సర్పపు పడిగ. ఈ భుజకీర్తులు ఏవైతే ఉన్నయో మామూలుగా ఉండవు అవి కూడా సర్పాలంకరణలోనే ఉంటాయి. సర్పము యొక్క పడిగే ఈ యొక్క భుజకీర్తులుగా ధరించాడు. అంతేకాకుండా బాహుబలానికి ప్రధానమైనటువంటి విద్యయైనటువంటి గదాయుధంలో ఆయన నిపుణుడు. భీమునికంటే నిపుణుడని శాస్త్రాలు చెప్తున్నాయి. కాకపోతే భీముడు అధర్మ యుద్ధంలో జయించాడు. ఈయన అధర్మ యుద్ధంలో జయించకపోయినా అఖండ సామ్రాజ్యాన్ని అనుభవించి, పాలించి చివరకి వీరస్వర్గానికి వెళ్ళగలిగాడు. మరి అదే భీముడు స్వర్గానికి వెళ్ళడానికి స్వర్గాయోగపర్వానికి మెట్లు ఎక్కుతుంటే మద్యలోనే పడిపోయాడు. కనుక ఎవరి పరిస్థితి ఏ విధంగా ఉన్నప్పటికీ రాహుకేతువుల యొక్క అమృతయోగం మాత్రం సుయోధనుడి జాతకంలో చాలా స్పష్టంగా ఉంది. పైగా ఆయన పుట్టిన మఖా నక్షత్రం కూడాను కేతుగ్రహ నక్షత్రం. ఈ విషయాన్ని తెలుసుకోవడం ద్వారా మనం పురాణపురుషుల మీదనే కాదు కారణజన్ముల మీద కూడా ఈ రకమైనటువంటి గ్రహస్థితి దానికి సంబంధించినటువంటి ఫలితాలు తప్పనిసరిగా ఉంటాయి.

జాతకాలు – జీవితాలు

www.mulugu.com చూడండి.

## శనైశ్చర మహత్యం

ఏ వ్యక్తికైనా జాతకంలో శని అనుకూలంగా ఉంటే మంచి యోగాలు సంప్రాప్తిస్తాయి. ఎందుకంటే జాతకంలో ఎన్ని మంచియోగాలు ఉన్నప్పటికీ వాటిని అనుభవించాలంటే ఆయుర్దాయం ఉండాలి. కనుక ఆయుర్దాయానికి కారకుడైన శని అనుకూలంగా ఉన్నప్పుడే జాతకుడు పరిపూర్ణమైన జీవితాన్ని అనుభవించగలడు. కొంతమంది ఎన్నోరకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు ఈ ఇబ్బందులు తట్టుకోలేకు, బాధలు తట్టుకోలేక చచ్చిపోదామని. కొంతమంది ఆత్మహత్య చేసుకుని చనిపోతుంటారు. కొంతమంది ఆత్మహత్య చేసుకున్నా కూడా బ్రతుకుతారు, ప్రాణం పోదు. ఇవన్నీ కూడా జాతకంలో ఉన్న శనిగ్రహ ప్రభావం వల్లనే నడుస్తాయి కానీ దీనికి మరే ఇతర గ్రహం కారణం కాదు. సాంబయ్య అనే ఒక మంచి రైతు ఉన్నాడు. మూడు సంవత్సరాలపాటు మిరప, పత్తి పంట వేసి పూర్తిగా దివాళ తీసాడు. గిట్టుబాటు ధర రాలేదు, ఏ రకమైన ప్రయోజనం దక్కలేదు. పైగా ఊళ్ళో అప్పులు, బ్యాంకులో అప్పులు. ఈ రకమైన పరిస్థితిలో మనం బ్రతికుండడం అనవసరమని చెప్పి ఆ రోజు రాత్రి అక్కడ ఉన్న పురుగుల మందు డబ్బా ఎత్తుకుని మొత్తం తాగేశాడు. అతను పెట్టే కేకల ద్వారా చుట్టుపక్కల వారు అందరూ వచ్చారు, అతని పరిస్థితి చూస్తే అర్ధమైంది, పురుగుల మందు తాగాడు, కొట్టుకుంటున్నాడని. సరే వాళ్ళు, వీళ్ళు ఏకమై నాలుగు గంటల తర్వాత హాస్పటల్‌కు తీసుకువెళ్ళారు. హాస్పటల్‌లో డాక్టర్లు ట్రీట్‌మెంట్ చేశారు, అతను తాగిన మందును కక్కించారు, చేయాల్సిన ట్రీట్‌మెంట్ చేశారు. ట్రీట్‌మెంట్ జరిగిన పదిహేను నిమిషాల తర్వాత లేచి కూర్చున్నాడు. అందరూ ఆశ్చర్యపోయారు ఇదేమిట్రా చనిపోయేవాడు ఎలా బ్రతికాడు అని. డాక్టర్లు కూడా అనుకోలేదు ఇతను రికవరీ అవుతాడని, బ్రతుకుతాడని. తీరా విచారిస్తే అర్ధమైంది ఏమిటంటే అతను తాగిన పురుగుల మందు డూప్లికేట్ పురుగుల మందు అని. అందువల్ల అతనికి ఏమీ కాలేదు. శని బలంగా ఉంటే ఈ రకమైన పరిస్థితులు ఏర్పడతాయి. జాతకంలో ఆయుర్దాయం బాగాలేనప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ ప్రాణగండమనేది తప్పదు. ఇక వేరే ఒక రైతు చాలా అనుభవమున్న రైతు పంటకు పురుగుల మందు స్ప్రే చేస్తున్నాడు. చాలా జాగ్రత్తలు తీసుకుని, ముక్కుకు మాస్కు వేసుకుని స్ప్రే చేస్తున్నాడు. అయితే ఆ పురుగుల మందు వాసనకు కళ్ళు తిరిగి కిందపడిపోయి నిష్కారణంగా చనిపోయాడు. దీన్నిబట్టి అర్ధమవుతున్న విషయం ఏమిటంటే ఆయుర్దాయం ఉన్నవాడిని ఎవరూ చంపలేరు, ఆయుర్దాయం లేనివాడిని ఎవరూ బ్రతికించలేరు.



యమ్.ఎన్.యమ్ ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ రీసెర్చ్ &
డెవలప్‌మెంట్ సొసైటీ – శ్రీశైలం.
పాతాళగంగ రోడ్, ఎ.పి. టూరిజం రోప్ వే దగ్గర,
పాతాళేశ్వర్ సదన్ వెనుక, శ్రీశైలం, కర్నూలు జిల్లా

జాతకాలు – జీవితాలు

www.mulugu.com చూడండి.

## యమగండం

కళ్యాన్‌చక్రవర్తికి రజనీకి వివాహం నిశ్చయమైంది, పెళ్ళికి ఇంకా మూడు నెలల సమయముంది. నిశ్చితార్థం అయ్యింది. పిల్లవాని తండ్రి రాజారావు ఇద్దరి జాతకాలు తీసుకుని సిద్ధాంతి గారి దగ్గరకు వచ్చారు. ఇద్దరి జాతకాలలో ఏమైనా దోషాలు ఉన్నాయా ? నిశ్చితార్థం అయ్యింది, ఒకసారి మీకు జాతకాలు చూపిద్దామని తీసుకువచ్చాను అన్నారు. సిద్ధాంతి గారు జాతకాలు పరిశీలించి చెప్పారు, **ఇద్దరి జాతకాలలో యమగండ యోగం ఉందండి, ఇద్దరికీ ఇంకా పెళ్ళి కాలేదు కాబట్టి ఇద్దరి పేరు మీద విడివిడిగా ఆయుష్య హోమం, అపమృత్యు హోమం కానీ, అపమృత్యు జపం కానీ చేయించండి అని చెప్పారు.** సరే అని చెప్పి అతను వెళ్ళిపోయాడు. వెళ్ళి అమ్మాయి తండ్రి చంద్రశేఖర్ దగ్గరకు వెళ్ళి నేను సిద్ధాంతి గారిని కలిశాను ఇద్దరి జాతకాలు చూపించాను, సిద్ధాంతిగారి ఇద్దరికీ యమగండం ఉంది హోమాలు చేయించమని చెప్పారు అని చెప్పాడు. అప్పుడు ఆ అమ్మాయి వాళ్ళ తండ్రిగారు ఈ సిద్ధాంతులు ఇంతేనండి వాళ్ళను కలిస్తే ఏదో ఒక దోషం ఉందని చెబుతారు, అటువంటివి మీరు పట్టించుకోవద్దని చేయిస్తే మీ అబ్బాయికి చేయించండి, మా అమ్మాయికి మాత్రం నేను చేయించను, నాకు ఇటువంటి వాటి మీద నమ్మకం లేదని చెప్పారు. అతను అలా మాట్లాడే సరికి ఇతను కూడా కొంచెం బద్దకించాడు. హోమాలు మాత్రం చేయలేదు. పెళ్ళిపనుల నిమిత్తం వాళ్ళతో వీళ్ళతో మాట్లాడడం వల్ల నిర్లక్ష్యం జరిగింది. అన్నీ ఈశ్వరేచ్ఛను అనుసరించి జరుగుతాయి కానీ మనం అనుకున్నట్లు జరుగవు. పెళ్ళి వస్త్రాలు, ఆభరణాలు కొనుక్కుందామని బెంగళూరు వెళ్ళారు ఎందుకంటే కళ్యాణ్ పనిచేసేది బెంగళూర్‌లో కాబట్టి. రజనీని తీసుకుని బెంగళూరులో షాపింగ్ చేశారు, వాళ్ళ బంధువుల ఇంట్లో ఉండి పెళ్ళికి సంబంధించినవి తీసుకుంటున్నారు. వారం గడిచింది. ఆదివారం రోజున సరదాగా బయట తిరిగివద్దామని చాలా దూరంలో ఉన్న బోట్ షికార్‌కి వెళ్ళారు, అక్కడ వాతావరణం బాగుంటుందని. టికెట్ కొనుక్కుని బోట్ ఎక్కారు, స్పాట్‌కి వెళ్ళారు, అక్కడ కూర్చున్నారు. ఒక అరగంట తర్వాత బోట్ రిటర్న్ అయ్యింది. పదిహేను మంది ఎక్కాల్సిన బోటులో ముప్పది మంది ఎక్కారు. అందువల్ల ఆ బోటు వస్తూ వస్తూ తలకిందులు అయ్యింది. ఈత వచ్చిన వాళ్ళు ఏదోవిధంగా ఒడ్డుకు వచ్చారు, ఈతరానివాళ్ళు అక్కడికక్కడే చనిపోయారు. అందరి శవాలు బయటకు తీశారు, ఆ శవాల్లో కళ్యాణ్ శవం ఉంది, రజనీ శవం కూడా ఉంది. చక్కగా పెళ్ళి చేసుకుని హాయిగా ఉండాల్సిన వాళ్ళ జీవితాలు ఆ విధంగా ముగిసిపోయాయి. ఎందుకు చెబుతున్నానంటే ప్రస్తుతం జరుగుతుందేమిటో మీకు తెలుసు, మొన్న విజయవాడలో జరిగిందేమిటో మీకు తెలుసు. నేను మూడు సంవత్సరాలుగా చెబుతుందేమిటో కూడా మీకు తెలుసు. అది ఇక్కడ ఆందోళనపడాల్సిన విషయం. నీళ్ళలో కాలుపెడితే చాలు ఒక అయస్కాంత శక్తిలాగా ఏదోఒకటి లాక్కుని వెళ్ళి మధ్యలో పడేస్తుంది, ప్రాణం పోతుంది. జాతకంలో దశలు బాగాలేనివాళ్ళు విందులు, వినోదాలకు వెళ్ళడమనేది పూర్తిగా నిషిద్ధం. దీనికి సంబంధించిన ఉదాహరణ దీనికంటే ప్రత్యక్షమైనది ఇంకోటి లేదు.

జాతకాలు – జీవితాలు

## శివసంకల్పం

పెద్దవాళ్ళు కూడా పొరపాట్లు చేయవచ్చు. మార్కండేయుడు తపస్సు చేసుకుంటున్న సమయంలో అతని ఆయుర్ధాయం అయిపోవడంతో యమధర్మరాజు వచ్చి పాశం వేసి ప్రాణాన్ని లాక్కుంటున్న సమయంలో పరమేశ్వరుడు ప్రత్యక్షమై, యముడిని చంపి, మార్కండేయుడిని రక్షించి, కల్పతరువుని చేస్తాడు. చివరకు దేవతల కోరిక మేరకు యముడిని బ్రతికిస్తాడు. అప్పుడు యముడు అడుగుతాడు. స్వామీ మీరు పదహారు సంవత్సరాల ఆయుర్ధాయం ఇచ్చాడు. ఆయుర్ధాయం తీరిన వాడిని చంపాలి కాబట్టి నేను నా ధర్మాన్ని నిర్వర్తించాను. నా ధర్మాన్ని నేను నిర్వర్తించడం కూడా తప్పేనా ? నన్ను ఎందుకిలా శిక్షించారు ? అని చాలా బాధపడ్డాడు. పరమేశ్వరుడు చెప్పాడు పదహారు సంవత్సరాల ఆయుర్ధాయం ఇచ్చాను, అది ఏ ప్రామాణికం మీద ఇచ్చానో నీకు తెలుసా ? కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం, ఈ నాలుగు యుగాలు కలిస్తే కైలాసంలో ఒక నిమిషం అవుతుంది. ఆ ప్రామాణికంతో నేను పదహారు సంవత్సరాల ఆయుర్ధాయం మార్కాండేయుడికి ఇచ్చాను. విషయం తెలుసుకోకుండా నువ్వు చంపడం తప్పు కాదా ? అన్నాడు. అంటే శివలీలలు కానీ పరమేశ్వరుని సంకల్పం కానీ పరమేశ్వరుడి యొక్క ఆలోచనావిధానం కానీ ఎవరికీ తెలియదు చివరకు అమ్మవారికి కూడా తెలియదు.

జాతకాలు – జీవితాలు

www.mulugu.com చూడండి.

## కర్మ కాలింది

ఉన్నతస్థానంలో ఉండి రిటైర్డ్ అయిన ఒక వ్యక్తి వాళ్ళ అబ్బాయికి చదువు చెప్పించి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా చేస్తాడు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మంచి పేరు తెచ్చుకుని బాగా డబ్బులు సంపాదిస్తున్నాడు. ఇంటి ఆర్థికపరిస్థితి ఏ ఇబ్బంది లేకుండా బ్రహ్మాండంగా గడిచిపోతుంది. వీళ్ళు ధనవంతులు. అబ్బాయికి పెళ్ళి చేయడానికి సంబంధాలు వెతుకుతుంటే మాతో సంబంధాలు కలుపుకోండి అని ఎంతో మంది అడిగినా కూడా కాదు కూడదు అని ఇతను వాళ్ళను పక్కనపెట్టి తాను కోరుకున్న అమ్మాయిని కోడలుగా ఇంటికి తెచ్చుకుంటాడు. ఇంటికి వచ్చిన నెలరోజులలోపే అత్తగారిని అసేయ్ ఒసేయ్ అనడం ప్రారంభించింది కోడలు, ఇదేమిటమ్మా అని మామగారు అడిగితే మామ గారిని నువ్వెవడ్రా నాకు చెప్పడానికి అని పుట్టింటికి వెళ్ళిపోయింది. పుట్టింటి వాళ్ళను అడిగితే మీరు మా అమ్మాయిని బాగా చూసుకోలేదు అందుకే మా ఇంటికి వచ్చింది అన్నారు. అమ్మాయి మానసిక పరిస్థితి బాగాలేదని కొద్దిగా ఆలస్యంగా తెలిసింది. ఇదేమిట్రా మా కర్మ అని పెద్దమనుషులతో మాట్లాడి పాతిక లక్షల వరకు ఇచ్చి విడాకులు తీసుకోవడం జరిగింది. ఇలాంటి సంఘటనలు ఎప్పుడు జరుగుతాయంటే పంచమరాజ్యాధిపతులు అనుకూలంగా లేనప్పుడు, సప్తమస్థానాధిపతి క్రూరగ్రహాలతో కలిసి ఉన్నప్పుడు, లగ్నానికి విషద్రంష్టాయోగం పట్టినప్పుడు (రాహువు వల్ల, కేతువు వల్ల విషద్రంష్టాయోగం పడుతుంది) ఇలాంటి నికృష్టమైన ఫలితాలు ఉంటాయి. వీటికి నివారణగా జాతకం పరిశీలించుకొని ప్రధానంగా అఘోరపాశుపత హోమం, సుదర్శన హోమం ఇలాంటివి చేయించడం, గ్రహాలు ఏవైతే బాగాలేవో ఆ గ్రహాలకు సంబంధించిన జపాలు చేయించడం, నక్షత్ర శాంతులు చేయించుకొని వివాహం చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

జాతకాలు – జీవితాలు

www.mulugu.com చూడండి.

## నిర్లక్ష్యం

శిరీష్ కుమార్ దంపతులు అమెరికాలో ఉంటున్నారు. వాళ్ళకి ఇద్దరు పిల్లలు. పెద్దబ్బాయి పేరు తేజ, రెండవ అమ్మాయి పేరు సుమా. ఇండియా వచ్చారు తల్లిదండ్రులని బంధువులను కలుద్దామని. వచ్చిన తర్వాత కొన్నాళ్ళు ఇక్కిడి ప్రదేశాలన్ని సందర్శించుకుని, జాతకం చూపిద్దామని ఎవరో సలహా చెబితే సిద్ధాంతి గారి దగ్గరకు వచ్చారు. ఈ శిరీష్ కుమార్ జాతకం చూపించారు. **ఇతని జాతకంలో కుజుడు ఉచ్ఛస్థితిలో ఉండి శుక్రుడిని చూస్తున్నాడు, అది మంచిది కాదు.** సిద్ధాంతి గారు ఆ విషయమే చెప్పారు. ఏమండి తీవ్రమైనటువంటి దోషం జాతకంలో ఉంది. ఎల్లుండి మాస శివరాత్రి ఉంది, మాసశివరాత్రి రోజున అమృతమహాపాశుపత హోమం చేయిస్తే మీకు మేలు జరుగుతుంది. జాతకపరమైన దోషాలు తొలిగిపోతాయి. మీరు ఇది చేయించండి అని ఒక జ్యోతిష్కుడిగా సిద్ధాంతి గారు తన అభిప్రాయం ఆయనకు చెప్పారు. అప్పుడు వారు సిద్ధాంతి గారు మేము ఫ్లైట్ టిక్కెట్లు ఇదివరకే బుక్ చేయించుకున్నాము, మాకు హోమం చేయడం కుదరదు అన్నారు. అయినప్పటికీ నేను మా అమ్మానాన్నకు చెబుతాను. వాళ్ళు నా పేరు మీద హోమం చేయిస్తారు, వాళ్ళు మిమ్మల్ని వచ్చి కలుస్తారు అని చెప్పి వెళ్ళిపోయారు. తర్వాత వాళ్ళ అమ్మానాన్న సిద్ధాంతి గారి దగ్గరకు రాలేదు, హోమం చేయించలేదు. నేను కూడా మరిచిపోయాను. ఇది జరిగిన ఒక మూడు నెలల తర్వాత శిరీష్ కుమార్ దంపతులు ఓ రోజు సాయంత్రం పూట వాళ్ళ కుమారుడు తేజ బాగా గోల చేస్తుంటే  బాగా విసుక్కున్నాడు. పిల్లవాడు గుట్టం కావాలని నానా రభస చేస్తుంటే శిరీష్ కుమార్‌కి కోపం వచ్చి పిల్లవాడిని చెంపలు వాచేటట్లుగా కొట్టాడు. వాళ్ళ అమ్మ కూడా వీపు మీద రెండు దెబ్బలు వేసి తీసుకువెళ్ళి పడుకోబెట్టింది. మరుసటి రోజు పిల్లవాడు స్కూల్‌కి వెళ్ళాడు. స్కూల్‌కి వెళ్ళినప్పటినుండి డల్‌గానే ఉన్నాడు. అప్పుడు టీచర్ బాబు చెంపల మీద చారలు కనబడుతున్నాయి. ఏమైంది బాబు అని అడిగింది. ఏమీ లేదు టీచర్ రాత్రి మా నాన్న నన్ను చెంపల మీద బాగా కొట్టాడు, మా అమ్మ కూడా నన్ను వీపు మీద కొట్టింది అని ఏడుస్తూ చెప్పాడు. వెంటనే ఆ టీచర్ పోలీస్ కంప్లైంట్ ఇచ్చింది. పోలీసులు వచ్చారు, శిరీష్ కుమార్ దంపతులను ఇద్దరిని పోలీస్ స్టేషన్‌కి తీసుకువెళ్ళారు. అమెరికా  చట్టం ప్రకారం చిన్న పిల్లలను కొట్టడం నేరం. దానికి ఏ మాత్రం ఎక్సెప్షన్ ఉండదు. దీనిని చాలా కఠినమైనటువంటి నేరం కింద చిత్రీకరిస్తారు. అమెరికా వెళ్ళిన వాళ్ళకి, వెళ్ళని వాళ్ళకి అందరికీ తెలుసు ఈ విషయం. ఇద్దరినీ కోర్టులో నిలబెట్టారు, వీళ్ళు చేసిన పని ఇది అని చెప్పారు. జడ్జీగారు అన్ని విచారించి, రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. దాంతో గందరగోళం అయిపోయింది, ఇప్పుడు ఆ పిల్లలను ఏం చేయాలి. ఇక్కడి నుండి శిరీష్ కుమార్ తల్లిదండ్రి నానా తంటాలు పడి అమెరికా వెళ్ళి, ఆ పిల్లలను తీసుకుని ఇండియా వచ్చారు. ఇది గ్రహగతులు బాగాలేనప్పుడు ఎవరైనా సిద్ధాంతులు చెప్పినప్పుడు ఆచరిస్తే అది మేలు జరుగుతుంది. నేను గమనించింది ఏమిటంటే ఎవరైనా సరే దొంగబాబాలను, దొంగ గరువులను నమ్మినట్లుగా నిజమైన శాస్త్రకారులను నమ్మరు. అదేమిటంటే కలియుగ ధర్మమది. ఎంతసేపటికి గొర్రె కసాయి వాడినే నమ్మినట్లుగా ఆ దొంగస్వామిజీల దగ్గరకే వెళ్ళడం, లక్షలు దారపోయడం, వాళ్ళకు కిరీటాలు పెట్టడం, వాళ్ళ ఫోటోలు పెట్టుకుని భజనలు చేయడం తప్ప మన మహర్షులు కష్టపడి తపోశక్తి దారపోసి అందించిన ఈ జ్యోతిష్య శాస్త్రం వాళ్ళకు అనవసరం. ఇది చాలా బాధాకరమైన విషయం.

జాతకాలు – జీవితాలు

www.mulugu.com చూడండి.

## గుడ్డి కన్నా - మెల్ల మేలు

సత్యానంద్‌కు నిర్మలతో వివాహం నిశ్చయమైంది. నిర్మల, సత్యానంద్ జాతకం తీసుకుని నిర్మల వాళ్ళ నాన్న గారు రఘునందన రావు గారు సిద్ధాంతి గారి దగ్గరకు వచ్చారు. ఇద్దరి జాతకాలు చూపించారు. **సత్యానంద్ జాతకంలో రాహుమహర్దశ నడుస్తోంది, నిర్మల జాతకంలో శుక్రమహర్దశ నడుస్తోంది.** వీళ్ళిద్దరికి పెళ్ళివద్దని చెప్పారు సిద్ధాంతి గారు. సంబంధం క్యాన్సిల్ చేసుకోండి, రెండు సంవత్సరాల తర్వాత అమ్మాయికి వివాహం చేయండి అని చెప్పారు. ఆయన ఒప్పుకున్నాడు. రఘునందన్‌రావు గారి భార్య ఒప్పుకోలేదు. కోటీశ్వరుల సంబంధం రెండు సంవత్సరాల తర్వాత వస్తుందా ? అసలు మనలాంటి మధ్యతరగతి వాళ్ళకి ఇంతటి ధనవంతులతో సంబంధం కుదురుతుందా? రెండేళ్ళు కాదు ఇరవై ఏళ్ళైనా అది జరగని పని. దాంతో చేసేది లేక సత్యానంద్, నీరజల పెళ్ళి జరిపించారు పెద్దలు. పెళ్ళైన రెండు సంవత్సరాల తర్వాత కూడా పిల్లలు కలుగలేదు. నిర్మల వాళ్ళ అమ్మ పిల్లల గురించి పదేపదే అడుగుతుండేది. అటు సత్యానంద్‌కు కూడా పిల్లల గురించి ఇంట్లో వాళ్ళ ఒత్తిడి అధికమైంది. నిర్మల వాళ్ళ అమ్మగారి పోరు తట్టుకోలేక ఆయన నాతో కాపురం చేయటం లేదని స్పష్టంగా వాళ్ళ అమ్మకు చెప్పేసింది. దాంతో సత్యానంద్ వాళ్ళ అమ్మ ఈ అమ్మాయిలో ఏదో లోపం ఉంది, అందుకే పిల్లలు కలగటం లేదు అని డాక్టర్ దగ్గరకు వెళ్ళి అన్ని టెస్టులూ చేయించారు. అమ్మాయిలో ఏ లోపం లేదని డాక్టర్లు తేల్చి చెప్పారు. అబ్బాయికి కూడా టెస్టులు చేయిద్దామని రఘునందన్ రావు (అమ్మాయి తండ్రి) అంటే నాకేమీ లోపం లేదు, నేను హాస్పటల్‌కి రాను అని చెప్పాడు సత్యానంద్. రఘునందన్ రావు గారి అన్నయ్య శ్రీనివాస్ రావు ఆ ఊరు డి.ఎస్.పి. విషయమంతా విని శ్రీనివాస్ రావు సత్యానంద్‌ని బలవంతంగా డాక్టర్ దగ్గరకు తీసుకుని వెళ్ళాడు. డాక్టర్లు అన్ని టెస్టులూ చేశారు. సత్యానంద్‌కు హెచ్.ఐ.వి. వైరస్ ఉందని తేల్చారు. ఇదేమిటనీ సత్యానంద్‌ని అడిగితే నిర్మల జీవితాన్ని నాశనం చేయటం ఇష్టంలేక ఆమెతో కాపురం చేయలేదు అన్నాడు. దాంతో శ్రీనివాస్ రావు ఆ దవడ, ఈ దవడ పగలగొట్టి ఎస్.పి. గారి సమక్షంలో పంచాయితీ పెట్టారు. "ఎక్కడా ఏ గొడవలు వద్దు, అమ్మాయికి భరణం కింద రెండు కోట్లు ఇవ్వండి, ఇద్దరూ మ్యూచ్‌వల్ డైవర్స్ తీసుకోండి, ఆ అమ్మాయికి వేరే సంబంధం చూసి పెళ్ళి చేస్తామని ఎస్.పి. గారు తేల్చి చెప్పారు. ఆయన చెప్పినట్లుగానే అంతా జరిగింది. భరణంగా రెండు కోట్లు తీసుకున్నారు, విడాకులు వచ్చాయి. ఒక మంచి సంబంధం కుదిరింది. నిర్మల భర్తతో ఆస్ట్రేలియా వెళ్ళిపోయింది. జాతకాలు పరిశీలించుకోవటం మంచిది. గ్రహగతులేనని తేలికగా తీసిపారేస్తే కొన్ని ఇబ్బందికరమైన పరిణామాలు రావచ్చు. ఏది ఏమైనా శాస్త్రం మీద మీకున్న నమ్మకం ప్రధానమైనది.

జాతకాలు – జీవితాలు

www.mulugu.com చూడండి.

## గ్రహగతులదే - పైచేయి

వెంకటరామయ్య, రాఘవమ్మ దంపతులకు కుమారుడు ధనుంజయ్. దశరథరామయ్య, కమలమ్మగార్ల కుమార్తె సుజాత. వీళ్ళు దగ్గరి బంధువులు. వీళ్ళిద్దరికీ పెళ్ళి చేయాలని నిశ్చయించారు. అలా నిర్ణయం తీసుకున్న మూడు నెలల తర్వాత సిద్ధాంతి గారి దగ్గరకు వచ్చారు. ఇద్దరికీ పెళ్ళి చేయాలనుకుంటున్నాము, మీరు జాతకాలు చూడాలి, ముహూర్తం పెట్టాలి అని అడిగారు. ధనుంజయ్, సుజాత జాతకాలు వేశారు. **అబ్బాయి జాతకంలో గురు మహర్దశ, అమ్మాయి జాతకంలో శుక్ర మహర్దశ నడుస్తున్నాయి. గురుశుక్రులు ఇద్దరూ బద్ధ శత్రువులు. వ్యతిరేకమైన ఫలితాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఇద్దరి జాతకాల్లో లగ్నాలు, చంద్ర లగ్నాలు షష్ఠాష్టకంలో ఉన్నాయి.** వీళ్ళిద్దరికీ పెళ్ళి చేయడంవల్ల ఇరు కుటుంబాలకు అరిష్టం, వీళ్ళకు కూడా మంచిది కాదని చెప్పారు. వెంకటరామయ్యగారు మా కుటుంబానికి సన్నిహితుడు. నాతో వ్యక్తిగతంగా మాట్లాడి వాళ్ళిద్దరికీ పెళ్ళి చేయక తప్పదండి. పిల్లలు పెళ్ళికి ముందే తొందరపడ్డారు అని చెప్పాడు. ఇక మనం చేసేది ఏముంది, జరగాల్సింది ఏదో జరిపించండి అని చెప్పారు. పెళ్ళి ఘనంగా చేశారు. అమ్మాయిని కాపురానికి పంపించారు. అమ్మాయి, అబ్బాయి కాపురానికి వచ్చిన తర్వాత అమ్మాయి జాతకం వల్లనో, అబ్బాయి జాతకం వల్లనో వీళ్ళకు బాగా నష్టం వచ్చింది. పౌల్ట్రీ, ఆక్వా, రైస్‌మిల్లు అన్నింట్లో నష్టం వచ్చింది. ఏ పని తలపెట్టినా నాశనమే. దాంతో భార్య సలహా మేరకు అబ్బాయిని, అమ్మాయిని వాళ్ళ అత్తగారింటికి పంపించారు. దశరథరామయ్య, కమలమ్మగారు అల్లుడు, కూతురు రావడంతో చాలా సంతోషించారు. వచ్చిన ఓ నెల రోజుల తర్వాత ఫైనాన్స్ కంపెనీ దివాళా తీసింది, సినిమాహాలు తగలబడింది, వంద ఎకరాల్లో చేతికి అందివచ్చిన పంట నాశనమైంది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తిన్నారు. భార్య సలహా మేరకు దశరథరామయ్యగారు ఓ వాస్తు సిద్ధాంతిని తీసుకువచ్చాడు. ఆయనేమో చెప్పారు, అవేవి జరుగలేదు. అలా ఓ పదిమంది వరకు వాస్తు సిద్ధాంతులు చూశారు. ఎవరూ ఏమీ చేయలేకపోయారు. తర్వాత మరొక దిట్టమైన సిద్ధాంతిని మరొకరిని తీసుకు వచ్చారు. ఆయన చుట్టుప్రక్కల గోడలన్నీ పగలగొట్టించి, దక్షిణం వైపు గోడ కట్టించాడు. దానికి ఎదురుగుండా సమాంతరంగా తూర్పువైపు గోడ కట్టించాడు. తూర్పు నుండి ఉత్తరానికి గోడ కట్టించాడు. ఇంట్లోంచి కాలు బయటపెట్టి, దక్షిణం గోడ పక్కనుండి నడుచుకుంటూ వెళ్ళి తర్వాత పక్కకు తిరిగి తూర్పువైపు నడిచి అక్కడి నుండి మళ్ళీ టర్న్ తీసుకుని ఉత్తరం గోడపక్కన నడుస్తూ పడమటి వాయవ్యం నుండి బయటకు వెళ్ళాలి. పడమటి వాయవ్యంలో గోడ పగల గొట్టడం దేనికీ అని ఆ గోడ ఎక్కడానికి స్టూల్ ఒకటి ఏర్పాటు చేసుకున్నారు. ఎందుకంటే ఆ ఇల్లు కూడా వాళ్ళ మేనత్తదే. దశరథరామయ్యగారికి సందేహం వచ్చి వాస్తు సిద్ధాంతిగారిని అడిగాడు. దక్షిణం వైపు గోడ ఎందుకు కట్టించారు, పడమట వైపు ఎందుకు దూకమంటున్నారు అని. దక్షిణం దిక్కున యముడు ఉంటాడు. గోడ కట్టించడం వలన మీరెవరూ ఆయనకు కనిపించరు. కాబట్టి మీకు చావు భయమే లేదు అని చెప్పాడు. ఓహో అలాగా అండి అని అమాయకంగా అన్నాడు దశరథరామయ్య. ఓ రోజు రాత్రిపూట ఈ దశరథరామయ్యగారు పడమటి గోడ ఎక్కి దిగుతున్నాడు అటుగా వెళ్తున్న బీట్ కానిస్టేబుల్స్ దొంగ అనుకుని చితకబాదారు. దాంతో చుట్టుప్రక్కల వాళ్ళంతా నిద్ర లేచారు. అందరూ ఒకచోట పోగయ్యారు. టార్చ్‌లైట్ వేసి చూస్తే దశరథరామయ్యగారు. మీలాంటి వాడు గోడ దూకడం ఏంటండి, మేము దొంగ అనుకున్నాము. పక్కనున్న వాళ్ళు ఎవరో తెలుసుకోనక్కర్లేదా, ఇష్టం వచ్చినట్లు కొడతారా ? అని పోలీస్‌ల మీదకు రివర్స్ అయ్యారు. సరే జరిగిందేదో జరిగిపోయింది ఇక వదిలేయండి అని దశరథరామయ్యగారు ఇంట్లోకి వెళ్ళారు. దశరథరామయ్యగారి భార్యను అడిగారు పోలీస్‌లు ఆయనకు గోడ దూకాల్సిన అవసరం ఏమొచ్చిందమ్మా? అని. ఎవరో వాస్తు సిద్ధాంతిగారు చెప్పారంట బాబు, ఇంట్లో మా ప్రాణాలు తీస్తున్నాడు. సమస్యకు పరిష్కారం ఇది కాదు అని కమలమ్మగారు దశరథరామయ్యగారిని తీసుకుని సిద్ధాంతి గారి దగ్గరకు వచ్చారు. జరిగిందంతా చెప్పారు. సిద్ధాంతి గారు అంతా విని ప్రత్యామ్నాయ క్రతువులు చేయమని సూచించారు. శక్తివంతమైన మూడురకాల పాశుపత హోమాలు కూడా చేయించాను. గ్రహగతులకు పరిష్కారం వేద సంబంధమైన క్రతువులు మాత్రమే. మహర్షులు చెప్పినటువంటి మాటలే మనకు శిరోధార్యం. శ్రీశైల మల్లికార్జునుడు దయ చూశాడు, ఆరు నెలల్లో వాళ్ళు కుదుటపడ్డారు (రెండు కుటుంబాలు). ధనుంజయ్, సుజాతలకు ఒక గొప్ప ముహూర్తంలో పండంటి మగపిల్లవాడు జన్మించాడు. అప్పటినుండి వాళ్ళ దశ మరింత బాగుంది.

www.mulugu.com చూడండి.

జాతకాలు – జీవితాలు

## చంద్రకళ - 12 రాశుల వారికి

మనిషి మీద తొమ్మిది గ్రహాల ప్రభావనమున్నప్పటికీ ఏదో ఒక గ్రహం ఆధిపత్యం చాలా ఎక్కువగా ఉంటుందని చాలా సందర్భాలలో తెలియజేశాను. చతుషష్టి కళాకోవిదుడైన చంద్రుడు పాలసముద్రంలో జన్మించాడు. లక్ష్మీదేవి కూడా పాలసముద్రంలోనే జన్మించింది. అందుకనీ మహాలక్ష్మీ సోదరుడని ఈయనకు పేరు. దక్షప్రజాపతి శాపం నుండి పరమేశ్వరుడు ఇతడిని రక్షించడం అదేవిధంగా మహావిష్ణువు ఈ చంద్రుడిని రెండు భాగాలుగా చేసి, కృష్ణపక్షం, శుక్లపక్షమని రెండు పక్షాలు ఏర్పాటు చేయడం, ఒకటి వృద్ధి చంద్రుడు, ఇంకోటి క్షీరచంద్రుడిగా శ్రీమన్నారాయణుడు ఏర్పాటు చేశాడు. అదేరకమైన కాలగమనం నడుస్తుంది. ఈ చతుషష్టికళాకోవిదుడైన చంద్రుడు అనేకరకాలైన విద్యలకి కారకుడు, అంటే లలిత కళలు కావచ్చు, క్రీడలు కావచ్చు, సినిమా రంగంలో రాణించడం కావచ్చు వీటన్నింటికీ కూడా చంద్రుడే కారకుడు. ముఖ్యంగా క్రికెట్ ఆటకి శని, చంద్రుడు ఇద్దరూ కారకులు. ప్రజాకర్షణ కలిగినటువంటి ఆట కనుక శని కారకుడవుతాడు, మోకాళ్ళ మీద పరుగెత్తె ఆట కనుక శని ఆధిపత్యం వహిస్తాడు, చాలా శ్రద్ధతో బాల్‌ని చూడాలి కాబట్టి నేత్రకారకుడైన చంద్రుడు ఈ క్రికెట్‌కి కారణమయ్యాడు. శనిచంద్రులు ఇద్దరు కూడా క్రికెట్‌కి కారకులు. ప్రతి క్రికెటర్ జాతకంలో కూడా శనిచంద్రుల ఇద్దరి పరిస్థితి చాలా బాగుంది. నేను అనేక రకాల జాతకాలు పరిశీలించాను. సమస్తములైనటువంటి జలాలకి చంద్రుడే కారకుడు. ఇది మంత్రపుష్పంలో కూడా చెప్పారు. కనుక అత్యంత ప్రాధాన్యమైన గ్రహం చంద్రుడు మన:కారకుడు. మనసు దృఢంగా ఉండటానికి ఈయనే కారకుడు, మానసికమైన బలహీనతకి ఈయనే కారకుడు. ఈ మనసుని నియంత్రిస్తాడు, అనేకరకాలైన విషయాలను గ్రహించి, వాటిని చక్కగా ప్రజలకు చెప్పటంలో

గొప్ప నైపుణ్యాన్ని సాధించుకోగలుగుతారు. గొప్ప ప్రఖ్యాతి కలిగిన పండితుడిగా వెలగగలుగుతారు. అదే విధంగా క్రీడలలో, కళాసాహిత్య రంగాలలో ఎదురులేనటువంటి గొప్ప స్థాయిని సాధించి, పద్మశ్రీ, పద్మవిభూషన్‌లాంటి బిరుదులు పొందే స్థాయికి మానవుడు వెళ్ళడానికి ఈ చంద్రగ్రహం యొక్క అనుకూలతే కారణం. కొంతమందికి విపరీతమైన మెంటల్ స్టెబిలిటి ఉంటుంది. నువ్వు ఇంకో గంటలో చచ్చిపోతావని తెల్సినా వాళ్ళేమి చలించరు. దానికి కారణం ఏమిటంటే వాళ్ళకున్న మనోధైర్యం అలాంటిది. ఆ మానసికమైన ధైర్యాన్ని చంద్రుడే ఇస్తాడు. నవ్వుకు కూడా ఈ చంద్రుడే కారకుడు. చక్కగా నవ్వితే ఎంతటివాళ్ళైనా సమ్మోహనానికి గురవుతారు. ఆ రకమైన మంచి నవ్వుని ఇవ్వగలిగినవాడు చంద్రుడు. అయితే ఈ చంద్రగ్రహ జాతకులందరూ కూడా పైకి ఒకటి చెప్తారు, లోపల ఇంకోటి చేస్తారు. వీళ్ళు చెప్పేవి దాదాపుగా నూటికి తొంబై శాతం అబద్ధాలే. తానొక్కడే గొప్పవాడిగా ఉండాలని, మిగిలిన వాళ్ళు ఎదగకూడదని, రకరకాలైన అపనిందలు వేయడానికి, దుష్ప్రచారాలు చేయడానికి ఈ చంద్రుడే కారకుడు. అసూయకి కూడా చంద్రుడే కారకుడు. అంతేకాకుండా బృహస్పతి భార్యకి చంద్రునికి ఉన్న సంబంధం వల్ల జన్మించిన వాడే బుధుడు. అందుకనీ ఈ చంద్రగ్రహ జాతకులు పెళ్ళికాని అమ్మాయిలు వస్తే చక్కగా మాట్లాడతారు, నవ్విస్తారు కానీ వాళ్ళనీ ఏమీ చేయరు, ఈ వివాహితులైన వారు ఎవరైతే వస్తారో వాళ్ళని వలలో వేసుకోవడానికి ఎక్కువ ప్రయత్నాలు చేస్తారు, వాళ్ళ యొక్క ఆలోచనా విధానం అదేవిధంగా కొనసాగుతుంది. రాజకీయాలలో కూడా ఏమాత్రం నిజాయితీ లేని రాజకీయం ఈ చంద్రగ్రహ జాతకులు చేస్తారు. ప్రజల బాధలు వీళ్ళకు పట్టవు. వీళ్ళకు కావల్సింది తను బాగుండాలి, తన పిల్లలు బాగుండాలి, తన కుటుంబం బాగుండాలి. మిగతావాళ్ళేవరూ బాగుండకూడదు. నేనొక్కడినే అన్నింట్లో ఆధిపత్యంగా ఉండాలి. వీళ్ళు కళాకారులుగా ఉన్నప్పటికీ, ఎంతో గొప్ప గాయకులైనప్పటికీ చిన్నపిల్లలు బాగా పాడుతున్నప్పటికీ వీళ్ళు ఓర్చుకోలేరు. వాళ్ళకి రకరకాలైన వంకలు పెడతారు, ఎంత మంచిగా పాడినా, ఎంత మంచి పనిచేసినా ఏమీలేదులో అని వాళ్ళని నిరుత్సాహపరుస్తారు ఇది చంద్రగ్రహ జాతకుల లక్షణాలలో ఇది ఒకటి. ప్రతివిషయంలో నిజాయితీగా, నిబద్ధతగా మెలగగలిగితే ఈ చంద్రగ్రహజాతకులు బ్రహ్మాండంగా ఎదగగలుగుతారు. ఒక ఆఫీసర్ ఉంటాడు, ఎవ్వరినీ దగ్గరకు రానివ్వడు, కానీ ఈ చంద్రగ్రహ జాతకులు వెళ్ళి ఒక నవ్వు నవ్వితే వీళ్ళకి సరెండర్ అయిపోతారు. వీళ్ళు ఏ పనిచెప్తే ఆ పని చేస్తారు. మనకందరికి ఆశ్చర్యంగా ఉంటుంది ఈ పనికిమాలిన వాడి మాటలు ఇతను వింటున్నాడు, మేధావులంతా ఏమైపోయారు అని ఆలోచిస్తారు కానీ అసలు విషయం ఎవరికీ తెలియదు. ఈ చంద్రగ్రహ జాతకులు ఎక్కువగా నీళ్ళను, స్విమ్మింగ్‌ని ఇష్టపడతారు. స్విమ్మింగ్‌లో చాంపియన్స్ అవుతారు. పాడిపంటలు వ్యాపారం చేసి అందులో కూడా గొప్పగా రాణిస్తారు. ఈ చంద్రగ్రహ జాతకుల ప్రధానమైన గుణం ఏమిటంటే ఎదుటివాళ్ళను విమర్శించడం, ఎవరైన మంచి స్థానంలో ఉంటే వాళ్ళను కిందకు దించే వరకు వీళ్ళు నిద్రపోరు. ప్రతివాళ్ళను విమర్శించే ధోరని ఏదైతే ఉందో దానిని మానుకోవడం, రెండు నాలుకల ధోరణిని మానుకోవడం చేస్తే వీళ్ళు జీవితంలో అత్యంత గొప్పవాళ్ళుగా చరిత్రలో నిలిచిపోతారు. ఇవి చంద్రగ్రహ జాతకుల లక్షణాలు కొన్ని మాత్రమే తెలియజేశాను.

## శుభప్రదమైన కంకణాలు - శక్తివంతమైనవి

| | |
|---|---|
| అష్టగణపతి పీఠం | – వాస్తుదోషాలు నశిస్తాయి, అనవసర వివాదాలు పోతాయి. |
| స్వర్ణాకర్షణ భైరవయంత్రం | – ఐశ్వర్యసిద్ధి, దారిద్ర్య నిర్మూలన, వ్యాపార వృద్ధికి ఉపకరించు యంత్రం (11, 21, 41 రోజులు పూజించాలి) |
| శక్తి కంకణం / రూపు | – వృత్తిలో స్థిరత్వం, మనోబలం, మనశ్శాంతి, విరోధాలు తగ్గుతాయి. విద్యారంగంలో మంచిస్థితి. |
| పాశుపత కంకణం / రూపు | – ఉద్యోగప్రాప్తి – వివాహప్రాప్తి, విఘ్నాలు నశిస్తాయి. |
| మహాపాశుపత కంకణం / రూపు | – శక్తివంతమైనది. త్రిశూలం ఆకారంలో ఉంటుంది. తిరుగులేని శక్తి కలిగినది అని పండితులు చెబుతారు. |
| సౌరకంకణం / రూపు | – రవిగ్రహ దోషం పోతుంది. దీర్ఘకాలిక వ్యవహారాలు పరిష్కారం అవుతాయి. |
| కుబేర కంకణం / రూపు | – మంచి శకునం – డబ్బులు దాచేచోట, వ్యాపార ప్రదేశంలో ఉంచడం వల్ల మంచి జరుగుతుంది. దీనినే అక్షయ కంకణం అని కూడా అంటారు. |
| ఇంద్రాణి రూపు | – రూపు మెడలో ధరించాలి. శుభప్రదం, శుక్రగ్రహ దోషం పోయి సౌఖ్యం కలుగుతుంది. స్త్రీ సంబంధిత సమస్యలు ఉపశమిస్తాయి. |
| కాలభైరవ రూపు | – ఏలిననాటి శని నడుస్తున్నవాళ్ళు, శని మహర్దశ నడుస్తున్నవాళ్ళు మెడలో ధరించాలి, శనిదోషం పోతుంది. జనాకర్షణ ఏర్పడుతుంది. |
| మేధోదక్షిణామూర్తి రూపు | – రూపును మెడలో ధరించాలి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. విద్యాభివృద్ధి కలుగుతుంది. మనశ్శాంతి ఏర్పడుతుంది. విద్యార్థినీవిద్యార్థులకు ఉత్తమమైనది. |
| సర్పదోష నివారణా కంకణం / రూపు | – సర్పదోషాలు పోతాయి, పిల్లల అభివృద్ధి ఆస్తుల అభివృద్ధి, వివాహ సమస్యలు పోతాయి. |
| సుబ్రహ్మణ్య పాశుపత కంకణం / రూపు | – కోర్టులలో విజయం, సంతానప్రాప్తి, వివాహప్రాప్తి, వ్యాపారంలో కలుసుబాటు కలుగుతుంది. |

వివరాలకు :- **ములుగు.కాం**, ఇ.నెం. 8-2-608/27, మస్తాన్ మాన్షన్, గఫర్ ఖాన్ కాలనీ,
రోడ్ నెం. 10 బంజారాహిల్స్, హైదరాబాద్ - 34. తెలంగాణ, ఇండియా.
సెల్. 846693 2225, 2224, 2223, 7731881113, 9014126121



# ఏకముఖి రుద్రాక్ష

ప్రతి రుద్రాక్ష ధరించడానికి రుద్రాక్ష ముఖములను అనుసరించి మంత్రం ఉంటుంది. ఆ మంత్రజపం పదకొండు రోజులు చేయాలి. ఏకముఖి రుద్రాక్ష ధరించడానికి మీ పేరు, గోత్రం నక్షత్రం లేక నామనక్షత్రం వీటితో పదకొండు రోజులు అభిషేకం చేయాలి. ఈ రుద్రాక్షకు వివిధరకాల ద్రవ్యములతో అభిషేకం చేయాలి. ఈ అభిషేకంలో బస్మజలం, సువర్ణజలం, సుమంగళీ పసుపుజలాలు, పండ్లరసములు, చెరుకురసం, యజ్ఞభస్మం, పదకొండు రుద్రాలకుగాను పదకొండు కొబ్బరికాయలు, శివమారెడు దళాలు, విష్ణుమారేడు దళాలు, లక్ష్మీమారేడు దళాలు, జువ్వాది, కర్పూరజలాలు, శ్రీలక్ష్మీచందనం, మహాతీర్థం పొడి, మధురం, అతిమధురం, విభూదిజలాలు, గంగాజలాలు, ఆవుపాలతో, ఆవునెయ్యితో, ఆవు పెరుగుతో, మెత్తని పంచదారతో, తేనెతో, చెరుకు రసముతో, కొబ్బరి నీళ్ళతో, భస్మ జలములతో, సుగంధోదకముతో, పుష్పోదకముతో, బిల్వజలములతో, దూర్వోదకముతో, రుద్రాక్షోదకముతో, సువర్ణజలముతో, అన్నముతో, ద్రాక్షపండ్లరసముతో, కస్తూరి జలముతో, నవరత్న జలముతో, మామిడిపండ్ల రసముతో, పంచామృతాలు వీటితో పదకొండు రోజులపాటు మీ గోత్రనామాలతో పూజించి ఇవ్వబడును. ఏకముఖి రుద్రాక్ష ధరించే విధానం ఇది. ఇందువల్ల రుద్రాక్ష ధరించినటువంటి ఫలితం దక్కుతుంది. ఈ ఏకముఖి రుద్రాక్షమాల వెండితో తయారుచేయబడుతుంది. రుద్రక్షమాల సహితంగా ఏకముఖి రుద్రాక్ష ఉంటుంది. **ఇతరత్ర అనేకరకాల ముఖములు కలిగిన రుద్రాక్షలు మా వద్ద లభించవు.** విధివిధానంగా శైవగమన ఆచారంలో రుద్రాక్షను ధరించడం చాలా మంచిది. ఈ రుద్రాక్ష ధరించడం వల్ల ఆరోగ్యం, ఆర్థికస్థితి, వృత్తి,ఉద్యోగ, వ్యాపారాదులలో శివానుగ్రహం వల్ల మంచి జరుగుతుందని శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. రుద్రాక్ష పీఠంలో జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి శ్రీ **ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి** గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఏకముఖి రుద్రాక్ష ఆరువేలు. రుద్రాక్ష మాలతో ఏకముఖి రుద్రాక్ష పదివేలు. స్త్రీలు రుద్రాక్షలు ధరించరాదు.

ఇట్లు
**చింతపల్లి రవిశంకర శర్మ**
**కార్యదర్శి, రుద్రాక్షపీఠం**
**నందిమండపం రోడ్, శ్రీశైలం, కర్నూలు జిల్లా**

**వివరాలకు సంప్రదించండి -**
**7731881113**




జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి
**ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి** గా
ఆశ్రమంలో హోమాలు, యజ్ఞాలు,
పారాయణలు, గ్రహశాంతులు, నవగ్రహజపాలు,
అన్నిరకాల పాశుపత హోమాలు,
బాలారిష్ట శాంతులు నిర్వహించబడును.
సిద్ధాంతి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి.



**84669 32225, 84669 32224, 9014126121**



వివాహం చేసేటప్పుడు వధూవరుల జాతకం పరిశీలించడ
చాలా అవసరం. ఈ జాతకాలను అనుసరించే భార్యాభర్త
మధ్య అనుబంధం, ఆప్యాయతలు, సంతానప్రాప్తి
ఇలాంటివన్ని జరుగుతాయి. వధూవరుల జాతకాలు
పరిశీలించి ములుగు సిద్ధాంతి గారు మీకు మంచి సలహా
ఇవ్వగలరు. నేరుగా వచ్చి కలవవచ్చు, లేదా ఫోన్
7731881113 ద్వారా సంప్రదించవచ్చును. పేమెంట్ గూగ్‌ల్-పే,
పేటీయం. చేయవచ్చును.



ములుగు సిద్ధాంతి గారు శ్రీ శివజ్యోతి జ్యోతిషాలయం ఆధ్వర్యంలో
మీ జాతకంలోని వివిధ దోషాలకు, సమస్యలకు గల పరిహారాలు,
వివాహ పొంతనలు, మొదలైన వాటికి సమాధానాలు, పరిహారాలు
తెలియజేస్తారు. ఇందుకు గాను మీరు మీ పుట్టిన తేది, పుట్టిన
సమయం, పుట్టిన ప్రదేశం మొదలైన వివరాలతో సంప్రదించండి.
**84669 32225, 84669 32224, 84669 32223**


Kameshwari
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు, ప్రభుత్వ అధికారులు,
నగర ప్రముఖుల సమక్షంలో
శ్రీకాళహస్తి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి, జ్యోతిష్య పండితులు
శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాద్


ముందుగానే తెలిపిన ములుగు సిద్ధాంతి
శంభోమహాదేవ
నవగ్రహ సంచార భాష్యాలు - 2017-2018
జరగబోవు సంఘటనలు
గంటల పంచాంగము పేజీ నెం - 254, 261
చైనా వస్తువులను తరిమికొట్టండి.
(ఇదే జరుగబోతుంది).
చైనాతో సంబంధాలు


ముందుగానే తెలిపిన ములుగు సిద్ధాంతి
శంభోమహాదేవ
నవగ్రహ సంచార భాష్యాలు - 2020-21
జరుగబోవు సంఘటనలు - సామాజిక విషయాలు
గంటల పంచాంగము పేజీ నెం - 285
Big Panchangam Page no - 188
స్టాక్ మార్కెట్లు పతనం
కోవిడ్ కల్లోలం


చారిత్రాత్మక విజయం
శంభోమహాదేవ
నవగ్రహ సంచార భాష్యాలు - 2019-2020
జరుగబోవు సంఘటనలు - సామాజిక విషయాలు
గంటల పంచాంగము పేజీ నెం - 173
రామజన్మభూమిపై స్పష్టమైన కోర్టుతీర్పు వస్తుంది. - ములుగు సిద్ధాంతి


ముందుగానే తెలిపిన ములుగు సిద్ధాంతి
శంభోమహాదేవ
నవగ్రహ సంచార భాష్యాలు 2019-2020
జరగబోవు సంఘటనలు - సామాజిక విషయాలు
గంటల పంచాంగము పేజీ నెం - 277
Big Panchangam Page no - 176
కొత్త వైరస్ వస్తుంది


ముందుగానే తెలిపిన ములుగు సిద్ధాంతి
శంభోమహాదేవ
నవగ్రహ సంచార భాష్యాలు - 2020-21
జరుగబోవు సంఘటనలు - సామాజిక విషయాలు
Big Panchangam Page no - 192
మధ్యప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం
మధ్యప్రదేశ్‌లో మళ్లీ ఆపరేషన్ కమలం ?


ముందుగానే తెలిపిన ములుగు సిద్ధాంతి
శంభోమహాదేవ
నవగ్రహ సంచార భాష్యాలు 2019-2020
జరగబోవు సంఘటనలు - సామాజిక విషయాలు
గంటల పంచాంగము పేజీ నెం - 273
Big Panchangam Page no - 174
బంగారం ధర పెరుగుతుంది.

జాతకాలు – జీవితాలు

## అమృతయోగం

ప్రతివాళ్ళు కూడా భగవంతుని అనుగ్రహం కోసం ఎదురు చూసేవాళ్ళే. ఎవరి స్థోమత మేరకు వాళ్లు పూజలు, పునస్కారాలు, దానాలు, ధర్మాలు చేస్తుంటారు. అయితే ఏమిటంటే మంత్రకారకుడైనటువంటి రాహువు, మంత్రసిద్ధికారకుడైన కేతువు, ఈ రెండు గ్రహాలు అనుకూలంగా ఉంటే చేసిన పూజవిధానాలకు సంబంధించిన ఫలితాలు ఏవైతే ఉన్నాయో అవి వాళ్ళకు సత్వరం ఫలిస్తాయి. కొంతమంది ఉంటారు నిత్యం పూజాకార్యక్రమాలు గంటల తరబడి చేస్తారు, ఆరోగ్యాన్ని కూడా లెక్కబెట్టరు. ఆదివారం సూర్యుడి కోసం, సోమవారం శివుడి కోసం, మంగళవారం సుబ్రహ్మణ్యస్వామి కోసం, గురువారం షిరిడీ సాయిబాబా కోసం, శనివారం శ్రీవేంకటేశ్వరస్వామి వారి కోసం ఉపవాసాలు ఉంటారు. ఎంతో కష్టపడతారు, లలితా సహస్రనామాలు, విష్ణు సహస్రనామాలు, హనుమాన్ చాలీసా, సుందరాకాండ పారాయణం ఇలా అనేకరకాలైన పూజలు, పునస్కారాలు చేస్తూనే ఉంటారు. అవన్నీ పూర్తయిన తర్వాత మహానివేదన పెట్టి, శ్రీచక్రార్చన కూడా చేసి అప్పుడు మిగిలిన కార్యక్రమాలు చూసుకుంటారు. వాళ్ళకు అనిపిస్తుంది మనం ఇన్ని కార్యక్రమాలు చేసినా కూడా ఎందుకనీ మనకు ఫలితం లేకుండా పోయింది, ఆయన పద్ధతి చూడబోతే మార్పు రావడం లేదు. అమ్మాయికి పెళ్ళి సంబంధాలు కుదరడం లేదు. చూసేవాళ్ళే లేకుండాపోయారు. ఎవరు సంబంధాలు కూడా చెప్పడం లేదు, దాని భవిష్యత్తు ఏం కావాలి? పిల్లవాడికి ఉద్యోగం లేదు. ఈ సంతానం యొక్క సమస్యలు ఎప్పటికి తీరుతాయి. నేనేమీ తక్కువ చేయలేదు, దానధర్మాలు చేశాను, పూజలుపునస్కారాలు చేశాను. పెద్దవాళ్ళు చెప్పినవన్నీ చేశాను. జ్యోతిష్కులు చెప్పినవన్నీ చేశాను, ఏమిటీ ఖర్మ. ఎందుకనీ నేను చేసిన ఒక్క పూజ కూడా ఫలించడం లేదు అని బాధపడతారు. దీనికి ఒకటే కారణం మంత్రకారకుడైన రాహువు, మంత్రసిద్ధికారకుడైన కేతువు జాతకంలో బాగాలేకపోతే చేసిన పూజాకార్యక్రమాలు ఫలించవు. దానికి సంబంధించిన ప్రత్యామ్నాయాలు చేసుకోవాలి. ఎందుకు పనికిరానివాడు బీడీలు, చుట్టలు, సిగరెట్లు కాలుస్తూ, తాగి రోడ్డుమీద నానాబీభత్సం చేస్తూ ఇంటికి ఒక సమస్యగా తయారయ్యాడు ఒక అబ్బాయి. వాడు ఎవరు చెప్పినా వినడు, వాడో పెద్దరౌడి. ఏం చేస్తాం, అది భగవంతుడి సంకల్పం, యాక్సెప్ట్ చేయాల్సిందే. దైవసంకల్పం ఎలా ఉంటే అలా జరుగుతుంది. దానిని ధిక్కరించే శక్తి మనకు లేదు. నలభై రోజులు దీక్ష తీసుకున్నాడు, సిగరెట్లు, బీడీలు తాగటం, డ్రింక్ అన్నీ మానేశాడు, 41 రోజులు భజనలు, పూజలు, దైవ ప్రార్ధనలు చేశాడు, వాడికి మూడు నెలలు తిరగకముందే ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది, సంవత్సరం తిరగకముందే బ్రహ్మాండమైన పెళ్ళి సంబంధం కుదిరింది. వాడు పట్టిందల్లా బంగారం అయ్యింది. వాడి జీవితమే మారిపోయింది. ఒకప్పుడు వాడిని చూస్తే అసహ్యించుకున్నవాళ్ళు ఇప్పుడు వాడిని చూసి దండం పెడుతున్నారు. ఏమిటీ మాయ, ఆ రకంగా క్యారెక్టర్‌తో భ్రష్టుపట్టిన వాడు కేవలం 41 రోజులు దీక్ష చేస్తే ఇంత మార్పు ఎలా వచ్చిందంటే, **అతని జాతకంలో మంత్రకారకుడైన రాహువు, మంత్రసిద్ధి కారకుడైన కేతువు బాగున్నారు.** కొంతమంది అనుకుంటారు, వీడు ఎన్నడు బాగుపడతాడు, వీడికి ఎన్నడు పోయే స్థితి వస్తుంది అని, ఇంతమంది చస్తున్నారు వీడు చావడం లేదు, వీడు చెయ్యని పాపంలేదు అని నానారకాలుగా తిట్టుకుంటారు. కానీ వాడు పూర్వజన్మలో చేసుకున్న పుణ్యం ఏదైతే ఉందో దానివల్ల వాడు వెలుగుతున్నాడు, ఆ వెలుగును ఎవరూ ఆపలేరు. ఆ పూర్వజన్మలో చేసుకున్న పుణ్యం అయిపోతే వాడే పతనమైపోతాడు. ఇది లోకకంఠకుల విషయంలో చెప్పినటువంటిది.

జాతకాలు – జీవితాలు

## సామూహిక దశలు – ఫలితాలు

ఆగి ఉన్న లారీని కారు ఢీకొని నలుగురి మృతి, నలుగురూ ఒకే కుటుంబానికి చెందినవాళ్ళు. నదిలో పడవ మునిగి ఐదుగురి మృతి, ఐదుగురూ ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు. ట్రైన్ యాక్సిడెంట్‌లో 20 మంది దుర్మరణం, చనిపోయిన వాళ్ళలో ఆరుగురు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు. ఈ సామూహికమైన మరణానికి కారణం ఏమిటి ? నలుగురికి శని మహర్ధశ నడుస్తున్నప్పుడు కానీ, నలుగురికి రాహు మహర్ధశ నడుస్తున్నప్పుడు కానీ వాళ్ళు కలిసి ప్రయాణం చేస్తే ఇలాంటి పరిస్థితులే ఏర్పడతాయి. అందుకే ఒకే ఇంట్లో నలుగురికి శని మహర్ధశ నడుస్తున్న, ముగ్గురికి శనిమహర్ధశ నడుస్తున్న వాళ్ళు కలిసి ప్రయాణం చేయడానికి వీలు లేదు. రాహువు మహర్ధశ ఇద్దరికీ నడుస్తున్నప్పుడు వాళ్ళు ఒకే వాహనంపై కలిసి ప్రయాణం చేయకూడదు. ఈ రకమైన యోగాలు జాతకంలో ఉండబట్టే ఆ రకమైన సామూహిక మరణాలకు రాహువు, శని కారకులు అవుతున్నారు. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించిన ప్రత్యామ్నాయ క్రతువులు జాగ్రత్తగా చేసుకోవాలి. అందుకనీ కుటుంబమంతా కలిసి ప్రయాణం చేసేటప్పుడు, పిక్నిక్‌లకు, విహారయాత్రలకు వెళ్ళేటప్పుడు పైన చెప్పిన విషయాలు ఒకసారి పరిశీలించుకుంటే మేలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

జాతకాలు – జీవితాలు

## శివసంకల్పం

పెద్దవాళ్ళు కూడా పొరపాట్లు చేయవచ్చు. మార్కండేయుడు తపస్సు చేసుకుంటున్న సమయంలో అతని ఆయుర్ధాయం అయిపోవడంతో యమధర్మరాజు వచ్చిన పాశం వేసి ప్రాణాన్ని లాక్కుంటున్న సమయంలో పరమేశ్వరుడు ప్రత్యక్షమై, యముడిని చంపి, మార్కండేయుడిని రక్షించి, కల్పతరువుని చేస్తాడు. చివరకు దేవతల కోరిక మేరకు యముడిని బ్రతికిస్తాడు. అప్పుడు యముడు అడుగుతాడు. స్వామీ మీరు పదహారు సంవత్సరాల ఆయుర్ధాయం ఇచ్చాడు. ఆయుర్ధాయం తీరిన వాడిని చంపాలి కాబట్టి నేను నా ధర్మాన్ని నిర్వర్తించాను. నా ధర్మాన్ని నేను నిర్వర్తించడం కూడా తప్పేనా ? నన్ను ఎందుకిలా శిక్షించారు ? అని చాలా బాధపడ్డాడు. పరమేశ్వరుడు చెప్పాడు పదహారు సంవత్సరాల ఆయుర్ధాయం ఇచ్చాను, అది ఏ ప్రామాణికం మీద ఇచ్చానో నీకు తెలుసా ? కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం, ఈ నాలుగు యుగాలు కలిస్తే కైలాసంలో ఒక నిమిషం అవుతుంది. ఆ ప్రామాణికంతో నేను పదహారు సంవత్సరాల ఆయుర్ధాయం మార్కాండేయుడికి ఇచ్చాను. విషయం తెలుసుకోకుండా నువ్వు చంపడం తప్పు కాదా ? అన్నాడు. అంటే శివలీలలు కానీ పరమేశ్వరుని సంకల్పం కానీ పరమేశ్వరుడి ఆలోచనావిధానం కానీ ఎవరికీ తెలియదు చివరకు అమ్మవారికి కూడా తెలియదు.



# గజగజలాడిస్తున్న కుజ దోషం

పూర్వము బాల్య వివాహాలు జరిగే కాలంలో ప్రధానంగా కుజ దోషాన్ని చూసేవారు. వధువు చిన్నదిగాను, వరుడు వయస్సు పైబడిన వాడైన సందర్భములో వివాహ విషయాలలో ఈ సాంప్రదాయము ప్రధామైన అంశముగా ఉండేది. వధూవరుల జాతకాలలో కుజదోషం ఉన్న యెడల సరిపోవునని వారిలో ఒక్కరికే కుజ దోషం ఉన్న యెడల ఆ సంబంధం పనికిరాదని వర్జించేవారు. బాలారిష్ట దోషాలకు సంబంధించి ఈ కుజదోషాన్ని ప్రధాన ప్రస్తావనా అంశముగా పరిశీలించాలి. ఈ కుజదోషం అంతవరకే పరిమితము. కొన్ని లగ్నలకు అసలు కుజదోషం లేదు. 13 సం॥రాలలోపు వయస్సు గలిగిన వధూవరులకు వివాహం చేయు సమయంలో మాత్రమే ఈ కుజదోషాన్ని వైవాహిక సంబంధమైన విషయాల్లో ఈ గ్రహదోషాన్ని పరిశీలించాలి. 13 సం॥లు వయస్సు దాటిన తర్వాత చేసే వివాహాలకు ఈ కుజదోషానికి సంబంధం లేదు. ఆడపిల్లలకు 7 సం॥రాలు లేదా 8 సం॥రాల వయస్సులో పెళ్ళి చేసే ముందు ఈ దోషాన్ని చూస్తారు. వరుడు కూడా దాదాపు అంతే వయస్సు కలిగినవాడై భార్యాభర్తల జాతకంలో కుజమహర్దశ వస్తే అప్పుడు ఈ కుజదోషం ప్రభావం ఉంటుంది. కుజదోషాన్ని శల్య పరీక్ష చేసి చిన్న వధువును వృద్ధవరునికి ఇచ్చి పెండ్లి చేసిన సందర్భములో ఆ పెళ్ళిళ్ళు, కాపురాలు ఎంత వరకు సక్రమంగా సాగాయి. అమ్మాయి కాపురానికి రాకుండానే వరుడు కాటికి వెళ్ళిన సందర్భాలు అనేకం. ప్రకృతి విరుద్ధమైన పనులు చేసి ఆ లోపమును కుజదోషంగా వర్ణించి చేతులు దులుపుకోవడం సమంజసము కాదు. వృద్ధ వరుడి జాతకంలో కుజదోషం సంగతి ప్రక్కనుంచి, అసలు ఆయుర్దాయము వున్నదా లేదా అని పరిశీలించాలి గదా. జాతక చక్రంలో ముందు పరిశీలించవలసిన అంశం ఇదేనని మహర్షులు ముక్తకంఠంతో చెప్పినారు.

జాతకమందు ఆయుర్దాయమున్నదా ఇతర యోగా యోగముల విచారణ. ఆసలు ఆయుర్దాయములేని వరుడి జాతకంలో ఆ విషయాన్ని పరిశీలించక కుజ దోషాన్ని మాత్రం పరిశీలించి పెళ్ళికి సిద్ధం చేయడం పొరపాటు – శాస్త్రాన్ని ఎవ్వరు తప్పుబట్ట నవసరం లేదు. దేశ కాలమాన పరిస్థితులను, రాజశాసనాల్ని చట్టనిబద్ధతను అనుసరించి, పద్ధతలు సవరించాలి. రాజాజ్ఞకు, ప్రభుత్వ ఆదేశాలకు బద్ధులై ఉండాలని శాస్త్రాలలో చెప్పడం జరితీంది. జాతకమందు తురంగ యోగం ఉన్నదని "గుర్రం మీద రోడ్డుపైన స్వారీ చేస్తుంటే జనం నవ్వుతారు. అది యోగం ఎట్లా అవుతుంది కాదు. ఆ విధమైన తురంగ యోగం గలిగిన జాతకానికి స్కూటర్లు, మోటారు సైకిళ్ళు వస్తాయని చెప్పాలి. గుర్రాలేసుకొని తిరగమని చెప్పకూడదు. బాల్య వివాహాలలో ప్రధాన అంశము అయిన ఈ కుజదోషం సంగతి శాస్త్రబద్ధంగా విశ్లేషించే ముందు ఒక విషయాన్ని పరిశీలిద్దాం. ఈ రోజుల్లో 13 ఏళ్ళ అమ్మాయికి 16 ఏళ్ళ వానితో పెళ్ళి జరిపించడానికి కుజ దోషం సరిపోయినా చట్టం ఒప్పుకోదు. దేశ కాలమాన పరిస్థితులు న్యాయనిబద్ధత ఇందుకు అంగీకరించదు. బాల్య వివాహాలు చేసిన వారిని, అందుకు ప్రోత్సహించిన వారిని కుజుడు సరిపోయాడని చెప్పిన సిద్ధాంతితో సహా చట్టం జైల్లో పెడుతుంది. చట్టాన్ని పాటించడం, గౌరవించడం తప్పనిసరి. ఇది దేశ నిబద్ధతను అనుసరించి బాల్యవివాహాలు చేయరాదు. గనుక ఆ వివాహాలకు సంబంధించినంతవరకు కుజదోషం ప్రస్తావన అవసరము. ఇక శాస్త్ర నిబద్ధతను అనుసరించి కుజదోషం కృత యుగంలో 16 ఏళ్ళు, త్రేతాయుగంలో 15 ఏళ్ళు, ద్వాపర యుగంలో 14 ఏళ్ళు, కలి యుగంలో 13 ఏళ్ళ వరకే పరిమితము. శిశువులకు హానీ చేసే సమస్త మాతృకలకు అధి దేవత అయిన కుజుడు ఆయా నిర్దేశిత సంవత్సరముల వరకే తన దోష సంబంధమైన ఫలితాలకు కారకుడు (అంగారకుడు) ఈ రోజుల్లో కొంతమంది సిద్ధాంతులు ప్రతి దోషాన్ని కుజుడికి ఆపాదించి పెళ్ళి కాని ఆడపిల్లల జీవితాలతో ఇష్టంవచ్చినట్లు చెలగాటం ఆడుతున్నారు. ఎన్నోసార్లు కుదిరిన మంచి సంబంధాలు కుజదోషాన్ని ఆపాదించి సిద్ధాంతులు చెడగొట్టిన సందర్భాలు అనేకం. ఈ కుజదోషం పాపమా అని ఆడపిల్లల తల్లిదండ్రులు, కొన్ని సందర్భాలలో మగపిల్లల తల్లిదండ్రులు విలపించి బాధపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇది కుజ దోషం వల్ల వచ్చిన కష్టమా, జ్యోతిష్య సిద్ధాంతం వల్ల కలిగిన కష్టమా అని పరిపరి విధాలుగా లబోదిబోమని మొత్తుకుంటున్న పెళ్ళి కాని ఆడపిల్లలను వారి తల్లిదండ్రులను చూస్తున్నాము. అలాగని విధి బలీయమైన. నిజం నిష్ఠూరనమైనది. ధర్మం కఠినమైనది. ఎవరి తృప్తి కొరకో అబద్ధం చెప్పవలసిన అగత్యం శాస్త్రజ్ఞుడికి లేదు.

వాస్తవాన్ని చెబితే ఫరవాలేదు వచ్చిన చిక్కల్లా వాస్తవాన్ని వేరుపరిచి ప్రతిదానికీ కుజదోషాన్ని ఆపాదించి గజగజలాడించడం సభ్యత కాదు. ఇది శాస్త్ర సమ్మతము కాదు, కొన్ని లగ్నాలకు అసలు కుజదోషం లేదు. ఈ విషయాన్ని విస్మరించి అన్నీ లగ్నాలకు కుజదోషం ఉందని చెప్పడం అశాస్త్రీయం– జాతకాలు చెప్పేటప్పుడు శాస్త్ర సంబంధమైన నిబద్ధత. ప్రమాణికను అనుసరించాలి. తన పరిజ్ఞానాన్ని జోడించి ఫలితం తేల్చి చెప్పాలి. 80 ఏళ్ళ వృద్ధురాలు, 82 ఏళ్ళ వయస్సున్న తన భర్త చనిపోవడానికి కారణం కుజదోషమని భావించి ఏడుస్తుంటే అది కుజదోషమని నిర్ధారించాలా, భర్త జాతకంలో ఆయు:ప్రమాణం తరిగిపోయి కాలధర్మం చెందాడని చెప్పాలా. 45 ఏళ్ళు వచ్చేదాకా పెళ్ళి చేసుకోని ఓ పెద్దమనిషి సంబంధాలు చూస్తున్నాడు. ఆడపిల్లల జాతకమందు కుజదోషం ఉందేమోనని పరిశీలన కొరకు జ్యోతిష్యుల వెంటపడ్డారు. ఇది శాస్త్ర సమ్మతమా. 40 ఏళ్ళకి గాను ఓ అమ్మాయికి పెళ్ళి సంబంధం కుదిరితే వరుడి జాతకంలో కుజదోషం ఉందని ఆ అమ్మాయి తండ్రి ఆ సంబంధం వద్దు పొమ్మన్నాడు. ఆ వయస్సులో జరిగే వివాహాలకు కుజుడికి సంబంధం లేదు. అప్పటిదాకా పెళ్ళి కాకపోవడానికి ఇతర గ్రహ సంబంధమైన దోషాన్ని పరిశీలించక తన పరిజ్ఞానాన్ని పరిశీలనను శాస్త్ర విజ్ఞానాన్ని సంబంధం లేని కుజునికి అంటగట్టి సంబంధాలు చెడగొడుతున్నారు. ఇది జ్యోతిష్యశాస్త్ర ఉనికికే మాయని మచ్చగా ఈ కుజదోషం తయారైంది. పిల్లలు పుట్టకపోవడానికి, భార్య లేచి పోవడానికి, భర్త తాగడానికి కూడా కుజదోషమే కారణమంటున్నారు. కొంతమంది మరి కాస్త కుజదోషం పూసుకొని రెండో పెళ్ళికి, మూడో పెళ్ళికి కూడా కుజదోషాలు పరిశీలిస్తూ జ్యోతిష్య శాస్త్రాన్ని చెండాడుతున్నారు. ఈ విషయంలో ఆడపిల్లల తల్లిదండ్రులు కూడా కొందరు తక్కువగా ప్రవర్తించడం లేదు. పునర్వివాహాలకు కూడా కుజదోషం చూస్తూనే ఉన్నారు. అంతకు ముందు జరిగిన దుష్ఫలితాలకు కుజునికి ఏమైనా సంబంధం ఉందా అనే సంగతిని మాత్రం విస్మరించుచున్నారు. జాతకమందు కాల సర్పదోషము ఉండిన యెడల వివాహ సంబంధమైన చిక్కులు, సంతాన సంబంధమైన అరిష్టాలు, భర్తృ వియోగాదులు సంభవిస్తాయి. ఈ కాలసర్పదోషం 16

రకాలు కలవు. సవ్యకాల సర్పదోషము, అపసవ్యకాల సర్పదోషము, రాహు కేతువుల మధ్య గ్రహములు ఉండడమే కాల సర్పదోషము. ఈ దోషం వంశానుగతమైనది. వైవాహిక సంబంధమైన దోషములు స్త్రీ జాతకమందు ఉన్నప్పటికీ వాటిని ఖచ్చితంగా నిశ్చయ ఫలితాలుగా చెప్పరాదు. రజస్వలా సమయాన్ని బట్టి, అట్టి దుర్యోగమును పున:పరిశీలించి నిర్ధారణ చేయాలి. రజస్వల సమయం మంచిదయిన దుర్యోగములు భంగమగును. ఇది వైవాహిక, సంతాన యోగములకు మాత్రమే పరిమితము కనుక. ప్రతి విషయానికి కుజ దోషాన్ని ఆపాదించడం వల్ల వాస్తవంలో ఫలితాలు సరితూగటంలేదు. కుజ దోషం గురించి అనేక అపోహలు ఉన్నవి లేనివి కల్పించుకొని, అన్వయించుకొని బాధపడటం జ్యోతిష్య శాస్త్ర సమ్మతం కాదు. 13వ సం॥ వరకు మాత్రమే ఈ కుజదోషం పరిమితం, ఇంద్రుని కోరికను మన్నించి కుమారుడు (స్కందుడు) సర్వదేవతా సైన్యాలకు అధిపతిగా అభిషిక్తుడయ్యాడు. దేవసేనానని అయిన స్కందుడు మహోజ్జ్వల కాంతివంతమైన సువర్ణ మణిమయ రత్న సింహాసనము అలంకరించి శిరస్సుపై ఉజ్జ్వలమైన శ్వేత వర్ణఛత్రము, మేరుపర్వత శిఖరముపై వెలుగొందు పూర్ణచంద్ర బింబమును పోలియున్నది. తత్ సమయమున సర్వదేవతల జయ ధ్వాజయనములతో, సిద్ధ, సాధ్య, గంధర్వులు, భక్తి పారవశ్యమున సేవించుచుండగా భక్తవశంకరుడైన మహాదేవుడు, పార్వతి సమేతముగా అచ్చటికి వేంచేసి పుత్ర ప్రేమ అతిశయించగా, కన్నులారా ప్రియపుత్రుడైన కుమారుని వైభవాన్ని చూసి, ఆనందపరవశుడై మహాదేవుడు, మహాసేనానిని (కుమారస్వామిని) కౌగిలించుకొని, సహస్ర శరశ్చంద్ర కాంతి వైభవోపేతమైన కుమారుని ముఖమును పలుమార్లు చూసి, ముద్దాడి విశ్వకర్మచే నిర్మించబడిన బంగారు కుసుమ మాలను కుమారస్వామి మెడలో అలంకరింపజేసెను. కుమారస్వామికి, స్కందుడని, కార్తికేయుడని నామములు కలవు, ఇంద్రుని సూచన మేరకు బ్రహ్మదేవుని ఆజ్ఞను అనుసరించి కుమారస్వామి, దేవసేన అను కన్యా రత్నమును వివాహము చేసుకొనినాడు. నిర్మల విధివిధుడైన అయిన బృహస్పతి మంత్రములను పఠించుచుండగా, మంగళ వాద్యములు కిన్నెరకింపురుషుల నాద స్వరములు మ్రోగుచుండగా అప్సరసలు నర్తనములు చేసిరి. కల్ప వృక్షము నుండి కుసుమ వర్షములు స్కందునిపై కురిసెను. మందస్మిత మందారనవింగుడై కుమారస్వామి దేవసేనపాణిని గ్రహించెను. కుమారస్వామి దేవసేన వివాహమైన దినము "షష్ఠి" దినములలో షష్టి ప్రసిద్ధి గాంచినది. దీనినే సుబ్రహ్మణ్య షష్ఠి అంటారు. మహనీయమైన దినముగా ప్రసిద్ధి కెక్కినది. దేవసేనసమేత కుమారస్వామిని స్తోత్రములతో, దేవతాగణములు స్తుతించుచుండగా ఆ సమయమున సప్త మాతృకలు కుమారుని ముందు నిలిచి వరములు ప్రసాదించమని అర్థించెను. సప్త మాతృకలు కుమారుని కోరిన వరములు రెండు.

1. ఇంతకు ముందున్న మాతృకల కంటే మమ్ములను ఎక్కువగా చేయుము. ముల్లోకములకు మాతలుగా నొనర్చుము. జనులు మమ్ములను ఎక్కువ భక్తితో కొలుచునట్లుగా వరమిమ్ము. ఇందులకు కుమారస్వామి అంగీకరించక పూర్వమున్న వారి ఆధిక్యతమును తగ్గించుట న్యాయ సమ్మతముకాదని తెల్పి-రెండవ వరము కోరుకొనమని ప్రసాదించెను.

2. మేము ఈ లోకమునందరి పిల్లలకు పీడన కలిగించు అధికారమును నీ అనుగ్రహమున వెలుగొందునట్లు వరము ప్రసాదింపుము. ఇందులకు కుమారస్వామి మిక్కిలి వ్యధ చెంది పిల్లలను పీడించడం న్యాయమా, మీకిదేమి కోరిక. అయినా వరమిచ్చితిని. పిల్లలను పీడించుట న్యాయము కాదు. మిమ్ములను సేవంచిన, శరణు చొచ్చిన వారి పిల్లలను దయతో కాపాడుడు. వారికి శుభంబులు ప్రసాదింపుము. ఏ తల్లిగన్న బిడ్డలనూ మీరు ఎల్లకాలమూ బాధించజాలరు. 16 సం॥రాల వయస్సు వచ్చిన తదుపరి మీ ప్రభావం ఉండదు అని షరతు విధించి వరం ప్రసాదించాడు. యుగధర్మాన్ని బట్టి కలియుగంలో 13 ఏళ్ళ వరకే బాల బాలికలపై సప్త మాతృకలకు, బాలగ్రహము ప్రభావము ఉంటుంది. వీరికి రక్షకుడిగా, పాలకుడిగా, కుమారస్వామి బంగారువన్నె గల అంగారకుడను బాలుని తన అంశతో సృష్టించి సప్తమాతృకలకు అధిదేవతగా నియమించినాడు. ఆ అంగారకుడే కుజుడు, గర్భస్త శిశువుల, వేదనకు, బాలబాలికల బాలరిష్ట దోషములకు, చిన్నతనంలో వచ్చే, వివిధ అరిష్టాలకు ఆధిపత్యం వహిస్తున్నారు. కుజునకు "స్కందాపస్మారక" గ్రహమని మరో పేరు గలదు. సప్త మాతృకలలో వీరు కూడా కూడియుండి, గర్భపీడనము, శిశువేదనము చేయుచున్నారు.

| | | |
|---|---|---|
| వినతి | – | పక్షి సంతతి |
| దితి | – | దైత్యమాత |
| సురభి | – | గోమాత |
| సురమయి | – | శునక మాత |
| కరంజ | – | వృక్షమాత |
| కద్రువ | – | సర్పమాత |

వీరు ప్రజలవల్ల సమర్పించబడిన, బలి, మంత్ర, ఉపహార, దాన, తర్పణాలలో తృప్తి చెందిన, బాలురను అన్ని విధములుగ రక్షించెదను. ఏమైనను వీరి నియంత్రణా కాల పరిధి కలియుగంలో 13 సం॥రాలు మాత్రమే. స్కాందపురాణ ప్రమాణాన్ని గ్రహించి కుజదోషంపై అపోహలు గోరంతలు కొండంతలుగా భావించవద్దని మనవి.

**- ములుగు సిద్ధాంతి**

## శ్వేతార్క గణపతి - కుడివైపు, ఎడమవైపు

కుడివైపు తొండముతో వినాయకుడిని ఎక్కువగా దేవాలయాలలో ఉంచుతారు. కుడివైపు తొండము గల



వినాయకుడిని ఆగమము ప్రకారము మాత్రమే పూజించాలి. ఈ పూజా విధానములో పొరపాట్లు జరగకూడదని దేవాలయాలలో అయిన విధివిధానముగా పూజాధికాలు జరుగుతాయని ఎక్కువగా దేవాలయాలకు మాత్రమే పరిమితమని పెద్దల సూచన. ఈ వినాయకుని సిద్ధి వినాయకుడు అని కూడా అంటారు. సమంత్రకముగా పూజిస్తే ఈ వినాయక స్వరూపము ఇచ్చే ఫలితాలు చాలా త్వరితగతిగా ఉంటాయి.

ఎడమవైపు తొండముతో వినాయకుడిని ఎక్కువగా గృహములలో పూజింపదగినదిగా చెప్తారు. ఈ స్వరూపము గల స్వామివారు చంద్రునికి సంబంధించిన స్వరూపముగా చెప్తారు. ఈ స్వరూపమును పూజించిన మనఃశాంతి, శక్తి, పోషణకు సంబంధించిన సమస్యలు తరుముకు పోతాయని పెద్దల విశ్వాసము.

www.mulugu.com చూడండి. ములుగు సిద్ధాంతిగారి అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి : 84669 32225, 84669 32224, 84669 32223, 90141 26121

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## అష్టమూలికా తైలం

అష్టమూలికా తైలము దీపారాధనకు ఉపయోగించు తైలము. ఈ తైలము దీపారాధనకు శ్రేష్ఠమైనది. లక్ష్మీతామర గింజలు, కస్తూరి బెండ, శివ మారేడు, విష్ణు మారేడు, లక్ష్మీ మారేడు మొదలగు పవిత్ర సుగంధ వృక్షముల నుండి తైలము తీసి దీర్ఘాయువు మూలికలతో సమ్మేళనము చేయడం ద్వారా ఈ అష్టమూలికా తైలమును తయారు చేస్తారు. ఈ తైలాన్ని తయారు చేయడానికి మంచి రోజు, తిథి, నక్షత్రము, వారం, యోగం చూసి ఈ తైలాన్ని మిశ్రితం చేయడం జరుగుతుంది. సర్వదేవతా ప్రీతికరమైన ఈ పవిత్ర తైలము నిత్య దీపారాధనకు అత్యంత శ్రేష్ఠమైనది. అష్టమూలికా తైలముతో దీపారాధన చేసి అష్టైశ్వర్యములతో, ఆయురారోగ్యములతో వర్ధిల్లుదురుగాక. ఈ తైలము కాంతి ప్రత్యేకత కలిగి ఉంటుంది. రేడియేషన్ నుండి రక్షణ కలిగిస్తుంది. ఇది యాంటీరేడియేషన్.

## సర్వదోష నివారణా చూర్ణము

సర్వదోష నివారణా చూర్ణముతో స్నానము చేస్తే సర్వదోషాలు నివృత్తి అవుతాయి. జాతకంలో ఉన్న సర్వదోషాలేగాక అనువంశికంగా వస్తున్న సర్పదోషాలు పోతాయి. 1.అనంత కాలసర్పదోషం 2. గుళికా కాలసర్పదోషం 3.వాసుకి కాలసర్పదోషం 4. శంఖపాల కాలసర్పదోషం 5.పద్మ కాలసర్పదోషం 6.మహాపద్మ కాలసర్పదోషం 7.తక్షక కాలసర్పదోషం 8. కర్కోటక కాలసర్పదోషం 9. ఘటక కాలసర్పదోషం 10. విషధార కాలసర్పదోషం 11. శేష నాగ కాలసర్పదోషం మొదలగు సర్పదోషాలు పోతాయి. స్నానం చేసే నీళ్ళలో రెండు స్పూన్ల చూర్ణాన్ని వేసుకుని స్నానం చేయాలి. ఈ చూర్ణముతో స్నానము చేయడం వలన చాలా శుభప్రదం. తలస్నానం చేయరాదు.

## శ్రీ లక్ష్మీ చందనం

లక్ష్మీప్రదమైన ముఖానికి, ఐశ్వర్యప్రాప్తికి, వృత్తి ఉద్యోగాలలో, కలుసుబాటుకు, వివాహప్రాప్తికి, సంతానప్రాప్తికి ఈ లక్ష్మీ చందనం ధరించడం వల్ల మేలు జరుగుతుంది. ముఖ్యంగా ఈ చందనం దారిద్ర్యాన్ని చేరనీయదు. మహాలక్ష్మీ దేవికి ఇష్టమైన మూలికలతో, పుష్పాలతో ఈ శ్రీలక్ష్మీ చందనం రూపొందించడం జరుగుతుంది. లక్ష్మీప్రదమయిన ఈ చందనాన్ని ధరించండి. మేలు జరుగుతుంది.

## జువ్వాది

ఇది సుగంధ ద్రవ్యము. జువ్వాది వాసన చాలా బాగుంటుంది. పూజలలో ఉపయోగించదగినది. పసుపు, కుంకుమలతో జువ్వాదిని కలిపి పూజించవచ్చు. ఇది సర్వదేవతా ప్రీతికరమైనది. జువ్వాది పొడితో కూడా కుంకుమార్చన చేసినట్టుగా చేయవచ్చు. భగవంతుని అనుగ్రహము లభిస్తుంది. అమ్మవారిని ఈ జువ్వాదితో పూజిస్తే మంచి ఫలితాలు ఉంటాయి. అభిషేకంలో ఈ జువ్వాది పొడిని ఉపయోగించవచ్చు. శక్తి కలిగినవారు కస్తూరి, పునుగు, జువ్వాది వీటన్నింటితో దేవతార్చనము చేయవచ్చు.

జాతకాలు – జీవితాలు

## కేతుగ్రహ బలం

సీతారామయ్య అనే పెద్దమనిషి ఉండేవాడు. ఆయన కోటీశ్వరుడు, దానగుణం కలిగినవాడు. ఆయనకి కేతుమహర్దశ నడుస్తోంది. ఓ సారి సిద్ధాంతి గారి దగ్గరకు వచ్చారు. నాతో బాగా సన్నిహితంగా ఉండేవారు. ఆయన వయస్సు 80 సం॥రాలు. ఒకరోజు ముఖ్యమైన విషయం మాట్లాడాలని ఫోన్ చేశారు, రమ్మని చెప్పారు. ఆయన ఒకే ఒకమాట అడిగాడు. నా అంత్యకాలంలో నా జీవితం ఎలా ఉంటుంది సిద్ధాంతిగారు అన్నాడు. మీరు ఏ మాత్రం మొహమాటపడకుండా ఉన్న విషయం ఉన్నట్లు చెప్పండి అన్నాడు. బాగా సన్నిహితుడైన ఆయనకి నిజం చెప్పడానికి కొద్దిగా ఇబ్బందిపడ్డారు. శాస్త్ర ధర్మాన్ని అనుసరించి ప్రవర్తించాలి గనుక చెప్పేశారు. అంత్య కాలంలో మీ జీవితం ఏమీ బాగుండదు. వైద్య సౌకర్యం అందదు. మీకిష్టమైన వాళ్ళెవరూ మీ ప్రక్కన ఉండరు. అంత్యక్రియలు కూడా విధివిధానంగా జరగవు. మీ ఆత్మశాంతికి దశదానాలు చేసేవారు కరువవుతారు. పరిస్థితి ఇలా ఉంది, మీ జాగ్రత్తలు మీరు తీసుకోండి అని చెప్పారు. సీతారామయ్యగారు అనుకోకుండా మంచానపడ్డారు. సీతారామయ్యగారికి రెండు పెళ్ళిళ్ళు. మొదటి భార్య జయమ్మగారికి రమణ, శేఖర్ అనే ఇద్దరు మగపిల్లలు. రెండవ భార్య జానకీ దేవికి శ్రీలక్ష్మి, వాసు అనే ఇద్దరు పిల్లలు. సీతారామయ్యగారికి శ్రీలక్ష్మి అంటే చాలా ఇష్టం. రెండవ భార్యకు 15 కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తి వ్రాశాడు. శ్రీలక్ష్మి పేరుమీద 20కోట్లు, వాసు పేరు మీద 12 కోట్లు డబ్బులు డిపాజిట్ చేశాడు. పెద్ద భార్యకు గానీ, ఆమె పిల్లలకు గానీ ఏమీ ఆస్తి వ్రాయలేదు, ఏమీ ఇవ్వలేదు. ఈయన మంచాన పడితే పెద్ద భార్య జయమ్మ, ఆమె కుమారులు వైద్యం చేయించారు. డాక్టర్‌గారు ఇచ్చిన మందులు ఏవీ వాడకుండా టాబ్లెట్స్‌కి బదులు చాక్‌పీస్ ముక్కలు, చూయింగ్ గమ్ బిళ్ళలు, పిప్పర్‌మెంట్‌లు వేసేవాళ్ళు. నిద్రమాత్రలు ఎక్కువగా వేసి స్పృహ లేకుండా చేశారు. సన్నిహితులకు, బంధువులకు ఎవరికీ కూడా ఈయనకు అనారోగ్యం వచ్చినట్లు చెప్పలేదు. అప్పుడు నేను కూడా ఊళ్ళో లేను. రెండో భార్యతో వివాహం అనధికారమైనది. మొదటి భార్యతో వివాహం సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఆస్తి మొత్తం కూడా ఈయన స్వార్జితమే అయినా రెండవ భార్యకు ఈయన ఆస్తి వ్రాస్తేనే వస్తుంది. ఈయన రెండవ భార్యకు ఆస్తి వ్రాయకుండా చనిపోతే ఆస్తి మొత్తం మొదటి భార్యకు, ఆమె పిల్లలకు చెందుతుంది. రెండవ భార్యకు ఈయన అనారోగ్యం గురించి తెలిస్తే ఆస్తికోసం ఇంటిమీదకు వచ్చి పడుతుందేమో అనే భయంతో జయమ్మ, జయమ్మ పిల్లలు అంటే భార్య, ఇద్దరు పిల్లలు మూడవ కంటికి తెలియకుండా సీతారామయ్యను చంపాలని నిర్ణయించుకున్నారు. సీతారామయ్య గారికి అనారోగ్యం ఎక్కువ కావడంతో డాక్టర్ సెలైన్ పెట్టి, ఆక్సిజన్ పెట్టి, ఇద్దరు నర్సులను ఏర్పాటు చేశాడు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో సీతారామయ్యగారి ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. వీళ్ళకు సన్నిహితులైన వేరే డాక్టర్‌ని పిలిపించి చెప్పారు సీతారామయ్యగారు చనిపోయారని. డాక్టర్ గారు బాధపడి డెత్ సర్టిఫికెట్ ఇచ్చారు. ఆయనకు ఇవ్వాల్సిన డబ్బులు ఆయనకు ఇచ్చి శవాన్ని రెండు దుప్పట్లలో చుట్టి, అంబులెన్స్‌లో వేసి, స్మశానానికి బయలుదేరారు. అంతకుముందే కొడుకులిద్దరూ రమణ, శేఖర్ స్మశానంలో గొయ్యి తీయించారు. అంబులెన్స్‌లో ఉన్న సీతారామయ్యగారి

www.mulugu.com చూడండి. ములుగు సిద్ధాంతిగారి అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి : 84669 32225, 84669 32224, 84669 32223, 90141 26121

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శవాన్ని తీసుకువచ్చి గోతిలో పడేశారు. నర్సులు కూడా పక్కనే ఉన్నారు. ఆయనకు ఇంకా ప్రాణం పోలేదు. ఊ ఊ అంటూ మూలుగుతూనే ఉన్నాడు. కొడుకులు, భార్య ఏ మాత్రం దయ చూపకుండా మట్టి కప్పేసి, అప్పటికప్పుడు సమాధి కూడా కట్టించేశారు. ఇదంతా పూర్తయ్యేసరికి సాయంత్రం ఆరు అయ్యింది. ఆ స్మశాన కాటికాపరికి మారుమాట్లాడకుండగా యాభైవేలు చేతిలో పెట్టారు. ఇంటికి వెళ్ళి స్నానాలు, భోజనాలు చేసి బంధువులందరికీ, తెలిసినవాళ్ళకి ఫోన్‌లు చేసి చెప్పారు, కొంత మందికి టెలిగ్రామ్‌లు ఇచ్చారు. రెండవ భార్య, పిల్లలు వచ్చి స్మశానం దగ్గర లబోదిబోమని ఏడ్చారు. పదవ రోజున కొంతమంది ముఖ్యమైన బంధువులను, తెలిసినవాళ్ళను పిలిచారు. రెండవ భార్య, పిల్లలు కూడా వచ్చారు. దశదానాల కింద 116 రూపాయలు ఇచ్చారు. 150 కోట్ల రూపాయల ఆస్తి తీసుకుని, బతికి ఉన్న మనిషిని చంపి, కొనప్రాణం ఉండగానే సమాధి చేసి, చివరికి అంత్యక్రియల్లో కూడా దానధర్మాలు ఎన్నో చేసిన ఆ మహానుభావుడికి దశదిన కర్మను చేసేవారే కరువు కావడం, దశదానాలు ఇచ్చేవాళ్ళు కరువు కావడం అత్యంత ఆశ్చర్యకరం. అంత్యక్రియలను నియంత్రించే ఓ కేతుగ్రహాధిపా నీ సంకల్పాన్ని, నీ ఫలితాన్ని ఎవ్వరూ దాటలేరు– నిస్సంశయమైన నీ ఫలం– బలం–తిరుగులేనివి.

జాతకాలు – జీవితాలు

## దిక్కుమాలిన ప్రయాణాలు

1. గ్రహగతులు బాగాలేనప్పుడు ప్రయాణాలలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇలాంటి ఇబ్బందులు అరుదుగా సంభవిస్తుంటాయి. రమేష్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. పండగకి ఇంటికి వెళ్ళాలని ఇండియా చేరుకున్నాడు. శంషాబాద్ విమానాశ్రయంలో విమానం దిగాడు. అక్కడి నుండి వాళ్ళ ఊరు వెళ్ళడానికి ట్యాక్సీలు లేవు. రైళ్ళలో టిక్కెట్లు లేవు. పండగ సీజన్ కావడంతో బస్సులు కూడా కిటకిటలాడుతున్నాయి. గరుడ అనే ప్రైవేట్ బస్సులో వాళ్ళ ఊరు అమలాపురం బయలుదేరాడు. తాడేపల్లి గూడెం వరకు ప్రయాణం బాగానే జరిగింది. తాడెపల్లి గూడెంలో బస్సులోంచి పొగలు రావడంతో బస్సును ఆపారు. మంటలు రాకుండా నీళ్ళు కొట్టారు. ఇంకో బస్సు కోసం కబురు పెట్టారు. అరగంటలో ఇంకో బస్సు వచ్చింది. ప్రయాణీకులందరూ ఆ బస్సులోకి మారారు. ఒకటే హడావిడి, తొక్కిసలాట, సీటు కోసం ప్రయాణికుల వెంపర్లాట. ఈ నేపథ్యంలో ఎవరి సామాన్లు వారు సర్దుకుంటున్నారు. రమేష్ రెండు సూట్‌కేసులు, రెండు బ్యాగులు కలిగి ఉన్నాడు. రెండు సూట్‌కేసులు, రెండు బ్యాగులు తీసుకుని అష్టకష్టాలు పడి బస్సులో కూర్చున్నాడు. బ్యాగుల్ని పైనపెట్టి తన కాళ్ళ దగ్గర రెండు సూట్‌కేసులు పెట్టుకున్నాడు. బస్సు అమలాపురం వచ్చింది. అందరూ హడావిడిగా బస్సు దిగి వెళ్ళిపోయారు. రమేష్ కూడా ఇంటికి చేరుకున్నాడు. స్నానం చేసి టిఫిన్ తిని పడుకున్నాడు. **రమేష్ జాతకంలో ఏలినాటి శని నడుస్తోంది.** నిద్రలేచాక ఆ సూట్‌కేసులు, బ్యాగులు అన్నీ చూసుకున్నాడు. రెండు సూట్‌కేసులు భద్రంగా ఉన్నాయి. అందరికీ గిఫ్టులు ఇద్దామని ఒక బ్యాగు ఓపెన్ చేశాడు. అందులో అన్ని షర్టులు ఉన్నాయి. ఇంకో బ్యాగు ఓపెన్ చేశాడు, అందులో ఉతకని చీరలు, లంగాలు, టూత్‌బ్రష్, పేస్ట్, నెత్తికి రంగేసుకునే బాటిల్, పేకాట ముక్కలు, తాగి పారేసిన ఖాళీ మద్యం సీసాలు ఇవన్నీ కనబడ్డాయి. ఒక్కసారి షాక్‌కి గురయ్యాడు. అందులో ఉండాల్సిన డబ్బు, డాలర్స్, బంగారపు బిస్కెట్లు, ఖరీదైన నెక్లెసులు, విలువైన వాచీలు, పాస్‌పోర్ట్ అన్నీ పోయాయి. బ్యాగ్ మారిపోయిందని అందరికీ అర్థమైంది. విలువైన అన్నిరకాల వస్తువులు పోయి, చివరికి పనికిమాలిన గోచీగుడ్డలు మిగిలాయి. ఇది ఒకరకమైన దిక్కుమాలిన ప్రయాణం.

2. విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళడానికి కృష్ణమూర్తి బస్టాండ్‌కి వచ్చాడు. విజయవాడ బస్టాండ్‌కి ముందు హైదరాబాద్ ట్యాక్సీ, హైదరాబాద్ ట్యాక్సీ అని పిలుస్తున్నాడు ఒక డ్రైవర్. దగ్గరకు వెళ్ళాడు కృష్ణమూర్తి, ముందు సీటు ఒక్కటే ఖాళీ ఉందండి, ఐదు వందలు అవుతుంది. వెనుక ముగ్గురు కూర్చోని ఉన్నారు. సరేనని నాలుగు వందలకు బేరమాడి కృష్ణమూర్తి ట్యాక్సీలో హైదరాబాద్ బయలుదేరాడు. **కృష్ణమూర్తి జాతకంలో పంచమ స్థానంలో నీచబడినటువంటి రాహుదశ నడుస్తోంది.** ట్యాక్సీ వేగంగా వెళ్తుంది. మధ్యలో ఒక చోట టీ తాగారు. చిట్యాల సమీపంలోకి వచ్చారు. అక్కడ పోలీసులు ట్యాక్సీని ఆపారు, ట్యాక్సీ చెక్ చేశారు. ట్యాక్సీలో వెనుక కూర్చున్న ముగ్గురిని చెక్ చేశారు. ముగ్గురి దగ్గర రివాల్వర్స్ ఉన్నాయి. వాళ్ళ బ్యాగుల్లో రకరకాల సెల్‌ఫోన్స్, శతృదేశానికి చెందిన సాహిత్యం, పుస్తకాలు ఇవన్నీ దొరికాయి. నకిలీ కరెన్సీ కూడా రెండు కోట్ల వరకు దొరికింది. అప్పటికే పోలీసులు ఆ ప్రాంతమంతా రౌండప్ చేశారు. కృష్ణమూర్తి బ్యాగ్ కూడా చెక్‌చేశారు. చొక్కాలు, జేబులు చెక్ చేశారు. ఎక్కడా ఏమీ అనుమానస్పదమైన వస్తువులు కనబడలేదు. ఈ ముగ్గురికి నీకు సంబంధమేమిటీ అని పోలీసులు అడిగారు. వాళ్ళ ముగ్గురికి నాకు ఎలాంటి సంబంధం లేదు, నేను నాలుగు వందలు పెట్టి సీటు కొనుక్కోని హైదరాబాద్ వస్తున్నానని చెప్పాడు. ట్యాక్సీ డ్రైవర్ కూడా అదే చెప్పాడు. సరే అన్ని స్టేషన్‌లో తేల్చుకుందాము పద అని కృష్ణమూర్తికి కూడా సంకెళ్ళు వేసి, పోలీస్ లాకప్‌లో తోశారు. ఒకవారం పాటు కృష్ణమూర్తి ఎక్కడున్నాడో ఎవరికీ తెలియదు. పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. అప్పుడర్థమైంది విషయమంతా, కృష్ణమూర్తి తరఫున బంధువులు, అడ్వకేట్స్, డి.ఎస్.పి. గారిని కలిసి అతను చాలా మంచివాడని, కేవలం ట్యాక్సీలో ఎక్కడమే అతను తెలియక చేసిన తప్పని, టెర్రరిస్టు ముఠాలతో ఎలాంటి సంబంధం లేదు, చాలా సౌమ్యుడని హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడని, అతడిని వదిలిపెట్టమని, బ్రతిమిలాడారు. ఆ డి.ఎస్.పి. చాలా మంచివాడు. వీళ్ళు చెప్పిన విషయాలన్నీ ఎంక్వైరీ చేయించాడు. అతను అమాయకుడని నిర్ధారణ అయ్యింది. ఎస్.పి. గారితో మాట్లాడి విషయమంతా చెప్పాడు ఆ కృష్ణమూర్తికి ఈ కేసుకు ఎలాంటి సంబంధం లేదని. సరే అయితే అతడిని వదిలేసెయ్ అని చెప్పారు ఎస్.పి గారు. డి.ఎస్.పి. గారి ఆదేశాల మేరకు కృష్ణమూర్తిని విడుదల చేశారు. దీనినే ప్రయాణాలలో నిష్టదరిద్రం అంటారు. ఆ పోలీసులు కొట్టిన దెబ్బల నుండి కోలుకోవడానికి కృష్ణమూర్తికి మూడు నెలల సమయం పట్టింది.



**ముఖ్యవిషయం :- పాశుపతహోమాలు చేసేటప్పుడు తప్పనిసరిగా లింగతోభద్రమండలి కూటమి వేయాలి.**

www.mulugu.com చూడండి. ములుగు సిద్ధాంతిగారి అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి : 84669 32225, 84669 32224, 84669 32223, 90141 26121

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

3. ఆనంద్‌కుమార్ హైదరాబాద్ నుండి ముంబాయికి బస్సులో బయలుదేరాడు. రైలులో టిక్కెట్లు దొరక లేదు. ఈ ఆనంద్ కుమార్ **జాతకంలో కుజుడు నీచ స్థితిలో ఉన్నాడు, అదే దశ నడుస్తోంది.** దానికి తోడు **ఏలినవాటి శని కూడా జాతకంలో నడుస్తుంది.** హైదరాబాద్ నుండి ముంబాయికి బస్సు బయలుదేరుతున్న సమయంలో ఒక మిలటరి డ్రెస్సులో ఉన్నటువంటి ఓ పెద్దమనిషి ఆనంద్‌కుమార్ ముందర రెండు సూట్‌కేసులు పెట్టి, కాస్త చూస్తూ ఉండండి లగేజ్ తెచ్చుకుంటాను అన్నాడు. సరే వెళ్ళి తెచ్చుకోండి అన్నాడు ఆనంద్ కుమార్. బస్సు బయలుదేరే సమయమైనా ఆ పెద్దమనిషి రాలేదు. బస్సు బయలుదేరింది. మధ్యలో ఎక్కడైనా జాయిన్ అవుతాడేమో అని అనుకున్నాడు ఆనంద్ కుమార్. ముంబాయి అవుటర్‌లిమిట్స్ వరకు బస్సు వెళ్ళింది. అక్కడ పోలీస్ టీమ్ బస్సును చెక్ చేసింది. ఆనంద్ కుమార్ దగ్గర ఉన్న రెండు సూట్‌కేసులు చూసి ఈ సూట్‌కేసులు ఎవరివి అని అడిగారు పోలీసులు. నాకు తెలియదండీ ఎవరో మిలటరీ ఆఫీసర్ పెట్టి వెళ్ళాడు హైదరాబాద్‌లో, వీటిని చూస్తుండండి వేరే బ్యాగులు తెచ్చుకుంటాను అని చెప్పి వెళ్ళాడు ఇంతవరకు రాలేదు. ఇవన్నీ అనవసరం ఆ సూట్‌కేసులు మీవేనా ? కావా ? అని అడిగారు. నావి కావు అని చెప్పాడు ఆనంద్ కుమార్. అయితే నీ దగ్గర ఎందుకు పెట్టుకున్నావు. చెప్పాను కదా ఎవరో పెద్దమనిషి వచ్చి పెట్టి వెళ్ళాడని. పైగా అతను మిలటరీ డ్రెస్సులో కూడా ఉన్నాడు. నేను ఆ సూట్‌కేసులను కనీసం చేతితో కూడా తాకలేదు, నాకేమి సంబంధం అన్నాడు ఆనంద్ కుమార్. సంబంధం ఉందో లేదో ఇప్పుడే తేలుస్తామని పోలీసులు ఆ సూట్‌కేసులను ఓపెన్ చేశారు. రెండు సూట్‌కేసుల నిండా డ్రగ్స్ ఉన్నాయి. అవి అత్యంత ఖరీదైనవి. ఆనంద్ కుమార్‌ని అరెస్ట్ చేసి డ్రగ్స్ రవాణా చేస్తున్నాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ఆనంద్ కుమార్ తరుపున లాయరు ఎంత గట్టిగా వాదించినా జడ్జీగారు వినిపించుకోలేదు. ఒక సంవత్సరం కఠినకారాగార శిక్ష విధించారు. "నిష్ట దరిద్ర ప్రయాణాలలో ఇదో రకం".

4. అది 1985వ సంవత్సరం. వనస్థలిపురం బాగా అభివృద్ధి చెందుతున్న సమయం. వనస్థలిపురం నుండి హైదరాబాద్ రావడానికి, హైదరాబాద్ నుండి వనస్థలిపురానికి బస్సులు తక్కువగా ఉండేవి. అందుచేత అక్కడ విచిత్రమైన మంచి వాతావరణం ఏర్పడింది. వనస్థలిపురం నుండి ఎవరైన మోటారు బైక్ మీద వెళ్తుంటే, చేయి చూపించి లిఫ్ట్ అడిగితే లిఫ్ట్ ఇచ్చేవాళ్ళు. హైదరాబాద్ నుండి వనస్థలిపురం వెళ్తుంటే ఎల్.బి.నగర్ చౌరస్తా దగ్గర కానీ, మరెక్కడైనా కానీ లిఫ్ట్ అడిగితే బండిపైన ఎక్కించుకుని తీసుకువెళ్ళేవాళ్ళు. మోటారు సైకిళ్ళ మీద వెళ్తున్నవాళ్ళు ఎవ్వరైననూ లిఫ్ట్ అడిగితే కాదనేవాళు ్ళ కాదు. వాళ్ళ పని కాస్త ఆలస్యమైనా తప్పకుండా లిఫ్ట్ ఇచ్చేవాళ్ళు. ఈ నేపథ్యంలో ఫణికుమార్ అనే అబ్బాయికి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. **అతని జాతకంలో గురుగ్రహం నీచబడి, కేతువుతో కలిసి ఉన్నాడు.** వనస్థలిపురం నుండి నడుచుకుంటూ వస్తున్నాడు ఫణికుమార్. ఏ వెహికిల్ రావడం లేదు, ఎవరిని లిఫ్ట్ అడిగే అవకాశం లేదు. ఓ పది నిమిషాల తర్వాత ఒకతను మోటారు బైక్ మీద వస్తున్నాడు. ఫణికుమార్ లిఫ్ట్ అని చేయి చూపించాడు. బండి ఆపాడు. ఏం కావాలి అని అడిగాడు, లిఫ్ట్ కావాలి అన్నాడు ఫణికుమార్. సరే ఎక్కు అన్నాడు. మోటారు సైకిల్ హైదరాబాద్ వైపు దౌడు తీస్తుంది. సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిసరాలకు రాగానే పోలీసులు మోటారు సైకిల్‌ని రౌండప్ చేశారు. ఈ మోటారు సైకిల్ నడుపుతున్నవాన్ని పట్టుకున్నారు. వెనుక కూర్చున్న ఫణికుమార్‌ని కూడా ఇద్దరు కానిస్టేబుల్స్ పట్టుకున్నారు. మోటార్ సైకిల్ చెక్ చేశారు, అందులో ఏమీ దొరకలేదు. మోటారు సైకిల్ నడుపుతున్నవాన్ని చెక్ చేశారు. వాడి దగ్గర రెండు రివాల్వర్‌లు, ఐదారు రకాల చిన్న డైరీలు, అతి భద్రంగా దాచుకున్న ఫోన్ నెంబర్లు ఉన్న డైరీ దొరికాయి. అతను ఉగ్రవాది అని వెంటనే తెలిసిపోయింది. అతని దగ్గర హైదరాబాద్ ప్లాన్ కూడా దొరికింది. పోలీసులు సంకెళ్ళు వేసి సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఫణికుమార్‌ని కూడా సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లోనే ఉంచారు. ఫణికుమార్‌ని ఈ వ్యక్తితో నీకు ఎలా పరిచయం అని అడిగారు పోలీసులు. నాకు ఎలాంటి పరిచయం లేదు, నేను లిఫ్ట్ అడిగాను, అతను లిఫ్ట్ ఇచ్చాడు, సరూర్‌నగర్ దగ్గర మీరు పట్టుకున్నారు. తను ఏ కాలేజీలో చదువుతున్నది, ఇంటి అడ్రస్సు, తండ్రి పేరు, ఉద్యోగం, అడ్రస్, తల్లి చేస్తున్న ఉద్యోగం అన్ని వివరాలు చెప్పాడు. పైగా వీళ్ళ పెద్దనాన్న దామోదర్ పోలీస్ అధికారి, ఆ విషయం కూడా చెప్పాడు. పోలీసులు అన్నీ రాసుకుని మూడు రోజులపాటు ఎంక్వైరీ చేసి, ఇతను నిర్దోషి అని తెలుసుకుని, ఈ తీవ్రవాదిని అడిగారు ఫణికుమార్ నీకు ఎలా పరిచయం అని, అతనెవరో నాకు తెలియదు, లిఫ్ట్ అడిగాడు ఇచ్చాను అంతే అని చెప్పాడు. అన్ని అనుమానాలు నివృత్తి కావడంతో ఫణికుమార్‌ని ఇంటికి వెళ్ళమని చెప్పారు పోలీసులు. నిర్దోషిగా విడుదలైనా మూడు రోజులపాటు నరకం చూడాల్సి వచ్చింది అని బాధపడ్డాడు ఫణికుమార్.




జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి
ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి గారి
ఆశ్రమంలో పాశుపత హోమాలు, యజ్ఞాలు, పారాయణలు,
నవగ్రహ జపాలు, గ్రహశాంతులు, బాలారిష్ట శాంతులు
నిర్వహించబడును. సిద్ధాంతి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి.
సమస్యలు ఉన్నవారు జాతకాలతో సంప్రదించండి.
సెల్ – 84669 32225, 84669 32224, 84669 32223



వివాహం చేసేటప్పుడు వధూవరుల జాతకం పరిశీలించడం చాలా అవసరం.
ఈ జాతకాలను అనుసరించే భార్యాభర్తల మధ్య అనుబంధ
ఆప్యాయతలు, సంతానప్రాప్తి ఇలాంటివన్ని జరుగుతాయి
వధూవరుల జాతకాలు పరిశీలించి ములుగు సిద్ధాంతి గారు
మీకు మంచి సలహాలు ఇవ్వగలరు.

జాతకాలు – జీవితాలు

## 12 రాశుల వారికి మద్యపానం - డ్రగ్స్ - గంజాయి

**శుక్రుడు ఇచ్చే మద్యపాన ఫలితాలు :** సురాపాన కారకో శుక్రః వీళ్ళు మద్యపానాన్ని ఆస్వాదిస్తారు. ఖరీదైనటువంటి విదేశీ మద్యాన్ని ఎక్కువగా సేవిస్తారు. ఒకవేళ విదేశీ మద్యం దొరకని పక్షంలో ఉన్నంతలో ఖరీదైన మద్యాన్ని తాగుతారు. వీళ్ళు దీనిని ఒక పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తారు. స్నానం చేసి, చక్కగా మంచి గుడ్డలు వేసుకుని ఖరీదైన ఫర్ఫ్యూమ్‌ని షర్ట్‌మీద చల్లుకుని, తల దువ్వుకుని ఒక సమయం ప్రకారం మద్యం సేవిస్తారు. మద్యం సేవించేటప్పుడు అందులో నంచుకొని తినటానికి కనీసం రెండు, మూడు రకాల పదార్థాలని ఉపయోగిస్తారు. వీళ్ళకి టైం పంక్చువాలిటీ చాలా ముఖ్యం. ఒక్క క్షణం అటూఇటూ కాకుండా ఎనిమిది గంటలకో, తొమ్మిది గంటలకో మద్యపానం వాళ్ళనుకున్న సమయానికి ప్రారంభించి, మద్యం తాగుతారు. వీళ్ళకి ఒక నియమం ఉంది. ఎవరైనా పార్టీకి పిలిస్తే రాను అని చెప్పరు. ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా మద్యపానం చేసేటప్పుడు అందరితో కలిసిపోతారు. తానొక పెద్ద స్థాయిలో ఉన్నానన్న విషయం మరిచిపోతారు. ఇష్టమైన వాళ్ళని, పార్టీలకు ఆహ్వానిస్తారు, గ్రాండ్ పార్టీ ఇస్తారు. స్త్రీలతో కలిసి మద్యపానం సేవించడం వీళ్ళకు చాలా ఇష్టమైన పని. మద్యపానం పూర్తి చేసి, చక్కగా భోజనం చేసి పడుకుంటారు. వాళ్ళు నిర్ణయించుకున్న కోటా ప్రకారమే తాగుతారు తప్ప ఒక్క పెగ్గు కూడా ఎక్కువ తాగరు. తాగేటప్పుడు సిగరెట్ దాదాపుగా కాల్చరు. రాజకీయాలు మాట్లాడరు, వివాదస్పద విషయాలు అస్సలు దగ్గరకే రానివ్వరు. ఉదయం లేవగానే అన్ని కార్యక్రమాలు సజావుగా చేసుకుంటూ వెళతారు. రాత్రి మద్యపానం చేసిన సంఘటన మరిచిపోతారు. ముఖవర్ఛస్సు గానీ, శరీరం గానీ మద్యపానం తాగినట్లుగా అనిపించదు. వీళ్లకింది ఉద్యోగులు ఎవరైనా తాగితే కఠినమైన చర్యలు తీసుకుంటారు. వీరికి విదేశీమద్యం బాటిల్స్ ప్రజెంటేషన్‌గా ఇచ్చి ఎంతపెద్ద పనైనా చేయించుకోవచ్చు. పదిలక్షలు లంచం పెట్టినా కానీ పని ఒక ఫారిన్ బాటిల్‌తో పూర్తవుతుంది. వృత్తిఉద్యోగాలకు ద్రోహం చేయరు. సంసారాన్ని నిర్లక్ష్యం చేయరు, అవినీతికి పాల్పడరు. వీళ్ళకి స్నేహితులు, సర్కిల్ చాలా ఎక్కువగా ఉంటుంది.

**కుజుడు ఇచ్చే మద్యపాన ఫలితాలు :-** వీళ్ళ మద్యపానం చాలా ఘోరంగా ఉంటుంది. పొద్దున్నే మొహం కూడా కడుక్కోకుండా మందు తాగటం ప్రారంభిస్తారు. వీళ్ళకి ఒక బ్రాండ్ అంటూ ఏమీ ఉండదు. స్కాచ్ దగ్గరి నుంచి చీప్ లిక్కర్ వరకు తాగుతారు. వీళ్ళకి ఖరీదైన మద్యమైనా, చౌకబారు మద్యమైనా తేడా ఉండదు. ఒకదానిని ఎక్కువగా, ఒకదానిని తక్కువగా చూడరు. మందుపడిందా లేదా అన్నదే వీళ్ళకు ముఖ్యం. వీళ్ళు గంటలు గంటలు తాగుతూనే ఉంటారు. కొన్ని సందర్భాలలో స్నానం కూడా చేయరు. భోజనం తింటే తింటారు లేకపోతే ఏదో టిఫిన్ తిని సరిపెట్టుకుంటారు. భోజనం చేయడానికి కూడా వీళ్ళకి బద్ధకం. ఆ కాసేపు మందు తాగడానికి వీలుండదు కదా అది వీళ్ళకున్న సమస్య. కల్లు, భంగు, నాటుసారాయి అన్నింటిని తాగుతారు. వీళ్ళకు రాత్రి–పగలు అనే తేడా లేనేలేదు. వీళ్ళు తాగి తాగి చచ్చిపోతారని అందరూ అనుకుంటారు. కానీ అదేమి విచిత్రమో అందరి కంటే వీళ్ళే ఆరోగ్యంగా ఉంటారు. తాగి ఉన్నప్పుడు ఎవరైనా ఫోన్ చేశారా ఇక వాడు చచ్చాడే. దేశంలో ఉన్న బండబూతులన్నీ తిడతారు.

**రాహువు ఇచ్చే మద్యపాన ఫలితాలు :-** వీళ్ళు తాగటం ఎక్కువగానే తాగుతారు. పార్టీలకు ఎవరినీ పిలవరు. తానొక్కడే కూర్చుండి తాగుతాడు. ఎవరైనా పార్టీకి పిలిస్తే తాగినంత తాగి అక్కడున్న ఒక బాటిల్ చేతబట్టుకుని పోతారు. వీళ్ళు ప్రధానంగా గంజాయిని బాగా ఇష్టపడతారు. గంజాయి లేనిది వీళ్ళకు రోజు గడవదు. డ్రగ్స్ వాడతారు. పబ్‌లకు, క్లబ్‌లకు వెళ్తారు. డ్రగ్స్ విపరీతంగా తీసుకుంటారు. ఆరోగ్యం సర్వనాశనం అవుతున్నా పట్టించుకోరు. వీళ్ళ సంపాదన మొత్తం డ్రగ్స్‌కే ఖర్చు పెడతారు. ఆ డ్రగ్స్‌లో కూడా అనేకరకాలైన వాటికి బానిసైపోతారు. చివరికి వీళ్ళకి డ్రగ్స్ కానీ ఇతరత్రా మత్తులు ఇచ్చే పదార్థాలు కానీ పనిచేయవు. పాముతో కాటు వేయించుకుంటారు (మత్తుకోసం). ఈ విధంగా జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటారు. భగవంతుడు కరుణిస్తే తప్ప వీళ్ళు ఆ ఉచ్చులో నుండి బయటకు రాలేరు, బతికి బట్టకట్టలేరు. డ్రగ్స్ కోసం అప్పులు చేస్తారు, ఆస్తులు అమ్ముతారు, దొంగతనాలు చేస్తారు, అవసరమైతే హత్య చేయడానికి కూడా వెనుకాడరు.

ఈ రకమైన యోగాలు కలగటానికి ఉపగ్రహాల ప్రభావం కూడా ఉంటుంది. ముఖ్యంగా ధూమ్రకేతు అనే ఉపగ్రహం ఈ రకమైన ఫలితాలను ఇస్తుంది.

జాతకాలు – జీవితాలు

## 12 రాశుల వారికి సూర్యగ్రహ ఫలితాలు (రవి)

అత్యున్నతమైన అధికారం ఇవ్వగలిగిన గ్రహం రవి. ఈ గ్రహం అనుకూలంగా అత్యున్నతమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి. అదేవిధంగా అవమానానికి, జైలుపాలు కావడానికి ఈ రవి గ్రహమే కారణమవుతుంది. అది 2009వ సంవత్సరం, రామారావు అనే ఓ జిల్లా ఆఫీసర్ ఉన్నారు. చాలా విలాసవంతమైన జీవితం ఆయనది. అత్యున్నతమైన అధికారి. ఇంట్లో నలుగురు పనివాళ్ళు. అబ్బాయికో కారు, అమ్మాయికో కారు, వాళ్ళ భార్యకో కారు, అతనికి ప్రభుత్వ వాహనము. మందిమార్భలం, డబ్బు, బంగారం, స్థిరాస్థులు, వెండి వాళ్ళ ఆస్తి అంతా ఇంతా అని చెప్పడానికి వీలులేదు. ఆయన అపాయింట్‌మెంట్ దొరకాలంటే నలుగురు పి.ఎ.లను కలవాలి. అతని సంతకంతో ఎంతోమందికి జీవితాలను ఇచ్చాడు ఆయన. అదేవిధంగా అనేకమంది జీవితాలను పాతాళానికి తొక్కాడు. మహానుభావుడు చాలామంచి వాడు. కానీ డబ్బులు లేకుండగా ఏ పనిచేయడు. వాళ్ళు బంధువులైనా సరే డబ్బులిచ్చే పనిచేయించుకోవాలి. అది ఆయన దగ్గర ఉన్న నియమం. ఆ రకమైన కోణంలో భూలోక ఇంద్రుడిగా వెలుగొందిపోతున్నాడు. అవినీతి అన్నిహద్దులు దాటిపోయింది, ఇదేమిటి అని అడిగే నాథుడు లేడు. ఆయన ఇల్లు కట్టుకున్న తర్వాత ముహూర్తం కోసం సిద్ధాంతి గారిని అడిగారు. నేను శ్రీశైలంలో ఉన్నానండి రావడానికి రెండు రోజులు సమయం పడుతుందండి అని చెప్పారు. ఈ లోపు వేరే ఆస్ట్రాలజర్‌కి చూపించుకుని గృహప్రవేశానికి ముహూర్తం పెట్టించుకున్నారు. సిద్ధాంతి గారు శ్రీశైలం నుండి వచ్చిన తర్వాత కలవాలని ఆయన పి.ఎ.తో ఫోన్ చేయించాడు. అతను మరియు ఆయన భార్య ఇద్దరూ వచ్చి సిద్ధాంతి గారిని కలిశారు. ఏవండి మీరు ముహూర్తం ఇదివరకే పెట్టించారు మళ్ళీ సిద్ధాంతి గారు దానిని చూడటం పద్ధతి కాదు అని చెప్పారు.

ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం స్టార్ 'మా' టీవీలో తప్పక చూడండి. www.mulugu.com చూడండి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వాస్తుపరంగా కూడా ఇల్లు బాగుందని వాస్తుసిద్ధాంతి గారు చెప్పారు, ఈ ఇంట్లో చేరిన ఆరు నెలల తర్వాత ఐ.ఎ.ఎస్ కూడా వస్తుందని చెప్పారు. ఈ ముహూర్తం పెట్టినవాళ్ళు కూడా ఈ ముహూర్త ప్రభావం వలన ఇలాంటి ఇళ్ళు పది కొనగలుగుతారని చెప్పాడు. సిద్ధాంతి గారు జాతకం పరిశీలించి చెప్పారు, అయ్యా వాస్తు ప్రభావం పెద్దగా కనిపించడం లేదు దాని గురించి పక్కనపెట్టండి, మీ జాతకం ప్రకారం రాబోయేటటువంటి రోజులలో, సమీప భవిష్యత్తులో ఇబ్బందికరమైన పరిణామాలు గోచరిస్తున్నాయి. రవి జన్మలగ్న అపేక్షయాత్ అష్టమ స్థానంలో ఉన్నాడు, అష్టమంలో ఉన్నటువంటి రవి అవమానానికి కారకుడు. ఇబ్బందికి కారణమవుతాడు. కాబట్టి మీరు ఈ రవిగ్రహ జపం చేయించి, దానాలు ఇచ్చి సౌరపాశుపత హోమం చేయించండి. మీకు రాబోయేటటువంటి ఇబ్బందులు ఏవైతే ఉన్నాయో అవి తొలగిపోతాయని చెప్పారు. ఇదేంటండి అందరూ ఐ.ఎ.ఎస్. అవుతారు, అదవుతారు, ఇదవుతారు అని చాలా రకాలుగా చెప్తుంటే మీరేంటండి ఇలా చెప్తున్నారు అని చాలా బాధపడి, మొహమంతా మాడ్చుకుని సరే అలాగేలెండి అని వెళ్ళిపోయారు. ఆయనకు సిద్ధాంతి గారు చెప్పింది నచ్చలేదు. మిగతా వాళ్ళలాగ నేను పొగడలేదు. జాతకంలో ఉన్న నిజం చెప్పాను. ఇది జరిగిన నాలుగు నెలల తర్వాత ఏసిబి వాళ్ళు అన్నిచోట్ల రైడ్ చేశారు. ఇంట్లో ఉన్న యాభై కిలోల బంగారం, నలభై కోట్ల విలువ చేసే రకరకాల ఫ్లాట్లు, పొలాలు, స్థలాలు, అపార్ట్‌మెంట్స్, మామిడి తోటలు, కొబ్బరితోటలు ఈ రకమైన ఆస్తులన్నీ కోర్టులో పెట్టారు. రిమాండ్‌కి పంపించారు, తర్వాత విచారణ జరిగింది, జైలు శిక్ష వేశారు, జైలులో ఉన్నారు. ఇదండి గ్రహగతుల యొక్క ప్రభావం గ్రహం యోగం ఇస్తే ఎలా ఇస్తుంది, అదే గ్రహానికి సరైన గ్రహస్థితి లేకపోతే, షష్ఠాష్టక వ్యయంలో పడ్డ, ఆ గ్రహగతులు బాగాలేకపోయినా ఈ రకమైన పరిస్థితే వస్తుంది. కనుక ఏమిటంటే జాతకం చెప్పేటప్పుడు జాతకం జాగ్రత్తగా పరిశీలించి, ఎదుటివారి మేలుకోరి నిర్మోహమాటంగా చెప్పాలి.



**ముఖ్యవిషయం – పాశుపత హోమాలు చేసేటప్పుడు తప్పనిసరిగా లింగతోభద్రమండలి కూటమి వేయాలి.**

**ఫోన్ ద్వారా జాతకం**

మీ జాతకంలోని వివిధ దోషాలకు, సమస్యలకు గల పరిహారాలు, వివాహ పొంతనలు ములుగు సిద్ధాంతి గారు ఫోన్ ద్వారా తెలియజేస్తారు. ఇందుకు గాను మీరు మీ పుట్టిన తేది, పుట్టిన సమయం, పుట్టిన ప్రదేశం 8500226512 నెంబర్ కి వాట్సప్ చేయండి. ఫీజు గూగుల్ పే / పే టీయం ద్వారా చెల్లించవచ్చు.

**ఫోన్ ద్వారా జాతకం**

**ఫోన్ ద్వారా జాతకం**

**మీ జాతక వివరాలను, జాతకంలోని వివిధ దోషాలకు, సమస్యలకు గల పరిహారాలు, వివాహ పొంతనలు ములుగు సిద్ధాంతి గారు ఫోన్ ద్వారా తెలియజేస్తారు. ఇందుకు గాను మీరు మీ పుట్టిన తేది, పుట్టిన సమయం, పుట్టిన ప్రదేశం 8500226512 నెంబర్‌కి వాట్సప్ చేయండి. ఫీజు గూగుల్ పే/పేటీయం ద్వారా చెల్లించవచ్చు. గురువు గారు మీతో ఫోన్‌లో మాట్లాడిన తర్వాత, మీ జాతక వివరాలను మీరు ఇచ్చిన అడ్రస్‌కి పోస్ట్/కొరియర్ ద్వారా పంపిస్తారు. గురువు గారిని నేరుగా కలవడం వీలుపడని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.**

## చంద్రవదన

ఇది స్త్రీ, పురుషులు ఉపయోగించదగిన ఫేస్ వాష్‌పౌడర్. ఇది ముఖసౌందర్యాన్ని పెంచుతుంది. 37 రకాల హెర్బల్స్ ఇందులో ఉపయోగించడం జరిగింది. ఇది 100% హెర్బల్ పౌడర్. చేతిలో కొంచెం పౌడర్ తీసుకుని నీళ్ళలో లేదా పాలలో లేదా పెరుగులో కలిపి ఫేస్ వాష్ చేస్తే చాలా మంచిది. ముఖసౌందర్యాన్ని కాపాడుతుంది. చంద్రవదనతో ఫేస్ వాష్ చేసుకుంటే ముఖవర్చస్సు పెరుగుతుంది. అరుదైన దేవతా వృక్షాల మూలికలతో తయారు చేయబడినది. 100% ప్రకృతి ఆరాధన. ఇందులో ఏమాత్రం సింథటిక్ కెమికల్స్ లేవని అంతర్జాతీయ కెమిస్టులు ప్రశంసించిన హెర్బల్ పౌడర్.

## స్వాతిహెర్బల్ అగర వత్తులు

ఈ అగరవత్తులు అన్ని రకాల వనమూలికలతో తయారు చేయబడినవి. ఏ కార్యక్రమము అయినా మొదలు పెట్టేముందు వినాయకుడి దగ్గర ఈ అగరవత్తులు వెలిగించి తాము తలపెట్టిన కార్యక్రమములు ఏ ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరగాలని తలుచుకొని మొదలు పెట్టండి. ఈ అగరవత్తులు గృహంలోను మరియు వ్యాపార సంస్థలలో ఉదయం మరియు సాయంసంధ్యవేళ వెలిగించడం ఎంతో శ్రేయోదాయకం.